రైతులు :
-- కమ్యూనిస్టులు

ఆచార్య రంగా

అనువాదం

గంటి.....రాయ్

దేశి కవితా మండలి

ఘంటసాల :: బెజవాడ

మొదటి ముద్రణ — హక్కులు కర్తకు
ప్రథమ ముద్రణ — ఏప్రియల్ 1948

సంపాదకులు
బొందలపాటి కుంతలాదేవి
శివరామకృష్ణ

ముందు మాట

ఈ పుస్తకాన్ని యింగ్లీషులో, నేను తంజావూరు జైలులో డిటెన్యూగా వుండగా (1944) వ్రాసినాను. ఆచ్చటజేరిన 500 జెటిన్యూలమధ్య అనేక విద్యాలయాలు సాగింపబడినవి. ప్రధాన విద్యాలయము రాజకీయార్థిక విషయములపై శ్రీ పాకాల వెంకట్రాయుడు, వోబులరెడ్డిగారలు చేర్చరిచిరి. అందు ప్రధానాచార్యులుగావుండే అదృష్టము నాకు కల్గినది. ఆబాధ్యత నిర్వహణమందు యిన్వబడిన వుపన్యాసములలో కొన్ని ప్రస్తుతము యీ రూపేణా ప్రకటించుచున్నాము.

యిందు చర్చించిన విషయాలెన్నో కలవు. అవన్ని అనుభవముపై ఆధారపడియున్నవి. శాస్త్రము వాటికి బలమిస్తూవున్నది. భారతదేశపు ఆధునిక రాజకీయార్థిక చరిత్ర వాటిని నిరూపణ చేస్తున్నది మూలోంట్ల సైతాంగ సంఘనిర్మాణము, వుద్యమనేవ యీ పుస్తకపు ప్రధాన తీర్మానములకు ముఖ్యసాక్ష్యమై యున్నది.

ఎందులకు భారతీయ ప్రపంచపు సైతాంగము కమ్యూనిస్టు సభ్యులపై ఆధారపడరాదో, వారిరాచ్యుపు చెత్తులకు లోబడరాదో యింకు సోదాహరణముగా తెలుపుచున్నాను. కమ్యూనిస్టులు ప్రపంచ సైతాంగమును, భ్రమర కీటక న్యాయమువలె, ప్రపంచకూలీలు గామార్చగలమని విశ్వసిస్తూ, మారుట అవసరమని తలుస్తూ, మారక తప్పదని చదువుకొంటూ, సైతాంగమును ప్రత్యేకశ్రామిక వర్గముగా పరిగణించ నిరాకరిస్తున్నారు.

కమ్యూనిస్టులకు కూలీనియంతృత్వమే కావలసినది. మానియండే వారికి విశ్వాసము.

సైతులకు రాజ్యాధికారము సంపాదించుటకై వారు పాటు పడరు. సైతులకు రాజ్యాధికారము ధ్యేయంయందులేదు. కూలీతరపున కూలీచేత, కూలీనాయకత్వమునందు, రాజ్యాధికారాన్ని సాగింపుతూ, సైతులకు కొలదిగానో, గొప్పగానో భాగం పెట్టుటాగానే సోగసి వారిది.

సైతాంగతత్వము కమ్యూనిస్టులకు పడదు. పెట్టుబడిదారులలో అంత్యవర్గము, లేక అంతస్థుసైతాంగమని వారి విశ్వాసము.

కనుకనే, తామూమా సైతులమనుకుంటూ, తమకూ సైతు వుద్యమముందు విశ్వాసమున్నదంటూ, సైతువుద్యమమందు, సంఘము

7	పర్వతనేని కామయ్యగారి కుమార్తె రామకోటయ్యగారు	50_0_0
8	గుత్తా నాగయ్యగారు	50_0_0
9	పీరమాచనేని వెంకటరత్నంగారు	50_0_0
10	ముక్కామల సీతయ్యగారు	30_0_0
11	[illegible] నాగకోటయ్యగారు	25_0_0
12	,, సుబ్బారాయుడుగారు	25_0_0
13	పీరమాచనేని వేంకయ్యగారు	25_0_0
14	పర్వతనేని వెంకటరత్నంగారు	25_0_0
15	,, కొమ్మూరి పూర్ణచంద్రగారు	25_0_0
16	,, చిన్నకామయ్య చౌదరిగారు	25_0_0
17	,, సూర్యనారాయణరాజుగారు	25_0_0
18	సూర్యదేవర నాగభూషణంగారు	25_0_0
19	కోనేటి కోటయ్యగారు	25_0_0
20	పర్వతనేని వెంకటనాగభూషణంగారు	25_0_0
21	కాశీభట్ల చంద్రశేఖరప్రకాశమ్ అయ్యవారుగారు	20_0_0
22	కొమ్మారెడ్డి నాగభూషణంగారు	20_0_0
23	వెల్లంకి గోపాలకృష్ణయ్యగారు	20_0_0
24	దేవరనేని పున్నయ్యగారు	15_0_0
25	,, వెంకట్రాయుడుగారు	15_0_0
26	పర్వతనేని వెంకట్రామయ్య & బ్రదర్స్	25_0_0
27	చలపాన కోటయ్యగారు	15_0_0
28	పర్వతనేని కోటయ్యగారు,	25_0_0
29	,, నాగభూషణంగారు	25_0_0
30	,, వెంకటరత్నంగారు	20_0_0
31	,, సుబ్బారావుగారు	10_0_0
32	సూర్యదేవర తిరుపతయ్యగారు	10_0_0
33	,, వెంకయ్యగారు	10_0_0
34	కోనేరు కోటయ్యగారు	10_0_0
35	పీరమాచనేని వెంకటేశ్వరరావుగారు	10_0_0
	,, రామకోటయ్యగారు	10_0_0
37	ముక్కామల రంగయ్యగారు	10_0_0
38	చిగురుపాటి పూర్ణచంద్రరావుగారు	10_0_0
39	పర్వతనేని రామబ్రహ్మంగారు	10_0_0

శ్రేతాంగ విప్లవ విజృంభణ

ఈనాడు భారతదేశంలో రెండు శ్రేతసంస్థలున్నాయి. వాటిలో ఒకదానిని దేశభక్తులైన శ్రేతులు నడిపిస్తున్నారు; రెండోదానిని కమ్యూనిష్టుపార్టీ నడిపిస్తున్నది. అందుచేత ఈ కమ్యూనిష్టుపార్టీ, దాని సభ్యులూ, దాని సానుభూతిపరులు, ప్రపంచంలోని అన్నిదేశాల కర్షకవర్గాన్ని, ముఖ్యంగా భారత కర్షకవర్గాన్నీ, పూనుకొని, పనిచేసి వారి సంక్షేమాభివృద్ధిని సాధించుటకు తోడ్పడగలరని నమ్మవచ్చునో లేదో మనం పరీక్షించవలసిన అగత్యం కలుగుతున్నది.

అయితే, నాటికి నూరుపాళ్లూ జాతీయాభిమానం ఉన్న దేశభక్తులు శ్రేతవర్గసంస్థలను జాతీయమూర్ధాలలో, భారతజాతీయ మహాసంస్థ — కాంగ్రెస్ — రాజకీయ నాయకత్వమునకు అనుగుణ్యంగా నడిపించినంతకాలము ఒక సంస్థ సరిపోయింది. భారత జాతీయశ్రేతకు ఆకాంక్ష, స్వరాజ్యము. ఈ ఆకాంక్షయే లక్ష్యంగా, సహాయంగా, తమవర్గ సంస్థలను అభివృద్ధిచేసి తీర్చిదిద్దుకోగలమనినమ్మినంత కాలమూ భారత స్వాతంత్ర్య లక్ష్యములయెడల భారతరాజకీయ సంస్థ — కాంగ్రెస్ — నాయకత్వముపట్ల కమ్యూనిష్టుపార్టీ భక్తి గౌరవాలను ప్రదర్శించినంత కాలమూ ఈ 60 సంవత్సరముల పోరాటములో, బాధా సహనములో, భారత జాతీయత ఒక విశిష్టరూపాన్ని పొందిందని ఆపార్టీ నమ్మినప్పుడూ భారత శ్రేతవర్గం, కమ్యూనిష్టు

పార్టీ లాంటియితర రాజకీయ పక్షములకు తమ సంస్థలో స్థాన మిచ్చింది; రైతులు తమ పర్గానికీ, కాంగ్రెసేతర పర్గాలకూ స్వాతంత్ర్య సంపాదన విషయికములుగాని తదితర ఆశయ విభేదాలను మరిచిపోయి వారితో చేతులుకలిపి కిసాన్ కార్యరంగాన పనిచేయడానికి ఒప్పుకున్నారు సర్వవ్యాప్తమైన భారత జాతీయ సమరంపట్ల తమకున్న అపార ప్రేమలో, తమకూ కమ్యూనిస్టుపార్టీకి ఉన్న ప్రాథమిక భేదములనుకూడా మరిచి, వాటియెడల ఉదాసీనభావం వహించారు రైతులు.

అయితే, యిలా చెయ్యడం వారొక్కరికాదు వారితో పాటు కాంగ్రెస్ సంస్థకూడా కమ్యూనిస్టుపార్టీని తనసంఘాలలో బలపడ నిచ్చింది.

కాని ఒకవాడు "బ్రిటన్ భారతదేశ స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తేనే యుద్ధకార్యనిర్వహణకు భారతీయుల సహకారము" అని జాతీయసంస్థ — కాంగ్రెస్ — ఒకపరతు ప్రతిపాదించినప్పుడు కమ్యూనిస్టుపార్టీ, దేవరతుగా "ప్రజాయుద్ధం" అనేపేరుతో కాంగ్రెస్ పక్ష వ్యతిరేకంగా పనిచేసి కాంగ్రెస్ స్వరాజ్య సంపాదనకోసంజాతీయ పతాకాన్ని ప్రవేశపెడదామనే ఆగస్టు తీర్మానాన్ని ప్రతికూలించి విలబడి 1942—44 లలో సామ్రాజ్యవాదం చాడికి ఎదురుగా నిర్మించిన జాతీయ రక్షణలను నాశనంచేసి సామ్రాజ్యవాదానికి పంచమాంగదళంగా పనిచేసి, నిర్దాక్షిణ్యమూ, నిరంకుశమూ అయిన సలహాదారుల ప్రభుత్వానికి అండగానుండి, సామ్రాజ్యవాదయుద్ధ యత్నానికి పర్వతోముఖసహాయాన్నిచ్చి "మహాజాతీయ విద్రోహాన్ని" ప్రదర్శించింది. అనాడు దేశభక్తులూ, జాతీయవీరులూ హృదయపరీక్ష చేసుకోవలసివచ్చింది. భారతకర్షకజాతే భారతజాతీయోద్యమానికి అధిక సంఖ్యాయుతమైన, అతిధైర్యయుతమైన, ప్రథమశ్రేణి; కమ్యూనిస్టు విద్రోహచర్యలవల్లా, సామ్రాజ్యవాదులదమననీతివల్లా అధికంగా బాధ పడినది రైతులే. కమ్యూనిస్టుపార్టీ ఆకస్మికంగా, భయంకరంగా కర్షకజాతిని చెన్నలో పాడించింది; ఇంటా బయటా ఉన్న శత్రు పర్గాలకు చేయూతనిచ్చింది. అందుచేత కర్షకవర్గము, తనకూ, కమ్యూనిస్టుపార్టీకి ఉన్న సంబంధాన్ని, అనుభవాలనీ ప్రథమంగా పరిశీలించు కోవలసివచ్చింది. కర్షకజాతి తనకూ కమ్యూనిస్టు

పార్టీకి గల ఆశయభేదాలను మరచి, ప్రదర్శించిన మర్యాదకు ఆపార్టీ ఇప్పుడు మహా నికృష్టంగా తయారై. స్వదేశాభిమానమైనా లేక ద్రోహచింతనలకు పాల్పడ్డది. కాగా కర్షకశ్రామిక కమ్యూనిస్టుపార్టీ వంటి జాతీయ విశుద్ధములైన సంస్థలతో తెగతెంపులు చేసుకోవలసిన అవసరం ఏర్పడింది.

ఇలాంటి విచారకరమైన అనుభవాలకు లోగ్గి తెలివిచ్చి1942 లో పూర్వపు కిసాన్ సభపలెగాక కమ్యూనిస్టు పార్టీ ప్రాభవ ప్రాభవ కాలు ఏమాత్రమూ లేని "కిసాన్ కాంగ్రెసు" జన్మించింది.

భారతదేశంలోజాతీయ విద్యార్థులకూ, యువకులకూ, వాణిజ్య సంఘాలకూ కలిగిన అనుభవమూ కూడా ఇలాంటిదే; వారూ కిసానుల మార్గాన్నే త్రొక్కేరు. అందుచేతనే యీనాడు కమ్యూనిస్టులచే నడుపబడే అయా వర్గ సంస్థలకు ప్రతిగా జాతీయ బుద్ధిగా నడువ బడే విద్యార్థి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, జాతీయ పారిశ్రామిక కాంగ్రెస్ కూడా ఉన్నాయి

1935 లో ఆచార్య రంగా, మోహన లాల్ గౌతమూ మొదలైనవారు భారత కిసానుల కోసం అఖిలభారత కిసాన్ సంస్థను నిర్మించడానికి పూనుకొన్నారు. 1936 ఏప్రిల్ లో లాహోరులో కిసాను మహాసభను సమావేశపరచారు. అఖిలభారత ప్రాతిపదికమీద నిర్మించబడిన ఆమహాసంస్థ జాతీయకాంగ్రెస్ యొక్క రాజకీయ పాంథికాదర్శములపట్ల భక్తి గౌరవాలు ప్రదర్శించాలని, ఆది జాతీయులైన భారతీయులకూ, దేశభక్తియుతులైన సైతులకూ శక్తిప్రదీపక సంస్థగాఉండాలని. దానికి "కిసాన్ కాంగ్రెస్" అని నామకరణంచేశారు. ఈమహాసంస్థ ఆదర్శములగురించి ఆచార్య రంగా 1936 లో ఫైజ్‌పూర్ సమావేశంలో అధ్యక్షపీఠంనుంచి ఉద్ఘాటించారు. "కిసాన్ కాంగ్రెస్, పారిశ్రామికకాంగ్రెస్‌ల లాంటి వర్గీయ సంస్థలన్నిటికి అఖిలభారత కాంగ్రెస్ మాతృక; ఈవర్గప్రధాన సంస్థలన్నీ భారత జాతీయోద్యమాన్ని శక్తివంతం చేయడానికి కాంగ్రెస్ మహాస్రవంతిలోకి సర్వదా ధాంగ్రిప్రవహించే ఉపనదులు" అని పారన్నారు. 1936 ఏప్రిల్ వరకూ యీ మహాసంస్థ "కిసాన్ కాంగ్రెస్" అనేపేరుతో ఉండేది.

1936 లో కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టులు అఖిల భారత కిసాన్ ఉద్యమంలో ప్రవేశించారు. కాంగ్రెస్ సోషలిస్టులు ఈ ఉద్యమంలోనికి ప్రాక్పూర్వం, 1935 లో, సంయుక్త కిసాన్ సభలను, వివిధ రాష్ట్రములలో కిసాన్ ఉద్యమంలో పనిచేస్తుండే వారు. కమ్యూనిస్టుపార్టీ మాత్రము ఈ సంస్థలన్ని "కిసాన్ కాంగ్రెస్" అన్న పేరును సహించలేక పోయింది. "కిసాన్ కాంగ్రెస్" అన్నపేరులోని "కాంగ్రెస్" అన్నపదం, భారత కిసాన్ ప్రజానీకంలో పాకిపోయి, కిసానుల ప్రేమాభిమానాలను చూరగొని, అఖిల భారత జాతీయ సంస్థయగు కాంగ్రెస్‌నకే వారి సహాయసంపదలు అంకితములౌతాయనే భయం కమ్యూనిస్టుపార్టీకి ఉన్నందున, అందుచేతనే ఆచార్య "కిసాన్ కాంగ్రెస్" పేరును తూర్పు ఇతిపాదిస్తున్నదనీ, అవాడు కిసాన్ కాంగ్రెస్ వాదులు గ్రహించలేక పోయారు.

1937 లో అఖిల భారత కిసాన్ సంస్థ "కిసాన్ సభగా" పూడమూపింది.

అయితే, ఈనూతన సంస్థకూడా సమస్త కిసాన్ వాదులనూ ఒకటిగా పూడగట్టుకొని శేకపోయింది. 1941 సంలో కమ్యూనిస్టు పార్టీకి, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీకిమధ్య తీవ్ర భేదాభిప్రాయాలు వీచ్చడాయి; నాకం మునిరి బెడిసింది. ఆఖరుకు సోషలిస్టుపార్టీ కార్మేడులు కిసాన్ సభనుండి వేరైపోయి దీనికి పోటీగా వేరొక అఖిల భారత కిసాన్ సభను నిర్మించారు. 1942 నవంబరులో జాతీయ కిసాన్ వాదులు (కిసాన్ కాంగ్రెస్ వాదులు) సభను పరిత్యజించి అనిసంస్థ అయిన కిసాన్ కాంగ్రెస్‌లోనికి వచ్చేశారు. అంటే అవాటినుంచీ "మాస్కో అండుకో" (కమ్యూనిస్టుల) చెప్పు చేతలలో లేకుండా వర్గచైతన్యమూ, దేశభక్తీ, సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణిగల భారత కర్షక ప్రజానీకానికి వారి స్వంత సంస్థ కిసాన్ కాంగ్రెస్ ఉందన్నమాట పాపం దురదృష్టవశాత్తు పేరు మాత్రమే ఉద్భవించిన అసంస్థలో మేమందరం కలిసి పనిచెయ్యడం మాత్రమే!

కిసాన్ కాంగ్రెస్, ఫైజ్‌పూర్ సమావేశంలో ఉద్ఘాటించిన ఆదర్శనూతనమైన భూ కిసాన్ విషయములలగల కొందరు (ఆచార్యరంగా

ప్రభృతులు) మాత్రము మొదటినించీ కర్షకులకు కిసాన్ మజ్‌దూర్ రాజ్యం — అంటే, కర్షక కార్మిక రాజ్యం — మీద వాంఛా, ఆకాంక్షా, విశ్వాసమూ, ఉపదేశిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ మాత్రము కిసాన్ సంస్థను ఈ ఆదర్శంమీద తీర్చి దిద్దుటకు అంగీకరించ లేదు. కిసాన్ సంస్థ కార్యక్రమ నిర్ణయమూత్ర రచనలో, భారతస్వాతంత్ర్య సంపాదనానంతరం కిసాన్ ఉద్యమ ప్రధానాశయమూ, ప్రమాఖ్య లక్ష్యమూ కిసాన్ మజ్‌దూర్ రాజ్యస్థాపనే అని ఉచ్ఛాటించమని కిసాన్ కాంగ్రెస్ వాదులు మాచించారు. కిసాన్ సంస్థలోఉన్న కమ్యూనిస్టు ప్రతినిధులుమాత్రం ఈ ప్రధా ప్రాధమిక రాజకీయాశయమువట్ల వైముఖ్యము చూపినారు అందుచే కమ్యూనిస్టుపార్టీ రష్యాలో కృషికవర్గంపట్ల ప్రవర్తించినరీతిగానే ఇక్కడ ఈదేశంలో కూడా అలాగే ప్రవర్తిస్తుందేమోనన్నే అనుమానం, భయం మాత్రం రేకెత్తినవి. మాలాగే కమ్యూనిస్టుపార్టీకూడా భారతగ్రామీణ సమస్యాపరిష్కారానికి జాతీయబద్ధతి పురస్సరంగా పూనుకోగలదని మొదటమేము కల్పించుకున్న ఆశలు నిరాశలైనవి. అందుచేతనే, కమ్యూనిస్టుపార్టీ రష్యాలో చేసినట్టే ఇక్కడకూడా కూలీ నియంత్రత్వస్థాపనకోసం; కిసాన్ ఉద్యమబలాన్ని దుర్వినియోగం చేయకుండాఉండాలని; 1938 నుండి కిసాన్ వుద్యమాన్ని కిసాన్ మజ్‌దూర్ రాజ్యాదర్శంపై నిర్మించుటకు మేము ఆత్మకపడ్డాము.

గయా సమావేశంలో అంటే 1939, ఏప్రిల్‌లో భారత స్వాతంత్ర్య సంపాదనానంతరము కిసాన్ మజ్‌దూర్ రాజ్యస్థాపన కోసం పోరాడుట కిసాన్ ఉద్యమం పూచీ అని అఖిలభారత కిసాన్ సంస్థ ఉచ్ఛాటించాలన్నారు, కిసాన్ కాంగ్రెస్ వాదులు. తాము ఏనాడో చదుకున్న పాశ్చాత్యగ్రంథాలలోని కూలీ నియంత్రత్వ ఆదర్శము నకు వేరుగా ఉన్నదని కొందరు సోషలిస్టులూ, కమ్యూనిస్టులూ, ఈ గమ్యస్థానాన్ని అంగీకరించలేకపోయారు. రైతుల స్వరాజ్యసమరం కావాలంటే, ఆ సమరం పెట్టుబడి దారులు నియంత్రత్వానికో, కూలీ నియంత్రత్వానికో దారి తియ్యకూడదనీ, కిసాన్ కాంగ్రెస్ వాదులు హెచ్చరించారు. శ్రామిక ప్రజాప్రభుత్వం అంటే కిసాన్ మజ్‌దూర్ ప్రభుత్వం సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనాంతరం ఏర్పడాలనీ, ఆప్రభుత్వంలో కిసాన్ వర్గమే కేంద్రశక్తిఅయివుండాలనీ వారి వాదన.

తుదకు కిసాన్ కాంగ్రెస్ వాదులే జయించారు. కిసాన్ మజ్‌దూర్ రాజ్యంగా పరిణమించే భారత స్వాతంత్ర్యంకోసం సాగించే సమరంతో, భారత కర్షకుడు తన భాగాన్ని కూడా తీసుకొనుటకు సహాయుంచేస్తానని ఆ సమావేశం అంగీకరించి, తీర్మానించింది

"కథ అడ్డంగా తిరిగింది" అని చికాకుపడ్డది కమ్యూనిస్టుపార్టీ. గయ సమావేశంలోని తీర్మానానికి అర్థం [1], భారతస్వాతంత్ర్య సంపాదన తర్వాత నిజానికి ఆరోజులలో, 1939—40 లో స్వరాజ్యం విప్లవ ప్రజాసీకం వా సగతమైనట్లేఉండేది. భారత ప్రజా కిసాన్ మజ్‌దూర్ రాజ్యస్థాపనార్థం ముందడుగువేస్తుంది. కాని, కమ్యూనిస్టులకు ప్రియమైన కూలీ నియంతృత్వంలాంటి ఏకవర్గపాలనకు అంగీకరించదని;

[2] రష్యాలో లాగ కాకుండా...ఇక్కడ కర్షక వర్గంతన బలాన్ని ఆరికట్టి, కూలీ నియంతృత్వ స్థాపనకు ప్రయత్నించే కమ్యూనిస్టు పార్టీ లాంటి పక్షాలతో నిరంతరం పోరాడడానికి, మానసికంగానూ, నిర్మాణాత్మకంగానూ కూడా సిద్ధమవుతుందని;

కిసాన్ ఉద్యమం తన యావచ్ఛక్తినీ, తన సర్వస్వాన్నీ ధారపోసి, భారత కర్షక ప్రజాసీకాన్ని...తన మీదకు ఏ యితర వర్గ నియంతృత్వ పాలనలో ఎక్కించాలని ఒక ప్రక్కనుంచి పెట్టుబడిదారులూ, ఇంకొక ప్రక్కనుంచి కమ్యూనిస్టులూ—బాహాటంగానో దొంగాటలో—చేసే ప్రతీ ప్రయత్నాన్నీ ప్రబోధం ద్వారా, సంస్థల ద్వారా, ఎదిరించేట్టు తయారు చెయ్యాలనే పొచ్చరిక యీ తీర్మానం

కర్షక ప్రజాసీకంముందు, స్వతంత్ర భారత భూమిగాని ఇతర ఆర్థిక పాంథిక రాజకీయోద్యమములను లాబడి పోకుండా వాటితో కలిసి శక్తివంతమైన అధికార సంపాదన కొరకు వారి నేతృత్వ ప్రాధాన్యమునూ, రాజకీయాధికార ప్రాధాన్యమునూ, నుప్పట్టంగా ఉంచింది యీ తీర్మానం.

కమ్యూనిస్టులు "కథ అడ్డం తిరిగింది" అని చీకాకు పడ్డారంటే...ఈతీర్మానం వారికి పుచ్చి పెలగకాయ అయిందంటేనూ... ఆశ్చర్యం ఏమిటో ఆశ్చర్యమంటే నిరీక్షిస్తున్నారు. "ఎట్లాడెనా

అభ్యుదయకాత్తు మాకు వంతు రాదా, ఈ ఆదర్శాన్ని ఛిన్నభిన్నం చేసి వెయ్యరూ"అని.

1940 స్వాతంత్ర్యదినం...కాంగ్రెస్ స్వాతంత్ర్య ప్రమాణ పత్రంలోని పాఠాన్ని మార్చింది. కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ పోషిస్టుపార్టీలు పాతపాఠాన్నే...పునశ్చరణ చేస్తామన్నాయి. వారు స్వాతంత్ర్య సమరంలో యే స్వరాజ్యం కోసం పోరాడుతున్నారో ఆ స్వరాజ్యం వచ్చేక, అది కిసాన్ మజ్‌దూర్ రాజ్యానికే దారి తీస్తుందని నిసత్తైన ప్రతి కాంగ్రెస్‌వాదీ శ్రామికజీవులకు హామీ యివ్వడం న్యాయమూ ధర్మమూ అని కిసాన్ కాంగ్రెస్ ఉద్ఘాటించింది. కమ్యూనిస్టు పార్టీ సనాతనశాస్త్రానికి యీ ఉద్ఘాటన తిలమునిగి తాటి ప్రమాణం అయింది. అహింసకూ నిర్మాణ కార్యక్రమానికీ, జాతీయ నాయకులిచ్చిన ప్రాధాన్యానికూ,వ్యతిరేకంగానే కమ్యూనిస్టులుప్రహ్మాండమైన గడబిడి చేశారు; అంతేకాని, రైతులతో ధైర్యంగా, "స్వతంత్ర భారత భూమిలో, మీరుపోరాడి తెచ్చుకున్న స్వరాజ్యం, మీరాజ్యాధికార స్థాపనకీ సర్వతోముఖాభివృద్ధికీ దారి తీస్తుంది" అని వారు చెప్పలేక పోయారు.

ఇంతేకాదు; కిసాన్ మజ్‌దూర్ రాజ్యం కావాలన్న ఆకాంక్షను ఉద్ఘాటించి తత్సంపాదన కార్యదీక్షను పెంపొందిస్తున్న కిసాన్ కాంగ్రెస్ వాదులతో కలియవద్దని తన సభ్యులకు హుకుమ్ జారీ చేసింది కమ్యూనిస్టుపార్టీ. ఈ పరిస్థితులలోకూడా, దేశమంతటా కిసాన్ ప్రదర్శనాలను జరిపి, కార్యకర్తలు కిసాన్ మజ్‌దూర్ రాజ్యంపై తనకున్న విశ్వాసాన్ని ప్రకటించింది.

1940 మార్చిలో కాంగ్రెస్ మహాసభ రామఘర్ లోనూ, అఖిల భారత కిసాన్ మహాసభ పలాసాలోనూ సమావేశమైనవి. పలాసా సమావేశంలో కమ్యూనిస్టు పార్టీవారి నగ్నస్వరూపం బయటపడింది. భారత భూమికీ, విదేశాలకూ, ఆంగ్లేయుల సామ్రాజ్యవాద తత్వంనించీ, పెట్టుబడిదారీ తత్వంలోనించి బైటపడడానికి ఒకే ఒక మార్గం ఉందని ఉద్ఘాటించింది.

ఆ మార్గం — సర్వంకూలంకషమైన కూలీ ప్రభుత్వం!

అంటే కమ్యూనిస్టుపార్టీ, వలసరాజ్య గ్రామీణ విప్లవం అనీ అఖిల భారత శ్రామిక ప్రజాపాలన అనీ సిసలైన కిసాన్ మజ్‌దూర్ రాజ్యం అనీ చెబుతూన్న కబుర్లూ, వాటిమీద ప్రకటిస్తున్న విశ్వాసం అన్నీ పచ్చి అబద్ధాలనీ, అవిశ్వసనీయమైనవని తేలి పోయింది రష్యాలో కూడా, 1905 మొదలు 1917 సెప్టెంబరు వరకూ అచ్చటి రైతుల వివిధ వర్గాలకు కమ్యూనిస్టు పార్టీ యిలాంటి బురఖా వాగ్దానాలనే చేసింది లెండి.

కమ్యూనిస్టుపార్టీ స్వాతంత్ర్య నిర్మాణం అంటేనూ దానిస్థాపనాగ్రగ విప్లవ సంధానం అంటేనూ కూలీలరాజ్యం అనీ, కూలీల విప్లవం అనీ అన్నమాట!

ఆలాంటి రాజ్య విధానంలో భారత కర్షక ప్రజకు స్థానమెలా ఉంటుంది?

ఉన్నది...పారిస్ కమ్యూన్ రోజులలో మార్క్స్ భావించిన రీతిగానూ, 1917 _ 1920 వరకు లెనిన్ భావించిన రీతిగాను 1912 నుంచీ స్టాలిన్ రైతులను ఉపయోగించుకుంటున్న రీతిగానూ. ఈనాడు చైనా రైతు జనాన్ని అచ్చటి కమ్యూనిస్టులు కొల్ల గొడుతున్న రీతిగానూ అయితే, భావి రాజ్యాంగ విధానంలో భారత కర్షక ప్రజ కిస్థానం ఉన్నది. పాపం, మన దేశంలోని కర్షక ప్రజని కూడా తన వెనుక కాళ్ళం చెయ్యవలసి, కూలీ వర్గ నాయకత్వమును అంగీకరించమనీ, వారి సంస్థ అయిన కిసాన్ కాంగ్రెస్ కోసం, కాకుండా, తనకోసం కష్టపడి రాజకీయాధికారాన్ని సంపాదించమనీ, కమ్యూనిస్టుపార్టీ ఆహ్వానించింది. భారతీయ కిసాన్‌లు పడే యీ కష్టమంతటికీ ప్రతిఫలంగా భగవంతుడు రక్షించి, కమ్యూనిస్టు పార్టీ ఆశిస్తున్నట్టుగా జరిపే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంతో తయారు కాబోయే కూలీ నియంతృత్వ పాలనలో ఏవో కొన్ని ఆర్థిక సౌకర్యాలను కిసాన్‌లకు దయ చేస్తా మన్నారు కమ్యూనిస్టులు!

రష్యాలో కూలీ నియంతృత్వపాలనలో రైతులు పడేబాధలూ అనుభవించే అవదులూ, హృదయవిదారకమైన హీనస్థితీ చూస్తున్న కిసాన్ వాదులకూ, కర్షక శ్రేణులలోంచి వైటకువచ్చినవారికీ, కమ్యూనిస్టుల ప్రకటన ఒక సవాల్ లాగా ఒక ఛాలెంజ్ లాగ నచ్చింది. రష్యా రైతుజనానికి పట్టిన దుర్గతీ, హీనస్థితీ, అవదులే.

భారత కర్షక జనానికికూడా గాకుండా రక్షించడానికి కిసాన్ కాంగ్రెస్ వాదులు బద్ధ సంకల్పులై వారు; వారు ఆసవాలనం అంగీకరిం వారు; భావి భారత స్వరాజ్య సంస్థలో శ్రామిక కృషీక జనులకు పడిన, నిశ్చయమైన, శక్తివంతమైన రాజకీయాధికారంకోసం ప్రయత్నించడానికి కృతనిశ్చయులైనారు

గయా సమావేశంలో అఖిలభారత కిసాన్ సభ అంగీకరించిన కిసాన్ మజ్‌దూర్ రాజ్యాదర్శ తీర్మానాన్ని ఫలాసా సమావేశంలో తిరిగిబలపరచమనిఆన్నారుకిసాన్ కాంగ్రెస్ వాదులు. కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు యీవిధంగా జరగకుండా చెయ్యడానికి విశ్వప్రయత్నం చేశారు. స్వామీ సహజానంది సరస్వతికి కమ్యూనిస్టుపార్టీ పట్ల అంతకుముందే తగిలింది; అయన కమ్యూనిస్టు పక్షపాతం చూపడం ప్రారంభించేడు ఈ సమావేశంలోకూడా కమ్యూనిస్టులకు సహాయం చేదామని ప్రయత్నించాడు. కాని లాభంలేకపోయింది. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్‌కున్న "ఉపాయాధిక్యత" (Tactical-majority) వారిని రక్షించింది ఈ సమావేశం మరొకపారి కిసాన్ మజ్‌దూర్ రాజ్యసంపాదన తన ఆదర్శం అని ప్రకటించింది.

"ఉపాయాధిక్యత"(Tactical Majority) అంటే ఎమిటో యిక్కడ కొంచెంచెప్పాలి అఖిలభారత మహాసంస్థలో ఆదర్శ పాతి పదికలనుసరించి, సభ్యుల సంఖ్యను సరించి, సభ్యుల మొత్తం సంఖ్య ఎలాగఉన్నా, ఏరాష్ట్రంలో సమావేశం జరుగుతుందో, ఆరాష్ట్రం మంచి చాలా మంది సభ్యులూ, ప్రతినిధులూ, సమావేశానికి హాజరవు తారు తక్కిన రాష్ట్రాలనుంచి చాలా కొద్దిమంది ఒకొక్కరిద్దరు ఒక్కరే వస్తారు. ఇందుకు కారణం దూరప్రయాణమూ, ఖర్చులూను, అయితే తక్కిన అన్ని రాష్ట్రాల ప్రతినిధుల సంఖ్యకంటే, సమావేశం జరుగుతున్న రాష్ట్రపు ప్రతినిధుల సంఖ్యే హెచ్చుగావున్నట్లయితే, "ఉపాయాధిక్యత" (Tactical majority) ఉన్నదంటాము

రైతుకుటుంబంలోనుంచి వచ్చారు, రైతులఅభివృద్ధి నిమిత్తమే ముఖ్యంగా భక్తి, అభినివేశం చూపుతారు కిసాన్ కాంగ్రెస్ వాదులు; వారివారికి, కిసాన్‌లకు వ్యతిరేకంగా కూలీల ఏకవర్గనియంత్రణంపైన విశ్వాసంఉంచిన కమ్యూనిస్టుపార్టీతో కలిసి ఒకే కిసాన్

వేదికమండి, ఒక్కకిసాన్ ఆవర్నములకోసం త్రికరణశుద్ధిగా పనిచే యలేమని నుస్పష్టమైంది. ఈ రెండుపక్షములకూ పరస్పర నుహృద్భా వమూ, నుముఖత, ఏనాటికీ ఉండదని నిశ్చయమైంది.

అయినప్పటికి అఖిల కిసాన్ వేదిక మీద ఎంతోకాలం పక్షాలూ 1942 ఆగస్టు వరకూ పనిచేశాయి. ఇందుకు ముఖ్య కారణం-పలాసా పూర్ణకేశం అయిన రెండు నెలలు తోపుగానే కిసాన్ కాంగ్రెస్ నాయకులందరినీ ప్రభుత్వంగా ఆచార్య రంగాని 1940 ఏప్రిల్ లో శ్రీకృష్ణ జన్మస్థానం లోనికి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. మరొక కారణం...ప్రముఖమైన తమ జాతీయ స్వాతంత్ర్య సమరం ఆద్యతన భావిలో జరుగనున్నది. దాని విజయమునకు భారత కిసాన్ వర్గం తన సర్వశక్తులనూ ధారపోయ నిశ్చయించుకుంది. అందుచేత కిసాన్ వేదికపైన కమ్యూనిస్టుంతో భారత స్వరాజ్య సంపాదనానంతరం ఉండేరాజకీయ విభాగాల ఆదర్శ ప్రాతిపదిక విభేదముల గురించి కిసాన్ కాంగ్రెసు చర్చించుటకు అది సమయము కాదు.

భారత భూమి బ్రిటిష్ సామ్రాజ్యవాద విధానంలో నలుగు తున్నంత కాలం, భారత కర్షక జనులకు...తక్షణరాజకీయాపసరాలూ ఆశయములూ అలాగ వుంచి...తమ ఆర్థిక ప్రాథమిక కష్ట నివ్వారాల పైనా అరికట్టటం ఎంతఆసంభవ కార్యమో తెలుసును. విధివిధానమై నది రెండున్నర సంవత్సరములలో కాంగ్రెస్ మంత్రి వర్గాలే వున్నా రైతులు ఏన్నిపార్లు ఆశాభంగము పొందవలసి వచ్చిందికాదూ? ఇందుకు కారణం...సామ్రాజ్యవాద జనిత మైన 1935 సంవత్సరపు ఇండియా ఆక్టు,...దానిలోని గవర్నర్లు, గవర్నర్ జనరల్, ప్రత్యేకాధికారాలూ రక్షణాధికారములూ...దీని వెనుకను బ్రిటిష్, భారతీయ స్వార్థ ప్రయోజనములూనూ.

అందుచేతనే, కమ్యూనిస్టు పార్టీయే కానీ కాంగ్రెస్ సోష లిస్టు పార్టీయే కానీ, ఇంకయే యితర రాజకీయ పక్షమే కానీ ధైర్యంగా తీవ్రంగా, అవిచ్ఛిన్నంగా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకం గానూ భారత స్వాతంత్ర్యానికి అనుకూలంగానూ పోరాడుతున్నంత కాలం, యీ సామ్రాజ్య వ్యతిరేక శక్తులన్నిటితోనూ కలసి కిసాన్ వేదిక మీదా, జాతీయ వేదిక మీదా తాను ఏకశ్రేణిలో ఉండడం భారత కర్షక జనంచట్టూ, భారత దేశంచట్టూ, తాను నిర్వర్తించవలసిన

ఐక్యక్ష ధర్మాన్ని కిసాన్ కాంగ్రెస్ నిశ్చయించుకుంది. కమ్యూనిస్టు పార్టీతో తమ మాతృదేశం కోసం, భారతవర్ష అధికతర ప్రయోజనాల కోసం...దేశభక్తి పూరిత హృదయాలతో...సహనంతో శాంతముగా పనిచేయ్యడానికి కిసానులు అంగీకరించలేదు.

1940 నుండి 41 వరకూ, కిసాన్ కాంగ్రెస్ అఖిల భారత ప్రాతిపదికమీద అహింసాయుతమైన స్వాతంత్ర్య సమరముకు తయారవమని ప్రజలనూ, సమరమును ప్రారంభించమని కాంగ్రెస్‌నూ, ప్రోత్సహించుటలో మునిగింది. కాంగ్రెస్ సమర ప్రారంభానికి చూపిస్తున్న సంకోచానికి కర్షక వర్గంలో విసుగూ అసంతృప్తి కలిగింది సమర ప్రారంభమునకు ప్రోత్సహించుటలోనూ కాంగ్రెస్ సంకోచంపట్ల విసుగుదల కనబర్చుటలోనూ కమ్యూనిస్టుపార్టీ కిసాన్ కాంగ్రెస్‌తో పాటుగానో అంతకంటే ఒక మెట్టు మీదుగానో ఉండేది. ఆనాటి, కమ్యూనిస్టు పార్టీ నాయకులే కిసాన్ కార్య నిర్వాహక వర్గాన్నీ, ప్లాండింగ్ కమిటీనీ, ప్రోత్సహించి పురికొల్పించి "కాంగ్రెస్ స్వాతంత్ర్య సమరాన్ని ప్రారంభించక పోవడం భారత స్వాతంత్ర్య విద్రోహానికి సంసూచనమైన పని" అని, 1941 అక్టోబరు లో ఒక ప్రకటన చేయించారు. ఇది దేశంలోని ప్రబుద్ధమ ప్రముఖ రాజకీయ పత్రంమీద ఖలపత్తరమైన నునిశిత దోషారోపణ అన్న మాట నిజమే! కాని కమ్యూనిస్టుల వెర్రి ఆవేశం ఆరోజులలో అలాగ ఉండేది.

అయితే కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శిస్తున్న యీ సామ్రాజ్య వాద ప్రతికూలభావం, జాతీయ సమరానుకూలభావం కూడా యీ వెర్రి ఆవేశం అంతా ... కాంగ్రెస్‌నుండి అధికతరంగా దేశభక్త పక్షాన్ని ఎమ అందులోంచి వేరుచేసి తనలోనికి ఆకర్షించుకోడానికీ, సంపూర్ణ జాతీయస్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న ఒక మహోన్నతసంస్థ — కాంగ్రెస్ — పలుకు అపకీర్తిని చుట్టడానికీ ఆపార్టీ చేస్తున్న వికృత కుతంత్రమనీ, పన్నుతున్న కుచ్ఛితమనీ అనాడుకాంగ్రెస్ రైతాంగము గ్రహించలేక పోయింది.

కొన్నాళ్ల తర్వాత కాంగ్రెస్ కిసాన్ వాదులు కమ్యూనిస్టు పార్టీ వ్యక్తి పరిత్యాగ్రహోద్యమానికి ప్రతికూలంగా ఒక క్రమనిర్ణయ

పద్ధతిని నడిపించిన విద్రోహక చర్యలూ వాటి అర్థమూ గ్రహించారు. తమ శ్రేణులలోంచి ఎవరూ పార్టీ లెవ్వివ గోతులలోకి దిగిపోకుండానూ, తమనుంచి ఆ మహోద్యమానికి భంగం రాకుండానూ జాగ్రత్త పడ్డారు.

కమ్యూనిస్టు పార్టీ సంజ్ఞామాత్రమైన వ్యక్తి సత్యాగ్రహోద్యమాన్ని విధ్వంసం చెయ్యాలని ప్రయత్నించి పేపినా, అది మొత్తం మీద నిర్ణీత పద్ధతులమీద, ఒక మహోజ్వల ఉద్యమంగా ప్రజలలోకి చొచ్చుకుపోయింది. అనుజ్ఞాదులైన 75 వేల కాంగ్రెస్ యోధులు సత్యాగ్రహించే ద్వితీయ మహా సంగ్రామానికి తమ విముఖతనీ, ప్రభుత్వం భాగస్వామ్యాన్ని బలవంతంగా యీ యుద్ధం పొల్గొనజేయటకు తమ ప్రతికూలతనూ, బాహాటంగా, నిర్భయంగా ప్రకటించేరు; దేశంలో సేటి సామ్రాజ్యవాద పాలనను అంతమొందిస్తామనే నిశ్చయాన్ని ఉద్ఘాటించారు.

క్రమశిక్షణతో పడిపించబడిన యీ మహోన్నత ఉద్యమాన్ని కమ్యూనిస్టు పార్టీ కూలద్రోయ్యడానికి ప్రయత్నాలు చెస్తుంటే కిసాన్ కాంగ్రెస్ వాదులు అనండంగా దానిలో పాల్గొన్నారు. ఈ దెబ్బతో కమ్యూనిస్టు పార్టీ పాశ్చిమ ద్విక్పిధాన్నీ' జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో సంపూర్ణ సాయకత్వం పహస్తున్న కాంగ్రెస్ సంస్థల న్యాయ గౌరవాల విహీనతనూ కిసాన్ వర్గం తెలుసుకోగల్గింది.

రష్యా మీద జర్మనీ దండెత్తిన ఆరునెలల వరకూ కమ్యూనిష్టుపార్టీ ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామాన్ని సామ్రాజ్యవాద ఆయుద్ధమే నని ఎంచింది; కిసాన్ కాంగ్రెస్, వాదులూ, కాంగ్రెస్ బ్రిటిష్ యుద్ధప్రయత్నముల పట్ల ప్రదర్శిస్తున్న సహాయ నిరాకరణ విధానాన్ని ఆంగీకరించి, భారత స్వాతంత్ర్య అవసరాన్ని ఉద్ఘాటించింది. అకారణం, భయంకరం, అమానుషం అయిన యీ దండయాత్రను విని భారతీయులు ఆన్నిపక్షాల వారూ నిశ్చాంత పోయారు.

రష్యా ప్రజలు ఆపేక్ష ఎదీపనమూ సాంఘిక అభ్యుదయకరమూ అయిన ప్రముఖ పరిశోధనలను కొన్నింటిని చేస్తున్నారు శ్రామిక ప్రజల సాంఘిక ప్రగతికై మందిదుగులు వేస్తున్నారు. అందు చేతనే సోవియట్ రష్యా ప్రజానీకానికి భారత స్వాతంత్ర్య

స్వరాజ్యవాదులూ, కిసాన్ కాంగ్రెస్ వాదులూ, సాధ్యమైనంతవరకూ సహాయం చేదామనుకున్నారు. కానిజానిస భారత దేశం ఏమి చెయ్యగలదు? సహాయం చేయగలిగివుంటేనూ సహాయం చేయాలంటేను భారతభూమి రష్యాకి బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వంద్వారా ఎలాగ సహాయంచేయగలదు? ప్రాథమిక పౌరసత్వపు హక్కులమకూడా తమకు యివ్వ నిరాకరించి, "యుద్ధంలో పాల్గొనుటా మానుటా" అన్న సమస్యనైనా స్వతంత్రంగా వారిని పరిష్కరించుకో నివ్వని బ్రిటిష్ సామ్రాజ్య వాదంయొక్క సహకారాన్ని భారతీయులు ఎలాగ ఆపేక్షించగిలరు? ఎలాగ అంగీకరించ గలరు? ఆందుచేతనే స్వతంత్ర భారత దేశం ఒక్కటే రష్యన్ ప్రజానీకానికి బలవత్తర సహాయం చెయ్యగలిగేదని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

రష్యా జపానులకు స్నేహం ఉన్నా చీనాలోని కమ్యూనిస్టు పార్టీ రష్యా సహాయార్థం జపాన్ సామ్రాజ్యవాదం మీద యుద్ధాన్ని బలవత్తరం చేసింది, అలాగే రష్యా బ్రిటిన్‌లకు స్నేహం ఉన్నా భారత కమ్యూనిస్టుపార్టీ రష్యా సహాయార్థం భారత స్వాతంత్ర్య సమరంలో అధికతీవ్రంగా పాల్గొండామనీ, బ్రిటిష్ సామ్రాజ్య వాదమును అరికట్టదామని నిశ్చయించుకుంది.

కాని 1941 నవంబరు డిసెంబరు నెలలో కమ్యూనిస్టు పార్టీ ఒక కుప్పిగంతు వేసిందిఒకకొత్త నినాదం బయల్దేర దీసింది ఈ యుద్ధం ప్రజాయుద్ధమని (ఈతమాపాకు) యీ నూత్న నినాదానికి అర్థమేమిటి అంటే, అనేక కథలను—అనేక రకాలుగా చెప్తారు

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీయే రష్యావిధానానికీ, ప్రయోజనాలకీ అనుగుణంగా భారత కమ్యూనిస్టుపార్టీని యీపిల్లిమొగ్గ వేయించి రాజకీయరంగాన్ని మార్చివేయమని ఆజ్ఞాపించిందనికొందరు అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ ఒకలండన్ ప్రతినిధి బ్రిటిష్ అధికారులు ధియోలీ డిటెన్షన్ క్యాంపులోనూ, బైటా ఉన్న భారత కమ్యూనిస్టు నాయకులను కలుసుకొని సంబంధ బాంధవ్యాలను కలుపుకోడానికి రయితు సహాయం చేరపానీ, మన కామ్రేడులు అవాటి నుంచీ మూర్ఖ నిర్వచనాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తూవారిని మరి కొందరు; అదేదీకాదు, యుద్ధ కారణం వల్ల అలస్యంగా

హిందూదేశం చేరిన లండన్ కపాలాలో హారీపాలెట్ వ్రాసిన వ్యాసం, ఇతర వ్యాసాలూ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం చేరగానే యీ గమ్మత్తు జరిగింది, అందుచేత ఆ వ్యాసాలే కమ్యూనిస్టుపార్టీ పిల్లి మొగ్గలకు రూఢీ అని మురిపోందరు.

ఏది ఎలాగవున్నా కమ్యూనిస్టుపార్టీకిమాత్రం నిజం తెలుసును. కాని అది మనకా నగ్నసత్యాన్ని చెప్తుందా?

"ఇలాగ భారతజాతీయతకు వ్యతిరేకంగానూ, సామ్రాజ్యవాదానికి అనుకూలంగానూ, తూరిపోయిందేమిటి మీ దృక్పథం?" అని కమ్యూనిస్టులను ప్రశ్నిస్తే వారు జబాబుగా చెప్పగలిగిందల్లా ఇదే. "రష్యాప్రపంచంలోని కార్మిక కర్షక జాతి అంతటికీ పితృదేశం అది కష్టాలలోవుంది. సామ్రాజ్యవాద ప్రభుత్వాలు బలసరాజ్యాల జనులపట్లా, పీడితప్రజల విషయంలోనూ, రంగుజాతుల విషయంలోనూ, వీళ్ళమైన ఫ్యాసిస్టుశక్తుల హీనప్రవర్తనకు తెగబడ్డా, అతి నీచంగా ప్రవర్తించినా, రష్యాకు సహాయార్థం ఆ ప్రభుత్వాలతో చెయ్యికలిపి ప్రబ్రధమంగా వాటికి సహాయం చేసినా తప్పులేదు. తూనపకోటి అంతా రష్యాకు సహాయార్థం పరుగులెత్తాలి. సోషలిజమ్ యొగ పురుషుడైన స్టాలిన్ సామ్రాజ్యవాద నాయకుడైన చర్చిల్‌తో చెయ్యికలపడంలేదూ? ఆలాంటప్పుడు భారత జాతీయ నాయకులు, రష్యా సహాయార్థం, బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో ఎందుకు సహకరించకూడదు?" అని.

"ఇలాగ జాతీయ నాయకులు సామ్రాజ్యవాదులతో కలిస్తే భారతదేశంమీదా, బలసరాజ్యాలమీదా, బ్రిటిష్ సామ్రాజ్యవాదపు పట్టూ, శక్తీ బలపడతాయి. అందువల్ల సామ్రాజ్యవాదులు ఆయా దేశాల ప్రజలను యింకా అధికంగా కొల్లగొట్టరాగి" అని మనం ప్రశ్నిస్తే, కమ్యూనిస్టుపార్టీ చెప్పగల ప్రత్యుత్తరం. "బ్రే. చర్చిల్ యీనాడు రష్యన్ శిబిరంలో వైదీ, వారిచేతి కీలుబొమ్మ అయిపోతున్నాడు. వారు గీసిన గీటు దాటలేడు. రక్షిత రష్యా రేపు విజయాన్ని చేపట్టి, బలసరాజ్యాల ప్రజానీకమునకు అత్యుత్తమ రక్షణకారిగా ఉంటుంది. చర్చిల్‌తో ఈ సామ్రాజ్యాన్ని వదలుకొమ్మని, ఆయా దేశాలకు స్వాతంత్ర్యం యిమ్మని అంటుంది కాని, వీటి పెంగతి ఆటగడం మాత్రమేస్తుందా?" అని.

కాని, అర్థవిహీనమైన అసంభవమైన ఈ ప్రత్యుత్తరం అయినా కమ్యూనిస్టుపార్టీ చెప్పబీలులేకుండా అయింది. రష్యా బ్రిటన్‌లమధ్య జరిగిన ఒక సంధి ప్రకారం, రష్యా బ్రిటిష్ సామ్రాజ్యంలోని అంత రంగిక వ్యవహారాలలో ఇరవై యేళ్ళవరకూ చెయ్యి వేసుకోవని హామీ యిస్తున్నది.

ఏది ఎలాగవున్నా, ప్రపంచంలోని అన్నిదేశాలలో లాగే భారతవర్షంలోకూడా, కమ్యూనిస్టుపార్టీ సూసోక్ నిర్వచనాలకే అనుసరించుటకు నిశ్చయించింది ఆపార్టీ తన నిశ్చయంవల్ల యీమధ్య ముఖ్యంగా యుద్ధం ప్రారంభమయ్యేక సామ్రాజ్యవ్యతిరేక సమర రూపంగా అభివృద్ధి పొందుతున్న బలసరాజ్యాలలోనూ జాతీ యతకు ఎంత పెద్ద దెబ్బతగులుతుందో ఎంత దారుణ పరిస్థితు లేర్పడుతాయో అని యోచించలేదు. ప్రజాస్వామికపాలన కోసం పోరాడుతున్నామని చెప్తూ, తమ బలస రాజ్యాలలోమాత్రం అధికా రాన్ని 'షేమైన్‌గారిసే' బలమని గట్టిగా పట్టుపట్టి కూర్చున్న సామ్రాజ్యంలోని బలస రాజ్యప్రజల హృదయాలలో, సామ్రాజ్య వాద వ్యతిరేక ఎన్నికోట్ల కాంక్షలను రేకెత్తించిన వర్ధాలలోనూ, సమర మార్గంలో పెట్టిన ప్రార్థనలలోనూ, తాము ఒకటన్న బాధ్యత కమ్యూ నిస్టు పార్టీ మర్చిపోయింది. సామ్రాజ్యవాద రాజ్యాలనుంచి వారు విజయం పొందేకొద్ది రష్యాసామ్రాజ్యవాదాన్ని పదిలపరుస్తామనిగాని, బలస దేశాల ప్రజ లకు స్వతంత్రం ఇప్పిస్తామనిగాని, ఒక నునిశిత వాగ్దానాన్ని, రష్యా హృదయపూర్వక సహాయంతో కమ్యూనిస్టు పార్టీ సంపాదించలేక పోయింది. పోనీ స్టాలిన్ అయినా మిత్రరాజ్యాలతో వారి బలస రాజ్యాలలో సిసలైన ప్రజాస్వామిక పాలనా నిర్మాణం గురించి యేమైనా నోక్కి చెప్పడా అంటే, అదీలేదు. పైగా, మిత్రమండలి "ప్రకటన"కు రష్యా కిక్కురుమనకుండా తన సంతకం పెట్టింది. ఆ "అట్లాంటిక్ చార్టరు"లో ఈవ సూత్రం బలస రాజ్యాల భావి ఆర్థిక అభివృద్ధికి నిశ్చయంగా హేయకరంకాదు. అట్లాంటిక్ చార్టరు భారత దేశానికి వర్తించదని చర్చిల్ అంటే, స్టాలిన్, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ, తమ ప్రతికూలతనైనా ప్రదర్శించలేక పోయారు.

పరిస్థితులన్నీ యిలాగవున్నా వీటిని కాదని భారత కమ్యూ నిస్టు పార్టీ రష్యాయందు తనకున్న భక్తి విశ్వాసాలకోసం తోటి

సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలను గురించి వదిలేసి, భారత స్వాతంత్ర్య సమరాన్ని, భారతీయ ఫ్రెంచ్‌ను బలిదానమియ్యి తల పెట్టింది. పోపీ, బ్రిటిష్‌యుద్ధ ప్రయత్నాలపట్ల కాంగ్రెస్‌లాగ తటస్థ విధానాన్నైనా అవలంబించలేదు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యూనయపూర్వక సహకారాన్ని సమర్పించింది ఆలాగ చెయ్యడంవల్ల ప్రపంచ కమ్యూనిజమ్, సోవియట్ రష్యాల శిబిరంలో సామ్రాజ్య వాదాన్ని బంచీగా కానూ పట్టివుంచేమనే మహానులు వైన వాదాన్ని ఆండిరినీ వమ్ముమంది. తనలాగే మోసంలోకి దిగమంది.

కిసాన్ కాంగ్రెస్ వాదులు మాత్రం కమ్యూనిస్టు పార్టీ వాద వను ఆంగీకరించలేక పోయారు: ఆంగీకరించలేదు వారికి భారత స్వాతంత్ర్యసంపాదనే ప్రధానసూత్రం. ఈప్రధాన బాధ్యత నిర్వహించ కనే, తక్కిన బాధ్యతలన్నీ వస్తాయన్నారు. వారికిరష్యాప్రియమైనదే; కాని, భారతదేశంప్రియతరమైనది. వారికి స్వాతంత్ర్యమును గోల్పోవ మున్నరష్యా ప్రజలస్వాతంత్ర్య సంరక్షణపవిత్ర కార్యమే కాని, 150 సంవత్సరములనుండి భారతదేశస్వాతంత్ర్యాన్ని అపహరిస్తున్న దురాక్రమణ, సామ్రాజ్యవాద ప్రభుత్వంనుండి స్వాతంత్ర్య సంపాదన పవిత్రతరకార్యము భారత ప్రజానీకం బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనేవరకూ భారత దేశానికి ఆర్థిక రాజకీయాభ్యుదయం నిజంగా ప్రారంభమే కిసాన్ కాంగ్రెస్ వాదులు గ్రహించే వారా విధంగ్వవాబోధించారు కూడా గ్రామిక జీవులైన రైతుకూలీలు ఆర్థిక రాజకీయ శక్తి సంపాదన ప్రారంభమగుటకు జాతీయ స్వాతంత్ర్య సముపార్జన మరతు. మానవ భారతీయులూ, యితర వలసరాజ్యాలలోని ప్రజలూ, వారి ప్రధాన కార్యకలాపంగా అంతర్జాతీయ బాధ్యతలను భరించడానికి ముందు, జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించాలి. వారు వారి దేశానికీ దాని అభ్యుదయకర సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ శత్రు, భంగమూ లేకుండా, ద్రోహంచెయ్యకుండా, జాతీయవిధులకంటే అంతర్జాతీయ విధులకంటే అంతర్జాతీయబాధ్యతలే ఉత్తమమైనవని ఆనలేదీవలేదు, చాప్య భారతభూమిలో ప్రోక్కవేయబడి, మానవ లంగా చూడబడుతున్న భారతీయులం తమకు జాతమదే ఆయిన పితృ భూమి లేదని ఎలాగ ఆనుకోగలము?

ఇంగ్లాండులో 18 వ శతాబ్దములో "సెటిల్‌మెంటు ఆక్టులు" (Settlement acts) ఉండేవి. వీటివల్ల పారిశ్రామికులు గ్రామాల లోనే ఉంచివెయ్యబడ్డారు. ఆ యాక్టులు రద్దుఅయితేకాని, వారి సంపూర్ణపారిశ్రామికులు అవలేరు. వీటి భారతీయుల స్థితి ఇలాగ లేకపోలేదు. వారు మొట్టమొదట స్వతంత్రులవాలి. వానితోపాటు వారిదేశమైన భారతవర్షం సామ్రాజ్యవాద అధికారంనుండి బైటపడాలి.అప్పుడు ఆ పరిస్థితులలోమాత్రమే. వారు మాతృదేశమని భారత భూమికి వందనం చెయ్యాలో, "పితృదేశమని"రష్యా కాళ్ళు పట్టుకోవాలో, నిశ్చయించుకోగలరు!

అందుచేతనే, కిసాన్ కాంగ్రెస్ వాదులు, అఖిలభారత కిసాన్ సంస్థ కార్యదర్శి శ్రీమతి భారతీదేవి రంగా సాయకత్వంక్రింద తాము జాతీయాభిమానమును విసర్జించమనీ, పలసరాజ్యాల స్వాతంత్ర్యనమకాన్ని విస్మరించలేమనీ చెప్పి, కమ్యూనిస్టుపార్టీ అండచేరుటకు నిరాకరించేరు.

కిసాన్ స్టాండింగ్ కమిటీ నాగపూర్‌లో సమావేశమైనప్పుడు కమ్యూనిస్టులు వారి ప్రజాయుద్ధ వాదాన్ని కమిటీకి అందించి, కిసాన్ ఉద్యమం పేరిట దానిని అంగీకరించమన్నారు. కిసాన్ కాంగ్రెస్ వాదులు తమ యావచ్ఛక్తినీ వినియోగించి ఆ ప్రతిపాదనను ఎదుర్కొన్నారు. ఆఖరుకు ఒక సమాధానం కుదిరింది భారతి జాతీయ స్వాతంత్ర్యమును గుర్తించి కార్యనిర్వహణకు పూనుకొనే ప్రాతిపదికమీద, శాంతియుతంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రజాస్వామిక జాతీయ ప్రభుత్వమూ, రాష్ట్రములలో సర్వజనాంగీకారమైన మంత్రివర్గములూ, ఏర్పడినప్పుడే యీయుద్ధం ప్రజాయుద్ధం అవగలదని. అవుతుందనిని- ఆ సమాధానం.

ఇది కిసాన్ కాంగ్రెస్ వాదులకు నిజమైన విజయమే! కిసాన్ వాదులూ, వారి సాయకులూ యీవిధంగా భారతజాతీయత పట్ల తమ తొన్న అనంత భక్తి గౌరవాలను ప్రదర్శించేరు; తమకు సోవియట్ రష్యా పట్ల నున్న పూనభూతిచేత తమ జాతీయ విధులనుండి వైరగుటకూ, కమ్యూనిస్టులకు లొంగిపోడానికి అంగీకరించమని ప్రకటించేరు.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆగస్టు(1942) లో సమావేశ మైనప్పుడు, యిలాంటి కారణాల చెరిసే యీ తీర్మానాన్నే ఆంగీక రించుటచేత ఇది సరియైనదనీ, జాతీయ పృక్ష్ధాన్ని అనుసరించే ఉన్నదనీ, నిశ్చయమైంది. కాంగ్రెస్‌కూడా కొన్ని షరతులతోనే సహకరించుటకు అంగీకరించిందిన్నమాట.

అంతేకాదు, కమ్యూనిస్టు పార్టీకి, తాను కిసాన్ సంస్థలమీద గట్టిపట్టు సంపాదించ గలిగినా, కిసాన్ ఉద్యమం పేరిట, బ్రిటీష్ యుద్ధ ప్రయత్నాలకు సంపూర్ణ సహకారమిచ్చే విధానాన్ని గాని, జాతీయాభియ విద్రోహ కరమైన విధానాన్ని గాని, కిసానుల ముందుంచి, వారి అంగీకారాన్ని పొంద ప్రయత్నించుటకు ధైర్యం చాలిందికాదు: ఇందుకు కారణం భారత కృషికప్రజానీకానికి తమ జాతీయోన్మేషం పట్లనున్న అధికమైన భక్తి గౌరవాలే! కిసాన్ కాంగ్రెస్ వారులు వీసంస్థలోనున్నా, లైటనున్నా, కమ్యూనిస్టులు కిసాన్ ఉద్యమాన్నికూడా బ్రిటిష్ సామ్రాజ్య వాదంతో పదుపు వృత్తికి దింపకుండానూ, కిసానులకు న్యాయ సమ్మతమూ, సహజమూ, అభ్యుదయ కరమూ అయినా జాతీయతను సోవియట్ రష్యా ఆశయాలకు బలి చెయ్యకుండానూ చెయ్యగిలిగారు.

భారత కిసాన్ వర్గాన్ని జాతీయాశయ విద్రోహానికి ప్రోత్స హించే ప్రయత్నాలలో కమ్యూనిస్టు పార్టీ పరాజయం పొందినా, చీటా పనిచేశానికి (మే 1942 లో) ఇతర కథనములతో ప్రయత్నించ పరిపిద్ధమయ్యే వీలరయింది.

అయితే అప్పటి కప్పుడే అఖిల భారత కిసాన్ సంఘము పోటీగా అనేక సంస్థలు బయలుదేరాయి; అసంస్థనుండి అనేక రాజకీయపక్షాలు విడిపోవడం ప్రారంభించెయి. ఇంతకుముందు చెప్పి నట్లు 1941 లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ అసంస్థనుండి విడిపోయి. అఖిల భారత ప్రాతిపదికమీద పోటీగా ఒక సంస్థను లేపదీసింది. మీరాయలాంటి కొన్ని వారాలలో యీ పోటీ సంస్థ అఖిల భారత మహాసభ జరుపబోతున్నది కిసాన్ కాంగ్రెస్ నాగపూర్ సమా వేశంలోచెప్పిన "కొన్ని షరతులకు లోబడి సహకారాన్ని ప్రభుత్వాని కిస్తాము" అని తీర్మానాన్ని నిరసిస్తూ భోగరాజు వాక్ అవుట్ చేసి పోయిండి.

అసలు సంస్థకు పోటీగా తమ సంస్థ నొకదాన్ని తయారు చేదామని ఆలోచనలు ప్రారంభించింది.

మరి, యిలాంటి పరిస్థితులలో కిసాన్ కాంగ్రెస్ సంస్థలో నిజమైన కర్షకులు అల్పసంఖ్యాకులై పోయారంటే ఆశ్చర్య మేముంటుంది! ప్రభుత్వ దమన నీతి చేతా, యుద్ధకాలంలో రైళ్లు మొదలైన సౌకర్యాలలోని యిబ్బందులవల్లా, బీటా సమావేశానికి సభ్యులను చేర్పించుటలోనూ, ప్రతినిధుల ఎన్నికలలోనూ, సరియైన పరీక్ష లేకపోయింది అంతేకాదు: ఇంతవరకూ కిసాన్ సంస్థలు కిసాన్ వర్గానికి సంజ్ఞామాత్ర సంస్థలుగా ఉండేటట్టే నిర్మించ బడ్డాయి కాని, ప్రత్యేక రాజకీయ పక్షాలూ, వాటిలోని అంతఃకలహాలూ, తమ ఆదర్శ ప్రాతిపదికల కొరకూ, బలాధిక్యత కొరకూ పడే పోటీలనూ, చికాకులనూ భరించగలిగినంత బలంగా నిర్మించ బడలేదు. అందుచేతనే జిల్లా, రాష్ట్రీయ కిసాన్ సంస్థల కార్య కలాపాలలోనూ, సభ్యుల చేర్పించుటలోనూ, ఎన్నికలలోనూ, క్రమమైన పరీక్షా, పెత్తనం లేవు. కిసాన్ సంస్థ ప్రారంభించిన మొదటి నాలుగు సంవత్సరాలలో నూ భారత జేకమంతటా యీ మహాసౌధానికి భవ్య కుడ్యం నిర్మించుటకు ఆచార్యరంగా ప్రయత్నించారు. ఆరోజులలో యీ సంస్థలోకి ___ పార్టీకి చెందిన ___ వ్యక్తులు వచ్చినా సరే, కిసానుల కవీసపు కోరికల ప్రజాళికను అమలుపరించి సామ్రాజ్యవాద వ్యతిరేక సమరంలో పాల్గొంటే చాలునని అనుకున్నారు.

కాని: కమ్యూనిస్టు పార్టీ యింతటి విశాల వ్యాదయంతోనే దు వారు యే సంస్థలో ప్రవేశించినా, వారి దృక్పథం ఒక్కటే ___ ఆ సంస్థలో అధికారమూ, ఉన్నత స్థానములూ కావాలి. ఈ సంగతి 1940-42 మధ్య కాలంలో కిసాన్ కాంగ్రెస్ వారులకు బోధపడింది. అప్పుడే వారికీ, కమ్యూనిస్టు పార్టీకీ మధ్య నిజమైన రాజకీయాభిప్రాయ భేదాలు వీర్పడ్డాయి.

బీటా సమావేశంనాటికి కమ్యూనిస్టుపార్టీ చాలా రాష్ట్రీయ సంస్థలను హస్తగతం చేసుకోగలిగింది అయితే, వారు పెద్ద పలలాగ జిల్లా తాలూకా సంఘాలను నిర్మించారనీ, కిసాన్ జనుల భక్తి గౌరవ విశ్వాసాలను చూరగొన్నారనీ అనుకోడం చాలాపొరపాటు. ఉదాహరణంగా: సంయుక్త పరగణాలలోనూ, పంగరాష్ట్రంలోనూ

అత్యధికంగా నున్న కమ్యూనిస్టు పార్టీ కిసాన్ సంఘాలనుచూడండి. వాటిలోకి రైతు జవాన్ని రానివ్వకూడదనే నిశ్చయంతో కిసాన్ ప్రాతినిధ్యం, వాటికి లేకుండా చెయ్యాలనే వాటిలోకి రానివ్వ లేదు. వాటిని 'పేరుకుమాత్రంవుండే' సంఘాలుగానే వుంచారు. మోసీ, ప్రాతినిధ్యంవున్న కిసాన్ కాంగ్రెస్ సంఘాలున్నాయి. వాటితో సోదరభావ నిర్మాణానికేవా కమ్యూనిస్టులు అంగీకరించ లేదు. ఆచార్య రంగా యీ రెండుపక్షాలకు చెందిన కిసాన్ సంస్థల మధ్య సౌభ్రాతృత్వ నిర్మాణానికి ఎంతైనా ప్రయత్నించారు; లాభం లేక పోయింది.

కమ్యూనిస్టులు, యీ పరిస్థితులలో, "ఉపాయాధిక్యత"తో కృత్రిమ బలంతో లీటా సమావేశానికి వచ్చారు. కిసాన్ కాంగ్రెస్ వాదులు సంయుక్త పరగణాలలోని సభ్యత్వం కృత్రిమ మైనదనీ, ఆరాష్ట్ర ప్రతినిధుల యెన్నికలు పేరునకు మాత్రమే జరిగిన ఒక మాయా నాటకం అనీ, వారిని ప్రతినిధులుగా ఎన్నుకున్న సంఘాలు కాగితంమీద మినహాయించి సజీవంగా ఎక్కడా లేవని చెప్పారు. అందుచేత సమావేశానికి వచ్చిన ప్రతినిధులలో నూటికో పంతుమంది నిజమైన ప్రతినిధులుగా లెక్కించ కూడదనీ, వారికి ఓటింగు హక్కు ఉండకూడదనీ అన్నారు. కాని లాభం లేకపోయింది.

దీనికి తోడుగా కిసాన్ కాంగ్రెస్ వాదులకు అనుకోని ఒక పరిస్థితి యేర్పడి కమ్యూనిస్టు పార్టీకి అధిక బలాన్ని యిచ్చింది. 1935-36లలో ఆచార్య రంగా అఖిల భారత కిసాన్ సంస్థ స్థాపిస్తున్నప్పుడు, స్వామీ సహజానంద సరస్వతీ, ఇందూలాల్ యాజ్ఞిక్, వారితోకలిసి కిసాన్ ఉద్యమంయొక్క విధానాన్నీ, కార్యక్రమాన్నీ నిర్ణయించుటలో చాలా సహకారం చేసారు. కాని, రానురాను, ముఖ్యంగా 1939 నుండీ, కమ్యూనిస్టుపార్టీ భారతదేశంలో బలపడ్డ తర్వాత, వీరిద్దరూ పార్టీ రాజకీయములను ఆధికంగా చెవిపట్టనిచ్చారు. 1940-41 లో వీరు జైలులో వున్నప్పుడు కమ్యూనిస్టుపార్టీ కిసాన్ పీఠిని 'ఎర'గా కబళించి వేసినట్లు కనబడుతుంది. జయిలులోనుండి వచ్చినతరువాతనుండీ వారిద్దరూ కిసాన్ ఉద్యమ దృక్పథంలో సమూల మైన మార్పులు కావాలని ప్రారంభించారు. వీరుచెప్పే మార్పులు కమ్యూనిస్టుపార్టీ ప్రజాయుద్ధ నినాదానికి చాలా దగ్గరగా వున్నాయి.

బీహారు రాష్ట్ర కిసాన్ వర్గం ఆంధ్ర తమిళ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వర్గాలనూ, ఇతర రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వర్గాలను, అనుసరిండకుండా, కమ్యూనిస్టుపార్టీ నిర్వచనాలను అనుసరిస్తుందని నిశ్చయమైంది; అందుచేత కిసాన్ కాంగ్రెస్‌లో చీలికలు వచ్చాయి.

బీటా సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ నాగపూర్ సమావేశంలోకంటే రెండుమంత్రాలు హెచ్చుగా చదివింది — జాతీయ నాయకులు క్రిప్స్ ప్రతిపాదనలను శిరసావహించలేదని విచారించింది: స్వయం నిర్ణయాధికార సూత్రం పేరిట ముస్లింలీగుకు "పాకిస్థాన్" యిచ్చివేయమంది; జాతీయ స్వాతంత్ర్య సమరం ప్రారంభించాలనే గాంధీజీ ఉద్దేశానికి భయకంపిత అయింది; గాంధీజీ ప్రారంభించిన "క్విట్ ఇండియా" అనే నినాదం దేశానికొక శాపమనిఅంది;

అంతటితో కమ్యూనిస్టులు ఆగలేదు; కిసానులు సరాజ్య సమరంలో నాయకత్వం వహించాలనే భావం పోయింది! సామ్రాజ్యవాద దురాక్రమణమీది అసహ్యంకూడాపోయినది! గాంధీ రాజకీయాలపట్ల కిసాన్‌లు జాగ్రత్తగా ఉండాలనీ, ఆద్యతనభావిలో జరుగబోయే జాతీయ సమరానికి వ్యతిరేకంగా కిసాన్ ప్రజాసీకం పోరాటం జరిగించాలనీ, కూడా ప్రతిపాదించారు!

1933 నుండి నేటివరకు కమ్యూనిస్టులు తాము భారతజాతీయత కోసం పాడిన ప్రతీ పాటకూ, చేసిన ప్రతీ ప్రకటనకూ, యీనాటి తమవాదం వ్యతిరేకంగా ఉన్నదని అంగీకరించలేదు లెనిన్‌యొక్క యుద్ధాన్ని గురించిన వ్యాసానికీ, యింతవరకూవారు చెప్పినవిప్లవాపజయ ప్రవృత్తి (Rveolutionary defeatism) సిద్ధాంతానికీ, ఈవాదం సంపూర్ణంగా వ్యతిరేకమన్న సంగతిని వారు గుర్తించలేదు. అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీయొక్క పలసరాజ్యాల ప్రణాళికనే, వీరి మూతన ప్రతిపాదనలు తప్ప అంటున్నాయని అయినా "భాష్యం" చెయ్యలేదు. వారు మాస్కో నిర్ణయాలకే బద్ధులయారు రష్యా ప్రయోజనాలనే గుర్తించారు.

కాని కిసాన్ నాయకులకు నగ్న సత్యం బోధపడింది కిసాన్ సంస్థకూడా రాజకీయ విచారాలకు రంగ భూమి ఎలాగ అయిందో, కమ్యూనిస్టులు ఒక్క కిసానులనే తమ పక్ష ప్రయోజనాలకోసం

రహస్య ప్రయోజనాల కోసం ఎలాగ కొల్ల గొట్టాలని ఆశిస్తు న్నాడో బోధపడింది. ఆంతేకాదు కాంగ్రెస్‌కూ ఆలాంటి యితర రాజకీయ పక్షాలకూ వేరుగా ప్రత్యేకంగా ఉండేబట్టు కిసాన్ వర్గాన్ని ప్రత్యేక రాజకీయ ప్రమాణంగా నిర్మింప చూసుటలో తాము చేపిన పోరాటాను కిసాన్ కాంగ్రెస్ నాయకులు గ్రహించేరు మూస్లిమానస పుత్రులైన కమ్యూనిస్టుల చేతా, బ్రిటిష్ మానసపుత్రు లైన మితవాద వాదుల చేతా, ఉద్యోగాధికార బంధా వరుల చేతా పీడింపు బడుతున్న బానిస భారత దేశంలో రెండే రెండు పక్షాలు రెండేరెండు బంధాలు ఉండగలవని కిసాన్ నాయకులు గ్రహించారు. ఆ రెండు బంధాలలో, రెండు పక్షాలలో ఒకటి స్వాతంత్ర్యానికి తీసుకువెళ్తుంది రెండవది బానిసత్వానికి తీసుకువెళ్తుంది మొదటిది దేశభక్తులదీ, రెండవది దేశద్రోహులదిని.

ఆచార్య రంగా 1945 మార్చి 11వ తేదీని కారాగారం విముక్తులయ్యారు. బీటా సమావేశానికి వారు హాజరగుట కిసానుల అదృష్ట బలం. కిసాన్ కాంగ్రెసు వారులకు వారు మార్గదర్శకులై, సరియైన మార్గంలో నడిపేరు. వారి అధ్వర్యాన కిసాన్ కాంగ్రెసు, కమ్యూ నిస్టు పార్టీనీ, దాని మిత్రులు స్వామీజీ, యూజుక్ జీలనూ ఎదిరించి నిలబడి, నాగపూర్ సమావేశం ఉద్ఘాటించిన "ఎరతులకు లోబడి సహకారి మిస్తా" మనే తీర్మానానికి మించి అధికంగా వెళ్ల కుండా చెయ్యగలిగారు; కమ్యూనిస్టులు తమ ప్రణాళికను ఉపసంహరించుకొనేటట్టుచేశారు కిసాన్ కాంగ్రెస్ ఆనాటకు ముందే ప్రజారక్షణ సమితులను యేర్పాటు చేసి, జయప్రదంగా నిర్వహిస్తున్నది. ఈ సమితులయేర్పాటులో తప్ప అధికంగా ప్రభుత్వంతో నిత్య సంబంధాలు పెట్టుకో కూడదని కిసాన్ నాయకులు యీ సమావేశం చేత ఒక నిర్ణీత గీయించారు

ఈ అవజయం కమ్యూనిస్టులను చాల కలత పెట్టింది. కిసాన్ నాయకులను వారు తమపంజాదిప్పి గోల్ల రుచిని చూపించగల మహాదవ కాశం కోసం నిరీక్షిస్తున్నారని బోధ పడిపోయింది, కిసాన్ సంఘ ప్రజాస్వామిక భ్రాతి పదికకూ, అభివృద్ధికీ కమ్యూనిస్టులు అడ్డుతగులు తుంటే, అసంస్థలో వారితో కలిసి తాము ఆట్టే కాలం ఉండలేమని కిసాన్ కాంగ్రెస్ వాదులకు స్పష్టమైంది. స్వామీజీ కమ్యూనిస్టులతో

కలిసి ఉన్నారు కాబట్టి, కమ్యూనిస్టులు కిసాన్ వేదికనుండి చేసే ప్రజాయుద్ధం నినాదం ప్రజానీకంలోకి రాకుండా చెయ్యడం కిసాన్ కాంగ్రెస్‌కు అసాధ్యమైంది. కమ్యూనిస్టులు ఎలాగ రైతులను కాంగ్రెసు నుండి వేరుచేసి, తమ లోకి ఆకర్షించుకోడానికి ప్రయత్నిస్తున్నారో వారికి విశదమే. అందుచేతనే కిసాన్ కాంగ్రెసువాదులు కిసాన్ సంస్థ నుండి కమ్యూనిస్టులను బైటకు త్రోసి వేయటకోశాము బైటకు వచ్చివేయటకో, తగిన అవకాశం కోసం నిరీక్షించారు.

అఖిల భారతజాతీయ కాంగ్రెసు సమరాన్ని ప్రారంభించుటకు నిశ్చయించింది.నుప్రసిద్ధ ఆగస్టు (1942) తీర్మానానికి కిసాన్ కాంగ్రెసు బేషరతుపెట్టి నుస్వాగతం చెప్పింది. కమ్యూనిస్టులు మాత్రం యిదంతా గాంధీజీ ఆడే "జూదం" అన్నారు;

కాంగ్రెస్ మీదటా, భారత జాతీయ ప్రజానీకం మీటకూ, ప్రభుత్వం తన "ఓబిలీ శక్తులను" ప్రయోగించింది — ఆ నాటికి కిసాన్ కాంగ్రెస్ స్థానం భారత జాతీయతా రక్షణార్థం పోరాటం సాగిస్తున్న యోధ కిసాన్ ప్రజానీకం ప్రక్కనూ, కాంగ్రెస్ ప్రక్కనూవుంది, కమ్యూనిస్టులు మాత్రం ప్రజానీకాన్ని బలి పెట్టడానికీ, జాతీయ రక్షణలకు విద్రోహం చెయ్యడానికీ, తమ యావచ్ఛక్తినీ వినియోగించారు. బాధల పడుతున్న ఆ అమూల్య ప్రజానీకం పతనం కానికి రక్షణగా కమ్యూనిస్టు పార్టీ, ఆపార్టీ చేతులలో కీలుబొమ్మలైన దాని అధ్యక్షుడూ, కార్యదర్శీ చేసిన యీ విద్రోహానికి బదులుగా కిసాన్ కాంగ్రెస్ ఒక్కమాట అయినా ఆడలేక పోయింది.

కిసాన్ స్టాండింగ్ కమిటీ అక్టోబరు నెలలో బొంబాయిలో సమావేశమై ఒక తీర్మానాన్ని అంగీకరించింది.

ఆ తీర్మానం: బ్రిటీష్ సామ్రాజ్య వాదుల కెదురునిలిచి, స్వీయ రక్షణ మార్గాలను అవలంబించిన దేశభక్తి పరులైన కిసానులను కిసాన్ వర్గం నుండి వేరు చెయ్యాలని.

ఈ తీర్మానానికి అర్థం: కిసాన్ వర్గాలలోనున్న కిసానులు దేశభక్తి పూరితులైన సోదర కిసానులకు విద్రోహం చెయ్యాలని.

దానినే కిసాన్ కాంగ్రెస్ వాదులు (కిసాన్ దేశభక్తులఎడల) "మహా విద్రోహం" అని అంటారు.

కిసాన్ సంస్థ యీ విధంగా తన పట్ల కిసానులకుండే భక్తి గౌరవాల పేరిట కిసానులమీద మహా దోషాలను ఆచరిస్తుంటే, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మరి భరించ లేక పోయారు; కిసానుల పట్ల యింతటి విద్రోహకరమైన మార్గాన్ని చూప సాహసించిన యీ సంస్థనుండి రాగల భ్రమ, ప్రమాదాలను కిసానులకు చెప్పి, జాగ్రత్తగా ఉండమని హెచ్చరించి నిశ్చయించారు. కమ్యూనిస్టులు యీ సంస్థలో ఉండి దాని మీద అధికారం చెలాయించ గలిగినంత కాలం, యీ సంస్థ కిసానులను జాతీయ పంథానుండీ, సామ్రాజ్య వాద వ్యతిరేక ధర్మాలనుండీ, వేరుగా నడిపిస్తుందని స్పష్టమై పోయింది.

వెంటనే కిసాన్ నాయకులందరూ కలసి యీ సంస్థను త్యజించి బైటకు వచ్చేశారు. వలస రాజ్యాల జాతీయతి మీదా కాంగ్రెస్ ఉద్ఘాటించే సామ్రాజ్యవాద వ్యతిరేక బోధనలమీదా భక్తి గౌరవాలున్న అరు రాష్ట్రీయ సంస్థలు వారి అడుగు జాడలలో నడిచేయి, యీ సంస్థతో మున్న సంబంధ బాంధవ్యాలను బాహాటంగా తెగగొట్టు కొన్నాయి.

వీరందరూ అప్పుడు ఆ శుభ ముహూర్తంలో ఫైజ్‌పూర్ కిసాన్ కాంగ్రెస్ సమావేశంనాటి జాతీయాదర్శములనూ, విప్లవ సిద్ధాంతాలనూ పింహావలోకనం చేశారు. 1942 నాటి జాతీయ విప్లవ ఆదర్శముల ననుసరించి కిసాన్ కాంగ్రెస్‌ను పునర్నిర్మాణం చేశారు.

ఇది కిసాన్ కాంగ్రెస్ జన్మ వృత్తాంతం.

కిసాన్ శ్రేణులలో కమ్యూనిస్టులకు స్థానమిచ్చి, వారితో సహకరిస్తూ పనిచేసిన యీ 8 ఏళ్లలోనూ కిసాన్‌లకు వారితోనున్న అనుభవములనుండి కిసానీలు కొన్ని ముఖ్య పాఠాలను నేర్చు కున్నారు. వాటిలో ముఖ్యమైన పంక్తులు యివి—

చరిత్ర ప్రసిద్ధమైన కమ్యూనిస్టుల కిసాన్ వ్యతిరేకదృక్పథంలో మార్పు ఏమీలేదు. వారు రైతు ప్రజానీకపు భావాలూ, అవసరాలు మీదా, ప్రారంభ కుతూహలం, ఉద్వేగాల మీదా, ప్రజా సహకారం మీద ఆధార పడిన కిసాన్ సంస్థను ప్రజానీక ప్రతిపత్తి మీద నిర్మించటానికి మనస్ఫూర్తిగా ప్రయత్నించరు.

ప్రత్యేకమైన వ్యక్తిగా కాని, జాతీయ విప్లవ శక్తులకు అంత ర్యాహిసులుగా గాని, శ్రామిక రాజకీయ చైతన్యం, సంఘ స్వభావం కృషిపై విశ్వాసం, అభివృద్ధి చెందడమంటే కమ్యూనిస్టులకు తగని భయం.

శ్రామికవర్గం తమంతట తామే ఆలోచించుకొని, రాజకీయశక్తి చేబట్టుటకై ఒక రాజకీయ కార్యక్రమాన్ని నిర్ణయించుకొని, కాంగ్రెస్ సంస్థద్వారా పనిచేసినా స్వాతంత్ర్య సంపాదనానంతరం కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య సంపాదనకు ప్రయత్నస్తారన్నా, కమ్యూనిస్టులకు యిష్టంలేదు

వారు కిసాన్ రాజకీయాలూ, రాజకీయశక్తి, త్వరితగమనంతో అభివృద్ధి పొందకుండా ఆరికట్టుటకు ఆశిస్తున్నారు...లేకపోతే ఏకైక కూలీ సయంతృప్తి సంపాదన కష్టమూ,ఆలస్యమూ అవుతుంది. రష్యాలో లాగే యిక్కడ కూడా కిసాన్‌లను నీర్లుగా జేసేవకులుగానూ, కష్టాలు కొట్టుకొని జీవించేవారిగనూ ఉంచి, కూలీ సంఘాలూ వారికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీ...రాజ్యాన్ని, సంఘాన్నీ ఏలాలని వారి ఆకాంక్ష.

ప్రజాస్వామికంగానూ, అభ్యుదయకరంగానూ అభివృద్ధి పొందకుండా ఉండేటట్లు చూడడానికి దేశంలోని అన్ని కిసాన్ సంఘాలలోనూ కమ్యూనిస్టు పార్టి తన మనుష్యులను ప్రవేశపెట్టింది.

తమ భాగుకోసం తమ నాయకత్వం క్రింద ఉండడానికి విశాలమైన రాజ్యాల స్వాతంత్ర్య సంపాదన మీద మనిషిత దృష్టి లేకేలేదు కమ్యూనిష్టులకి.

కమ్యూనిస్టులకు శ్రామికవర్గం అంటే ప్రతికూలత, విముఖత, దూరభినూనం, జన్మతః ఉన్నవి...1938వ సంవత్సరం వరకూ భారతకిసాన్ వర్గాన్ని ముట్టడానికైనా అంగీకరించలేదు...అయితే ఆసాముకిసాన్ సంస్థలలోకి వారు రావడానికి కారణం _ కిసాన్ సంస్థలకు సత్యమైన అభివృద్ధి లేదనీ...అసంస్థలు కాగితం _ మీద _ నామ్‌కే వాస్తేగా ఉన్నాయిగాని, సజీవంగా ఎక్కడా లేవనీ...బుజువు చేయ్యడానికీ, వాటిని జాతీయ నాయకత్వం నుండి తప్పించి తప్పుమార్గాలు పట్టించడానికీ మాత్రమే.

వారికి వలస రాజ్యాల జాతీయతలోగల విప్లవశక్తి బోధపడలేదు. వలసరాజ్యాల జాతీయ విప్లవాన్ని కూలీ వర్గవిప్లవం యొక్క విభాగంగానూ, ఉప ఫలితంగానూ తప్ప దానికి వ్యక్తిగతమైన శక్తి యిచ్చి యోచించలేదు. వారి దృష్టిలో కూలి వర్గవిప్లవమూ, దాని సర్వతోముఖ సంస్థాపనపొందిన సోవియట్ రష్యా సంపూర్ణప్రాధాన్యం వహించినవి; ఎల్లప్పుడూ వాటినే బలపరచాలంటారు; జాతీయ విప్లవం, వలసరాజ్య ప్రజానీకం వాటి ప్రయోజనాలకు ప్రతికూలం అయితే, జాతీయవిప్లవాన్నీ వలసరాజ్య ప్రజానీకాన్నీ వాటికి (అంటే సోవియట్ రష్యాకు) కూలీవర్గవిప్లవానికీ బలిపెడతారు. సామ్రాజ్య వాదానికీ, ఫాసిస్టు దృక్పథానికీ వ్యతిరేకంగా వారు చేసే ప్రకటనలూ, కృషీ వలసరాజ్య ప్రజలనూ, పీడితప్రజలనూ, తమ వర్గ ప్రయోజనాలకోసం, సోవియట్ రాజకీయాలకోసం లాగుకోటానికే కమ్యూనిస్టులు "బుగ్గలూ" వేసుకొనుట, ఈర్ష్యతిరేకపు సోవియట్ ప్రయోజనాల కుపకరించినంత వరకే!

అందుచేతనే కిసాన్‌లు నిజమైన జాతీయ స్వాతంత్ర్యాన్ని కోరితే... కమ్యూనిస్టులను వదిలక తప్పదు.

కిసాన్‌లు స్వతంత్ర భారతభూమిలో నిజమైన, శక్తివంతమైన రాజకీయబలం అపేక్షిస్తే...కిసాన్ మజదూర్ ప్రజారాజ్య స్థాపన ఆకాంక్షిస్తే ... వీటి అన్నిటికీ ముందుగా; అతిస్వల్పమైన వ్యక్తిగత కూలీవర్గ ప్రయోజనాలకూ, కూలీవర్గ సంరక్షకులమని స్వయంనిర్ణీతంగా దొంగజేకుంటున్న కమ్యూనిస్టుపార్టీ ప్రయోజనాలకూ, బలి ఆగుటకు అంగీకరించకపోతేనూ ... కమ్యూనిస్టు రాజకీయాలను పరిత్యజించవలసిందే!

1942 ఆగస్టు నుండి కమ్యూనిస్టులు కిసానుల ఆర్థిక అంతస్థు పునాదులనుండీ పెరికి పారవేయడానికి ఎన్నెన్ని చేశారో, కిసానులు వీవాటినైనా మరిచిపోగలరా? కూలీవర్గ ప్రయోజనాలకూ, ప్రాంజీ వర్గ ప్రయోజనాలకూ కిసాన్ ప్రగతిని బలిపెట్టారు; పారిశ్రామిక కూలీల జీతాలు హెచ్చుఅవాలని పోరాడుతూ...అందుకుతగినట్టు ధాన్యం ధర హెచ్చుఅగుటకు అడ్డుచేప్పారు. యుద్ధ ఋణపత్రాల కొనుగోలుకూ, పంజాబ్‌లో "అవాంఛనీయ" విధానానికీ (Self denial policy) సహాయంచేసి, కిసానుల ఆర్థిక వినాశనానికి తోడ్పడ

డ్డారు అవ్యాయమైన ధాన్యపు రిక్విజిషన్‌లనూ, అనిర్ణీత ధాన్య పంపాదనా (Arbitrary procurement) కిసాన్‌ల నెత్తిని పులుముటకు ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం యిచ్చేరు.

ఈ విధంగా భారత కమ్యూనిస్టులు తమ కిసాన్ సంస్థలను కిసాన్‌లపైబడి మేత మేయుటకే వినియోగించారు. అసంస్థలు భారత దేశ రైతాంగానికి గుండెల మీద కుంపటిలా అయినాయి

అయితే...ఇది కూడా కర్షక వర్గానికొక మహాదాశిస్సే!

కమ్యూనిస్టులను కిసాన్ సంస్థలలోకి బ్రోరబడనిమ్మంట చేత... దారిని ఆసంస్థలో అధికారం చేలాయించ నిమ్మంట చేత...కిసాన్ సంస్థలను కొల్లకొట్టుకోనిమ్మంట చేత...ఉండే ప్రయోజనం చేనిటో భారత కర్షక వర్గం కన్ను విప్పి చూచి గ్రహించింది చాలు

2

విష బీజాలు

స్వాతంత్ర్యం పూర్వం మనం రైతాంగానికి సంబంధించినంతవరకూ కమ్యూనిస్టు పార్టీ మన స్వతంత్ర్యాన్ని బలిపీఠించి, దాని ఉద్దేశాలు మాచాం. ఇక, ఈనాడు భారత కమ్యూనిస్టులు వారి జాతీయకిపట్ల రైతాంగం యెడల వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాన్ని, నీతి నియమాలు లేని ఎత్తులనీ, వీటిని తిప్పికొడ్డుతున్న ఆదిగ్ధ ప్రతిపదికలనూ, లో లోపల పనిచేస్తున్న శక్తులను, పరీక్షిద్దాము.

ఏనాటికైనా భారత కమ్యూనిస్టులు బలప రాజ్యాల విప్లవం యొక్క సంపూర్ణ భావాన్ని, దాని ప్రముఖ విశ్వవ్యాప్తినీ, గ్రహిస్తారని ఆశించాము; బలప రాజ్యాలలో విప్లవవర్గ ప్రథమశ్రేణి రైతులదే అని గ్రహిస్తారను కున్నాము; కార్మిక వర్గనాయకత్వంలో రైతు ఐక్యాన్ని ఏచిన్న లభాగంగానో ఉంచాలనే ఉద్దేశంతో సాంఘిక విప్లవానికి రైతు సంఘాలను అంటగట్టాలనే తప్పుడు భావాన్ని పాశ్చాత్య

వాడనకు వేరుగానుండి, వలస రాజ్యాలలోని కమ్యూనిస్టులైనా రైతు సేవ చేస్తారేమోనని భావించాము. కాని, యీ ఆశలన్నీ నిరాశ లైనాయి.

ఇందుకు కారణం — ఏనాడో మార్క్స్ లెనినులు కర్షక వర్గానికి వ్యతిరేకంగా ప్రకటించిన దురభిమానాలను, భయాలను కమ్యూనిస్టులు వదలివేయకపోవడం, క్రమానుగతంగా వస్తున్న కర్షక వర్గ వ్యతిరేక భావాలను వదలి పైకి వెళ్లలేక పోవడమే.

చైనా పరిస్థితులను, భారతదేశంలోని అనుభవాలను, మనం దృష్టిలో ఉంచుకుంటే, కమ్యూనిస్టులు ఆనాటినుండే వారి వెర్రి ఆశ అయిన కార్మికవర్గ నియంతృత్వం కోసం మాత్రమే తొందరపడే వారని, రైతులను కొల్లగొడుతున్నారని, యీనాడు మనకు బోధ పడుతుంది.

భారత దేశపు జనాభా 40 కోట్లలోనూ నూటికి ఎనభై మంది రైతులే. భారత కమ్యూనిస్టు పార్టీని అసంఖ్యాకమైన రైతాంగపు ఆకాంక్షలనూ, సౌభాగ్యాన్నీ, నాశనంచేయ నిశ్చయింప జేసి, ఆ పార్టీని భారత జాతీయతకు, రైతాంగానికి వ్యతిరేకంగా పనిచేసే మాయలమారి సంస్థగా మార్చగలిగిన రైతువర్గ వ్యతిరేక భావాలూ, దురభిమానాలూ, భయాలూ, ఏవి ?

సామ్యవాద భావాలను సంస్కరించిన మార్క్స్, ఏంగిల్స్, యిద్దరూ తుదకా రైతులకు, వారి విప్లవ అంతస్తుకూ, అవసరాలకూ, ధారణా శక్తికీ, ప్రపంచ సాంఘిక విప్లవంలో వారి స్థానానికీ, — వీటి అన్నిటికీ వ్యతిరేకంగా, దురభిమానాలతో నిర్ణయాలు చేశారు. ఈ దురభిమానాలకు నిదర్శనం లేదు; అవి చరిత్రకు వ్యతిరేకములు కూడా.

మొట్టమొదట 1848 లో వీరిద్దరూ కమ్యూనిస్టు ప్రణాళికలో తమకు కర్షక ప్రజా వర్గాలలో విశ్వాసం లేదని ప్రకటించారు. "ప్రజ" అంటే, ఉద్యోగస్తులూ, మేధావంతులూ, పారిశ్రామికులూ, విద్యాధికులూ, వీరందరి కూటమి అయిన వర్గం.

ఆనాడు వాయి కర్షక ప్రజా వర్గాల గురించి యీవిధంగా వ్రాశారు "మధ్య తరగతిలో క్రిందివర్గాల చిన్న చిన్న ఉత్పత్తిదారులూ దుకాణదారులూ, రైతులూ — వీరందరూ మధ్యతరగతి విభాగాలుగా

తమ స్థితులు నశించిపోకుండా ఉండాలని మాత్రమే బూర్జువావర్గానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తారు. అందుచేత వారు విప్లవవాదులు కారు; సూర్పును అంగీకరించని ఛాందసులు మాత్రమే! అంతకంటే అధికం—వారు విప్లవ వ్యతిరేకులు కూడాను. వారు చరిత్ర చక్రాన్ని వెనుకకు తిప్పదామని ప్రయత్నిస్తారు. వారు ఎప్పుడైనా విప్లవ వాదులు కాగల్గితే, అద్యతన భావిలో కార్మికవర్గంలోకి తప్పని సరిగామారవలసి వస్తుందనే నమ్మకమే అందుకు కారణం...అంటే, వారు వారి హక్కులను సంరక్షించుకోరు; దృక్పథాన్ని వదలుకోటం కార్మికవర్గపు పంథా అనుసరించడానికి మాత్రమే!"

"కాపిటల్" అన్న గ్రంథంలో రైతాంగము గురించి "మార్క్స్ ఉవాచ" అని ఏజంట్లు యీవిధంగా వ్రాశాడు:

"అనాగరికుల పాంథిక వ్యవస్థలోని అసభ్యతనూ, సరసత లేకపోవడాన్ని, నాగరిక జీవితంలోని అనంతకోటి దరిద్రాలతోనూ, బాధలతోనూ, మేళవింపుజేస్తూ, మానవ సంఘానికి నగట పైటవేసే నిలబడిఉన్న సభ్యతలేని ఒక ప్రత్యేకవర్గం యిది."

"ప్రపంచరైతాంగపు సవాల్" (The Challenge of the World Peasantry) అన్న గ్రంథంలోనూ, "జాతీయవిప్లవ మార్గపు ముఖ్యమైనపంక్తులు" (The Outlines of the National Revolutionary Path) అనే గ్రంథంలోనూ అచార్యరంగా ఈతప్పుడు వాదాన్ని అంతటినీఖండించారు. యీ చరిత్రకు వ్యతిరేకమని, రైతులకూ, చేతిపని వాండ్లకూ హానికరమని, రూజ్వెల్టుచేయబడింది సెర్వియన్ రచయిత ట్రిబిచేవిచ్ తాను వ్రాసిన "లివింగ్ స్పేస్" (Living space) అన్న గ్రంథంలో యీ వాదాన్ని దుయ్యబట్టెడు

ఈ వాదాన్ని గూర్చి —

మొదటి సంగతి ధనికవాద విజయంవల్ల ఊరూ పేరూ లేకుండా పోతుందేమో ననిభయపడ వలసిన వర్గంకాదు రైతులది. ఎందుచేతనంటే వ్యవసాయానికి కావలసిన పనిముట్లను, వ్యవసాయ సంపదను, వ్యక్తిగతమైన ఆస్తిగాలెక్కిస్తుంది కమ్యూనిస్టు ప్రణాళిక. ...పీటిమీద సెమ్మదిగా, అధికంగా, హక్కులను సంపాదిస్తూ బలపడుతూ ఉన్న యీనాటి స్వతంత్ర రైతువర్గంకూడా అధునాతన కూలీవర్గమువలెనే అధునాతన ధనికవాదము యొక్కసృష్టియే.

రెండో పంగతి – కర్షక వర్గం మధ్యతరగతిలోని ఒక పక్షం గానో, ఒక విభాగంగానో లేదు; పనిక వాదాన్ని మెయిట నశింప జేయడానికే, సర్వాత్మ దానికి వారసులవడానికి, కార్మిక వర్గానికి ఎంత హక్కుఉందో, అంతే హక్కుఉన్న ప్రత్యేక వర్గంయిది. ఆసియా ఖండంలోనూ, ఆఫ్రికా ఖండంలోను చేలి పనివారల వర్గం డా యిలాంటిదే!

రైతువర్గం బాని భాగ్యంలేని వర్గం అనీ, విలయం కాక తప్పదనీ, మార్క్స్ తొందరగా చేసిన నిర్ణయం తప్పు: యీ సంగతిని చరిత్రకూడా రజువు చేసింది. అందుచేత వారు విప్లవ వాసులు కారనీ, మార్పు కోరని భాండమని మార్క్స్ చేసిన సిద్ధాంతం ఘోరమైన దోషం.

ఇక రైతులు సిగ్గుని సరిగా కార్మికవర్గంలోకి మారిపోతారనే మార్క్స్ వాదం కూడా తప్పుల తడిక. ప్రామాణ ప్రజాస్వీకం లోని అధికతర భాగాలూ, పారిశ్రామికంగా వెనకొండిన దేశాలలోని కార్మిక వర్గంలోని భాగాలు కొన్ని, కేవలం వేరుగా స్వతంత్రంగా, ఆర్థికంగా సమృద్ధి తాము పోషించుకోగల శక్తిలో ప్రత్యేక వర్గాలుగా తయారు అవుతున్నాయి వీటికి కూడా సక్రమ నిర్మాణం, వర్గ చైతన్యం, ప్రత్యేకమైన తాహతూ, ఉన్నాయి.

సోవియట్ రష్యాలో రైతులను రైతులుగా ఉంచకూడదని, వారిని నశింప చెయ్యాలని, కార్మిక వర్గంలో మిళితం చేయ్యాలని ప్రచండమైన ప్రయత్నాలు జరిగాయి వారి వర్గ సంఘాలను నిర్మించుకొనే పాటి హక్కుకూడా వారికి లేదన్నారు; సమిష్టి వ్యవసాయాన్ని, కోటి యంత్రాల సహాయంతో నడపబడే వ్యవసాయాన్ని ప్రవేశపెట్టారు

కాని, యీ వాటికీ అదేశంలో కర్షకులు ప్రత్యేకంగానూ వేరుగానూ ఉన్న పరిగతిగానే ఉన్నారు కార్మికవర్గంతో కలిసి పోవుటకు అంగీకరించ లేదు కర్షకులు అనుసరించే వృత్తి పల్లనే ఆ వర్గానికీ, కార్మిక వర్గానికీ ప్రత్యేక విశిష్టతలలోనూ, గుణాలలోను, భేదం విర్పడు ఉన్నదనీ, కర్షక వర్గానికి ప్రత్యేకం విభిన్నం, వర్గ

గతం అయిన ప్రయోజనాలున్నాయనీ, పాత మూఢాలను పట్టించే బోల్షివిక్ పార్టీ గుర్తించలేదు. కాని, ఆ సంగతి ఆచ్చటి రైతాంగానికి తెలుసు.

చైనా కర్షక వర్గం, భారత రైతాంగం, చాలా కాలంనుంచీ ప్రాక్పశ్చిమాల ఫాసిజమ్, సామ్రాజ్యవాదాల ఎదురు దాడులను ధైర్యంగా, జయప్రదంగా, ఎదిరించి నిలబడి, మార్క్స్, ఏంజల్స్ ఊహించిన కర్షక వర్గ వ్యతిరేక సిద్ధాంతాలు తప్పు అని ప్రకటిస్తున్నాయి. "ప్రపంచ సాంఘిక విప్లవంలో ప్రత్యేకమైన ప్రముఖ స్థానం యిది" అని ముక్తకంఠంతో చెప్తున్నాయి

మార్క్స్ జోస్యం చెప్పిన కార్మిక విప్లవ యుగంకాదు యిది, లెనిన్ చెప్పిన బలస రాజ్యాల జాతీయతతో సమ్మిళితమైన గ్రామీణ విప్లవయుగం.

లెనిన్, ఆత్రని లండను ప్రతినిధి పామీదత్తు, అంగీకరించక పోయినా, యీనాటి బలస రాజ్యాల గ్రామీణ విప్లవంలో, "ప్రజాపక్ష వర్గం సహాయంతో, మార్గదర్శకత్వంతో, నడిపింప బడుతున్న కర్షక వర్గం విప్లవ శక్తులలో ప్రథమ శ్రేణిగా ప్రముఖ స్థానం ఆక్రమించి నట్టుగా కార్మిక వర్గం ఆక్రమించ లేకుండా ఉంది; కార్మిక వర్గం గమనార్హమైన విప్లవ శక్తిగా లెక్కలోనికే రాలేదు. ఈనాడు ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, అగ్నేయ యూరప్ ఖండాలలో పురోగమనం, శక్తివున్న విప్లవ శక్తులలో ప్రథమ శ్రేణి రైతాంగానిదే; వారే ఆయా దేశాలలోని జన సంఖ్యలో అధిక సంఖ్యాకులు

రైతులు విప్లవ ప్రతికూలురనీ, మానవసంఘానికి బైటనే నిలిచి నిలిచి వైగా ఉన్నారని, మార్క్స్ చెప్పిన మాటలు తప్పని "ప్రపంచ రైతాంగపు సవాల్" అనే గ్రంథంలో రుజువు చేయబడింది. రైతు వర్గానికి కూడా ఏ యితర వర్గానికీ తీసిపోని-రష్యన్ కార్మిక వర్గానికి కూడా తీసిపోని-విప్లవ విజయానికి అఖండమైన విప్లవ సంప్రదాయాలు, ఉన్నాయనికూడా రుజువుచేయబడింది. బాల్కన్ రైతులు అనేక విప్లవాలను సాగించి నేటి తమపాక్కుల, యోదానా సంస్థను ఎలాగ తెచ్చుకున్నారో "క్రైటిచేవిచ్" వర్ణించాడు;

* * *

మార్క్స్ తరువాత వచ్చిన సోషలిస్టులకు శాము నిజమైన సిసలైన మార్క్స్ సిద్ధాంతాలనే తూచా తప్పకుండా అనుసరిస్తామని గర్వం అయితే, ఏంజల్స్ చెప్పినట్టు, మార్క్స్ మాటలకు అధికమైన విలువ నిచ్చి లెక్కపెట్టుకున్నా, ఆవి అనాటి ఆర్థిక పరిస్థితులను దరి దాపుగా చూపించే సిద్ధాంతంలోని ఒక భాగం మాత్రమే నన్నసంగతి వీరు మరచి పోయారు. మార్క్స్ ఏంజల్స్ నాటికి ఆసియా, ఆఫ్రికా పెక్షణ అమెరికాలలోని వివిధ జాతుల విషయంలో మహా పండితులకు కూడా మిడి మిడి జ్ఞానమే ఉండేది ఆయాజాతుల చరిత్రా, పురా తన మానవ సంఘ చరిత్రా, ప్రాతఃతన వస్తుశాస్త్రం, ఇప్పుడున్నంత అభివృద్ధి చెంది ఉండలేదు, నిజానికి మార్క్స్ ఏంజల్స్ ఆయా జాతుల చారిత్రక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గూర్చి అధిక మైన జ్ఞానాన్ని సంపాదించలేదు. సంపాదించకుండానే కర్షకవర్గానికి వ్యతిరేకంగా కొన్ని సిద్ధాంతాలనూ, దురభిప్రాయాలనూ, ప్రకటించారు మార్క్స్‌ను అనుసరిస్తున్న యీ రష్యాతర వాదులు యీ ఇరవయ్యో శతాబ్దంలో కూడా అనాడు మార్క్స్ కర్షక వ్యతిరేక ధోరణిలో ప్రకటించిన సిద్ధాంతాలనేవి, దురభిప్రాయాలనేమి, సూత్రప్రాయంగా అంగీకరించాలంటారు.

ఈ విధంగా అంగీకరించ మాత్రం కూడా మార్క్స్ లెనిన్‌ల బోధనలకు వ్యతిరేకమే *

అయితే, వీరు యీ తప్పునెందుకు చేశారు?

"మాటి అయిన నిశ్చయంతో, ముందుగా నిర్ణీతమైన ఒక లక్ష్యానికి వెళ్ళటమే పెట్టుబడిదారీ ఉత్పత్తియొక్క జాడ" అని మార్క్స్ ఉద్ఘాటించాడు. యూరప్ ఖండ దేశాలలోనే కాకుండా, తక్కిన ఖండాలలోని దేశాలలో కూడా సాంఘిక, రాజకీయ, ఆర్థిక సత్సంప్రదాయాలు, విధానాలు, పరిస్థితులు, యుగధర్మాలు, మారిపోతున్నాయని గుర్తించకుండా, వీరు మార్క్స్ ప్రవాసిన యీ పంక్తుల కనుగుణంగా అంతా జరగాలంటారు.

లెనిన్ "ప్రభుత్వం, విప్లవం" అన్న గ్రంథంలో ఉద్ఘాటించి పట్టు మార్క్స్ తన నిర్ణయాలను యూరప్ ఖండ దేశాలకు చెంది

* చూ 'తార్కిక భౌతికవాదం" 7వ ప్రకరణం.

నట్టు తయారు చేశాడు. ఈనాటి మార్క్సిస్టులు పిడుగుకూ, విద్యుత్తుకీ ఒక్కటే మంత్రం చదువుతారు. అనాటి మాత్రాలేవీ నాతు కూడా ప్రపంచంలోని అన్ని దేశాలకూ ప్రయోగిస్తామంటారు ప్రతిచారిత్రక యుగానికి, యితర యుగాల కన్నిటికీ పేరైన అద్వితీయమైన శాసనాలు కొన్ని ఉంటా"యని (ఇది మార్క్సిస్టు చెప్పిన సంగతే) వీరు మరిచిపోయారు.

ఖచ్చితంగా యీ సంగతులనూ పరిస్థితులనూ, ఆలోచించే కాబోలు శాస్త్రం మార్క్సిస్టువాదిని కాను పొమ్మన్నాడు మార్క్స్.

"మానవ సంఘం జాగీరుదారీ పద్ధతి నుండి ధనిక వాదం వైపు వేసే ముందడుగులో కర్షకులూ, వారి ఆర్థిక ప్రతిపత్తీ, నాశనమై పోతా"యని మార్క్స్, ఏంజల్స్, లెనిన్‌లు ఎందుకు అన్నారంటే అందుకు కారణం, మార్క్స్ చెప్పినట్టుగా, రైతులు మధ్య తరగతిలో ఒక భాగమనుకున్నారు. అదేమార్క్స్ ఏంజల్స్‌లు చేసిన గొప్ప తప్పు కూడా. లెనిన్ కూడా "కర్షకులు ధనిక వాన వర్గంలో చివరిచారు" అని దురభిప్రాయ పడ్డాడు.

ధనిక వాదం ముందంజ వేస్తుందని, ధాన్యోత్పత్తి దార్లను దరిద్రులుగా చెయ్యటం, వారిని భూములనుండి వేరుచెయ్యటం, యీ విధానానికి ప్రతిపదిక అని మార్క్స్ అన్నాడు. అయితే, సమిష్టిగా ఏర్పచబడిన రష్యాలో రైతాంగం ఈనాటికి కూడా కార్మిక వర్గంతో మిళితం కాలేదు; పోసీ సగమైనా కూలీ వర్గానికి చెందారా అంటే అదీలేదు. సంపూర్ణ వర్గ చైతన్యం ఉన్న కర్షకులు గానే ఉన్నారు అంటే మార్క్స్ భావించినట్టు జరగ లేదన్నమాట.

అనాడు లక్షలాది మానవులనుండివారి జీవితాధారాన్ని హఠాత్తుగా పడగొట్టిగాని, బలవంతంగా తీసుకొనిగాని, వారిని కార్మిక విపణి వీధిలోకి అనాధలైన కార్మికులుగా కలిపి వేయడమే విప్లవ విధానం అని మార్క్స్ అనుకున్నాడు, మొట్టమొదటి ఉత్పత్తిదారులను యీ విధంగా దరిద్రులుగా చెయ్యడంలో ఎంత నిర్దయా, ఎంత విశాశన కాంక్ష, శక్తిని కల్గినిస్తున్నారో అందుకు ఎంత అవమాన కరము వీచము హీనము అయిన శక్తినిస్తున్నారో మార్క్స్‌కు తెలుసును "రైతాంగం వీలయంకాకతప్పదు"అన్న తప్పనిర్ణయాన్ని,

దురభిప్రాయాన్ని, మార్క్స్ ప్రకటించి ఉండకపోతే, కోట్లకొలది రైతు జనులని యిలా విధంగా అమానుషంగా దరిద్రులుగా చెయ్యడం గొప్ప తప్పిదమేనని అతడే అకుంఠితకంఠంతో నిర్వచించి వుండును.

"పెట్టుబడిదారీ విధానం ఆచరిస్తున్న యీనీచ ప్రపంచ పనులను రైతు ప్రజానీకంపైన పడుతూ ఆరికట్ట ప్రయత్నిస్తే వాడు విప్లవ వాదులు కాదని, మార్క్స్ ఆక్షేపణలేని ఛాందసులనీ, అన్నిటికన్నా ఆధికంవారి ఆత్మవృద్ధి నిరోధకులనీ "కమ్యూనిస్టు ప్రణాళిక"లో వున్నది మార్క్స్ వాదులు ఆలోచించవుండడం చాలా విషాదకరమైన విషయం.

* * *

మార్క్స్ కర్షకులపట్ల వ్యతిరేకమైన ధోరణిలో చెప్పినంతంలో శక్తి సూత్రం —

"విశ్వ వ్యాపకమైన ఊర్ధ్వతరగతి ప్రపంచం ఆఖరయ్యే వరకూ ఉంటుందనే తీవ్ర కర్షకుల ఆర్థిక సమస్య" అని అంటాడు. "మానవ సంఘం లోలోపలనే కుములుతున్న శక్తులూ, ఆకాంక్షలూ, యీవిధమైన ఉత్పత్తిని సంకెళ్లుగాభావిస్తున్నాయి" అనిచెప్పి "ఈఉత్పత్తి నాశనం చెయ్య బడాలి, నాశనం చెయ్యబడుతున్నది. కూడా" అని నిర్ణయించాడు.

అంతకంటే పోచ్చు ... "జనులను భయానకంగా, విషాదకరంగా, దరిద్రులనుచేసే యీవిధానము చరిత్రకునాందించి"అని మార్క్స్ వాదించాడు.

కర్షక కార్మిక వర్గాల ఆర్థిక వ్యవస్థను శక్తివంతంగా చెయ్యడానికి సహకారసంస్థకున్న శక్తిని మార్క్స్ గ్రహించలేకపోయాడు. ఇందుకు కారణం అసంస్థనిర్మాతలైన లెజిబయన్, ఫ్రెంచి సోషలిస్టులమీద ఆరోపించిన దురభిప్రాయం' అలాగ గ్రహించలేక, కర్షక కార్మిక వ్యవస్థ పోవాలని. ధనికవాద ప్రయోగమనానికి అడ్డుతగిలితే అన్నిశక్తులలాగే అవిపోతాయని, భావించి ఘోరమైన తప్పిదం చేశాడు.

ఆయితే, సహకార సంస్థతో మిళితమైన కర్షక ఆర్థిక వ్యవస్థ, సంఘంలో లోపలనేవుండి సంఘాన్నంతటినీ ఊగిసలాడించే ప్రయోగమన శక్తులలో ఒకటిఅన్నసంగతి క్రిందటి శతాబ్దానికిచెందిన

మార్క్స్ గ్రహించలేదంటే తప్పులేదు; కాని, ఈనాడు, ఇరవయ్యో శతాబ్దంలో, మార్క్స్‌ను తూచా తప్పకుండా, అనుసరిస్తున్న యీ పశాతనవాదులు ఇంత చిన్నసంగతిని గ్రహించలేదంటే క్షమించకూడని దోషమే అవుతుంది.

వీంజల్సుమాత్రం కర్షక ధనిక వర్గాలకున్న సంబంధం యింత కంటె తక్కువ కరడుగట్టిపోయిన, మిక్కిలి వాస్తవికమైన, ధోరణి లోనే ప్రదర్శించాడు. అతనిమాటలు యివి;

"సిళ్ళయంగా, చిన్న రైతులకు సహాయంగానే మనం ఉన్నాము; మనం అతని జీవితాన్ని సాధ్యమైనంత సుఖవంతంగా చెయ్యాలనే సర్వవిధాలా ప్రయత్నిస్తాం. సహకార సంస్థలోనికి మారేటప్పుడు, అతను అంగీకరిస్తే, మార్పు సులభంగా ఉండేటట్లు చేస్తాం. ఇంకా ఆవిధంగా మారడానికి అతను నిశ్చయించుకోకపోతేనో నిశ్చయించుకోడానికి తగినంత వ్యవధి యిస్తాము."

ఈవిధంగా వీంజల్సు చెప్పినతర్వాత, యీ 60 వీళ్లలోనూ, స్కాండినేవియానుండి సెదర్‌లాండ్సు వరకూ, ఇటలీనుండి బిర్లాండు వరకూ, అమెరికానుండి జపాన్ వరకూ, అనేక దేశాలలో, రైతులు అనేకులు తమ వ్యవసాయికవిధానాలలో అత్యధికంగా సహకార మార్గాన్ని అనుసరిస్తున్నారు. సోషనిస్టులు సహాయంచెయ్యకపోయినా సరే, కొన్నిచోట్ల వ్యతిరేకంగాకూడా ఉన్నాసరే, యీవిధానం అనుసరించబడుతున్నది. ఈనాడు సోవియట్ రష్యాలో కార్మిక నియంతృత్వం అమితోత్సాహంతో, తన సర్వశక్తులనూ కేంద్రీకరించి ఈవిధానాన్ని ముందుకు నెట్టుతున్నది.

అంటే, కర్షక వర్గమయినా, వారి ఆర్థిక వ్యవస్థఅయినా నాశనంచేయబడుటకు బదులు...గుర్తించబడ్డాయి అన్నమాట; కర్షకుల ప్రాముఖ్యాన్ని బలపరచారు అన్నమాట.

ఈ పరిస్థితులలోకూడా మార్క్స్ ప్రకటించిన కర్షక వ్యతిరేక భావాలమీద ఆధారపడే రష్యాలోను, యితరదేశాలలోను, సనాతన కమ్యూనిస్టులు అందరిసీ తిడతారు. పాపం! వారు కలలు కంటున్న కర్షక నిర్మూలన విధానానికే సహాయంచేదామని ప్రయ-

తిన్నవాడు; కర్షక వర్గానికన్న భావికొన్నత్యంలో జాతికి నమ్మకంలేదు.

రష్యాలో సోవియట్ నియంతృత్వంలో కార్మికవర్గం అత్యున్నతస్థానం ఆక్రమించి, ప్రభుత్వానికి ముద్దుబిడ్డ అయింది కానీ అక్కడి కోట్లకోట్లు రైతులు రైతులుగానే ఉన్నారు కార్మిక వర్గంతో మిళితమై కార్మికులవలేదు

అంటే, వారు భావించినట్లుగా సైకేలేమి, మార్క్స్ ప్రకటించినట్లుగా సైకేలేమి, "నాంది ప్రభావన" యింకా అభిరక్షలేనన్నమాట

"నాంది ప్రస్తావన" అభిరవదు కూడా.

కర్షక వర్గానికి వ్యతిరేకంగా సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ కమ్యూనిస్టుల ఫణాళిక తయారయిన తర్వాత యీ నూరుసంవత్సరాలలోనూ ఆర్థిక వ్యవస్థయొక్క చరిత్ర యిచ్చిన తీర్పు యిది.

ప్రపంచంలో యీనాడు 120 కోట్ల రైతులు వ్యక్తిగతంగా గానీ, సమిష్టిగా గానీ, వ్యవసాయం చేస్తున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనూ, ఫ్రాన్సు, జర్మనీలలోనూ, ఉన్నగ్రామీణ ఆర్థిక వ్యవస్థను మాత్రమే దృష్టిలో ఉంచుకొని ఆనాడు మార్క్స్ జోస్యం చెప్పిన కర్షకుల సర్వనిర్మూలనకి సూచనలేవీ కనబడటం లేదు. పైగా, దినదినం అభివృద్ధిపు ఆర్థిక వ్యవస్థ, ఉచ్ఛదశలోకే వస్తున్నది

జమీందారీ పద్ధతిలో దాస్యం చేస్తూ బానిసలుగా ఉన్న రైతులు జమీందారీ పద్ధతి పోగానే దాస్య శృంఖలాల నుండి విముక్తులు అయిన తర్వాతి అభివృద్ధి సందుతెన్న యీ పారిశ్రామిక యుగంలో యీనాడయినా, మరోనాడయినా పద్ధతి అంటూలేని కార్మిక వర్గంకింద తయారవుతుందని మార్క్స్, అతని సనాతన వాదాన్ని అనుసరించే వారూ, భావించారు. ధనికవాదం బలపడుతున్నకొద్దీ, ధనికవాదులు కర్షకులు జమీందారీ పద్ధతినుండి విముక్తులను చేసిన కొద్దీ, వినూత్న వాస్తవిక హక్కులతో ఆకాంక్షలతోనే ఒక కొత్త కర్షక వర్గం తయారవుతుందనీ, వాడు గ్రహించలేదు.

నిజానికి ఆనాడు అన్ని దేశాలలోనూ, ఒట్టడాలలోను గ్రామాలలోను జీవిత విధానానికి కావలసిన వ్యవసాయోత్పత్తినీ, విభజనలూ, తన ఆదుపు ఆజ్ఞలలోకి తెచ్చుకొని, ధనికవాదం ఒక విశ్వశక్తిగా మారుతూంది. ప్రపంచ ధనిక వాదం ముఖ్య తిని ఉత్పత్తి, విభజన (పంపకం) చర్యలను నుగుణంగా స్థాపించుకున్న ఒక వినూత్న కర్షక సంస్థ ఏర్పడుటకు ఆ మహాశక్తి ప్రోత్సహిస్తుంది. ఆనాటి కర్షక వర్గం స్వయంరక్షణకోసం స్వయం సృష్టమైన అధార పడ్డ సంస్థలను తయారు చేసుకుంటుంది. గాని, యీ సంగతులన్నీ వారు గ్రహించలేదు.

ఈ సంగతులనే కొంతవరకు మాచాయగా నూచించాడు మార్క్స్ యీ క్రింది చంక్తులలో—

"జమీందారీ పద్ధతి పోగా నే, స్వల్ప పరిమాణంలో నయినా, భారీకాని వ్యవసాయమే ప్రత్యేక చెత్త విశేషములూ పెట్టుబడిదారీ ఉత్పత్తి చక్కనే బయలు దేరాయి.

కాని, అలనాటి లెనిన్ కూడా జమీందారీ పద్ధతినుండి విముక్తులై, రాజకీయ ఆర్థిక రంగాల్లో అప్పుడే పొడచూపుచున్న అసంఖ్యాకులైన కర్షకుల అవసరాలకీ, యివ్వవలసినంత ప్రాముఖ్యతను యివ్వలేదు.

ఈ మార్పును గూర్చి చెబ్తు "సోవియట్ కమ్యూనిజమ్"లో యిలాగ వ్రాశాడు,

"బూర్జువా పారిశ్రామిక విప్లవం దాస్య శృంఖలాలలో నున్న వారిని కర్షకులుగా మార్చేసింది, రష్యాలోనే ఇతరయూరోపియన్ దేశాలలోను, మొదటి వ్యవసాయక విప్లవంపాడై, చాలా మంది విజ్ఞులు గుర్తించేరు"

అయితే 19వ శతాబ్దం రెండో సగభాగంలోనూ, 20వ శతాబ్దంలోనూ, అనుసరించబడుతున్న విధానం ఏమిటి?

బానిసత్వం, వెట్టిచాకిరీలనుండి విముక్తులగుట మొదట శూన్య భూమి పొగుబడి మాక్కునీ, భూమిమీద పరిపూర్ణ అధికారాన్ని సంపాదించునంత వరకూ అనేక కొత్త హక్కులను వేర్వేరు దేశాలలో అసంఖ్యాకులైన కర్షకులు సంపాదించ గలిగారు; క్రమ పద్ధతిలో గాని, బలవంతంగా గాని, అనేక పెద్ద జమీందారీలు ముక్కలు

ముక్కలుగా చేయబడి, రైతులకు పంచిపెట్టబడ్డాయి. రైతులు జమీందారీ పద్ధతినుండి, యితర కష్టనష్టాలనుండి, అన్యాయమైన పన్నులనుండి విముక్తులవుతున్నారు. ఈనాటికికూడా అనేకమంది రైతులు తమ భూముల విషయంలో కొత్తహక్కులను సంపాదించుకుంటున్నారు. వీడు యీదేశంలో రేపు పరోక్షదేశంలో! 1911 నుండీ లాటిన్ అమెరికాలోని కర్షకులూ, 1919 నుండీ బాల్కన్ రాష్ట్రాలలోని కర్షకులూ, మేలొక్కని పోరాటం సాగిస్తున్నారు. 1925 నుండి చైనా కిర్షకులు సమిష్టిగా ముందడుగు వేస్తున్నారు. 1930 నుండి భారత దేశంలోనూ, యీనాడు ఆఫ్రికాలోనూ, కర్షకులు క్రమ "సత్యేక్ష అవిరణ" (ప్రజ్ఞ) లలో తమ జీవితాన్ని గడిపుకోవడానికి యూరోపియన్ తోటలను విభజించుకోడానికీ, హక్కులను సంపాదించుకుంటున్నారు

ఇదంతా మార్క్స్, ఏబెల్లు "కమ్యూనిస్టు ప్రణాళిక"ను నిర్మించి ప్రకటించిన తరువాతనే!

* * * * * *

వ్యక్తిగతంగా గాని, చెదరిపోయి గాని, ఉన్న ఉత్పత్తి విధానాలలో మార్పు నిశ్చయంగా ఉంటుంది" అని అనాడు స్పష్టంగా మార్క్స్ చెప్పిన నిర్ణయం కాని, యీనాటి వరకూ యంత్రాలపై భారీ పరిశ్రమలను నడుపుతున్న దేశాలలోగాని పెట్టుబడిదారీ వ్యవసాయానికి నిశ్చయమైన ప్రతిపదిక సాధించబడలేదు. మార్క్స్ జరగక తప్పదని నిర్ణయించిన విధంగా అత్యధిక సంఖ్యలలో గ్రామీణ జనులు దరిద్రులుగా చెయ్యబడలేదు

కర్షకుల ఆర్థిక వ్యవస్థకు సహకార పద్ధతి వేరైన వ్యవస్థ అని మార్క్స్ అనుకున్నాడు. అందుచేతనే ఎవరూ అనుసరించరని ఇలాంటి ప్రతిపాదనలు చేశాడు. ఆసియాలోనూ, ఆఫ్రికాలోనూ ఉన్న కర్షకుల సహకార సాంప్రదాయాలను, వాటి వైశిష్ట్యాన్నీ వాటి విలువను సంపూర్ణంగా అర్థం చేసుకోనలేక పోయాడు. సహకార సాంప్రదాయాలంటే ఉత్పత్తి విధానం, ప్రకృతి శక్తుల తీర్చి దిద్దుటకై సంఘమునకున్న ఉత్పత్తియొక్క సాంఘికశక్తుల అభ్యుదయిక అభివృద్ధిని.

సహకార పద్ధతిమీద అభ్యుదయాన్ని ఎలా సిద్ధంగా వస్తు వ్రలు కొనుబడి, పంటల సమ్మకము మొదలైన చర్యలు వ్యవసాయా నికి కావలసిన దానాన్ని ఎరువులను పనిముట్లను కొనుట వీటి ఉప యోగమును కై వినూత్నపూర్వాలలో పరిశోధనలను సాగించుట, వ్యవ సాయక రంగంలో అభివృద్ధికి కావలసినంత సహకారం యీ నాడు అన్ని దేశాలలోనూ సర్వసామాన్యమైన పరిస్థితికాని, మార్క్స్ ఆనాడు యీనిషయాల గూర్చి ధైర్యంగా ఆలోచించి వాటిని గూర్చినిర్ణయా లను చెయ్యలేక పోయాడు.

నిజానికి భారత దేశంలో చైనాలో ఆఫ్రికాలో చెరువులూ కాలువలూ బాగు చేసుకోడంలో నేమి భూమినిస్సారం కాకుండా సంరక్షించుకోడంలోను ఈతిబాధలతో పోరాడటంలోను తమ పశు సంపద యొక్క సనాతనాన్ని త్యాన్ని రక్షించు కొనడంలోను ప్రతి దినం చేసే యితర వ్యవసాయిక చర్యల లను, తమ సంప్రదాయ సిద్ధ మైన పూర్వాలను అన్నివిధాలా సహకార పద్ధతులమీదనే కర్షకులు అభివృద్ధి చేసుకుంటున్నారు.

వ్యవసాయిక పశుసంపదల గుణవిశిష్టతలో సాంద్రము, అమ్మకం, అభ్యుదయాలు మొదలగువాని వివిధ పూర్వాలలో, వాటి విలువలలో, కర్షకుల వర్గచైతన్యంలో, వారి సంస్థలోని జీవితంలో, వారి ఆలోచనా విధానంలో, బాధ్యత్యంలో, యీనాడు 20 వశతాబ్దంలో అత్యధికంగా విప్లవకరమైన మార్పులువచ్చాయి. ప్రపంచంలో అన్ని దేశాలలో, 19 వశతాబ్దపు రెండో సగభాగంలోఉన్న కర్షకునికీ. 20 వ శతాబ్దపు మొదటిసగభాగంలోఉన్న కర్షకునికీ, గుణవిశిష్టతలలో చాలా భేదం ఉందని అందరూ గ్రహిస్తున్నారు.

అంటే, మార్క్స్ కర్షక వ్యతిరేకంగా ఆనాడు ప్రకటించిన భావాలేమి, నిర్ణయాలేమి, అనుమాన భయాలేమి, యీనాటి కర్షక వర్గానికి ఏవిధంగానూ చెందకుండాఉన్నాయి అన్నమాట

అయితే, యీనాటికికూడా మార్క్స్ అనుసరులలో సనాతన వాదులు కర్షకులు అభివృద్ధి నిరోధకులేనని నమ్మమంటారు మనలను. "ఆపాదమస్తకం బురదతో నిండిపోయి, ప్రతి రోమకూపంలోంచి రక్తాన్నికక్కుతూ, ప్రపంచంలోకి వచ్చిన" ధనికవాదంతో కర్షక వర్గం పోరాడుతుంటే, ఈ సనాతనవాదులలో కొందరు, పలురాజ్య

ప్రపంచంలో నేటివరకూ రూపొందిన కార్మికవర్గానికి కర్షకవర్గ సహాయం చేస్తున్నదనీ, కార్మికవర్గం వేసిట అధికారం చలాయించ బోయే కమ్యూనిస్టుపార్టీ నియంత్రిత్వానికి కర్షకవర్గం దారి సరిచేస్తున్నదనీ, పాపం ధైర్యంచెందుతున్నారు

మార్క్స్‌ను నమ్మినట్లే, నిశ్చితమైన ఒక నిర్ణీతస్థానానికి రైతు లోకం నడపక తప్పదని వీరుకూడా నమ్ముతారు. అంటే, మార్క్స్‌ను తో పాటు వీరుకూడా 'పూర్వనిర్ణీత' వాదాన్నీ, కర్మవాదాన్నీ, వీడుచూడా వమ్ముచేస్తున్నారన్నమాట! ఇంగ్లండు విర్లాండు దేశాల కర్షక వర్గానికి బట్టిక దుర్లే ప్రపంచంలో యితర దేశాల కర్షకవర్గానికి బట్టడం కర్మయోగమని వీరు వమ్ముతున్నట్లు ఉంది.

మార్క్స్‌ను వారులలోని సమాజిక వారులు యీ ప్రశ్నపధాన్ని సమర్థించుతూ యిలా వివరిస్తారు "మార్క్స్‌ను యీ విషయమైన అంతి మ సిధాంతాన్ని అనుసరించాడు ఇంగ్లాండు విర్లాండులలోని కర్షక వర్గం ఎట్లా ఏర్పడిపోయిందో ఆతను జాగ్రత్తగా పరిశీలించాడు అందుచేత మార్క్స్‌ను నిర్ణయించినట్లు, ఇతరదేశాల కర్షకవర్గం ఆదే దుర్గతినుండి ఎంత విశ్వప్రయత్నం చేసినా తప్పించుకోలేదు"

మార్క్స్‌ను గావించిన పరిశోధనలు విషయము అంగీకరించి, అంగీకరిస్తారు, మేమూ అంగీకరిస్తాము కాని, మార్క్స్‌ను — గావించిన పరిశోధనాలు, చేసిన నిర్ణయాలు ఆగోళంలో, ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోని కర్షక వర్గాలను గూర్చి మహాపండితులకు కూడా మిడి మిడి జ్ఞానమే ఉండేది. అందుచేత, మార్క్స్‌ను గావించిన పరిశోధనలు చేసిన నిర్ణయాలు, తప్పనిసరిగా యూరప్ ఖండంలోని కొన్ని దేశాలకు ముఖ్యంగా పడమటి యూరప్‌ఖండ దేశాలకు మాత్రమే చెందుతాయని మనం గ్రహించాలి.

పడమటి యూరప్ ఖండంలో కర్షక వర్గాన్ని ఎదుర్కొన్న కష్టాలు చికాకు పరిస్థితులు, యితర ఖండాలలోని కర్షక వర్గాన్ని కూడా యీ నాడు ఎదుర్కొంటున్న మాట నిజమే! కాని, ఈనాడు యీ దేశాలలో, ఆనాటి అచ్చటి విషాదాంత కథకాదు. ఈ చికాకు పరిస్థితుల్నీ, కష్టాల్నీ యిచ్చటి రైతులు ఎదుర్కొని పోరాడి

---

* చూ. 'తార్కిక భౌతికవాదం' — 7వ ప్రకరణంలో.

గెల్చారు. ధనికవాదం యీనాడు పరాజయాన్ని పొందింది. స్వీయ రక్షణకోసం ప్రయత్నిస్తున్నది.

రైతులను, తోట కార్మికులను, వడ్రంగి దారులను అర్ధవైతులని చెప్పి వారిని తిరిగి భానిసలుగా, పనిముట్లుగా, జీవచ్ఛవాలుగా తయారు చెయ్యడానికీ, వారిని హీనపర్చడానికీ, వారిని నిర్మూలించటానికి ధనికవాదం ఉపయోగించిన భయంకర విధానాలు మనం జ్ఞాపకం ఉంచుకుంటే, ప్రపంచ రైతు వర్గం సంపాదించిన యీ విజయాన్ని, దానిలోని గొప్పతనాన్ని మనం గుర్తించగలము.

ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో, భారతి వర్షంలో, ఫ్యూడల్ దీవులలో, అట్లాంటిక్ దీవులలో, కర్షకుల మీద ధనికవాదం యీనాడు 20 వ శతాబ్దంలో సాగించిన దాడులలో ఉపయోగించిన విధానాలు, క్రిందటి అనగా 18 వ శతాబ్దాలలో ఆంగ్లేయ ధనిక భూస్వాములు ఉపయోగించిన సిగ్గు, హీన, విధానాలకు ఏవిధంగా తీసిపోకుండా ఉండటం ఆశ్చర్యకరమైన విషయం.

కర్షక వర్గాన్ని బాధించుటకు, మోసగించుటకు, దరిద్రులుగా చేయుటకు, అనుసరించబడ్డ విధానాలను మార్క్స్ అతిశ్రద్ధగా పరిశీలించి, పరామర్శించాడు. ప్రపంచ కర్షక వర్గానికి వ్యతిరేకంగానల్పే దాడులలో ధనిక వాదం ఉపయోగించే విధానాలు సామెతలుగా నిలచిపోయాయి. వాటిని మేము సంగ్రహంగా యిచ్చట ప్రదర్శిస్తున్నాము.

రైతుల పట్ల ఆంగ్లేయ జమీందారులు, బ్యాంకు వాదులు, అవలంబించిన దమన విధానములను మార్క్స్ ఉద్ఘాటించిన వాటిలో, తమ వలస రాజ్యాలలో యీనాడు బ్రిటిష్, బెల్జియన్, ఫ్రెంచి, డచ్చి జమీందారులు అవలంబిస్తున్నారని చూపడానికి మార్క్స్ వ్రాసిన "కాపిటల్" నుండి నిజానికి అతను వ్రాసిన ప్రధాన సంపాదన అన్న ప్రకరణంలో "ఇంగ్లీషు రైతు" అని వ్రాసిన దానికి బదులు "వలసరాజ్యాలరైతు" అని మనం చదువుకుంటే, యూరోపియన్ తోట యజమానులు వారిచెప్పు చేతలలో నున్న ధనిక వాద నిరంకుశాధికారులు, గత వీశై ఎళ్లలోనూ వలసరాజ్య కర్షక వర్గం మీద ఉపయోగించిన, దమన విధానాన్నే ఆప్రకరణంలో తెలుస్తుంది.

15వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకూ ఉన్న ఆంగ్లేయ జమీందారులు చెసిపెట్టే, న్యాయశాస్త్రానికి సంబంధం లేకుండా ఏదో చట్టం పేరు చెప్పి యీ పామ్య వాద భూస్వాముల దురాక్రమణ సాగించారు. ప్రభుత్వ భూములను కొల్లగొట్టడం, వాటి పరిమాణాలను పాశ్యాత్యులైనంత అధికంగా పెంచించడం యీ విధంగా "యీ పెద్దమనుష్యులు" ఒక కొత్తయుగాన్ని ప్రారంభించారు. కొన్ని జిల్లాలను ప్రత్యేక జమీలకు యిచ్చేసేవారు; ఒక్కొక్కప్పుడువాటిని అన్యాయంగా ఆక్రమించి జమీలలో కలిపివేసేవారు.

ఈ విధంగా కెన్యాలో, వెస్టిండీస్‌లో, జరిగింది అక్కడ ఆదిమ జాతి నివాసులకు, రెడ్ ఇండియన్‌లకూ; ఉన్న కులవాక్కులను, వంశ పారంపర్యంగా ఎన్నున్న హక్కులను. గుర్తించకుండా, వారికి చెందిన లక్షల కొద్దీ ఎకరాల భూములను కొద్దిమంది యూరోపియన్ తోటయజమానులకు, ఆక్రమణ దారులకు యిచ్చేశారు.

"ఈ దురాక్రమణ విధానమును బూర్జువా పెట్టుబడి దారులు నులువు చేశారు; బంటభూములుకూడా సాధారణ వ్యాపార వస్తువులుగా మారిపోవాలని, భారీ వ్యవసాయానికి ప్రాతిపదిక ఆధికంకావాలనీ, అవాదలైన కార్మికుల సంఖ్య అయితేనేమి, వారి సరాఫరా అయితేనేమి, పెంచు ఆవాలని, తాము ఆట్లా చేశామంటారు బూర్జువా పెట్టుబడి దారులు" అని మార్క్స్ అన్నాడు;

అప్పటి విధంగానే యిప్పుడు కూడా, ఉన్నత ఆర్థిక వ్యవస్థకు ముద్దు బిడ్డ అయిన బ్యాంకు రిత్వానికి సామ్రాజ్యవాదులైన జమీందారులు నేస్తలు. నేటి వంగరాష్ట్రంలోని జమీందారులు యీ విషయానికి ఒక ఉదాహరణ ఈ ఉన్నత ఆర్థిక వ్యవస్థనే "ఆర్థికమూలధనం అంటాడు లెనిన్.

ఆనాడు "ప్రజల భూములను దోచిపెట్టడానికి శాసనాలుపని మట్లుగా" ఉపయోగించాయి. నేడు కూడా అవి ఆలాగే ఉపయోగిస్తున్నాయి. అనాటియింగ్లీషు జమీందారుల లాగే, నేటి సామ్రాజ్యవాదులుకూడా "వలస రాజ్యాలలోని ప్రజల బీదతనం మీదనే తమ విశ్వర్యాన్ని ఆధారపరి చాలని" నమ్ముతున్నారు. అందుచేతనే ఆయా దేశ ప్రజల మీద ఇంటిపన్ను, తలపన్ను, విధించి ఆ యా పన్నులను ద్రవ్యరూపంలో చెల్లించాలని అన్నారు అంటే "వారికి

కావలసిన ధనం కోసం మార్కెట్టుకు వెళ్లవలసిన అగత్యం" కలిగిం చారు అడవులనుండీ, భూములనుండి వుత్పత్తిఅయిన వస్తువులను అమ్మకుంటే వచ్చినధనం చున్నలు కట్టుకోడానికి సరిపోకపోతే, వారు సామ్రాజ్యవాదులు తయారుచేసివుంచిన ఉద్యోగాలు చేసుకుం దామని పట్టణాలలోకి వచ్చేవారు: రాగానే — వేరుమార్గం లేకనే వారు అవిధంగా వచ్చారన్నసంగతి మరిచిపోయి — వారిని తిరుగ బోతులని, ముష్టివాళ్లని, చెప్పి పట్టుకొని శిక్షించేవారు.

దోచుకోబడి, దరిద్రులుగా చేయ్యబడిన, ఆంగ్లేయ కర్షకు లను గురించి మార్క్స్ చెప్పిన మాటలు, యీనాడు బాధలు, హింసలు, పడుతున్న వలసరాజ్యాల కర్షకవర్గంలో చాలా విధాగా లకు తూచా భేదంలేకుండా చెందుతాయి.

"ఈవిధంగా" భూములనుండి బలవంతంగా గెంటివేయబడీ, స్వగృహాలనుండి తరిమివేయబడీ, కర్షం తిరుగబోతుతనాన్ని అంగీక రించక తప్పిందికాదు: అప్పుడు అమానుషమైన భయంకర పిశాచక శాసనాలు, ఆవర్గాన్ని కొరడాలతో కొట్టి దోషులని ముద్రవేసి అతికఠినంగా హింసించాయి చివరకు ఆవర్గం కార్మిక విధానానికి కావలసిన క్రమశిక్షణను అంగీకరించింది."

అయితే, ఆంగ్లేయ ఐరిష్ కర్షక వర్గాలలాగ వలసరాజ్యాల కర్షకవర్గంలో సామ్రాజ్యవాద ధనికతత్వం చేసే దాడులకు లొంగిపోలేదు. యూరోపియన్ తోటల ఆర్థికవ్యవస్థకు వ్యతిరేకంగా వారు పరిస్థితు లకు తగినట్టు, ప్రత్యేకమైన మార్గాలలో, సమిష్టిగా, విప్లవాత్మక చర్య లను సాగించారు * ఆఫ్రికాలోని బ్రిటిష్, బెల్జియన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దక్షిణ అమెరికాలోని స్పానిష్, పోర్చుగీస్,

---

* 'రాబర్టపెయిన్స్' తాను వ్రాసిన 'రష్యా' అన్నగ్రంథంలో కర్షకులు తమకు యిష్టంలేని సంగతిని అడ్డడానికి ఎంతటి శక్తిసామ ర్థ్యాలను ప్రదర్శిస్తారోచెప్తూ, ఒకరష్యన్ కమ్యూనిస్టు చెప్పిన మాట లను వ్రాశాడు — "రైతులు వారికి యిష్టంలేని పనిని అడ్డడానికి అసాధారణమైన సమైక్యతతో పనిచేస్తారు" గోల్డుకోస్టులో పని చేస్తున్న రైతులు తాముపండించిన కోకోను "లివర్ మిల్స్"కు అమ్మం పొమ్మన్నారు. పాపం వారు తన "ఆఫ్రికన్ సామ్రాజ్యానికి" నీళ్ళు వదలుకోవలసి వచ్చింది.

అమెరికన్ సామ్రాజ్యాలు, తమ అవసరానుగుణమైన దోపిడీ వ్యూహాలను సమ్మిళితంగా, ఒకదాని తర్వాత ఒకటిగా, పాపం, పదులుకోవలసి వచ్చింది.

ఆఫ్ఘనిస్తాన్, నికరాగువా, ఎర్ర యిండియన్‌లను, యితర వలసరాజ్య ప్రజలను, వారి యిష్టంవచ్చినట్టే వారిని బ్రతుకనివ్వవలసివచ్చింది. కాలం విషయంలో, అనుసరించే విధానం విషయంలో, తోటల యజమానులు మాచించే సూచనలను అనుసరించనుండా, వారి నులుపు బ్రహ్మణ్యాన్ని అనుసరించిమాత్రం వారిని అధునిక వ్యాపారసేద్యం చెయ్యనియ్యవలసివచ్చింది. అమెరికాలోని మెగ్జికో, బ్రేజిల్ దేశాలలో రైతులు యూరప్‌లో బాల్కన్ రైతులు గత 20 ఏళ్లల్లో తమ తమ జమీందారుల కేదురు నిలబడి వారి జమీలను ముక్కలుముక్కలుగా చేశారు; ఆ భూములను — అంటే, తమ పితార్జితమైన భూములను — రైతులు పంచుకొన్నారు.

భారతవర్షంలో గత 35 ఏళ్లలోనూ కొందరు రైతులు పోయిన తమ హక్కులను తిరిగి సంపాదించుకుంటున్నారు. మరికొందరు కొత్త హక్కులను సంపాదించుకుంటున్నారు. రైతులను కొల్లగొట్టటకు సామ్రాజ్యతత్వం తయారు చేసిన మాయోపాయాలు వారి జమీందారులకు పెట్టని కోటలు. జమీందారులు ఆకోటలు మధ్య సురక్షితంగా కూర్చొని, తమ అన్ని శక్తులనూ ఒక అపూర్వ నిశ్చయంతో వీరికి వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నాకూడా, వీరు ఆ హక్కులను సంపాదించుకుంటున్నారు

చైనాలో సన్ - యట్ - సేన్, జంగ్ కై షేక్, కమ్యూనిస్టులు, రైతుల ఆధిక హక్కుల కోసం, స్థానిక జమీందారుల పీడ కిటికి దూరంచి వారిని లేపించడం కోసం, తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించారు.

ఈ విధంగా పెట్టుబడిదారీ వర్గాలు, జమీందారుల కూటమి, చేసే దోపిడినుండి, ఎదురు దాడుల నుండి శ్రామిక వర్గం తప్పించుకొని, విజయాన్ని సంపాదించింది. పురోగమన శక్తితో తొణికిసలాడే ఒక నవ నూతనవర్గంగా జన్మించింది. వారిని నశింప చేయడానికి యితర ప్రతికూల వర్గాలుచేసే దాడులనుండి తట్టుకొని రైతులు నిలబడగలి

నాడు సోవియట్ కార్మిక వర్గం సాధించిన ఘనతను కూడా వాడు తట్టుకో గలిగాడు.

"ఎందుచేత అట్లా తల్లకిందు [illegible] గలిగాయి?" అన్న ప్రశ్నకు (పిబిచేవిచ్) చుట్టూ సమాధానం యిచ్చాడు

"కర్షకుల వర్గం. వారి వృత్తి అన్ని కాలాలలోనూ ఉంటూయు యంత్రసౌకర్యాలు లేకుండా నువం జీవించ వచ్చును. కాని, పొలాలు లేకుండా మాత్రం జీవించలేము."

ఆ రూట నిజంగానా.

అయితే, కార్మిక వర్గ ప్రాముఖ్యం అని పెట్టగంటలు వేస్తున్న కమ్యూనిస్టు పార్టీని అనుసరించి మనం కూడా యీ కర్షక వర్గపు విజయాన్ని అభివృద్ధి నిరోధకములనీ, కల్లను ప్రతిఘటకములనీ అంగీకరించగలమా?

అంగీకరించలేము. ముమ్మాటికీ అంగీకరించ లేము

కర్షకవర్గ వ్యతిరేకంగా పాఠాలనువ్రాస్తున్న వాడు కార్మిక వర్గం లాగే కర్షకవర్గంకూడా విశ్వవ్యాప్తమైన ఉద్యమంగా ఎదుగు రవుతుందని మార్క్స్ ఆనుకోలేదు. అనాటికి (ప్రపంచ పరిస్థితి వాడు (ప్రపంచ ఆర్థిక వ్యవస్థను లోబరచుకొని (ప్రపంచంలోని అన్ని దేశాలలో తన హ్యాషారాన్ని నిర్మించుకోవాలని చూస్తున్నది రోజు, రోజూ పెరిగిపోతున్న యంత్రాగారాలకు, పట్టణాలకు, అన్నం పెట్టగల వ్యవసాయక వస్తువులను ఉత్పత్తిచేయుటకు లెగినట్లు ఆర్థిక వ్యవస్థను సర్దుకోమని కర్షకులను (ప్రోత్సహించుటలో నేమి, బలవంత పెట్టుటలో నేమి, మునిగి తేలుతున్నది అందుచేతనే, యీనాటి వరకూ కూడా సంపూర్ణరూపం పొందని కర్షక వర్గపు విశ్వవ్యాపక పాత్రను అనాడు మార్క్స్ సరిగా అర్థం చేసుకోనలేక పోయాడు.

నిజానికి అనాటికే (ఫ్రెంచి కర్షక వర్గం (ప్రత్యేక రాజకీయ కాంక్షలతో (ప్రపంచం ముందు నిలచి, తిన్ను ఒక (ప్రత్యేక రాజకీయ విప్లవశక్తిగా లెక్కించ కోరుతున్నది. అసంగతి మార్క్స్ గ్రహించ లేదంటే, అది చరిత్ర పట్ల అతడు ఆచరించిన తప్పిదం అన్నమాట.

అయితే అనాడు 1858లో కర్షక వ్యవస్థను పరిశీలించుటకుఅవ కాశములు లేక, కర్షక వర్గమునకు వ్యతిరేకమైన భీయాలనూ, అను మానాలనూ మార్క్స్, ఏంజల్సులు (ప్రకటించారు. పరిణామ 1902

పరకూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పరిశీలించుటకు అవకాశములున్న లెనిన్, బుఖారీ, రాడ్‌ఫెఖ్, ఎమిల్ బరన్స్, యితర కమ్యూనిస్టు నాయకులూ, యిలాగే చెప్పడానికి కారణం మేమిటి? వారు దీనికి ఏ విధంగా సమాధానం చెప్పగలరు?

సోవియట్ రిప్యాలో కర్షకులు సమిష్టీ కరణమునకు ఎదురు నిలచి కడగట్ట ప్రతిఘటన ఉద్యమాన్ని జయించ గలిగారు. సర్ జాక్ రసూల్ అగస్టు 1943లో యిలాగ ఉద్ఘాటించాడు

"సమిష్టి వ్యవసాయంలో తన్నుకొనిపోయి సామిష్టి వ్యవసాయం కోసం సూపర్ కోజులు కట్టి కేచాలు మిగిలిన కోజులలో వారు తమ చిన్న చిలమీద పనిచేసుకొనవచ్చు, అర ఎకరం మొదలు రెండున్నర ఎకరాలు వరకూ విస్తీర్ణం ఉన్న భూములను (పీటికే 'హోటలు' అంటారు) ఇంటిని, ఆభూముల మీద భద్రించగలిగిన పశువులను, వ్యక్తిగతంగా ఉంచుకొనడానికి హక్కును వారు సంపాదించారు వారిలోని ఆర్థిక వ్యత్యయం లేని నిలబడియం తాగారాలలోని కార్మికవర్గంతో వారు మిళితమైపోయి, ఒకే వర్గంగా కాకుండా చేసింది"

అంటే, బోల్షివిక్ రిప్యాలు సమిష్టి వ్యవసాయంలోని కర్షకులు కూడా బోల్షివిక్ సచేతన తత్వాన్ని, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని కాదు పొమ్మన్నారు. జయించారు అన్నమాట. మిమి వాకమ్యూనిస్టులు మాత్రం వారి సచేతనత్వాన్ని వదలరు, కర్షక వ్యతిరేకంగా ఉపాయాలను పన్నడం మానరు

ఈ విషయాలను చర్చిస్తూ 'స్టాలిన్' అన్నరచయిత తాను ప్రవాసిన సోవియట్ రిప్యాలో "మొదట్లో కర్షకులను సమిష్టీకరించే ప్రయత్నాలు విజయ సంతములైనా, తుదకు మాత్రం రైతులు రైతులుగానే ఉండి పోయారు" అని అంటారు.

* * *

మన గ్రామీణ నాగరికతను, గ్రామీణ ప్రజాధ్వనులైన రాజ్యతంత్ర సంస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క నిర్మాణ ప్రణాళికను మార్క్స్ తప్పుగా అర్థం చేసుకొని, వాటిపట్ల కారణం లేని దురభిమానాన్ని ప్రకటించాడు.

ప్రపంచం అంతటా, అన్ని దేశాలలోను, క్షేమ ప్రయాదం తండిగాని, యద్ద సమయాలలో విమానాల ముట్టడి పలన యితర

పిల్లల సుండి సరాఫుగాకేవట్టుడుగాని, రాకపోకలు తెగిపోయి నప్పుడుగాని, తిండి విషయంలోనూ, పరిశ్రమల విషయంలోను, తమ్ము తాము పోషించుకొని, రక్షించుకోగలగ్రామాలు, పట్టణాలు, జిల్లాలు, ఉండాలని యివి పోటికోసం యివ్వకలమైన ఆధారపడకుండా ఉండేటట్లు చెయ్యాలని, యీనాడు విద్వత్పరిషత్తులు జరుగు తున్నాయి. మహాత్ముడు, భారతీయ నాయకులు, చైనా నాయకులు, యీ విధంగా స్వయంపోషక మైన కుటీర వ్యవస్థ నిర్మాణానికి, దాని అభివృద్ధికి, ప్రయత్నిస్తున్నారు. పారిశ్రామికంగా ముందడుగువేస్తున్న అమెరికా సంయుక్త రాష్ట్రాలుకూడా కేంద్రీకృతమైన పారిశ్రామిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థకోసం ప్రయత్నిస్తున్నవి. పారిశ్రామికంగానూ, వ్యవసాయికంగాను, స్వయంపోషితములైన ఖండాలు రష్యాలో అక్కడక్కడ నిర్మించబడ్డాయి: అవి ఒకదానితో యింకొకటి సంబంధం కలిగి ఉన్నాయి: యిట్లాంటి స్వయంపోషిత ఖండాలు ఉండబట్టవల్లనే జర్మనీ ఎన్నో దాడులను ప్రతిభుజించి నిష్ప్రయోజకుడ గిలిగింది.

కాని, మార్క్సునాడు యీవిధానం ధనికవాద ప్రయోగమున కీ విధంగానూ సహాయంచెయ్యదని కొన్నిసమయాలలో ఆటంకం పరు స్తుందనికూడా, అనుకున్నారు, అందుచేతనే యిలాంటి విధానాన్ని మార్క్సు అంగీకరించి గుర్తించలేదు

గ్రామాలలోని "కులములు" గూర్చి మార్క్సు యిలాగ అన్నాడు—

"గ్రామాలలోని భూములను సమానపాత్రలో కలిగియుండటం, వ్యవసాయం, చేతి పరిశ్రమల కలయిక, మార్పులేనివిధంగా శ్రామిక విభజన—గ్రామాలలోని కులములు వీటిమీద ఆధారపడి ఉన్నాయి."

మహాత్ముడు మార్క్సు, "మార్పులేనివిధంగా శ్రామిక విభ జన" అని అంటాడు కాని మహాభారతంలోను, మనుస్మృతిలోను, నిరుద్యోగి అత్యవసర పరిస్థితులలో వృత్తిని మార్చుకోవచ్చునని అన్నాడు.

మరొకచోట అంటాడు—

"...ఖర్చుకాగా మిగిలినదే వ్యాపారవస్తువుగా మారుతుంది. ఈవిధంగా తమ్మకాము పోషించుకొనగల సంఘాలలో ఉత్పత్తి విధానం చిక్కులులేకుండా చాలా సులభంగా ఉంటుంది. (ఆసియా ఖండపు సంఘాలు యిలాంటివి) కాబట్టే ఆసియాఖండపు సంఘాలలో మార్పురాదు..."

"మార్పులేకుండా ఉండటం" అంటే ఏమిటి? 'మూర్క్స్' భాషలో చెప్పాలంటే ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థ ప్రతిర్వృత్తికి తగినంత పనిని, నిరు ద్యోగం లేకుండుటకు పూచీని, తగిన జీవిక్రాధారాన్ని, యివ్వగలిగే ఉత్పత్తి కాలమని ఏమిటి? మార్పులేకపోవటంవల్ల చెరుపు ఎక్కువ వస్తుంది.

* * * * * *

"వ్యవహారంలో చక్రవర్తిగారి రాడ్రికవర్గ నియంత్రత్వానికే దారి తీస్తుంది కాని మంచి బుద్ధిపుట్టేలాను" అని మార్క్స్ వాపోయినా కాని 1870-72 లో, పర్షియాలో పాంగిపొరుగుతున్న ప్రాంచి కర్షక వర్గానికి విజ్ఞప్తిచేస్తూ, అప్పుడే 'కమ్యూన్'గా తయారయిన అత్యల్ప సంఖ్యాకులైన పారిస్ కార్మికుల నాయకత్వాన్ని ఆంగీకరించమని ప్రార్థించాడు.

అయితే, "సహాయంగానూ అత్యవసరంగానూ" కార్మిక వర్గ నాయకత్వాన్ని కర్షకులు ఎందుకు అంగీకరించాలి?" అని మార్క్స్ ఆలోచించలేదు. 'జాకోరీ' విప్లవం * మొదలు 1797-99 వాటి ప్రాంచి విప్లవం వరకూ, తిరుగుబాట్లలోను, విప్లవాలలోను, అప్పుడే తయారవుతున్న కార్మిక వర్గం కన్న ప్రాంచి కర్షక వర్గానికే హెచ్చు ఆదుర్దా ఉన్నదే! జాకోబిన్ పార్లమెంటు చేయబోయే నిర్ణయాలను సరిగా ఊహించి, జమిందారీ రికార్డుల నన్నిటినీ, కర్షకులే తగలబెట్టేశారు. లౌకికంగాను, మత విషయాలలోను, జమిందారీ పద్ధతిని నశింప చేశారు.

---

* 1358 లో ఫ్రాన్సులో, జమిందారుల నిరంకుశాధికారం పైన, దిమ్మనీతిపైన, తిరగబడ్డ రైతుల మతాపు 'జాకోరీ' అనిపేరు. జాకోరీలు ప్రాణాలకు తెగించి పోరాడేరు. విప్లవం అణచడానికి జమిందార్లు చాలా ప్రయాసపడ్డారు.

అలాంటి ధైర్యంచి కర్షకవర్గాన్ని...వీటి సియంత్రణలోనికి వాగి కుల సామాజికత్వాన్ని, స్థిరత్వంలేని వారిస్ప్రభుత్వాన్ని అంగీకరించమనటం... వాస్తవికత కాదేమో!

విప్లవం నాగించగలది కార్మికవర్గమే; అదిమాత్రమే కర్షకుల సమర్థనం చరిత్రాత్మకంచగలదని, వారి చొరవలను నియంత్రించగలదని ధైర్యంచి కర్షకులకు మార్క్స్ చెప్పాడు. అంతేకాదు యీనాడు మార్క్స్ వాదులలాగ రాజకీయాలలోగాని, ప్రభుత్వంలోగాని, సమానమైనభాగం పంచిపెట్టకపోతే ఆతను ఆనందమే వాటికి కష్టాలు లేకుండా చేస్తానినూత్రం అన్నాడు

"ధైర్యంచి కర్షకవర్గం ఆనాడు రాజకీయాన్ని యిచ్చిన సలహాను వినివుంటే, కార్మికవర్గం దానిని యేవిధంగా ఆమలుచేసుండునో!" అని అంటే, రష్యాలోని అనుభవాలే మనకు ఎంతగానో చెప్తాయి. వాటికి కార్మికవర్గ నియంత్రత్వం నేటి కర్షకవర్గాన్ని ఆదిశిస్తున్నట్లో ఆలాగే ఆనాటి ధైర్యంచి కార్మికవర్గంవిూదా అనాటి కర్షకవర్గాన్ని ఆదిశించివుండును.

రష్యన్ రైతులు సమిష్టీకరణాలకి అంగీకరించిన తర్వాత కూడా వారిని అచ్చటి కార్మికవర్గ నియంత్రత్వం యేవిధంగా ఆదిశిస్తున్నదో మాపుటకు రెండు ఉదాహరణలు ఇస్తున్నాము:

రైతునుండి భూమి ఒక్కను పంటలో ఎంతగా తీసుకొనే విధానం భారతవర్షంలోలాగే రష్యాలోకూడా ఆమలులో ఉంది. అంచనావేసిన పంటలో మాటికి 15 శాతంలుగాని, 20 శాతంలుగాని పంటను ప్రభుత్వానికి రైతు యిచ్చితీరాలి—అంచనావేసిన పంటి పండినాసరే, సుండక పోయినా సరే!

ప్రభుత్వం పంటలను స్వాధీనం చేసుకున్నప్పుడు వాటికి నిర్ణయించే ధరలు బజారు ధరలకంటే చాలా తక్కువగా ఉంటాయి. ధాన్యాదులకు నగరాలలో ప్రజలు చాలా ఎక్కువధర యిస్తుంటారు; తామ ఉత్పత్తిచేసే వస్తువులకుమాత్రం సాధ్యమైనంత హెచ్చుధరలను తీసుకుంటారు.

ఈవిధంగా జరగటం సహకారసంస్థలద్వారానే! ఈధరల కత్తిరింపు ఎప్పుడూ రైతుకు ప్రతికూలంగానే ఉంటుంది.

అన్ని పేరులమీద కత్తిరింపులూ అయిపోయాక, సమిష్టి వ్యవసాయంలో రైతుకు మిగిలేది నూటికి నలభై వంతుల పంట.

అంటే, మనదేశంలోని వాటా పంటదారులకు మిగిలిన పాటి కూడ అయినా మిగలదన్నమాట.

రష్యాలో గ్రామీణ పరిస్థితులకు అనుసరించి తయారు చెయ్యబడిన శాసనాలు ఏవీ లేవు.

అంటే, రష్యాలో పంటలు కుండించే రైతు ప్రభుత్వ వర్గానికి చెందిన కార్మికుడి కంటె హీనమైన పరిస్థితులలో జీవిస్తున్నాడన్నమాట.

(1రి-ప-44 "హిందూ" నుండి)

మార్క్సు వాది : మార్క్సు తత్వం

3

నేటి రష్యా నియంత స్టాలిన్‌కు లెనిన్ ప్రమాణ పురుషుడు. లెనిన్ "మార్క్సువాది అంటే ఎవరు?" అన్న ప్రశ్నకు జవాబు మాత్రప్రాయంగా యిలా చెప్పాడు.

"వర్గపోరాటాన్ని గుర్తించడం కార్మికవర్గ నియంతృత్వాన్ని గుర్తించడమేనని ఎంచుకోగల భావవ్యాప్తి ఉన్న వ్యక్తే మార్క్సు వాది"

తాను "వర్గసమరం నిశ్చయంగా, తప్పని సరిగా కార్మికవర్గ నియంతృత్వానికే దారి తీస్తుందని" బుజాయ్ చేశానని మార్క్సు వాది స్తాడు. (ప్రభుత్వం, విప్లవం పుట 26) లెనిన్ యిలా చెప్పటకు యీ వాదమే కారణం.

నిజానికి యీనాటి కమ్యూనిస్టుల విశ్వాసం కూడా యిదే. కనుక, ప్రపంచంలో 100 మిలియన్ల కన్నా అధికంగా నున్న రైతులకు కమ్యూనిస్టుల రాజ్యాంగవిధానంలో గౌరవ ప్రదమూ, సురక్షితమూ పురోభివృద్ధి కరమూ, అయిన స్థానం ఉన్నదని అనుకోగలమా?

కాట్‌స్కీ (Kautsky) అతని అనుసరులూ, మార్క్స్ ఈ పదేశాలను సామ్యవాద భావగతిని భంగపరిచి "బూర్జువా సమరం అంతమయ్యే వరకే వర్గ సమరం ఉంటుంది" అని చెప్పారు అంటే మనికవాదం పడిపోయేక, సామ్యవాద సిద్ధాంతాల సిద్ధికి కార్మిక నియంతృత్వం ఉండనవసరం లేదన్నారు అన్నమాట.

సోవియట్ రష్యా, రిపబ్లిక్ స్పెయిన్‌లలోని స్థితిగతులను బట్టి, రెండు మహాసంగ్రామములలోని అనుభవాలను బట్టి, అంగీచి స్తే బూర్జువా అధికారానికి ఎదురుగా విప్లవంపొగించి దానిని పడగొట్టేక కొద్దికాలం వరకైనా ప్రజాస్వామిక నియంత్రత్వం తప్పని సరిగా ఉంటుందని నిశ్చయించవచ్చును అయినే, అనియంతృత్వం రష్యాలో లాగ ఏదో ఒకవర్గపు నియంతృత్వం కాకుండా, అన్ని వర్గాల సమ్మేళనము యొక్క అధికారమైతేనే, అన్ని శ్రామిక వర్గాలకు, యితరులకు సంతుష్టి నివ్వగలుగుతుంది ఎలాంటి పరిస్థితులలో నైనా, రాజకీయాలలో నియంత్రత్వం విశ్వసింపరాని భయంకర ఆయుధము; అందుచే, అది నిజమైన ప్రజాస్వామిక నియంత్రత్వం కాకుండా, ఏదో ఒక వర్గపు నియంతృత్వమైతే విలువదు లేని విషం అన్నమాట

కమ్యూనిస్టుపార్టీ యిలాంటి ఏకవర్గ నియంతృత్వాన్ని అంగీకరించి, దాని స్థాపనకు నడుము కట్టింది పోనీ, ఆ ఏకవర్గంలోని వర్గం లోని వర్గం ప్రపంచంలోని ప్రతీదేశంలోనూ అత్యధికసంఖ్యాకులుగా ఉన్న కర్షక వర్గమా అంటే, కాదు, మహాస్వల్పంగా నున్న కార్మికుల వర్గం!

ఈపిడివాదం చాలనట్లు లెనిన్‌తోపాటు "వర్గ సమర సిద్ధాంతము కార్మికవర్గ నియంతృత్వాన్ని, రాజకీయంగా దాని గొప్ప తనాన్ని తప్పని సరిగా యజువు చేస్తుందని" కమ్యూనిస్టులు విశ్వసిస్తారు.

మార్క్స్, ఏంజిల్స్, లెనిన్, ఆనాటి పాశ్చాత్య పారిశ్రామిక దేశాలనే దృష్టిలో ఉంచుకున్నారని, అందుచేతనే అక్కడ విప్లవ సమరంలో అభివృద్ధి పొందుతున్న కార్మిక వర్గపు ప్రముఖ పాత్రను గూర్చి పిచ్చినమ్మకాలు పెట్టుకున్నారని, నుస్పష్టమే. ప్రాగ్దేశాలలోని అతని అనుసరులు కూడా "శ్రామిక జనులను, పీడిత ప్రజలను, అందరినీ ఒక క్రమశిక్షణలోకి తెచ్చి, నాయకత్వం

వసించి, సుగమ్యంగా, చూర్ణదర్శిగా ఉండగల సమర్థత ఒక్క కార్మిక వర్గానికేకుంది. నవయుగ స్థాపనకు నడుము కట్టగల వర్గము అదే" అని లెనిన్ ఉపదేశించిన కుంత్రాన్నే ప్రవచర్చరణ చేస్తున్నారు.

అయితే, కర్షకులకు, సాధ్యతరగతిలో కింకిపెట్టు మీది నున్న వారికీ, సగం కూలీలుగా ఉన్నవారికీ, వారి వారి ఆర్థిక సాంఘిక ప్రయోజనాలలో సూక్ష్మదర్శిగా ఉండగల సమర్థత యూరోపియన్ దేశాలలోనైనా ఒక్క కార్మిక వర్గానికే ఉందనటం లేదు!

నిజానికి, యూరోపియన్ దేశాలలోని కర్షకులకు "ప్రజకు" రష్యాలో స్థాపించిన కార్మిక వర్గ నియంతృత్వం యేవిధంగా చూసినా, ప్రయోజనకరంగానూ, ఆకర్షణకరంగానూ, కనబడలేదు: అందుచేత కమ్యూనిస్టుపార్టీ యివ్వ చూపిన కార్మిక నాయకత్వాన్ని, సూక్ష్మదర్శిత్వాన్ని, వారు యీనాటివరకూ అంగీకరించలేదు.

పైగా ప్రకృతి శాస్త్రాల్లో వివిధంగా "ఇది కార్యం, ఇది కారణం" అని నిశ్చయం చెయ్యగలట్లో, అదే విధంగా ప్రముఖ చారిత్రక సంఘటనలను బేరీజు వేసుకుని సారవాయ కోతలు కోసే మార్క్సిస్టు పండితులు తమ విశ్లేషణలలో కూడా అనుసరించవిధంగా కర్షకులూ, ప్రజా, పనిచేయు సారంభించారు

యూరోపియన్ దేశాలలో ఫాసిజమ్ అధికార స్థాపనలోకి దిమ్మెబడు కారణాలు - ఒకటి: ఏదో ఒక అధికారం చేజిక్కాలే, కార్మిక వర్గ నియంతృత్వం ఎక్కడ వచ్చి పడుతుందో అన్నభియం; రెండు: కమ్యూనిస్టులు కర్షక ప్రజా వర్గాల పట్ల బహిరంగంగా ప్రదర్శిస్తున్న తృణీకారభావమూ, అసహ్యమూను.

ఆగ్నేయ యూరోపియన్ దేశాలలోని కర్షకులకు కూడా రష్యాలో కార్మికవర్గ నియంతృత్వం పట్ల అనాదరణ కలుగుటచేతనే, వారు కమ్యూనిస్టు పార్టీలో కలియుటకు అంగీకరించలేదు. స్వతంత్ర మైన కర్షక సంఘాలను, రాజకీయ పక్షాలను, తయారుచేసుకున్నారు. సహకారోద్యమం ప్రాతిపదికగా నున్న కర్షక సామ్యవాదం అనే ఆదర్శ ప్రాతిపదికను అభివృద్ధి చేసుకున్నారు.

1930 నుండీ 1945 వరకూ ఉన్న ప్రపంచ సంఘటనలను పరిశీలించాక, సామ్యవాదులం చేర్చుకోవలసిన పాఠం ఇది -

ప్రపంచంలో ఏ దేశంలో నైనా సరే, నిజమైన కష్టజీవులందరూ ఏదో ఒక వర్గపు నియంత్రుత్వానికి - ఆ వర్గం కార్మికులదయినా, మధ్యతరగతిదే అయినా, కర్షకులదే అయినా - అంగీకరించరు. వారు అంగీకరించే అధికారానికి ప్రాతిపదిక ప్రజాస్వామిక కర్షక కార్మిక ప్రజారాజ్య నినాదము మాత్రమే!

అయితే కమ్యూనిస్టులు ఇంకా తమ కర్షక వ్యతిరేకమైన దృక్పథాన్నే అనుసరిస్తూ వున్నా రెందుచేత?

వారు యీ విధమైన దృక్పథాన్ని అనుసరించడం కర్షక ప్రజా వర్గాల విప్లవశక్తి సామర్థ్యాలు తెలియక పోవడం చేతనే" అనిచెప్తే మనం నమ్మలేము. బాల్కన్ రాష్ట్రాలలోని రైతుల విప్లవోద్యమాన్ని దాని ప్రాముఖ్యమును, దాని అంతరార్థాన్ని గ్రహించక కాదు; కూర్చున్నా, లెనినేలు వారిలో కల్పించిన కర్షక వ్యతిరేకమైన దురభి ప్రాయాలే యీ తప్పు దృక్పథానికి కారణం.

ఇంకొక మరొక కారణం కూడా ఉంది రష్యాలో బోల్షివిక్ పార్టీవాడు వారి సంస్థానాన్నంతా సర్దుకొని, కర్షకుల పక్క దృష్టి తిప్పేసరికి కర్షకవర్గ నాయకత్వం సోషలిస్టు రివల్యూషనరీల చేతులలో ఉంది. అనాటినుండీ (1905 నుండీ 1917 దనుకా) సోషలిస్టు రివల్యూషనరీల నైత్తిని అపకీర్తి చుట్టుటకు వారి నాయకత్వం శక్తిలేనిదని ప్రపంచానికి చాటడానికి బోల్షివిక్ పార్టీ విశ్వప్రయత్నం చేసింది.

ఆనాటి వివాదంలో రష్యాలో కర్షకవర్గం అతి తీవ్రమైన విప్లవ వర్గమనీ, విప్లవ శక్తులకు ప్రథమశ్రేణి కాగలదనీ, సోషలిస్టు రివల్యూషనరీలు అన్నారు.

అబ్బే, అలాకాదు; కార్మికవర్గమే విప్లవశక్తులకు నిజమైన ప్రథమశ్రేణి" అని బోల్షివిక్ పార్టీ అంది. ఈ సాంఘిక విప్లవనాయకత్వాన్ని తనకే పట్టాభిషేకం చేసి మార్క్స్, ఏంజిల్స్ ను అవతారం చాలించారని కూడా చాటుకోడం ప్రారంభించింది.

సరి! ఆనాటి నుండీ కర్షకులకు విప్లవం చేయుటకు సామర్థ్యం లేదని వారు క్రమబద్ధంగా తమ నంస్థను కయారు చేసుకోలేరని బోల్షివిక్ పార్టీ ప్రచారం ప్రారంభించింది. ఆనాటి వివాదం లోని అనుభవాలను, సాంప్రదాయాలను, గ్రహించకుండానే ప్రపంచంలోని అన్ని దేశాల కమ్యూనిస్టులూ యిదే ప్రచారం ప్రారంభించాయి.

ఒకసారి నూట్లలు యిచ్చి - ఈ విషయం దృష్టిలో నుంచుకొని చూడాలి వీటిని.

"మార్క్స్‌ను తర్వాత అలాంటి కార్మికవర్గం తన స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించే సిద్ధాంతము యొక్క వాదం" అని లెనిన్ ప్రకటన.

భారత దేశంలోనేమి, చైనా లోనేమి, కమ్యూనిస్టుల కర్యలు వారి కా స్టాటిక్ లైన్‌ల ఉపదేశాలను మరిచిపోకుండా ఉన్నాని ని ముందు నూచిస్తున్నాయి.

ఈ పరిస్థితులలో మార్క్స్‌ను సనాతన తత్వంలో కర్షకులకు స్థానం ఏదో సిద్ధాంతికి అభ్యుదయకరం, ఫలకరం అయిన మార్క్స్ కమ్యూనిస్టులలో కలగుతుందని భారతదేశాంగం చైనా కర్షకులు వారి నాయకులు విశ్వసించడం వారి తెప్పిదమే!

అయితే, అయా దేశాల కర్షకవర్గాలు వారి నాయకులు ఆవిధంగా కల్పించుకోవడానికి ఒక కారణం ఉంది

"ఉన్నదంతే గొర్ప గురువు ఎవరు దారిలో వెడుతున్నారో అని చూస్తుంటాడు" అన్న లెనిన్ ఉపదేశాన్ని కమ్యూనిస్టులు గ్రహించారని మనం వారు అనుకోవాలి

లెనిన్ : లైతులు

4

లైతులు తమ పక్షాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. సహజమైన శక్తి సామర్థ్యాలు అవి కలిగి ఉన్నట్లు, రాజకీయాధికారాన్ని అవి ఆశించేటట్లు, ఆ పక్షాలను తయారు చేసుకుంటున్నారు.

కాని, యీ విషయంలో లెనిన్‌కు ఎలాంటి అభిప్రాయాలు ఉన్నాయో పరిశీలిద్దాం.

మార్క్స్‌ను లాగే అన్ని తరగతులనూ నాశనం చెయ్యాలని లెనిన్‌కూడా ఆకాంక్షించేడు. అభిమతం ఒకే ఒక తరగతి - కార్మికుల

తరగతి - ఉండాలని ఆతని ఉద్దేశం. అందుచేతనే "వామ పక్ష కమ్యూనిజమ్" (Left wing Communism) లో యిట్లంగా అన్నాడు,

"తరగతులను నాశనం చెయ్యటం అంటే, భూస్వాములను, పెట్టుబడి దారులను నశింపచెయ్యటం కాదు. అవని మనం చాలా సులువుగా చెయ్యగలిగాము. తరగతులను నాశనం చెయ్యటంఅంటే, చిన్న చిన్న సరకుల ఉత్పత్తిదారులను కూడా వదలించుకోడం అన్న మాట వారిని నశింప చెయ్యలేము. బలవంతంగా అణచివేయ లేము." (పుట 20)

అంటే, కమ్యూనిస్టు పార్టీ హయాంలో కైతులు, చేతివని వారిలు, తుదకు 'వినాశము' చేయబడితా రన్నమాట!

కైతుల గురించి, చేతివని - ల గురించి, బోల్షివిక్ పార్టీని 'హెచ్చరిస్తూ' లెనిన్ యిలా అన్నాడు.

"చాలా బూర్జువా వర్గంలాగే నిజ లేకుండా పట్టు కంపు కొడుతూ వ్యక్తిగతమైన భావాలతో నిండిన అహంకారంతో వెర్రి ఆనందమునకూ, నిరాశకూ మధ్య కొట్టుకుంటూ యీవర్గాలే కార్మిక వర్గానికి చుట్టూ ఉన్నాయి ఎటు చూసినా కైతులూ, చేతివని వారలే ఉన్నారు. కంటికి కనపడకుండా, తమకు కూడా తెలియకుండానే, తమ దైనిక చర్యలలో కార్మిక వర్గాన్ని శక్తిలేని దానిగా చేస్తూ, బూర్జువా వర్గం కోరే ఫలితాలనే సంపాదిస్తూ, బూర్జువా వర్గాన్ని తిరిగి స్థాపించడానికి ప్రయత్నిస్తూ, కోటాను కోట్లుగా నున్న చిన్న ఉత్పత్తి దార్లను ఓడించటంకన్న కేంద్రీకృతమైన బూర్జువా వర్గాన్ని ఓడించటం వేయిరెట్లు సులువు. దుర్భేద్యమైన కార్మిక వర్గపు క్రమశిక్షణను ఎవరు ఎంత కొద్దిగా బలహీన పరచినా, అది కార్మిక వర్గానికి వ్యతిరేకంగా బూర్జువా వర్గానికి సహాయం చెసినట్లే లెక్కించ వచ్చు"

అబ్బ! ఎంతటి భయంకర ప్రబోధం! ఎంతటి నీచ భావాలు! కార్మికుల "సైతిక బలాన్ని తగ్గించే" కైతులంటేను, ప్రాబల్యమంటేను, లెనిన్‌కు ఎంత భయం! కార్మిక వర్గాన్ని "వర్గంగా నశింప చెయ్యాలనే" లెనిన్ నిశ్చితాభిప్రాయం సంపూర్ణంగా కార్మిక వ్యతిరేకం; తప్పుల పుట్ట; విప్లవ వాదానికే ప్రతికూలం. అయినా ఇలాంటి

భయాలు ఉన్నప్పుడు అవిధమైన అభిప్రాయం ప్రకటించాడంటే తప్పులేదు, మీరలేదు.

సంస్థను నిర్మించటంలో కష్టనష్టాలను ప్రతిష్ఠను, విజయవంతంగా విప్లవాన్ని నడిపించటంలో వారికున్న శక్తిసామర్థ్యాలను వారి ప్రత్యేక లక్షణాలను తయారు చేసుకొనుటకై వైవిధ్యాలను, స్వతంత్ర రాజకీయాలలో అధికారాన్ని, నాయకత్వాన్ని, సంపాదించుకోడానికి వారికున్న ఆకాంక్షను, లెనిన్ తప్పుగా అర్థం చేసుకోలేదన్నాడు. అయినప్పటికీ, కర్షక వర్గంలో ప్రజావర్గంలో లోలోపలనే మెలిగి పోరాడి విప్లవ వైతిక్యాన్ని చోటా బూర్జువా తప్పనని లెనిన్ కొట్టివేశాడు.

"కర్షకుల విప్లవ వైతిక్యానికీ, కార్మికుల విప్లవ వైతిక్యానికీ కాలమనే అకరణాలలోనో, పరిణామాలలోనో, ఏదో ఒక ప్రముఖతత్వం లోలోన్దిగా గానీ, గొప్పగానగాని, భేదం ఉంది" అని లెనిన్ ఉద్ఘాటించాడు. కాని, అగ్నేయ యూరోపియన్ దేశాలలోని వైతులు, వైవిధ్యాలు, ప్రమాణాలలో, యుద్ధాల కాలములో, నిర్మించుకున్న ఉత్పత్తిప్రేరక సంస్థలను అధికారాన్ని సంపాదించుకొని పెంపొందించుకొన్న అనుభవాలు లేని వర్గమైన కర్షక వ్యక్తి లేకుండా లెనిన్ చేసిన యీ ఆలోచనలు ఎప్పుడు ఎలా వుంటాయో తెలుసుకోగలరు.

యూరోపియన్ కర్షక వర్గానికి సంఖ్యాధిక్యతలో ఉన్న బలాన్ని విప్లవ విజయానికి అవర్గంయొక్క అవసరాన్ని అవర్గంలో అంతర్లీనంగా ఉన్న మొక్కవోని విప్లవాకాంక్షను లెనిన్ గ్రహించాడు. "పాంథిక శక్తికి గుర్తు వైతాంగం అనేకయూరోపియన్ దేశాలలో ప్రముఖంగా ఉన్న కర్షక వర్గం ఎక్కువగా పీడించబడి, బాధలు పడుతున్నది. అయితే విసిగివేసారిన్నప్పుడువాడి జీవిత స్థితిగతినినిశితమైన ఆవేదంతోమార్చును పొందుతుంది. ఎంతటి చెడుగునైనా ఎదుర్కొంటుంది; తుదకు వారిని అతివాద విప్లవానికే నడిపిస్తుంది" అని లెనిన్ ఉద్ఘాటించాడు.

కాని కార్మిక వర్గమే గొప్పది అన్నవాడిన యీ ఉద్ఘాటన వల్లఎక్కడ దెబ్బతింటుందో అనికాబోలు, వెంటనే యిలాఅన్నాడు- "వీరు వైరుధ్యంలేకుండా, సంస్థలో క్రమశిక్షణతో పట్టుదలను ప్రద

పెంచడానికి సమర్థులుకాని, కొత్త ప్రపంచాన్ని నిర్మించే బాధ్యతకు మాత్రం సమర్థులు"

యుద్ధానికి పూర్వం బూర్జువా పెట్టుబడిదారీ వర్గాలు విప్లవకరమైన పాత్ర వహించాయి. ఫ్యూడల్ వ్యవస్థను కూలదోసి, సైనిక నియంతృత్వాన్ని తొలగించి, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో ఈ వర్గాలు ప్రగతిశీలంగా, అభ్యుదయకరంగా వ్యవహరించాయి. ఫ్రెంచి విప్లవ కాలంలో కార్మికవర్గం పాల్గొనటానికి ఇదే కారణం.

కాని, ఏ యూరోపియన్ విప్లవంలో కార్మిక వర్గంకంటే ఎక్కువ క్రమశిక్షణతో, సమైక్యతతో పోరాడి వైరుధ్యాన్ని చంచల స్వాన్ని కనబరచిన వర్గము ప్రపంచంలో? బ్రిటానికి, జర్మనీ, ఫ్రాన్సు, భారత వర్షాలలోని కార్మికవిప్లవాలను నిశితంగా పరిశీలిస్తే ఆనాటికి వీరికి సైన్యంతో పోరాడి నిష్ణాతులై ఎంతో బలాన్నిచ్చే క్రమశిక్షణను, సంఘటితత్వాన్ని ప్రదర్శించాలని నిర్ణయించవచ్చు. కాని ఇంగ్లీషు చార్టిస్టు ఉద్యమం* లో, ఫ్రాన్స్ కమ్యూన్ లో 1870-71 వరకూ ఉన్న ఇతర ఉద్యమాలలో 1905 నాటి రష్యన్ విప్లవంలోనూ అయోధ్యాలు విప్లవానికి అత్యవసరమైన యీ ప్రమాణాలను సాధించలేకపోయాయి. అయోధ్యాలలో విప్లవతత్వం అభివృద్ధి కాకపోవడమే యిందుకు కారణం.

---

* చార్టిస్టు ఉద్యమం : 1838 లో లండన్ లోని 'వర్కింగ్ మెన్స్' సంఘం (working mens association) ప్రజలకు 6 ముఖ్యమైన హక్కులను కోరుతూ ఒక ఉద్యమాన్ని లేవదీసింది. ఆ ఉద్యమం దేశం మొలుసుమూలలా పాకిపోయింది; చార్టిస్టులు ప్రభుత్వమైన సభలు చేస్తుండేవారు; రహస్యంగా సమావేశమై కవాతు చేసేవారు వీరి ధోరణి చాలా ప్రమాదకరంగా ఉండేది. 1839 లో 'చార్టిస్టు మహాసభ' సమావేశం అయి, ఒక కోటి సంతకాలతో ఒక "పిటిషన్"ను కామన్స్ సభ్యులకు అందచేశారు. కాని ఆ 'పెటిషన్' లోని సంగతులను ఆమోదించలేదు. వెంటనే "న్యూపోర్టు"లో పెద్ద ఆల్లరులు జరిగాయి; చాలామంది చచ్చిపోయారు 1847 లో చార్టిస్టులు 'కెన్నింగ్టన్'లో ఒక మహాసభను ఏర్పాటు చేశారు: అక్కడ

మంది తమ "పెటిషన్" తీసుకొని పార్లమెంటుయందు ప్రదర్శనాలు జరిపాలని వారి ఉద్దేశం. దాని డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌డన్ కన పైన్యా లతో వచ్చి యీ 'మహాసభ'ను భయపెట్టి, చెదరగొట్టివేశాడు.

కూలీల వర్గానికి యిబ్బందులున్నంత కాలం యీ ఉద్యమం చాలా హెచ్చుస్థాయిలో నడిచింది : పన్నులు తగ్గటం, వర్తకం బాగుపడటంతో వారి స్థితిగతులు మారాయి; యీ ఉద్యమం అఖిలై పోయింది.

ఈ పరిణామాన్ని స్పష్టంచేస్తూ థాప్సు, "కమ్యూనిజమ్" అనే గ్రంథంలో యిలా అన్నాడు:

"ఆగ్రోజాలలో కార్మికవర్గం రాజకీయంగా చాలా తక్కువ స్థాయిలోవుండేది. యంత్రాన్ని వడిపించే యజమానిని దూషించ డానికి బదులు యంత్రాన్నే తూషించిన రోజులున్నాయి. భావిని చూర్చి యోచించుటకు బదులు గతకాలంపైన దృష్టిని కేంద్రీకరించిన విషాలుకూడావున్నాయి..." (పుట 26)

అయినా, కార్మికవర్గానికి అనుకూలంగా నిష్టిక వ్యతిరేకమైన దురభిప్రాయాలను, చరిత్రకు ప్రతికూలమైన భావాలను, లెనిన్ ప్రక టించడం చాలా ఆశ్చర్యకరమైన సంగతి

** "పారిస్ కమ్యూన్"— ఫ్రాన్సులో 'మ్యూనిసిపాలిటీ' కి "కమ్యూన్" అంటారు 1789 లో ఒక 'విప్లవసంఘం' పారిస్‌లో యీ పేరుతో స్థాపించబడ్డది గాని 1794 లో అది రద్దుఅయింది. 1871 లో రెండోపారిస్ కమ్యూన్ స్థాపితమై, జర్మన్ సైన్యాలు పారిస్‌నుంచి వెళ్లిపోగానే, పారిస్‌ను ఆక్రమించింది. "జాతీయ ఎసెంబ్లీ"కి బదులు కమ్యూన్‌ల కూటమి ప్రభుత్వాన్ని సాగించాలని అన్నది. "బ్యూలరిస్" (రాజభవనం)నీ, విల్లీహోటల్‌నీ, యింకా అనేక ప్రభుత్వ భవనాలనీ, కిరసలపెట్టేశారు, ఈ విప్లవాన్ని 'జాతీయ దళాలు' పచ్చి అణచివేశాయి.

అయితే, తాను ఉద్దేశించిన విప్లవానికి కర్షకుల సహాయాన్ని ఆకర్షించడానికిమాత్రం లెనిన్ సిద్ధపడ్డాడు: వారికిమాత్రం ప్రాముఖ్యం లేని స్థానాన్నే యిచ్చాడు.

ఉదాహరణకు — 1898లో గ్రామాలలోని దరిద్రులు గూర్చి వ్రాస్తూ, వారు విప్లవ అంశంగా నిష్ఫలంచేసి, తిరుగుబాటు చెయ్యాలని అన్నాడు... కాని ప్రత్యేకమైన ప్రముఖపాత్ర నిర్వహించమన్నాడా?

అబ్బే... వారు పట్టణ కార్మిక ప్రజకు సహాయంగా మాత్రమే నడవాలన్నాడు.

తుదివరకూ పోలాటాన్నే మో కర్షకులు నాగించాలి... దాని ఫలితంగా స్థాపించబడే స్వాతంత్ర్యంయాత్ర — "కార్మిక కర్షక స్వాతంత్ర్యం!" అంటే, ఆ వ్యవస్థలో ద్వితీయస్థానాన్నిమాత్రమే కర్షకులు ఆక్రమించుకోగలరన్నమాట!

ఇంతకుపూర్వం జరిగిన కర్షక విప్లవాలలో నాగరిక కార్మికుల సహాయం లేకపోవడంచేతనే కర్షకవర్గం అపజయాన్ని పొందించని ఊహించి లెనిన్ యిలా అన్నాడు —

అంటే, యే విప్లవానికైనా నాయకత్వం వహించడానికి, మార్గదర్శకులవడానికే, ఒక్క నాగరిక కార్మికులకే సామర్థ్యంఉంచని లెనిన్ విశ్వాసం!

కాని, సోషలిస్టు రివల్యూషనరీల ప్రయత్నాలను ఎదుర్కొంటూ, కర్షకులకు ఎవరి నాయకత్వం అవసరంలేదని, వారి సంగతి వారు చూచుకోగలరని చెప్తూ, "ఏం, కర్షకులు చంటిపిల్లలా యేమిటి వాళ్లు యింకొకరినుంచి ఆజ్ఞలను పుచ్చుకోవడానికి?" అని ప్రశ్నించాడు.

* * * *

సోషలిస్టు రివల్యూనరీలు ప్రతిపాదించిన ఆర్థిక ప్రణాళికలో ముఖ్యమైన చంక్తులు యివి —

1. రైతులలో సహకారసంఘాలను నెలకొల్పాలి.

2. వారు 'మీర్' అంటే, గ్రామపంచాయతీలలో బలపడాలి.

8 రైతుకి ఇచ్చిన భూమిని అమ్మకోకుండా హక్కును తగ్గించాలి "వెట్టుబడిదార్ల చేతులలోనుండి శ్రామికుల చేతులలోకి భూమి నులుపుగా వెళ్లడానికి, రైతు భూమిని హామకోకుండానికి, బలిగా సదుపాయం చేయవ్యాలి" అని చాలా వున్నారు.

కాని, యీ ప్రతిపాదికను లెనిన్ ప్రతిఘటించాడు. ఇది కమ్యూనిస్టు వ్యతిరేకులకూ అంటేకాదు కర్షకుల శక్తిని అనవసరంగా చులకనచేస్తూ తీరుస్తుంది

అయితే, ఎందుకు ప్రతిఘటించాడు?

"యెట్టుబడిదారుల్లో, భూస్వాములలో వీళ్ళకూ, అదుపూ, లేకుండా తన భూమిని అమ్మకోగల హక్కును రైతుకు ఇవ్వడం" అని లెనిన్ ఉద్ఘాటన భూమిపై వ్యాపారానికీ, భూస్వామికీ లాభదాయకం

రెండవ విషయం గ్రామ పంచాయతీలు గ్రామస్తులందరూ మెంబర్లు గ్రామ పంచాయితీలలో చేరి సమైక్యమైతేగానుంటే, కార్మిక వర్గ నాయకులకు ప్రతిభలంగా వీళ్ళకి వర్గనాయకులైన సోషలిస్టు రివల్యూషనరీలు, మెన్షివిక్కులు అలా జరగటానికి లెనిన్‌కు యిష్టంలేదు.

ఐకమత్యం వుండాలని లెనిన్ అభిప్రాయం అయితే, గ్రామీణ కార్మికులకూ, వ్యవసాయ కార్మికులకూ, పెట్టుబడిదారులకూ మధ్యనే ఆ సమైక్యత. లెనిన్ చెప్పిన సమైక్యతాభావంలో కర్షకులకు చోటులేదు

ఇవి ఆతని ప్రతిఘటనకు కారణాలు

"మధ్యతరగతి కర్షకుల భూములూ బీదరైతుల భూములనూ సోషల్ డెమోక్రాట్లు చేజిక్కించుకుంటారు." అనే బూర్జువా వర్గ విమర్శకు జవాబిస్తూ లెనిన్ యిలా అన్నాడు;

"ఆనాటి సంబంధాల ఇతరుల శ్రమమీద ఆధారపడి జీవిస్తూ న్నవారి ఆస్తులను, పెద్ద భూస్వాముల ఆస్తులనూ, మాత్రమే సోషల్ డెమోక్రాట్లు తీసుకోవటమన్నారు; శ్రామికులను ఉపయోగించకుండా జీవిస్తూ, మధ్యతరగతికీ బీదతరగతికీ చెందిన కర్షకుల ఆస్తులను వారు తీసుకోరు."

కాని యీ జవాబులో ఒక చిన్న వాక్యాన్ని చేర్చాడు. "సోషల్ డెమోక్రాట్లు బూర్జువా పక్షాన ఉండేవారిని రక్షించరు" అని, అంటే ముందు ముందు కార్మికవర్గపు జోస్యత్వాన్ని కాదనే వారిపై దెబ్బకొట్టడానికి సులువైనమార్గం యిది అన్నమాట.

రైతులు వారి భూములను అమ్ముకోకుండా లేకుండా చెయ్యాలని సోషలిస్టు రివల్యూషనరీలు చేసిన ప్రతిపాదనకు ప్రతిఘటిస్తూ, సామ్యవాదం సిద్ధించాక కార్మికవర్గం బూర్జువా వర్గాన్ని జయించాక, భూములను సంఘమంతటికీ చెందేటట్టు చేస్తాం, భూమిని అమ్మేహక్కు ఎవరికీ ఉండదు" అని లెనిన్ ఉద్ఘాటించి, తాను యింతకుముందు చెప్పినది తానే బాదన్నాడు.

తాము ఏనాడో జరగాలనే విషయాన్ని సోషలిస్టు రివల్యూషనరీలు అనాలే - వెంటనే - జరగాలని ప్రతిపాదిస్తే, లెనిన్ ఎందుకు ప్రతిఘటించాడు? ఈ ప్రశ్నకు లెనిన్ యిచ్చిన జవాబు "ప్రతి విషయానికీ మొదటిమెట్టు, ఆఖరి మెట్టు ఉంటాయి. వానిలో ఒక దానిని రెండవ దానిగా భ్రమించ కూడదు" అని.

అయితే, మొదటి మెట్టూ, ఆఖరి మెట్టు రెండూ ఒకటే అయి, రెండూ ఒకవిధమైన ఫలితాలనే ఉద్యోగలపని నిశ్చయమైనా ప్రతిఘటించడంలో అర్థమేమిటి?

సోషల్ డెమోక్రాట్లు (కార్మికసాయకులు), సోషలిస్టు రివల్యూషనరీలు (కర్షక సాయకులు) కాకపోవుట చేతనే కాదు యీ ప్రతిఘటన!

'మీర్'లో - గ్రామ పంచాయతీలో రైతుల సమైక్యత అయితేనేమి, కర్షక వర్గపు ఏకీకృత వ్యవస్థ అయితేనేం. సోషలిస్టు రివల్యూషనరీల నినాదములుగా మున్నంతవరకూ, లెనిన్ వాటిని ప్రతిఘటించాడు. కాని, సోషలిస్టు రివల్యూషనరీలు పోయి తనవంతు వచ్చేసరికి యితర గ్రామీణ ప్రజలతోపాటు కర్షకులతోను, మోతుబరి రైతులతోను, కనీసం కొన్నినెలలపాటు సమైక్యతాభావాన్ని కార్మికులు కలిగి ఉండాలని ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదనకు కారణము "కర్షకులు సరూప హక్కులు కోరుకున్నారు కాబట్టి కర్షక ప్రజాస్వీకం ఒక సమైక్యతతో ముందడుగు వేస్తాము." అని.

మరొకచోట లెనిన్ యిలాగ వ్రాచ్చరిస్తున్నాడు—

"దరిద్రులైన రైతులూ, మోతుబరి రైతులూ కలిసి ఒకరి ప్రక్క నొకరు నిలబడి జమీందారీ బానిసత్వము నుండి విముక్తులగు

టుక పోరాడాలి. ఒకరి సహాయం ఒకరికి లేకపోతే, వారు విముక్తులం కాలేరు సరికదా నాగరిక కార్మికులతో సమ్మేళనమగుటకు తగిన స్వాతంత్ర్యమైనా సంపాదించలేరు" *

కాని, కర్షక వర్గం సమైక్యత పొందాలనే యీ ధోరణిని వెంచ్చుకాలం లెనిన్ అనుసరించలేదు "బూర్జువా ప్రజాస్వామిక విప్లవము"ను ప్రారంభించే వరకే దానిని అనుసరించాడు. "బూర్జువా ప్రజాస్వామిక విప్లవం" అంటే, బూర్జువా వర్గాన్ని శక్తివిహీనంగా చేశాక, నిరంకుశ ప్రభుత్వం కావాలనే వర్గానికి వ్యతిరేకంగా జరిపే ప్రజా స్వామిక విప్లవం.

ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించిన తర్వాత సామ్యవాద విప్లవాన్ని సాధించడానికి "కర్షకవర్గాన్ని విభజించటం" లేక "రైతు వర్గాన్ని ముక్కలు ముక్కలుగా చేయడం" అనే విధానాన్ని అవలంబించాలని లెనిన్ ఉపదేశించాడు. రైతాంగ శక్తిని నశింపు చెయ్యాలనే ఉద్దేశంతోనే యీ కర్షక వర్గ విభజన విధానాన్ని లెనిన్ ప్రారంభించాడు.

లెనిన్ యీ విషయంలో యిలా ఉచ్ఛాటిస్తున్నాడు; "బలాన్ని ఉపయోగించి బూర్జువా ప్రతిఘటనను అణగద్రొక్కటానికీ, ఫోటా బూర్జువావర్గం, రైతాంగం కదలకుండా స్తంభింపజెయ్యడానికీ. అట్ట కార్మిక (నగర కూలీల) వర్గాన్నికూడా కార్మికవర్గం తన పక్షంలో చేర్చుకోవాలి. అప్పుడే కార్మికవర్గం సామ్యవాద విప్లవాన్ని సాధించ గలదు."

కర్షక వర్గానికి వ్యతిరేకమైన ధోరణిలోని లెనిన్ 1903 లో ప్రదర్శించుటకు ప్రారంభించాడు. 1905 ఏప్రిల్ నాటికికూడా దానిని

---

* ఒక చిన్నవిషయాన్ని యిక్కడ గమనించాలి. నేటి భారత రైతాంగం లెనిన్ లో తెలియకనో, లెనిన్‌ను తూచా తప్పకుండా అనుసరిస్తూ సమైక్యతతో భూస్వాములకు ఎదురు నిలు స్తుంటే, భారత కమ్యూనిస్టులు వారిని విమర్శిస్తున్నారు. లెనిన్ సిద్ధాంతాలకే ఆ విమర్శ వ్యతిరేకమని బహుశః భారత కమ్యూనిస్టు లకు తెలిదు.

తను మార్చుకోలేదు. 1905 లో అన్నమాటలు "కార్మికవర్గం చేతుల లోనూ, బీదరైతుల చేతులలోనూ రాజ్యాధికారం మనం ఉంచాలి," అని.

వెనుకముందులను జాగ్రత్తగా ఆలోచించాకనే "కర్షకవర్గ విభజన" అన్న సూత్రోపాయాన్ని లెనిన్ ప్రారంభించాడు. మధ్యతరగతి రైతులు బూర్జువా వర్గం పక్కకు ఒరగకుండా చేయొచ్చని, దానిని బలపరుస్తారేమోనని ఆయన అనుమానమే యిందుకు కారణం.

అయితే, యీమధ్యతరగతి రైతులంటే ఎవరు?

లెనిన్ వీరిని యిలా వర్ణించాడు, "వీరు చిన్నచిన్న భూములను సేద్యంచేసుకొనే వ్యవసాయదారులు. ఈ భూములు వీరి ప్రత్యేక ఆస్తులుగానైనా ఉంటాయి; లేదా, వీటిని కౌలుకు (గుత్తకు) తెచ్చుకొంటారు. ఇవి చిన్నవేఅయినా, మామూలు పెట్టుబడిదారీ విధానం తోజూలలో, సాధారణంగా రైతుకుటుంబానికి తిండికి సరిపోయినట్లు పండుతాయి; అతని పశువులకు కావలసినంత గడ్డి దొరుకుతుంది. మంచిదిశాలలో కొద్దిగానైనా దాచుకొని, ముందుముందు పెట్టుబడిక్రింద మార్చగలిగినంత వంట పండుతుంది. ఈ రకం రైతులు తరుచు పైకూలీలను ఉపయోగిస్తారు."

(స్టాలిన్ వ్రాసిన 'కర్షకవర్గం గురించి" లో 12, 13 పుటలు) నుండి

మధ్యతరగతి రైతులగురించి లెక్క యిలా చెప్పాడు లెనిన్.

"చాలా బీదరైతులను, గుర్రంగాని, భూమిగాని లేని 3½ మిలియనుల రైతులను, ఒక్కగుర్రంఉన్న 3½ మిలియనుల రైతులను, కలుపుకుంటే మొత్తం 10 మినియల రైతుకుటుంబాలు ఉన్నాయి. ఇందులో మధ్యతరగతి కర్షకుల సంఖ్య 2 మిలియనులు."

(లెనిన్ వ్రాసిన "గ్రామీణ దరిద్రులకు" నుండి)

లెనిన్ ఉద్దేశంలో "చాలా బీదరైతులు" అంటే గుర్రం, భూమీ లేని 3½ మిలియనులమందీని.

అంటే, పది మినియనుల వరకూఉన్న రైతువర్గంలోంచి, మూడున్నర మినియనుల రైతుల సహాయంతో మాత్రమే పారిశ్రామిక శ్రామికవర్గం సామ్యవాద విప్లవాన్ని సాధించాలి అన్నమాట!

అయితే, మిగిలిన 7 మిలియనుల కర్షకుల గతియేమిటి?

"ఒక్క గుర్రాన్ని కలిగియున్న 3½ మిలియనుల కర్షకులను స్థూలంగా మూర్జువావర్గంలోనిదని నిర్ణయించి కార్మికవర్గంలోకి తీసుకుంటారు. మధ్య తరగతికి చెందిన రెండు మిలియనుల కర్షకులను కార్మికవర్గం సమైక్యపరచనందుకూ, ఒక నిశ్చయమైన రూపాన్ని పొందుతున్నప్పుడు శక్తిహీనులుండరాదనీ, కార్మికవర్గం ఒకరూపాన్ని సమైక్యతను పొందాక, స్థూలంగా బూర్జువావర్గంగా లెక్కించబడ్డ 5½ మిలియనులతోపాటు పేదలనీ, తగిన కట్టుదిట్టాలు చేసుకొని; కార్మికవర్గంలోకి చేర్చుకుంటారు" అని నిర్ణయించబడింది.

మిగిలిన 1½ మిలియనుల మోతుబరి రైతులు ("కులకు"లు) ఏమవుతారు? వారి గతి యేమిటి?

కారుణ్యం చేయకుండా నిర్దయంగా వారు "ధ్వంసం" జేయబడుతారు.

కర్షక వర్గ సమైక్యతతో ఓప్లవద్ ఉరపి రాజ్యాధికారాన్ని ఆక్రమించవచ్చనీ, అప్పుడు కార్మిక వర్గం సురక్షితంగా ఉండవచ్చనీ లెనిన్ భావం. కర్షక వర్గం పుట్టుకా అంతం లేని వర్గంకాదనీ, పర్వకాలములలోనూ ఉండవలసిన వర్గం కాదనీ అతని భావం. అది సనిక వర్గంలోని అఖరి శకగతి అని నిర్ణయించి, నశింపచేయ బడాలనీ అన్నాడు, అందుచేతనే కర్షక వర్గపు "నీలి నియమాలు లేని ప్రాబల్యాని"కి అతని రక్తం భయంతో కరడు కట్టిపోయింది.

లెనిన్‌లో యీ అభ్యుదయ ఆలోచనలు ప్రారంభమవగానే, హానికరమైన యీ కర్షక వ్యతిరేక ఉపాయాలు ధర్మంగానూ, సహజంగానూ కనబడ్డాయి,

కర్షకులు అధికారాన్ని ఆశిస్తారేమోనని అనుమానించే బహుళక కర్షకులు అంత జేశాన్నీ అంత అధికారాన్నీ తీసుకుంటారేమో!" అని లెనిన్ అన్నాడు. 1917 లోని రష్యా విప్లవనంతరానికి రష్యన్ కర్షక వర్గంలో రాజకీయ చైతన్య సంచలనం ఎంత అధికంగా ఉందో యీ ఉద్ఘాటన సూచిస్తుంది.

బోల్షివిక్ పార్టీ కార్మిక వర్గం కోసం అధికారాన్ని తెచ్చుకోవాలని అన్ని శక్తులూ కేంద్రీకరిస్తుంటే, సోషలిస్టు రివల్యూషనరీలు కర్షకులకు - కార్మికవర్గం సహాయంతోనైనా - బలాన్నీ, అధికారాన్ని సంపాదించుకొనమని సలహా లివ్వలేదు. వారికి మార్గదర్శకులు కాలేదు

ఈ రెండు రాజకీయ పక్షాల మధ్యా కక్షలూ, కాపేషాలు పెచ్చు పెరిగి పోయాయి. ఆఖరుకి బోల్షివిక్ పార్టీ ప్రత్యేకంగా ఒక్క కార్మిక వర్గం లోనే బలపడిపోయింది. సోషలిస్టు రివల్యూషనరీలు ఒక్క కర్షక వర్గంలోనే బలపడిపోయారు. ఈ విధంగా ఆ రెండు పక్షాల రాజకీయ సాంఘిక ప్రాబల్యాలు వేరై పోయినాయి.

"కర్షకులు సంపూర్ణ అధికారాన్ని తీసుకుంటారేమో నన్నే అనుమానాన్ని భయాన్ని మనస్సులో పెట్టుకొని నేనీ రూఢి అయిన గ్రామీణ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నాను. ఈ విషయంలో ఒక ప్రక్క వ్యవసాయిక పారిశ్రామికులకూ, బీదరైతులకూ, మరొక ప్రక్క కర్షక భూస్వాములకూ మధ్య యేర్పడ్డ కొత్త సంఘటనలను, గాఢంగా అలుముకొంటున్న భేదాభిప్రాయాలను జ్ఞప్తియందు ఉంచుకొంటున్నాను;" అని లెనిన్ అన్నాడు.

(స్టాలిన్ : "గ్రామీణ కార్యక్రమం" - పుట 17)

అంటే, రైతులు సంపూర్ణ అధికారాన్ని చేపట్టకుండా అడ్డుటకు రైతులలోని ప్రత్యేక పక్షాల మధ్య ఆణగిదుస్సు అభిప్రాయ భేధాలను లెనిన్ రెచ్చగొట్టుటకు ప్రారంభించాడన్నమాట. "కార్మిక వర్గానికీ, బీదరైతులకూ నియంతృత్వమన్న నినాదాన్ని మనం అవలంబించక పోతే సోషలిస్టు రివల్యూషనరీలు, మెన్షివిక్కులు కలిసిపోయి, సమైక్యత నందియుందురు. వారు కలిసిపోయివుంటే, వారిని ఈర్ష్యరుడైనా జయించలేకపోయి ఉందును. కాని, మనం యీ నినాదం అనుసరించడం చేతనే యీ రెండు వర్గాలు కలిసి పోయే ఉపాయాన్ని జయించగలంత శక్తివంతమైన రాజకీయ వర్గాన్ని తయారు చెయ్యగలిగాం" అని స్టాలిన్ అనాటి నంగతులను అనాటి కర్షక విభజనోపాయాన్ని వర్ణిస్తూ చెప్పాడు.

మరొకచోట యిలా అన్నాడు. "అక్టోబరు నెలలోని పరిస్థితుల గూర్చి ఒకమాట కులకుల ప్రతిమాటనను, మధ్యతరగతి కర్షకుల చంచలత్వాన్ని ఎదుర్కొని కూడా మనం జయించ గలిగాము అంటే అందుకు కారణం బీదరైతుల సహాయమే!"

రైతువర్గానికి నైతికంగా బలహీనతను కలుగజేసి, కార్మిక వర్గ నియంతృతాలను సాధించడానికే "కర్షక వర్గ విభజనోపా

యాన్ని" అంటే, మోతుబరి రైతులు, మధ్యతరగతి రైతులు, బీద రైతులు అని వారిని భాగించడం, వారిలో వారికి కొట్లాటలు పెంచించడం - లెనిన్ ప్రతిపాదించాడని యీ సంగతులన్ని స్పష్టం చేస్తున్నాయి.

అనాటి పరిస్థితులను స్టాలిన్ చెప్పుగా వర్ణిస్తున్నాడని, సంపూర్ణ కర్షక వర్గ సహాయంతోనే కార్మిక వర్గం అధికారాన్ని సంపాదించిందని లెనిన్ సహా అంగీకరించాడని, "పోక్ రోవ్స్కీ" అనే ఆయన అన్నాడు.

ఈ ప్రశ్నలకు జవాబు యిస్తూ, "మనం కర్షక వర్గం అంతటినుండీ, అన్ని వర్గాల రైతులనుండీ కొంత సహాయాన్ని పొందామనడం నిర్వివాదమైన అంశము" అని స్టాలిన్ అన్నాడు.

స్టాలిన్ కార్మిక వర్గ పక్షపాతి; కర్షకులను నాశనం చెయ్యాలని విశ్వ ప్రయత్నం చేశాడు. కాని, అంతర్యుద్ధకాలంలో విప్లవ పక్షాలకి రైతులు అన్ని విధాలా చేసిన అమూల్య సహాయాన్ని ఎలా మరిచిపోగలడు ?

స్టాలిన్ యింకా యిలా అన్నాడు - "అయితే, రైతాంగం అంతా ఆక్టోబరు సెలవరకు మాత్రమే మనలను బలపరిచారు; ఆక్టోబరు తర్వాతి, మనం బూర్జువా విప్లవాన్ని ఆఖరు చేసే వరకే మనకు సహాయం చేసారు"

అంటే, ఒక్క కార్మిక వర్గమే నియంతృత్వం స్థాపించడానికేమి, రాజకీయాధికారాన్ని ఆక్రమించడానికేమి కర్షక వర్గం అంతా సహాయపడ లేదని, పడదని అన్నకూటం.

రష్యన్ కర్షక వర్గంలోని అన్ని పక్షాలూ కార్మిక వర్గ నియంతృత్వం స్థాపించబడుటకు కంగీకరించవని లెనిన్‌కు తెలుసు; అందు చేతనే కర్షక వర్గాన్ని విభజించటం అనే నూయోపాయం పన్ని, అందులోని వేపు వేరు పక్షాలను ఒక దానిమీదకు యింకొక దానిని ఉసికొల్పేరు.

అయితే - యిలాటి కర్షక వ్యతిరేకమైన భయాలకు రాజకీయంగా తప్పు ఆలోచనలను, పెంపొందించడం వ్యవసాయక చర్యలను సహకార పద్ధతులలోనికి మార్చుకొనే వ్యవసాయిక ధనిక తత్వాన్ని స్థాణువుగా, కదలిక లేకుండా చెయ్యమని, సోవిట్లు,

రివల్యూషనరీలు సలహాయిస్తే, అసలహాను కర్షకులు అంగీకరించకూడ దనడం జారిస్టుల నిరంకుశ చరిపాలనా విధానానికి ప్రతికూలంగా పోరాటం సాగించమని కర్షకులకు సలహాయిస్తూ, అక్టోబరు నెలకు ముందురోజులలోను, ఆనెలలోను, ఆతర్వాతను వారు పోరాడుతున్న లక్ష్యం "కర్షక కార్మిక నియంతృత్వమ"ని మాటిమాటలలో చెప్పి, విప్లవంలో జయించాక, "విభజనోపాయాన్ని" పట్టుకొని వారి మీద ఎదురు తిరగటం మాము చెప్పిన కర్షక కార్మిక వర్గనియంతృత్వంలోని కర్షక వర్గమంటే "సంపూర్ణ రైతాంగంకాదు; అందులోని అతిబీద రైతుల భాగం మాత్రమే" అని ఉద్దేశమంటూ అర్థం చెప్పడం; యిదంతా ఏ నైతికమాత్రాలను ప్రమాణంగా తీసుకున్నా కమ్యూనిస్టు నీతినే ప్రమాణంగా తీసుకున్నాకూడా న్యాయంగాను, ధర్మంగాను ఉన్నదా?

కాని యుద్ధంలోను, ప్రేమలోను ఎట్టిపనులైనా న్యాయసమ్మత మనే అంటారుపెద్దలు. లెనిన్, స్టాలిన్‌లు యిద్దరూకూడా యుద్ధం చెయ్యటం కార్మికవర్గ నియంతృత్వంకోసం కాని, కర్షక వర్గనియంతృత్వం కోసంకాదు.

ఏ విప్లవంలోనైనాగాని ఏమెట్టుమీదనైనాగాని, "ఏవర్గానికి అధికారం వస్తున్నది? అన్న ప్రశ్నే పీరి నినాదం: అంటే "ఏవర్గం అజయం పొందింది, ఏవర్గం చేతులలోనుంచి ఏవర్గం చేతులలోకి అధికారం వస్తున్నది?" అనే విషయం ఆలోచిస్తారు; అదే వీరి దృక్పథాన్ని నిర్ణయిస్తుంది.

అన్యాయం, అధర్మం అయిన యిదే సనాతన మార్గాలలో ప్రపంచ కర్షకవర్గాన్ని యితరదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు మోసగించి తమని వీరు ఏదీ లేదే!

* * *

ఇక చాలా బీద కర్షకులను ఎలాగ మోసగించారో యిక్కడ చిత్రిస్తున్నాను.

స్టాలిన్ 1927 లో "రష్యాలో ప్రభుత్వం బీదరైతుల కార్మికుల వర్గాల నియంతృత్వంకాదు." అని ప్రకటిస్తూ యిలా వ్రాశాడు.

"బీద రైతుల కార్మికుల నియంతృత్వం అనే నినాదంతో అక్టోబరు నెలవరకూ మనం ముందుకు వెళ్లాము. అక్టోబరు నెలలో

యీ నినాదం ఫలించింది. మన పక్షంలో సోషలిస్టు రివల్యూషనరీలను లాంఛన ప్రాయంగా కలుపుకున్నాం; నాయకత్వాన్ని వారితో పంచుకున్నాము. ఆయితే, ఆ పక్షంలో మనం – అంటే, బోల్షివిక్కులము అధిక సంఖ్యాకులుగా నున్నాము. కాబట్టి నిజానికి అనాటికే కార్మికవర్గ నియంతృత్వం ఏర్పడింది అన్నమాట. కొద్దిరోజులతర్వాత సోషలిస్టురివల్యూషనరీలు శ్వేతకు పచ్చేశాక యీపక్షం అఖిలశ్వేత పోయింది. అందులో చాలా బీద కర్షకుల, కార్మికుల నియంతృత్వం లాంఛన ప్రాయంగా కూడా అంతమైపోయింది. రాజకీయ మార్గదర్శకత్వాని యింకొకరితో పంచుకోలేని, పంచుకోని ఒక పక్షం చేతులలోకే అంటే బోల్షివిక్ పార్టీ చేతులలోకి నాయకత్వం వచ్చేసింది. మనం యీనాడు కార్మికవర్గ నియంతృత్వం అదే అని వ్యవహరిస్తాం."

(స్టాలిన్ "కర్షక వర్గం గురించి" పుట 9)

అంటే సిగ్గూ, లజ్జా, లేకుండా కప్పదీవుల అన్ని తరగతులనూ వాటి పార్టీలను, మివహాయించి ఒకేఒక పార్టీకి, ఒకేఒక వర్గమునకు కమ్యూనిస్టుపార్టీకి, కార్మికవర్గానికి నియంతృత్వం యిస్తామనే నిర్ణీత నిశ్చయాన్ని లెనిన్ ప్రకటించాడు. *

అఖరికి, పాపం, బీదశ్వేతులుకూడా అధికారంనుంచి అంత కంటె "అధికార భాగస్వామ్యంనుండి" అని అంటే బాగుంటుంది– త్రో నివేయబడ్డారు.

వలసరాజ్యాలలోను, రంగుదేశాలలోను, కమ్యూనిస్టుపార్టీ వారి చేతులలో పడిపోయిన కర్షకవర్గాలకు, చేతివనివారలకు, యిదే గతి

---

* ఇక్కడ చిన్న సంగతినిగమనించాలి: లెనిన్ యిలా ప్రకటించాడు, కాని భారతదేశంలో తనతో, తనలో కలిసి ఉండే, యితర రాజకీయ పోటీ కక్షలను ఉంచనని కాంగ్రెస్ నిర్ణయిస్తే, భారతకమ్యూనిస్టుపార్టీ ఆ జాతీయ మహాసంస్థను దుయ్యబడుతున్నది. ఒకరికి ఒకనీతి, తమకు మరొకనీతి రెండింటివల్లా తమకే లాభముండాలి అనే కమ్యూనిస్టుల ద్వంద్వనీతి సూత్రాలకు తగినట్లేఉంది యీ చర్య.

పట్టడమా? రష్యాలో యీ పార్టీవలలో సోషలిస్టురివల్యూషనరీలు చిక్కుకున్నట్టే, భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ తమ నియంత్రణ త్వంలో యిస్తామన్న భాగస్వామ్యమునుగాని, మరేదో అధికారమునుగాని, ఆశించి కొన్నిటొన్ని వర్గాల రాజకీయ నాయకులు వారి వలలో పడిపోయారు. వీరిగతి అనాటి సోషలిస్టు రివల్యూషనరీల గతియే కొలిచుండదని, అంతకన్న వేరుగా ఉంటుందని, నిశ్చయ మేమిటి?

లెనిన్ చేప్పినట్లు బీదశ్వేతులు సహాయంచేసి, బలపరిస్తే, విప్లవ వాదులు మాత్రమే ధనికవాదుల ప్రతిఘటనను బేధించి, వారిని సంపూర్ణంగా నాశనంచేయగలరు. "ఆని అనుకున్నంతకాలం, వారు బీదశ్వేతుప్రక్కన ఉన్నారు: వారిసహాయం అర్థించి, "నీవేమాకు దిక్కు" అని అన్నారు వారి సహాయం అవసరం లేనప్పుడు నియంత్రణంలోని భాగస్వామ్యంనుండి వారిని త్రోసివేశారు.

"వలసరాజ్యాలలో తప్పుకోవలపడి, కమ్యూనిస్టులతో నేతులు కలిపిన శ్వేతమిత్రులను యింగ్లండు చక్కగా చూస్తారా?" అన్న ప్రశ్నకు శ్వేతుదేశమైన 'రెడ్ చైనా'లో చైనీస్ "కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న రాజ్యాంగ విధానం జవాబునిస్తుంది, రెడ్ చైనాలో చైనీస్ కమ్యూనిస్టులు ఆచ్చటి శ్వేతుల పేరటకాదు రాజ్యంచెయ్యడం! ప్రపంచ కార్మికవర్గం పేరిట వారా శ్వేతురాజ్యాన్ని పరిపాలిస్తున్నారు!

అంటే, కార్మికవర్గం, తనపేరుతో నడిచే తన అధికారం కొరకే, తన పార్టీబలం కొరకే, తక్కిన ప్రతివర్గాన్ని ఉపయోగించుకుంటుందని మనం గ్రహించవచ్చును.

"మాటలలో ఎలాగఉన్నా, చేతలలో బీదకర్షకులను కార్మికులుగా అంగీకరించి వారిని కార్మికవర్గం నియంత్రణంలో తనలోకి తీసుకుందికాదూ?" అనిఅంటే, లేదు; వారిని "సగంకార్మికులు"గానే ఎన్నుకున్నారు.

లెనిన్ * ఏభయ్యో జన్మదినోత్సవసందర్భంలో "* శ్రామిక కార్మిక కర్షక వర్గాల విప్లవ ప్రజాస్వామిక నియంతృత్వం స్థాపించేమని వాడిస్తున్నారు." అని స్టాలిన్ ఉద్ఘాటించాడు. (చూ. "లెనిన్" పేజీలున్న పబ్లిషింగ్ హౌసు) కాని 1927 లో స్వయంగా యిలాగవ్రాశాడు; "లాంఛనప్రాయంగా ఉన్న బీదకర్షక కార్మికుల వర్గాల నియంతృత్వం చాలాకాలం క్రిందటనే అంతమై పోయింది."

1927 లో స్టాలిన్ చెప్పిన మాటలే నిజము. "కార్మిక కర్షక వర్గాల ప్రజాస్వామిక నియంతృత్వం" అన్నది కట్టు కథ. ఇందులో 'కర్షకులు' అండే 'బీద రైతులు' అని హుంసపాదు ఒకటి మానసికంగా ఉంది. ఈ బీదరైతులను అధికారము నుండి త్రోసివేసిన తర్వాత చాలకాలం వరకూ కూడా ప్రచండ కర్షక వర్గాన్ని, మధ్యస్థ కర్షక వర్గాన్ని, మోసగించటకు మాత్రమే యీ అబద్ధపు కథ చేప్పేవారు.

"అక్టోబర్ విప్లవం రోజులలో సోషలిస్టు రివల్యూషనరీల వ్యవహాయక కార్యక్రమాన్ని ఒక్క మాట అయినా చెయ్యకుండా అంగీకరించాక, ఛోటా బూర్జువా వర్గపు కర్షకులతో కలసి, అనధికారంగానే, అత్యంత జయప్రదమైన రాజకీయ కక్షను వీర్పాటు చెయ్య గలిగాము. * మేము వారిపై అధికార ప్రాముఖ్యాన్ని వహించ కోరడం లేదని వారితో రాజీకుదుర్చు కోడమే మా లక్ష్యం. ఆది కర్షకులకు రుజువు చేయడానికే వారితో యిట్టిసంధిని చేసుకున్నాము * * అదే సమయంలో అతివాదులైన సోషలిస్టు రివల్యూషనరీలతో కలిసి ఒక్క ప్రభుత్వమాత్రమే పనిచేయుటకు వీలైనట్టి రాజకీయ కక్షను ఒకదానిని మేము ప్రతిపాదించేము; త్వరలోనే దానిని అధికార యుతంగా సాధించ గలిగాము."

('వామ పక్షీయ' కమ్యూనిజమ్ - పుటలు 39-40)

---

* ఇదే కార్యక్రమాన్ని 1903 నుండీ లెనిన్ దూషిస్తున్నాడని పాఠకులు జ్ఞాపకం ఉంచుకోవాలి.

* * ఇంతవరకూ కర్షక విభజనోపాయాన్ని ప్రారంభించమని స్టాలిన్ తన పార్టీ కిసలహాచెప్తున్నాడు; కర్షకులను వదలించుకోవాలన్న లెనిన్ నిశ్చయానికి 'మేలు, భళాభళీ' అని వెనకతాళంచేస్తున్నాడు.

ఈవిధంగా కర్షక వర్గంలోని అతివాద పక్షానికి ఏకో కొన్ని పదవులను ఎరవేసి, సాయుధత్వంలో అంతస్తులను, రాజకీయసంస్థలో ముఖ్యభాగాన్ని తయారుచేసి, రైతులకొక రాజకీయ కార్యక్రమాన్ని అందిచ్చిన ఆ రాజకీయ వర్గాన్ని లెనిన్ విభజించ గలిగాడు. బ్రిస్టి లాన్కు సంధి విషయంలో వాయ లనతో ఏకీభవించ పోతే తనకు వారి అవసరం తీరిపోయింది కనుక, వారికి కర్షక వర్గంలో విద్రోహు లనే అపకీర్తి చుట్టుకుంది కనుక వారిని నడిపే వేశాడు

అందుచేతనే, రష్యన్ రైతులకు కమ్యూనిస్టుపార్టీ మోసగిం చిందని, వారికి తీరని ద్రోహం ఆపరించిందని మా వాదన.

* * * * *

తమ ప్రతికక్షుల కార్యక్రమంలో ఉన్న మంచీ, చెడ్డా, విమర్శించకుండానే కమ్యూనిస్టులు మొదట దానిని ప్రతిఘటిస్తారు; ప్రతికక్షులు నాశనమైనాక అదే కార్యక్రమాన్ని తూచా తప్పకుండా అంగీకరించి అనుసరిస్తారు. ఈ విషయం మనకు లెనిన్ చర్యలలో స్పష్టంగా కనబడుతుంది.

సోవిట్లు రిజల్యూషనరీలు ప్రతిపాదించిన గ్రామీణ కార్యక్రమాన్ని లెనిన్ ఎలా ప్రతిఘటించాడో చూశాము. రష్యన్ రైతాంగంలో చెల్లుబడిఅవుతున్నది బోల్షివిక్కుల మూటకాదనీ, దాని సాయకత్వం వారి చేతులలో లేదని మాత్రమే లెనిన్ దానిని ఆనాడు ప్రతిఘటించాడు. కాని, తాను అధికారంలోకి వచ్చాక, సోషలిస్టు రివల్యూషనరీలను అణచివేశాక, కర్షక సోవియట్ల కాంగ్రెస్ (Congress of Peasant's Soviets) చెప్పిన 242 సూత్రాలున్న ప్రణాళికను వర్గ చైతన్యమున్న కర్షకులలో అత్యధిక సంఖ్యాకుల సంకల్పముగా "అంగీకరించి, లెనిన్ దానిని" కాశ్మీరిక చట్టముగా ప్రకటించాడు. *

---

* ఇక్కడ ఒక చిన్న సంగతిని గమనించాలి. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా యిదే విధమైన కుయోపాయాలను అనుసరిస్తున్నది. కిసాన్ కాంగ్రెస్ అనుసరిస్తున్న నేటి కార్యక్రమాన్ని ప్రతిఘటిస్తుంది; వారి నిన్నటి కార్యక్రమాన్ని దొంగలించి అదంతా తన ప్రత్యేక కృషి అంటుంది.

కాని, విజేతలైన కార్మిక వర్గ నాయకులు యీ మంచిరోజుకే అసంతృప్తి లయ్యారు. వారి విమర్శలపై లెనిన్ యీ విధంగా జవాబు యిచ్చేడు:

"రాజకీయసిద్ధాంతాలనీ, ప్రణాళికలనూ, సోషలిస్టు రివల్యూషనరీలు వ్యాపారపు కొందరు అంటున్నారు. సరే, వ్యాపారమంటే వ్యాపారమే! శ్రామికస్వామిక ప్రభుత్వం మనది. సర్వసామాన్య పౌరులు చేసిన నిర్ణయాన్ని మనం అంగీకరించక పోవచ్చును. దానితో మనం విభేదించవచ్చును; కాని, దానిని ఉపేక్షించ కూడదు." (వామపక్ష' కమ్యూనిజమ్)

ఈ రాజీ కొద్దికాలమే నిలచింది. రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యానికి బదులుగా పారిశ్రామిక వస్తువులను గాని, వీయిలేని వస్తువులను గాని, యివ్వకుండానే ట్రాటస్కీ సైనిక దళాల కోసమని వాటిని బలవంతంగా ప్రభుత్వం సేకరించింది. కర్షకులు కార్మిక వర్గానికి ఎదురు తిరగ బలసి వచ్చింది."

(చూ. జెబ్రు వ్రాసిన "సోవియట్ కమ్యూనిజమ్" I వ భాగం పుట 238)

తిరిగి, రెండోసారి రైతులలో రాజీ ప్రయత్నంగా లెనిన్ ప్రారంభించిన కొత్త ఆర్థిక ప్రణాళిక కారణంగా ప్రభుత్వానికీ, రైతులకూ మధ్య కొద్దికాలం వరకూ శాంతి ఏర్పడ్డది.

కార్మిక వర్గం చేతులో నియంత్రృత్వం ఉన్నంత కాలం, కర్షకుల ఏకైక రాజకీయ నాయకత్వాన్ని అంటే సోషలిస్టు రివల్యూషనరీలను ఛిన్నంచేసి విభజించుట, కర్షక వర్గ విభజనోపాయాన్ని జయప్రదంగా పాగించుట, కర్షక సంఘాల నిర్మాణాన్ని, సాంఘిక వ్యవస్థను తయారు చేసుకొనటం నిషేధించుట, వీటి అన్నిటి ద్వారా రైతులు వారిరాజకీయ, ఆర్థిక సంస్థలను అభివృద్ధి చేసుకోకుండా తాను నివారించ గలిగినంత కాలం, కర్షకులతో ఎన్ని రాజీలు అంగీకరించినా తనకు ప్రమాదం లేదని కమ్యూనిస్టు పార్టీ అనుకుంది.

సెబ్రియన్ రైతు నాయకుడు 'ప్రిబిచేవిచ్', కర్షకులు అధికారంలోకి రాకుండా అడ్డిన వారు బోల్షవిక్ లేనని ప్రకటించాడు. అతడు వ్రాసిన "లివింగ్ స్పేస్" (1940) లోని యీ వాక్యాలు.

ఉర్బన్స్ ప్రభుత్వ కార్య కలాపాలలో బోల్షివిక్ ప్రాబల్యమైనా కమ్యూన్ రైతాంగమునకు ఉన్నదని ఎబువంటి కమ్యూనిస్టూ అనలేదు. ఆతని సంస్థానాధిపత్యాన్ని ఏలాగ నిలుపుకోవాలో కార్మికులతో రైతు చెప్పుకు; కాని, కార్మికుడు మాత్రం రైతుతో ఆతని భూములను ఎలా ప్రభుత్వమకోవాలో, ఎలా పాలుబడి చేసుకోవాలో చెబ్తాడు" (పుట 198)

మార్క్స్-లెనిన్‌ల విషధాయలు

5

ప్రజాస్వామిక సాన్యువాద సంస్థలలో, రహస్య రాజకీయాధికారాన్ని బహిరంగ కర్షక వర్గం సంపాదించుకోవాలంటే కార్మికవర్గ నియంతృత్వాన్ని ప్రతిపాదించే సిద్ధాంతాన్ని ప్రపంచంలో అన్ని దేశాలలోని కర్షక వర్గాలూ ప్రతిఘటించాలి. అమిర్శ ప్రాతినిధికల కోసం, రాజకీయాధికారాల కోసం మాత్రమే కాను యీ ప్రతిఘటన. కార్మికవర్గ నియంతృత్వంలో కార్మికులుతమకేదైనహాని చేస్తారనే భయం కల్పించుకొని కర్షకులు వారి నియంతృత్వాన్ని విరోధించడం లేదు

కమ్యూనిస్టుపార్టీ నియంతృత్వంగా రైతుపై పడ్డ సోవియట్ రష్యాలోని కార్మిక నియంతృత్వం రైతులపై చేసిన అత్యాచారమూలే యీ ప్రతిఘటనకు కారణం.

ఈ అత్యాచారాలు అనేక విషయాలలో జరిగాయి; కాని ముఖ్యంగా "సమష్టీకరణ, బలవన్నిర్ణయం" అనేరెండు శాఖలలోనూ జరిగాయి అందుచేత యిప్పటికి ఆరేండు శాఖలలోనూ సోవియట్ ప్రభుత్వం కర్షకులకు వ్యతిరేకంగా పరిపాలించిన విధానాన్ని సమీక్షచేదాం.

ఇంతకు పూర్వం మేము సూచించినట్లు, వ్యవసాయం సహకార విధానాన్ని అనుసరించి వుండాలని లెనిన్‌గారే వాదు, సహకార సూత్రములలో నేమి, బుజగింపు పార్టాలలో మాత్రమే వ్యవసాయ పున్ను

కార్యక్రమం ప్రారంభించబడాలని ఏంజిల్స్‌బోధించాడనికూడా లెనిన్‌కు తెలుసుమరి.

అందుచేతనే లెనిన్ యీ విధంగా హెచ్చరించాడు.

ఇక్కడ వ్యవసాయంలోనూ, రైతాంగంలోనూ క్రింది పునాదులనూ, భవనాన్ని ఎలాగో చెప్పకు చెప్పరకుండా పూర్తిచేసి పై భాగాన్ని తీసివేయడమంటే, పీ లేదు ఎందుచేతనంటే రైతాంగంలో పైవర్గం అంటూ ఏదీలేదు రైతాంగమొక బలప్రయోగంగాని, నిర్బంధంగాని ఉద్యమాన్ని అంతటినీ నాశనం చేస్తాయి మధ్యవర్తిని రైతులమీద నిర్బంధ విధానములను ప్రయోగిస్తే సర్వనాశనమైన మోసకలుగుతుంది ఈ విధానం అసంఖ్యాకమైనది. కొల్లలొలది వ్యక్తులు యిందులో వ్యవస్థాపకులుగా ఉన్నమాట నిర్బంధం ఉపయోగించడం యూరప్‌లో చాలా నుయ్యి కాని అక్కడ కూడా ఎవ్వరూ సామ్యవాదులలోని అతిశయులు కూడా యీ విధానాన్ని మనం అనుసరించాలని చెప్పలేదు" (లెనిన్ సంపూర్ణగ్రంథావళి; భాగం 8, స్టాలిన్‌చే ఉద్ధృతం)

వ్యవసాయక సమిష్టీకరణంలో పాల్గొంటున్న కమ్యూనిస్టు పార్టీలోని అధికభాగం యీ హెచ్చరికను గౌరవించలేదు. పైగా, అతిక్రమించారుకూడామార్క్స్‌ను లెనిన్‌ల దురభిమానాయి,ట్రాట్‌స్కీ చెప్పిన 'సైనికవాదం' కారణంగా, కర్షకవ్యతిరేకంగా ఒకవెర్రి అవేశం వారిలో పొంగింది.

ఇక పట్టణాలలో పుట్టి పెరిగినవీరు ఎందుచేత కార్మికుల ఆకలిబాధ వీరికి తెలుసు కర్షకులు పండించి యిచ్చిన ధాన్యానికి ఖరీదులు వస్తువులు కావాలని వారు కోరితే, వీరు తిప్పలుగా అర్థంచేసుకున్నారు. ఇట్లు ఆడగటం సామ్యవాద పరిపాలనకు వ్యతిరేకమన్నారు; కర్షకులకు ఆత్యాశ అని నిందించారు; వారిని అణగద్రొక్కటకు నిశ్చయించారు. వారు అడ్డులేని అధికారమత్తతతో కర్షకుల విషయంలో చాలా చిన్నచూపు నీచమైనచూపు చూశారు

లెనిన్ ప్రతిపాదించిన కర్షకవర్గ విభజనోపాయాన్ని వీరో కొన్ని విప్లవ ప్రతికూల శక్తులను నాశనంచేయ్యడానికి ఉపయోగించడం కాకుండా, రాజకీయ వ్యాయామాన్ని, ఆర్థిక వ్యాయామాన్ని కోరగల ధైర్యమున్న ప్రతిగ్రామాన్ని, ప్రతి కర్షక కుటుంబమూ నాశనము చేయుటకుకూడా దుర్వినియోగం చేశారు.

పేటి ఆస్తిటికీలోడు, కులకులను, సమిష్టీకరణ శక్తులను ధ్వంసంచేయ్యడానికీ, తీవ్రమైనసమిష్టీకరణాన్ని స్థాపించడానికీ, కర్షకులమీద ఒక కొత్తదాడిని ప్రారంభించేడు స్టాలిన్. సమిష్టీకరణ కార్యక్రమంలో పాల్గొంటున్న బోల్షివిక్కులను ఏవియంలో ఎపిరించినా సరే, వారి చిత్తములను, ఆజ్ఞలను ఎవరైనా అడ్డితే చాలు, వారిని కులకులవడం దేశాంతరవాస శిక్ష విధించడం స్టైబీరియాకు పంపడం అవ్యక్తిని నాశనం చెయ్యడం ఒక్కొక్కప్పుడు అంతకంటే కొంచెం కృూర్యమైనా, తొందరగా జరిగిపోయే విధానాన్ని అనుసరించడం.

ఈ దుశ్చర్యలు, యీ హత్యాకాండ, ఆరోజులలో ప్రారంభమైనాయి.

పాపం, కోట్లకొద్దీ అమాయకులైన కర్షకులు లెనిన్ చేసిన వాగ్దానాలను నమ్మి భయంకరమైన బాధలకు, హింసలకు గురయ్యేరు. కులకులనే ఆరోపణకు లోనయ్యారు. ఆస్తులను పోగొట్టుకొన్నారు. భూములలోనుండీ, యిండ్లలోనుండీ, తరిమివేయబడ్డారు దేశభ్రష్టులుగా చెయ్యబడ్డారు. ఒక్కొక్కప్పుడు వీరిని చిక్కించే ప్రయత్నంలో నాశనం చేయబడ్డారు.

"అనుభవంలో ప్రమ్మగుతూ, అమలులోవున్న శాసనాలను సంబంధింపచేస్తూ, వాటిని స్థానికంగా సాగించుతూ, కర్షకులే చక్కిమేదో, ఎక్కడెందుకో బోధపరచుకోగలరు" అనే లెనిన్ సూక్తి ఎగిరిపోయింది "ఇంకా, కర్షకులు సోవిట్సు రివల్యూషనరీలనే అనుసరింపదలచుకుంటే, మనం 'తథాస్తు' అందాం" అనే లెనిన్ మాటలు వాక్కులుకూడా గాలికి ఎగిరిపోయాయి.

ఈ పరిస్థితులలో పది సంవత్సరాలపాటు 1927 నుండి 1937 వరకు కార్మికవర్గ నియంతృత్వానికి, రష్యన్ కర్షకవర్గాని మధ్య ప్రకటితం కాకపోయినా, నిజమైనయుద్ధం పాగిందంటే ఆశ్చర్యంలేదు. ఈ దురన్యాయాలకు, దౌర్జన్యాలకు, బలప్రయోగానికి, నిర్బంధవిధానాలకు, కోపోద్దీపితులైన కైతులు ఎదురుతిరిగారు.

నిర్బంధించి సమిష్టి వ్యవసాయాన్ని స్థాపించిన సోవియట్ రిపబ్లిక్‌లలో కొన్ని విభాగాలలో కొద్దిగానో, గొప్పగానో, విధ్వంసక చర్యలు జరుగబడ్డాయి," అని వెబ్స్‌కూడా అంగీకరించారు.

1929నుండి సోవియట్ ప్రభుత్వం మెజారిటీ రైతాంగాన్ని బలవంతంగా సమిష్టీకరణ చేయడం ఒక దారుణమైన తప్పిదం. అతివ్యాప్తమైన సమ్మేళనం.

ఈ పనిని ఘనీభవించిన క్షామం వల్లనేమి, కరువు కాటకాల వల్లనేమి, విస్తారాలు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో విపరీతమైన తగ్గుదల వల్లనేమి, రష్యా పొందిన కఠిన అనుభవాలను, బాధలను చూశాక స్టాలిన్ ఇలా అంగీకరించక తప్పింది కాదు.

"ఒకటి రెండు సార్లు అత్యవసర కారణాలు చెయ్యకతప్పింది కాదు.

రాజకీయాలను నిర్వహించడంలో నిరంకుశత్వం చూపాము; విప్లవ న్యాయసూత్రాలను ఉల్లంఘించాము; కర్షకుల యిండ్లమీదకు దాడులు జరిపి, చట్టవిరుద్ధమైన సోదాలను చేశాం; వీటి వల్ల మన కార్మిక కర్షకుల మధ్యనున్న "స్మిచ్కా" అంటే, స్నేహసంబంధాలకు ప్రమాదం కలిగింది."

(స్టాలిన్ ఉద్ఘాటన: "సోవియట్ రష్యా" పుట 160)

కొత్త ఆర్థిక విధానాన్ని పదిలపెట్టేక, పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించిన నాటినుండి, కులకులపై నిర్బంధాన్ని ప్రయోగించడానికి, వారిని స్థానభ్రష్టులుగా చేయడానికి స్టాలిన్ ప్రారంభించాడు ఎడతెగని "సమిష్టీకరణం" అనే ప్రతిబదికమీద ఆ విధానం నెమ్మదిగా, "వారిని ఒకవర్గంగా ఉంచకుండా నశింపచెయ్యటం"అనే విధానంలోకి మారిపోయింది.

కాని, బోల్షివిక్కులు తాము ప్రయోగించిన విభజకోపాయం వల్లనైతేనేమి, కర్షకవర్గంలో వేర్వేరు పక్షాలను ఒకదాని తర్వాత యింకొకదానిని నశింపచెయ్యటం వల్లనైతేనేమి, సమాజంగా చాలా చెడుఫలితాలను పొందవలసివచ్చింది.

1929 లో ఉద్ఘాటించిన నినాదాలతో అతిపేద కర్షకులూ, మధ్య కర్షకులూ సంతృప్తులయ్యారని అన్నారు. కాని మరుసంవత్సరం కాంగ్రెస్‌లో, "రైతాంగం అంతా ఒక్కసారిగా సమిష్టీకరణంలోకి రాలేదు. "సామ్యవాదంలోకి వారిని తెచ్చుటకు నినాదాలను చెలువరించడంమాత్రమే చాలదు" అని స్టాలిన్ అంగీకరించవలసి వచ్చింది తమ అపజయాన్ని స్టాలిన్ యీవిధంగా అంగీకరించాక బోల్షివిక్ పార్టీ కర్షకవర్గం అంతటిమీదా విరుచుకుపడింది;దానిమీదకు

తన బిజలీ పథకాలను పడిలింది; అ వెడ్రకోడంలో ఆచేక భూకాలను ఎవకంచిందంటే మాటికి స్టాలినే బాధ్యుడు.

మిస్టర్ స్టాన్ కర్షక పక్షపాతి కాడు: ఆయన 1941 లో ఇచ్చిన లెక్కలను బట్టి మాస్తే, 1913లో ఒజారులోకి అమ్మకానికి వచ్చిన ఊన్య త్తిలో కులకు. ఉత్పత్తి మాటికి50 ఏంతులు; అది 1927 మాటికి మాటికి 20 ఏంకులకి తగ్గిపోయింది ఇక బీద మధ్య కర్షకుల ఉత్పత్తి 23 A నుంచి 74 శంతులకి హెచ్చింది. 1927 లోనూ, ఆ తర్వాతా, ధాన్యపు మార్కెట్లలో కులకులు అధికారమంతమైన శక్తిగానూ. ప్రముఖ శక్తిగానూ లేరని ఈరంగగతుల బట్టి స్పష్టమవుతుంది. బీద, మధ్య రైతులు ఆ ఉన్నత స్థానాన్ని ఆక్రమించుకున్నారు.

ఈ బీద రైతుల మీదా, మధ్య కర్షకుల మీదా సమిష్టీకరణం అన్న పేరుతో బ్రాల్షివిక్ నారవ్యం ప్రకటించిన ప్రాజక్యోద్యమం దని చేసి వుండాలి

సువిశాల రష్యాలో శ్రామిక వర్గపు ఆర్థికాభివృద్ధికి కులకులు ఒక మిత మాత్రమే అందుచేతనే, సక్రమ శిక్షణ లేని కర్షకులకూ, సక్రమ శిక్షణ పుచ్చుకొని వివేకవంతులైన కర్షకులకూ మధ్య ఎంపిక సోవియట్ ఒలాలకు జరిగిన పోరాటంలో కర్షకులు ఓడిపోయినప్పుడు "వ్యవసాయక ఉత్పత్తి నేటికి 83 5 శాతంకు ఉన్నత్తి చేసే రైతులు ఓడిపోయినది" అని గొప్పగా, డాబుగా చెప్తాడు కాలిన్.

"సోవియట్ రష్యాలో ప్రభుత్వం కులకులంతే ఎవరో నిర్ణయించుటలో న్యాయం నియమం లేకుండా ఉండేదన్న సంగతి అందరికీ తెలుసు! ఈ నిర్వచనం దరిద్రులను అనుసరించి మారిపోతుండేది. మొట్ట మొదటిలో, కర్షకులతో "మేము మీ పంటకాలకు ఏమీ ఇవ్వం మాకు మాత్రం మాకు ధాన్యంయిచ్చాలి" అని ఆజ్ఞాపించిన ప్రభుత్వానికి ఏదోకొంత చంట అయినా యివ్వడానికి నిరాకరించడంచేతను, తర్వాత సమిష్టీకరణ వ్యవసకు అంగీకరించక పోవడం చేతను ప్రభుత్వం అనుసరించే యీ వ్యతిరేక ధోరణికి "కులకులే" మొదటి తాంబూలం పుచ్చుకున్నారు". అని స్టాన్ వ్రాశాడు!

సోవియట్ ప్రభుత్వం తన అధికారాన్నంతటినీ వినియోగించి నిర్ణయించిన యీ వ్యవసాయక పునర్నిర్మాణాన్ని నిర్బంధంలేకుండా

ప్రత్యక్షంగా అంగీకరించే రైతులకు ప్రమాదమే మేరలో కూడా లాభాలు పెట్టి చూపించడానికి పోయింది. అందుచేత ప్రతిఘటించిన ప్రతి వాడిని శిక్షించడమే ఒక విధానంగా పెట్టుకుంది ప్రభుత్వం. మధ్యస్థ కరకులు దాడి ప్రతీకారం చెయ్యలేక పోయారు "కొన్ని శతాబ్దులు ప్రపంచంలో మరుగునలేని హింసా, అంతంలేని దౌర్జన్యం మూలకు త్రిప్పివేసేటంతగా అధికం అయిపోయాయి"

కొద్ది రోజులలో పారిశ్రామిక ధరలకంటే హీనమైన ధరలకు ప్రభుత్వం నిర్బంధంగా ధాన్యాన్ని సమీకరించే విధానం కూడా రద్దుచేసి ఎంతో ధాన్యాన్ని సంపాదించడానికి ప్రయోగించిన నిర్బంధ విధానాలు ఒక కారణముగా అయిపోయింది.

"మన్యక్ నాయ్యాధిపత్యంలో మొదటి ఇరవై సంవత్సరాల్లోనూ ప్రపంచంలో ఎక్కడా ఎరుగనంతటి ఆర్థిక ప్రగతిని నిర్మాణంలోని శీఘ్రగతికు రైతులే తప్పకుండా బలికావలసి వచ్చింది" అని కార్మిక రచయిత "స్టాఫ్" అంగీకరించక పలసి వచ్చింది.

కర్షకుల ప్రాథమిక అవసరాల విషయంలో వారిని సంతృప్తి పరచడానికి ప్రభుత్వం ఎన్నడూ ప్రత్యేకమైన జాగ్రత్తనూ, శ్రద్ధనూ వహించలేదు. అని "రెడ్ ఆర్మీ దిశాలకూ, నాగరిక ప్రజలకూ ఆహారపు సరఫరా ఎగిలేగకుండా ఉండేటట్లు చూడటం మాత్రం తన మొదటి కర్తవ్యంగా భావించేది".

కార్మిక వర్గమొక్క దాని యజమానులయొక్క, ప్రాథమిక అవసరాలను సంతృప్తి పరచడానికి సోవియట్ ప్రభుత్వం కర్షక వర్గాన్ని అనేక విధాలుగా మోసగించడానికి ప్రారంభించింది. కార్మిక వర్గం తయారు చేసే పారిశ్రామిక వస్తువుల విలువ అధికంగాను వాటికి మారకంగా రైతులు పండించే వ్యవసాయిక వస్తువుల విలువ తక్కువగాను ఉండేటట్లు వస్తువుల మారకం ధరలను ప్రభుత్వం నిర్ణయించేది.

"వ్యవసాయిక పారిశ్రామిక వస్తువుల ధరలలో విపరీతమైన వ్యత్యాసము లున్నాయి. అందువల్ల వ్యవసాయ దారులకే నష్టంకలుగుతున్నది" అని యీ విషయంలో వెబ్బు అంటాడు. ("సోవియట్ కమ్యూనిజమ్" 1వ భాగం, పుట 288)

వ్యవసాయిక సమిష్టీకరణోద్యమంలోను. కర్షక విప్లవానికి వ్యతిరేక ప్రద్యమంలోనూ విజయం పొందాక కూడా, వ్యవసాయిక

వస్తువుల ధరలు తగ్గించియుంది పారిశ్రామిక వస్తువుల ధరలను పెంచించి యుంచే లెనిన్-ట్రాట్‌స్కీల విధానాన్ని రెండో ప్రపంచ యుద్ధ ప్రణాళిక సమయంలోగూడా స్టాలిన్ అమలు జరిపుకున్నాడు. "పారిశ్రామిక వస్తువుల ధరలను [illegible] కర్షకులు ఎల్లెటూరులలో ఫర పెంచించారు, కర్షకుల కొనుగోలుశక్తిని కల్పించారు ప్రభుత్వం తగ్గించ ప్రయత్నించినప్పటికీ, నగరాలలో పారిశ్రామిక వస్తువుల సరఫరాకంటె గిరాకీ అధికంగానే ఉంటుంది" అని స్టాలిన్ అన్నాడు.

నిజానికి కార్మిక వర్గాన్ని ఏ కాలంలోని ప్రజలను మేపుటకు, ధనవంతులుగా చేయుటకు బలపరచుటకు మాత్రమే సోవియట్ ప్రభుత్వం శ్రేతులను ఉపయోగించుకొని, వారిని దరిద్రులుగా చేసి అణగద్రొక్కింది. ఈ ద్వితీయ సామ్రాజ్యవాదం ప్రారంభించే వరకూ యీ విధానమే సాగింది.

అందుచేతనే, ప్రపంచ కర్షకవర్గానికి మేముచెప్తున్నకాగ్రత్త;
"కార్మికవర్గ విప్లవత్వేషులు బట్ట ఖబర్‌దార్!" అని.

* * * * *

"సరే, యిదంతా సోవియట్ వ్యతిరేకంగా, స్వప్రయోజనాల కోసం చేస్తున్న ప్రచారం" అని ఎవరైనా విమర్శిస్తారేమో! అలాంటి వారికోసం యీ విషయాలను నిర్ధారణచేస్తున్న స్టాలిన్ రచనలలోని భాగాలను ఉదహరిస్తున్నాం

'సమిష్టి వ్యవసాయభూముల కోరే కార్మికులకు ప్రత్యుత్తరం' అన్న గ్రంథంలో, చిన్నవ్యవసాయానికి వ్యతిరేకంగా 'లెనిన్ ఉవాచ' అని స్టాలిన్ అంటాడు.

"స్వల్పవ్యవసాయం ప్రజాబాహుళ్యంలోవున్న బీదతనంనుండి, బానిసత్వంనుండి, మూఢవనలఘంనుండి తప్పించుకోనివ్వదు"

"స్వతంత్రభూములనుండి సంపూర్ణ స్వాతంత్ర్యమన్న పేరులు గాకూడా, మనం పూర్వకాలంలాగానే అల్పవ్యవసాయ భూముల మీదనేఉంటే మనం నాశనంకాక తప్పదు."

"సమిష్టి సహకార పరిశ్రమను 'కార్మికసంఘాల' (Artel ఆర్టెల్) ద్వారా జరుపడంచేతనే యీసామ్రాజ్యతత్వ సమరం మనలను త్రోసిన వ్యూహంనుండి బయటపడటం సాధ్యం."

ఈ విధమైన పారిశ్రామిక విధానంమీద విశ్వాసం, పుకో ప్రపంచ సంగ్రామం వస్తుందనే భయం, మామూలుగా మార్క్స్ లెనిన్ బంధాలలో జరిగే ముష్టప్రచారం, కార్మికవర్గపు నిరంకుశ రాజకీయాధికారం, అధిక ఆహారంకోసం నాగరిక ప్రజలు, కార్మికవర్గం చేసే భరించలేని ఒత్తిడి కర్షకులు బండించి యిచ్చిన ధాన్యానికి సమంగా పారిశ్రామిక విధానానికి లెగిటంతిగా ప్రజోపయోగమైన వస్తువులను కార్మికులు తయారుచేసి యివ్వలేకపోవడం, ఇవన్నీకూడా మెన్షివిక్ పార్టీ, నూతన ఆర్థిక పద్ధతి కార్మికవర్గానికి వ్యతిరేకంగా చేసే నానాబంధం ఏర్పరచి [illegible]

[illegible] అన్నవాదాలైన పోర్టఫ్యోలియో సంచేకాక, తన [illegible] జూన్ ఎనిమిదో తారీకు అతను బుట్టుకు [illegible], భూమి [illegible] మిష్టి వ్యవసాయంపైన విశ్వాసంచూపే వారిని పోచ్చరిస్తూ, "లెనిన్ చెప్పిన సలహాలను, హెచ్చరికను, పెడచెవిని పెట్టినందుకు" బ్లాచెన్ చాలా విచారించాడు.

లెనిన్ చెప్పిన సలహా యిది: "వ్యవసాయిక కమ్యూన్‌ను స్థాపించవలసినదే, స్థాపించాలి: సమిష్టి వ్యవసాయమునకు మార్గం స్థాపించవలసినదే ఉంచాలి; కార్మిక కర్షక ప్రభుత్వం * ఏమాత్రం గాను నిర్లక్ష్యంచేయకూడదు స్వాభావ్యమైన సమిష్టి సహకార వ్యవసాయాన్ని కార్మికసంఘాల (ఆర్టెల్ Artel) ద్వారా చేయు విధానం ఇవ్వడం చేసి వైతులకు ఆ విధానమే చాలా మంచిదని నిజంచేస్తేనే, ప్రభుత్వాన్ని చేతులో పెట్టుకున్న కార్మికవర్గం అనుసరిస్తున్న విధానం విఫలమయినదని ఋజువు సంతృప్తికరంగలదు కోట్ల కొలదిమంది వైతులు కార్మికవర్గ పక్షాన్ని అవలంబించుతారు కార్మికవర్గం కలకాలం వరకూ నాయకత్వాన్ని పొందగలదు"

"సమిష్టి సహకార వ్యవసాయం అత్యవసరమనీ, సుసాధ్యమనీ, ఆచరణలో చూపి ఆ అనుభవము కర్షకులకు సుబోధకరమైనట్లు చేస్తేనే, యీనవిశాల కర్షక దేశమైన రష్యాలో సామ్యవాద వ్యవసాయం వైపు ముందడుగు వేశామని చెప్పటకు మనకు అధికారం వుంటుంది"

---

* ఇక్కడ 'కార్మిక కర్షక ప్రభుత్వం' అన్న ప్రయోగం ప్రచారంకోసమాత్రమే అయి వుండాలి.

"స్వచ్ఛంద సహకారం ఆనే సూత్రాన్ని మనం ఉల్లంఘించాము" (పుట 90)

"సైనిక సమస్యలను పరిష్కరించినప్పుడు కుర్రవు ఎత్తాలవాడి అవసరమూ, యుక్తమూను కాని, సమిష్టి వ్యవసాయంలో సమస్యలను పరిష్కరించడానికి ఊరయోగించడం యుక్తంకాదు. సైగావిపత్కరం కూడాను" (పుట 89)

"ఈ చెప్పు లన్నిటికీ మూలకారణం మధ్యకర్షకులయెడ వుండే తప్పు దృక్పథం"

"ఆర్థిక స్వరూపంలోనేమి, సభ్యతలోనేమి, దౌస్నత్యంలోనేమి, అనేక భేదాలున్న రాష్ట్రాలు, ప్రజలకాలు, సోవియట్ రష్యాలో చాలా వున్నాయన్న సంగతి ప్రభుత్వం మరచి పోయింది"

"కొందరు కామ్రేడులు సమిష్టి వ్యవసాయంలోని మొదటి గెలుపులలో మత్తెల్లి పైనిక ఉపదేశాన్ను చూచిపోయారు అంటే కాదు; సమిష్టీకరణ ప్రణాళిక పై కాలమును పెంబ్రవరి కమిటీ 1921 నుండి 1928 వరకూ పొడిగించడాన్ని సంగతికూడా మరచిపోయారు."

మెరపు మెరవడంలో మహావేగంతో సాగించబడ్డ సమిష్టీకరణ మునకు ఉదాహరణ లిచ్చాక స్టాలిన్ యిలా అన్నాడు."

"సమిష్టీకరణంలో ప్రభుత్వంఅనుసరించిన మహావేగంచూశాక తమకంటె ఆధికతగా సిద్ధమయిన జిల్లాలను మించిపోవాలనే ప్రయత్నంలో సమష్టి వ్యవసాయోద్యమానికి సిద్ధంగాలేని జిల్లాలుకర్షకులపై ఆధికమైన ఒత్తిడిని కార్యనిర్వాహక శాఖనుండి ప్రభోదోత్పత్తి వలసి వచ్చింది; సమిష్టి వ్యవసాయోద్యమం సత్వరంగా అభివృద్ధిచెందడానికి తమలో లోపించిన గుణాలను యీ విధంగా నిర్వహించడంలో చూపించే ఉత్సాహంతో పూర్తి చేయాలని ప్రయత్నించాయి"*

తనపార్టీ అయితేనేమి, ఆనాటి ప్రభుత్వమైతేనేమి, గావించిన దారుణ వినాశకాండను స్టాలిన్ సైతిక పరిభాషలో చర్చిస్తాడు:

---

* 'యుద్ధరుణాల'కు చందాలు పోగుచెయ్యడంలో, నేవింగ్స్ సర్టిఫికేట్లు కొనిపించడంలో, బ్రిటిష్ కార్యవర్గం చూపిన "ఉత్సాహము"ను రుచిచూచిన మనకు భారతీయులకు రష్యాలోని 'ఉత్సాహం' అంటే ఏమిటో, "ఒత్తిడి" అంటే యెలావుంటుందో బాగా తెలుసు!

యీ చర్చ తెరవెనుక జరుగుతున్న భాగవతాన్ని మనకు పట్టి చూపుతుంది;

"గెలుపు ఒక్కొక్కప్పుడు ప్రజలకు గర్వాన్ని, వత్తతనుకలిగిస్తుంది. అత్యధికంగా గర్వాన్ని, స్వాభిమానాన్ని రేకెత్తిస్తుంది. అపారమైన బలం, ప్రతిష్ట వున్న అధికార వర్గానికి చెందిన ప్రతినిధుల విషయంలో యీ విధంగా జరగటం చాలా సులువుకూడాను. ఇచ్చట్టి శాసనాలు, తీర్మానాలు, ఆజ్ఞలు, అన్నిటికన్నా శక్తిని కలిగి వుంటాయని విశ్వాసం యేర్పడ వచ్చు.

ఈ మాటలు చెప్పుచే, నా చుట్టూ ఉండటం ఒక్కొ ప్పానిక కేవలము మాత్రమే కాదు, ప్రాంతీయ కమిటీలో సభ్యులు కొందరు, కేంద్రసంఘ సభ్యులు కొందరు కూడా వున్నారు సమిష్టి వ్యవసాయమాయ్యమంత్రిని తప్పులకు వీరు పుట్టిన యిల్లు. మన కార్మికులలో ఒక భాగం యింతకు పూర్వం వచ్చిన గెలుపు మూలంగా, గ్రుడ్డిగా లెనిన్ సూచించిన మార్గముల నుండి ఎంత వేగంగా చుతిరులయ్యేరో యీ తప్పుల ఎంత అధికంగా ఎంత లోతుకు పాతుకొని వున్నాయో సెంట్రల్ కమిటీ కూడా 1930 వరకూ గ్రహించలేదు."

"1930 వరకూ బహుశః ఆతర్వాత కూడా చాలా కాలం వరకు, అశేష రష్యన్ కర్షక జనం గురి అయిన ఒకమన నీతిని నిర్బంధముల తీవ్రతను, వాటి స్వభావాన్ని ఎవరు అంచనా వెయ్యగలరు? అధికార మత్తులైన కర్షక వ్యతిరేక చక్రంలోని వ్యక్తుల చేతులలో ఎన్ని కోట్లమంది కర్షకులు భయంకర దారుణ కృత్యాలకు గురి అయ్యారో? ఎన్ని కోట్లమంది అశాభంగం పొందారు; ఎన్ని కోట్లమంది మనం అసహ్యించే హీనస్థితిలోకి రావలసి వచ్చింది?"

* * *

సమిష్టి కార్మిక సంఘ (ఆర్టెల్) వ్యవసాయాన్ని కార్మిక వర్గ నియంతృత్వం సంపాదించ గలిగేరని, స్థాపించ గలిగారనీ కాదు మా ఆరోపణ. కొన్నిచోట్ల ప్రయోగాలను జరిపి, సహకార వ్యవసాయములో వున్న ప్రయోజనాలను, లాభాలను రైతులకు చూపించాలని, యీ విషయంలో వారిలో ప్రచారం చేసి, వారి స్వచ్ఛందంగా ఎన్నుకోనివ్వాలని పట్టుపట్టి లెనిన్ చెప్పాడు. ఈ వుపదే

స్టాలిన్, అతని కమ్యూనిస్టు పార్టీ, గౌరవించ లేదని మా అభిప్రాయం.

రష్యా రైతుల దేశం. పాలనాధికారం అంతా కార్మిక వర్గం చేతులలోవుంది. కార్మికులు వారి బోల్షివిక్ పార్టీ చేతులలో ఉంచారు. అది వారి సంగతిని వారే ప్రాధాన్యతలో, సాంఘికంగా, శక్తివంతంగా చెప్పుకొనే అవకాశాన్ని కల్పించడం యివ్వలేదు. తంత్రంగాను, క్రమబద్ధంగా రైతులు ఎంతవరకు, ఏ యే సోపానముల ద్వారా, ఎవిధంగా ఏసంస్థలలో, కార్మికసంఘాలద్వారా జరిగే సమిష్టి వ్యవసాయాన్ని ఉపక్రమించగలరో, ఉపక్రమించవలెనో, తమకు తామై నిర్ణయించుకొనే అధికారమును ఎప్పుడూ ఏవిధంగాను, బోల్షివిక్ పార్టీ కర్షకవర్గానికి యివ్వలేదు; అందుచేతనే యీ దారుణ చర్యలు జరుపబడ్డాయని మా అభిప్రాయం.

సోవియట్ పాలనాధికారం కార్మిక నియంతృత్వం చేతులలో ఉండియుండకపోతే, సోవియట్ రష్యాలో ప్రజాస్వామిక కర్షక కార్మిక ప్రజారాజ్యపు ఐక్యపాలన వుండిపోదు, కనీసం ప్రజాస్వామిక శక్తివంతం అయిన కార్మిక కర్షక నియంతృత్వం మనిచేస్తుండివుండు, కర్షకులమీద ప్రయోగించబడిన ఆనాటి వర్ణనాతీతమైన బాధలు ఆనాటి దమననీతి అనాటి రాక్షస నిర్బంధాలు తప్పియుండును.

ఏదైనా అధికారానికి ఎసుము చెప్పుకుపోతే, చేయరానంతగా లొంగిపోతే, అది తన బలిపశువును రహస్యంగా మంచెత్తిజేసి, అణగత్రొక్కుతుంది. అందులోను, పీడితుల ప్రయోజనాలు దమన అధికారపు ప్రయోజనాలకు వ్యతిరేకమైతే యీ అణగత్రొక్కుడు మరీ అధికంగా వుంటుంది

కాని, కార్మికవర్గ నియంతృత్వంమాత్రం కర్షకవర్గాన్ని అణగత్రొక్కుటంవల్ల వచ్చిన చెడుఫలితాలనుండి తప్పుకోలేకపోయింది. 1929 నుండి 1939 వరకు సోవియట్ రష్యాలో కర్షకులచేత బలవంతంగా పండిస్తున్న ధాన్యానికి బదులుగా యివ్వడానికి పాలకవర్గమైన కార్మికులవద్ద తగినన్ని వస్తువులులేవు. అధికార సంపాదనలో అత్యాశ చేతా, రాజ్యాధికారాన్ని కార్మికవర్గంకోసం సుస్థిరంగా పటిష్ట పరచుకోవాలనే ఆకాంక్ష చేతా స్టాలిన్, అతని అనుసరులూ, అతని పార్టీ, అతని ప్రభుత్వం కర్షకులను ప్రబలశత్రువులుగా చేసుకున్నారు.

కర్షకవర్గంపట్ల వీరి అత్యాచారములను అన్నిటినీ సాగనిచ్చి అప్పటికి ప్లాస్టిక్ ధర్మపన్నాలు వల్లించాడు.

అందుచేతనే ప్రపంచ కర్షకవర్గానికి మా హెచ్చరిక:

"కార్మికవర్గ నియంతృత్వమా! ఖబడ్దార్!"

* * *

రాత్రి ఎంత సుదీర్ఘంగావున్నా ఎంతో గాఢాంధకారమయమైనా, తెల్లవారక తప్పదు.

అట్లానే, అధికారంలోనున్న కార్మికవర్గానికీ, సమిష్టి వ్యవసాయంలోని కర్షకవర్గానికీ మధ్య జరిగిన యీ సుదీర్ఘ సమరం చివరకు సంధి పదములలో అంతమైంది. యంత్రపు చాగర్ సేమి, పంటలను కోసే యంత్రాలసేమి, ఇతర వ్యవసాయిక యంత్రాలసేమి రైతులకు మామ్మూలు అద్దెలకుయిచ్చి, ఆ అద్దెను, పన్నులను, బజారులో కొన్న వస్తువుల విలువను, ప్రతివారం ధాన్యరూపంలోనే చెల్లించాలని అన్నాయ. ఆవిధంగా గ్రామాలనుండి అధిక ఆహార-సరాఫరా ఉంచేటట్టు చేసుకోవడమే కాకుండా తమ రాజకీయ అధికారాన్ని కూడా కార్మికులు కాపాడుకున్నారు. కొంత వ్యక్తిగతమైన ఆస్తిని అంటే, ఒక చింతనీ, తోటనీ, కొంత పశుసంపదనీ ఉంచుకోడానికి హక్కును కర్షకులు సంపాదించుకున్నారు.

కాని, తమ రాజకీయ ప్రయోజనాలను రక్షించుకోడానికి పాలనాధికారమున్న బోల్షివిక్ పార్టీకి యిచ్చినంత తమ ప్రత్యేక పక్షాలనుగాని, ఆర్థిక ప్రయోజనాలను రక్షించుకోడానికి తమ వర్గసంఘాలనుగాని, నిర్మించుకొనే హక్కును రైతులు యింకా సంపాదించుకోలేదు.

కమ్యూనిస్టుపార్టీతో కలిసి కర్షకులుగావుండే హక్కును రైతులు పోగొట్టుకొనడంకన్న వేరుదారి లేనంతకాలం, కర్షకులుగా ప్రభుత్వములో వారికి భాగం లేనంతకాలం, కర్షకవర్గ సంఘాలను నిర్మాణంచేసుకొనే అధికారం లేనంతకాలం, సోవియట్ పరిపాలన ఏకపక్షం, ఏకవర్గం, కర్షక వ్యతిరేకం అయిన పాలన క్రిందనే లెక్క.

అయితే, సమిష్టి వ్యవసాయ భూములలో "ఈపక్షానికి (అంటే కార్మికపక్షానికి) చెందనివారిని" కూడా బాధ్యతాయుతమైన పనుల

లోనికి తీసుకుంటున్నాడని, ఎముష్టి వ్యవహారంలో భూమిని మొగ ప్రముఖ స్థానాలను వారికి యిస్తున్నాడని బోల్షివిక్ పార్టీ కుట్రతో చెప్తున్నది.

నిజమే, దాని భారతీయుల మీ బ్రిటిష్ సామ్రాజ్యవాదాధికారులు సీగోలమోడ క్రైస్తవ సామ్రాజ్య వాదాధికారుల చూపుసున్న అసహ్యకారానికీ, దీనికి, స్థానమేమిటో నిజం యింకో విధంగా కాకుండా, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని చేసిన పోరాటములకు ఫలితంగా ఏర్పరచబడ్డ పాకిస్థాన్, సుప్రీమ్ సోవియట్ అధికార స్వరూపాన్ని, రాజ్యాంగ స్వరూపాన్ని; దాని దృక్పథాన్ని నిర్ణయించే అధికారం లేకుండా కర్షకులు సోవియట్ రాజ్యాంగ నిర్మాణానికి పైబడే వ్యూహాలేమి?

* * * * *

శ్రీ తుల యీ ఏబదిని ఒకమాట విప్లవాం యెబని, "ఫిబ్రవరి తాలకు యిది అక్టోబరు విప్లవానికి సరిగ్రహించండి" అని గర్వంగా 'లెనిన్' ఉద్ఘాటించాడు. ఆనాటి విప్లవవిజయం బల్ల లెనిన్‌కి కలిగిన ఘనతే యీ నాటి విప్లవ విజయంవల్ల శ్రీ తులకి కూడా దక్కినదని భావించుకున్నాము.

అయితే యీ గెలుపును 'గెలుపు' అని మనం అనగలుగుతే ప్రపంచ కర్షకవర్గం 'గెలుపు'గా లెక్కించడం శ్రీ తుల, విప్లవ ప్రతికూల చర్యగా లెక్కిస్తుందని లెనిన్ కలలో కూడా అనుకొని వుండడు.

అక్టోబరు విప్లవం కోసం, దాని స్థిరత్వం కోసం, కార్మికవర్గం ఎంతటి ధైర్యస్థైర్యంతో, ఎంతటి ఘనతో పోరాడిందో, అంతటి ఘనతతోనే వారికంటే అధిక రంగాలలో అంతకంటే అధికంగా త్యాగం చేస్తూ, కర్షకులు విప్లవ ప్రతికూలులైన "యుద్ధస్వాము"లతో (war lords) పోరాడారు. ఆలాంటి కర్షకవర్గం బలిపాలక లోంచి సెట్టెవేయ ఎడింది ఏవిధానికీ చెందదనే నీచపు ఆరోపణ ఆరోపించ బడింది దోభ్రష్టత్వమునుండి అయితేనేమి, విలయం నుండి అయితే నేమి, తప్పించుకొనడం కోసం, సమిష్టివాదులు గుర్రపు దళాల దాడుల ముందు మోకరిల్లి పాలకులైన కార్మిక వర్గం నుండి వీరొద్ది

పాటి బాధ్యతగల నాకరీలనో దానధర్మంగా అడిగి సంపాదించుకొన్న నైతిక బలహీనతకు కర్షకులను తెచ్చారు.

ఇదంతా విప్లవ వ్యతిరేకచర్యకాదూ?

"అనాటి సమరం యేవిధంగానూ రక్తపాతం లేకుండా జరిగి లేదు. అది అతికఠినం; అతిక్రూరమైనదీని" అని వెబ్స్ అంగీకరించాడు.

అందుచేత అభయంకర హత్యాకాండనుండి రష్యాక కర్షకులు తప్పించుకొని, కనీసం ఓటింగులోనూ,స్వంత తోటలు కలిగి వుండటానికి, కావాలంటే అర్థసంపత్తిరానికి మించి వాటిలో పనిచేసుకోడానికి ఉన్న హక్కులలో నయినా కాల్పనిక వర్గంతో సమానత్వాన్ని సంపాదించుకోగలిగారంటే, అసలురైన కర్షక వర్గానికి అపకీర్తి రాకతప్పదు; దాని ఔన్నత్యాన్ని అపహాస్యాన్ని సూచించదు

* * *

ఇక, రష్యన్ కర్షకవర్గంపై నిర్బంధాలు.

లెనిన్ అధికారంలోకి రాకముందు తయారైన 1927 వ సంవత్సరపు రాజ్యాంగచట్టం అధికభాగం కర్షకుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వున్నది. ఉదాహరణకు ప్రతీ కూలీకి ఒక ఓటు, కాని అయిదుగురు రైతులకు ఒక ఓటు అంటే, అల్పసంఖ్యాకులైన కార్మికులకు అత్యధిక ప్రాతినిధ్యం యిచ్చారన్నమాట *

ఇక, ఎన్నికలలో ఒకేఒక పక్షానికి బోల్షివిక్ పార్టీకి చెందిన అభ్యర్థులుంటారు. తక్కిన అభ్యర్థులందరూ వ్యక్తిగతంగానే పోటీ చెయ్యాలి. అందుకనే కర్షకులకు అడినుంచి సాయకత్వాన్ని కల్పించిన సోషలిస్టు రివల్యూషనరీలకు రాజ్యాంగంలో స్థానంలేకుండాచేసి, తద్వారా రైతుబలు సక్రమమైన, సమైక్యతనందిన, రాజకీయసాయకత్వాన్ని లేకుండాచేశారు. అందుచేత కర్షకులకు కాత్మిక పక్షపు అభ్యర్థికి ఓటు చేయటంకంటె వేరుదారి లేకపోయింది ఎవరైనా ధైర్యంచేసి, ఇంకొకరిని ఓటుచేసినా, తమ పక్షానికి చెందకుండా యింకేదో పక్షానికి చెందిన అభ్యర్థికే ఓటు చేయ్యవలసివచ్చేది.

---

* ఇది మనదేశం ముస్లింలీగ్ వారి కోరికను మించిపోయిందిగదా! ఇలాంటి పరిస్థితులలో భారత కమ్యూనిస్టుపార్టీ ముస్లింలీగ్‌ను కాగలించుకొనే ప్రయత్నంలో వున్నారంటే ఆశ్చర్యమేమిటి?

1937 నాటి కర్షకులపై సంపూర్ణ విజయాన్ని తాను సాధించ గలిగానని బోల్షివిక్ పార్టీకి తెలిపింది. అప్పుడు కార్మికులకు, సార్వత్రికమైన ఓటింగు హక్కులను ఆంటే, 'ఒక మనిషికి ఒక ఓటు' అన్న నియమాన్ని బోల్షివిక్కులు ప్రవేశపెట్టారు. కాని కమ్యూనిస్టు పార్టీ మాత్రం ప్రజాస్వామ్యపు సర్వాధిపత్యాన్ని అంటే తాను తప్ప మరొకరివర్గం లేకుండాచేసి, రాజకీయాధికారాన్ని తానే గుత్త పుచ్చుకోటం విధానం మాత్రం వదలివేయలేదు. అందుచేత కర్షకులం యిటు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికో లేక, అటు యెడమ్షెవిక్కులకి చెందని అభ్యర్థికో ఓటు చెయ్యాలి. ఇక యెడమ్షెవిక్కులకి చెందని సభ్యులు శాసన సభలలో ఎంత శక్తివిహీనులుగా వుంటారో కునకు తెలుసును. ఎన్నికల తర్వాతకూడా వాళ్ళు ఒక పక్షంగానీ, ఒక ముఠాగానీ కాయారవలేదు.

అధికారయుక్తమైన ప్రతిపక్షాన్ని శాసనసభలలో గుర్తించి స్వాగతమిచ్చి గలిగినంత ప్రజాస్వామికంగా యీ విషయంలోకూడా తయారవలేదు సోవియట్ పరిపాలన!

1939 నుండి 1944 వరకూ సాగిన సలహాదారు పరిపాలన బ్రిటిష్ సామ్రాజ్యవాదపు 'యుద్ధకాల నియంత్రత్వం.' వారి పాలనలో భారతీయులకు వున్నపాటి రాజకీయ ఆంక్షల్నా, ప్రతిష్టా, ఆయిసా సోవియట్ పరిపాలనలో కర్షకులకులేవు 1917 నుండి యీ నాటివరకు రష్యాలో కర్షకులు వారి వర్గసంఘాలు స్థాపించుకొనడానికి ప్రభుత్వం ఎప్పుడూ అంగీకరించలేదు. మనదేశంలో ఆ హక్కును ప్రభుత్వం యింకా రద్దు చెయ్యలేదు.

తాను అధికారంలోకిరాకముందు లెనిన్ కర్షకులకు ముఖ్యంగా పేదకర్షకులకు తమ కమిటీలను ఏర్పరచుకొనే హక్కువుండాలని వాదించేవాడు. కాని బోల్షివిక్కులు అధికారంలోకి రాగానే యీ కమిటీలు మాయమైపోయాయి.

కమ్యూనిస్టుపార్టీయే గుర్తించబడినప్పుడు కర్షకప్రజలు నిజమైన ఆశయాలతో కష్టనుఖాలతో సోవియట్ పాలనకుసంబంధం లేకుండా పోతుందేమోనని ఆనుమానించే లెనిన్ యీ విధంగా అన్నాడు.

"ప్రజానీకం ఆశయాలతో దగ్గర సంబంధం వుంచుకోవాని కేమి, వారి ప్రశ్నలకు ప్రత్యుత్తర మివ్వడానికేమి, వారిలోని ఉత్త

మూలకు రాజ్యాంగంలో ఉన్నత స్థానాలలోనికి తీసుకొని వచ్చుటకు తగిన అవకాశములను ఏర్పాటు చేయుడానికేమి యితర పార్టీలవారి పథకములను, కర్షకుల పథకములను, యితర సంస్థలను మేము అన్ని విధాల బలపరచి శుద్ధి చేస్తాం"

ఇవంతా యిక్కడ మనదేశంలో రాజప్రతినిధి సలహాదారులు కార్యనిర్వాహక సంఘసభ్యులు చేసే ఉపన్యాసాల ధోరణిలా వే ఉన్నవి కామా? విగుమతి దిగుమతుల కేమి, ఆహారానికేమి, వ్యవసాయానికేమి, ఎడుకూడా పలుమా సంఘాలను నియమించారు "ప్రజా సేకం బలపరుచుటకు స్థిర సంబంధం స్థాపించుకోడానికి" భారతీయులలో "ఉన్నత వర్గపు రాజ్యాంగంలో ఉన్నత స్థానాలలోనికి తీసుకొనిరావడము చేతనే" కర్షకుల అవకాశములను వీర్పాటు చేస్తున్నారు.

రష్యాలో కార్మికవర్గ నియంతృత్వం, భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం, జనశేష ప్రజానీకమే తమ యజమానులని అంగీకరించటం లేదు.

రష్యాలోలాగే ఎక్కడైనా సరే కార్మికవర్గ నియంతృత్వం తనతో సంబంధమైన, తనలాగే చిత్రీకరించే, యితర అభ్యుదయకర పారిశ్రామికవర్గ పట్టణసహవాసాన్ని, అవసరాన్ని చూపించకుండా, వాటిని జొల్లగొట్టే హీనమైన పద్ధతిగా పారిపోడం చాలా నులువు సోవియట్ రష్యాలో కర్షక వర్గాన్ని ప్రజావర్గాన్ని యీ నియంతృత్వాన్ని అతి క్షవంగా, అతిక్రూరంగా పీడించింది; ఆత్మగౌరవం, రాజకీయ చైతన్యం, శక్తి ఉన్న కర్షకసాయకులను చాలామందిని "కు.కు" లనే మిషమీది నశింపజేసి, కర్షకవర్గానికి నాయకత్వం లేకుండా చేసింది. అందుచేతనే కర్షక ప్రజావర్గాలకు కార్మికవర్గ నియంతృత్వం సంతృప్తినీ, సహాయాన్నీ, ఎన్నటికీ యివ్వజాలదు.

ఈ చెనుక కథనీ ప్రస్తుత చరిత్రితులనీ చూశాక, 'రాల్ఫ్‌ఫాక్స్' యీ విధంగా ప్రశ్నించక తిప్పేదికాదు.

"తనశక్తికినీ, అధికారాన్ని అనంతకాలంవరకూ - అవంద్ర తారార్కంగా - ఉంచాలని బూర్జువేనా కార్మికవర్గం ఆకాంక్షిస్తు

---

* వీరిని ద్రోహులుగా, పంచములుగా, మవం ఎన్నుతాము!

న్నప్పటి స్థానిక వాతావరణాన్ని నాశనంచేసి, కర్షకులు మొదలైన యితర వర్గాలమీద జీవించాలనేవా కార్మికవర్గం ఆశిస్తున్నది?"

కాని యీ ప్రశ్నకు శక్తివంతమైన, సరియైన, జవాబుమాత్రం యివ్వలేకపోయాడు

నిజానికి ... పాండరాని బాధలకు, హింసకు, నీచావస్థలకు, రష్యన్ కర్షకులూ, చేతిపనివారలూ, ప్రజలు గురిఅయ్యారు. కార్మిక వర్గం ఏదో ఒకమిషమీద తనకోసం చాలు పని చెయ్యాలని నిర్బంధించింది; ప్రత్యేకమైన స్వతంత్ర పారిశ్రామిక వర్గంగా వానిని కార్మిక వర్గ నియంతృత్వం గుర్తించలేదు; అయావర్గాల ఉత్పత్తిచేసే వస్తువుల కూరకపు ధరలలో చాలా భేదం ఉంచి నిర్ణయించింది. అందుచేతనే కర్షకుల జీవిత పరిస్థితులు కార్మికుల జీవిత పరిస్థితులకన్న హీనంగా ఉండేవి.

ఈ సంగతులన్నీ రుజువుచెయ్యడానికి ఏప్యా ఆనుభవాలలో కావలసినంత సాక్ష్యంవుంది; కాని, 'రాల్ఫు" ప్రశ్నకు నిశ్చయంగా "కాదు, కార్మికవర్గం అట్లా ఆశించడంలేదు" అని ప్రత్యుత్తరం యివ్వడానికి తగినంత సాక్ష్యంలేదు.

అందుచేతనే 'రాల్ఫు ఫాక్స్' తన ప్రశ్నకు "కాదు; కార్మిక వర్గం అట్లా ఆశించలేదు" అని జవాబు యివ్వలేకపోయాడు.

6

లంకలో పుట్టుక

1930, 40 లలో వున్న యీనాటి కమ్యూనిస్టుల వ్రాతలను జాగ్రత్తగా పరిశీలిస్తే, "ఒకే ఒక వర్గం కార్మికవర్గ. ఒకే ఒక పార్టీ కమ్యూనిస్టుపార్టీ," అనే ఆచార్య ప్రతిపాదికను, వారి పోరాటాలనుఅన్ని వర్గాలవారికీ ఉపయోగకరంగా వున్నట్లు ఆకాజనకంగా వున్నట్లు నటించుకుంటూ కామోనే ఆశ పెట్టుకుంటే లాభంలేదని స్పష్టమౌతుంది.

ఉదాహరణగా "రాల్ఫ్ ఫాక్స్"ను తీసుకుందాము. అతను వలసరాజ్యాల ప్రజలవిషయంలో మనదృక్పథాన్నే, తూచాతప్పకుండా కాకపోయినా, కొంతవరకైనా, అంగీకరిస్తాడు. సంపూర్ణముగా అంగీకరించటకు అతని సనాతనత్వం అడ్డువచ్చింది!

"విదేశాల పెట్టుబడి పాగించే దమన నీతికి బలిఅయిపోయిన పారిశ్రామిక ప్రజానీకము సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గము, యీ రెండుముఖ్య విప్లవశక్తులూ వలసరాజ్యాలలోని ధనిక వాదపు బలాన్ని, శక్తినీ, ప్రతిఘటించడానికి ఒక రూపాన్ని పొందుతున్నాయి," అని "కమ్యూనిజమ్" అనే గ్రంథంలో వ్రాశాడు.

ఈ 'వలసరాజ్యాలలోని పారిశ్రామిక ప్రజానీకం" కైతులు కాక యింకెవరు? అమాట స్పష్టంగా యెందుకు చెప్పడు? అట్లా అంగీకరించడం కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గ సనాతన సిద్ధాంతాలకి వ్యతిరేకమౌతుందనే భయం ఏమో!

"పెట్టుబడిదారి దమననీతి ఫలితంగా సాధనమైన బీదకైతులకు, కర్షకులకు, యీనాటి పాంథిక వ్యవస్థ సౌభాగ్యకరం కాదనే విజ్ఞానం వారికి కమ్యూనిస్టు పార్టీలు కలిగించాలి. ఈనాటి ప్రపంచ ధనిక వాదాన్ని ప్రతిఘటించి, పీడిత మానవులందరి స్వాతంత్ర్య సంపాదనకై పారిశ్రామికులు పాగిస్తున్న సమరంతో సనాతన మానవ సంఘంలోని అత్యంతోత్కృష్టశక్తులను, ఉత్తమపురోగమనశక్తులను, కమ్యూనిజమ్ సమైక్యత కలుగ జేస్తుందని ఉద్ఘాటించాలి" అని కమ్యూనిస్టు పార్టీల కర్తవ్యాన్ని రాల్ఫ్‌ఫాక్సు ఉపదేశించాడు.

కాని, యీ సమరంలో ప్రపంచ కర్షకులు పారిశ్రామికులతో సరిసమానమైన పాత్రనే ధరించాలో, అంతకంటె ఉత్తమమైన పాత్రనే ధరించాలో, అతను చెప్పటలేదు. ప్రపంచ ధనిక వాదపు మూడు రూపమే సామ్రాజ్యవాదం; ఇదని ప్రతిఘటిస్తూ వారుబాగిస్తున్న జాతీయ విప్లవసమరంలో వలసరాజ్యాల శ్రేణులు ప్రథమశ్రేణిగా నుండవలసిన అవసరాన్ని ఫాక్స్ గుర్తించలేదు.

కాని, వలసరాజ్యాలలో లోగడ కర్షక విప్లవం రగులుతున్నది. "అతను అంగీకరించి, ఆ సమరం పారిశ్రామికుల ఉద్యమంతో సమైక్యతే నంటటం, పారిశ్రామిక విప్లవవిజయానికి హామీ" అని అనడం కూడా బాగానేవుంది.

ఆయితే, ప్రపంచ సామ్రాజ్యవాదానికి, ప్రపంచ ధనిక వాదానికి ప్రతికూలంగా వలస రాజ్యాలలోని జాతీయ విప్లవము, కర్షక విప్లవం ఎంత అధికంగా, ఎంత గాఢంగా ఒకదానితో వొకటి ఎల్లు కొని పోయాయో అతను గ్రహించలేకపోయాడు

పోగా, ప్రత్యేక నాయకత్వంలో పెంపొందుతున్నవలసరాజ్య బహుజాతీయ విప్లవం నుండి పాశ్చాత్య సాంఘిక విప్లవం సహాయం పొందాలన్న సంగతిని తక్కిన కమ్యూనిస్టుల లాగే ఫాక్స్ కూడా గమనించలేదు.

లెనిన్ చెప్పిన వుపాయాలను అనుసరిస్తూ అతను యిలా అన్నాడు;

"ఒక్క కార్మిక కర్షక వర్గాల ప్రజాస్వామిక నియంతృత్వమే ఇండియా చైనాలలోని ప్రజాస్వామిక స్వరూపాన్ని పునర్నిర్ణయం చెయ్యగలదు"

మనలో మాట: "కార్మిక కర్షక నియంతృత్వం" అని చెప్పటలో కర్షక వర్గానికి ముందుగానే కార్మిక వర్గాన్ని వుంచటకు ఎంత శ్రమ పడ్డాడో చూడండి.

లెనిన్ కూడా అనాడు యిదే మాటలను చెప్తూ, ఆదే సమయంలో కార్మిక వర్గ నియంతృత్వాన్ని సాధించడానికే నిశ్చయించాడు; యీనాడు యీలాటి ప్రకటనలలో ఆంతకంటె అధికంగా అర్థం వుందనుకోగలమా ?

తమపైన తాము ఆధార పడ్డ స్వతంత్ర పాత్రను నిర్వహించ డానికి గాని పాపం, వలస రాజ్యాల రైతులు ఆశిస్తారేమోనని కాబోలు, ఫాక్స్ యీ విధంగా అన్నాడు. "ధనిక వాదుల, భూస్వాముల విప్లవ ప్రతికూలశక్తులకు ఎదురుగా రైతాంగాన్ని మేల్కొల్పి, సక్రమంగా నిర్మించి, ముందుకు తీసుకొని వెళ్లగల శక్తి సామర్థ్యాలు ఒక్క కార్మిక వర్గానికి మాత్రమే, దాని సాంఘికబలం వల్ల నైతేనేమి, స్థానబలంవల్ల నైతేనేమి ఉన్నాయి"

భారత దేశంలోని రైతులు జాతీయ కాంగ్రెస్‌లోను, చైనా రైతులు కుయోమింగ్ టాంగ్‌లోను పాల్గొని బలాన్ని విప్లవాను భవాన్ని సంపాదించు కుంటారేమో అని భయపడి, ఫాక్స్ వాటి విషయంలో రైతులను యిలా హెచ్చరించాడు;

"ఇలాంటి పక్షాలు భూస్వాములవు, యంత్రాగారాల యజ మానులకు, న్యాయవాదులకు, సైనికోద్యోగులకు, చెందిన చిన్న పిల్ల కమిటీలు. 1813-1848 మధ్యకాలంలో జమీందారీ పద్ధతిలో పోరాడుటకు యూరప్‌లో ఊడ్చివేసిన ప్రజాస్వామిక భ్రమలకు వ్యంగ్య చిత్రాలు మాత్రమే యివి."

"అయితే, యిలా చెప్పటంలో రాల్ఫ్ ఫాక్స్ ఉద్దేశం యేమిటి? ఈ వాక్యాలలోని అంతరార్థ మేమిటో" అని ప్రశ్నిస్తా రేమో. అది సర్వ సాధారణంగా కమ్యూనిస్టులు ప్రతి దేశంలోనూ చేసే మారణోపాయమే!

రైతుల యెడల మొదట సానుభూతిని ప్రకటించటం, తర్వాత వారిని తమలోకి ఆకర్షించుకోడం, ఆఖరుకు వారిని తమ భావనా ప్రపంచానికి అధిదేవత అయిన కార్మిక వర్గానికి బలి యివ్వడం. ఇదీ వారి మారణోపాయం.

అంతేకాదు: రైతుల కాంగ్రెస్‌లోనే తమ స్థానమని గ్రహించి ఆ మహాసంస్థలో కలిసి స్వాతంత్ర సమరంలో పాల్గొని, అప్పుడు, స్వరాజ్య పరిపాలనలో ఉన్నత స్థానాన్ని ఆక్రమించు కోకుండా వారిని అడ్డుతారు కమ్యూనిస్టులు. ఎందుచేతనంటే నేటి వలస రాజ్యా లలోని ఆశేష రైతాంగాన్ని అంతటినీ ముందడుగు వేయించ గలిగి నంత విప్లవ శక్తితో, వర్గ చైతన్యంతో, సక్రమ నిర్మాణంతో, నిండు విప్లవంతో నున్న కార్మిక వర్గం ఎక్కడ వున్నది!

సైనికులలోనికి, భారత కర్మాగారాలలోనికి కార్మిక వర్గం యిప్పుడిప్పుడే చేర్లు కంటూ, పెరిగి పెద్దవి ఆవుతున్నది చేకాని ఒక నిర్దిష్ట స్థానాన్ని యింకా పొందలేదు. చాల స్వల్ప సంఖ్యాకులైన కార్మికులు, విప్లవ శక్తిగా ఆభివృద్ధి ఐందేవరకు రాబోయే ఫాస్సు టూడా నిక్కిన సమాజ కమ్యూనిస్టులు లాంటి వైతులను విప్లవాన్ని వారించవద్దంటాము. కార్మిక వర్గం గద్దెనెక్కడానికి వైతాంగం విప్లవాన్ని సాగిస్తే అయా వైతాంగ సముచిత ప్రాబాన్ని ఆక్రమిస్తారు. కార్మికవర్గం తన నియంతృత్వాన్ని స్థాపించుకోలేదు ఇదీ కమ్యూనిస్టుల భయం

వలసరాజ్యాలలో వైతులను వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సాగిస్తున్న లుప్తమైపోయిన మార్క్సు సిద్ధాంతాలను తూచాలు తప్పకుండా అనుసరించే ఉన్నారు.

"గ్రామీణ ఉత్పత్తిదారుల ప్రయోజనాలకు నగరాలలోని కార్మికులే సహజమైన ప్రతినిధులు కాగా, వైతులను నాగరికుల ధీనాయకత్వం క్రిందకు తీసుకురావాలి" అని లెనిన్ కమ్యూనిస్టులకు సలహా యిచ్చాడు.

చాలారోజులక్రిందట జమీందారీ ప్రభువులేమి, బూర్జువా వర్గమేమి, కర్షకుల ప్రయోజనాలకు శాశ్వత సహజమైన ప్రతినిధులమని వాదించారు. ఈనాడు వారిపట్టు తమ ప్రయోజనాలను కాపు రక్షించుకోగలిగినప్పుడు, "వారి సహజమైన ప్రతినిధులం మేము" అని వాదించేవంతు కార్మికులది!

కమ్యూనిస్టు సమాజస్థాపకి ఎంత నీచమైన, ఎంత యేహ్యమైన, అవాంఛనీయ!

ప్రపంచ కార్మికవర్గం యింకో వర్గపు నీడక్రింద వుండవలసిందేనా? ఇతరులు "వైతుల సహజ ప్రతినిధుల" మని వాదిస్తూంటే వారి తలయూపవలసిందేనా?

అంటే, లేదు. మార్క్సు సంప్రదాయమును యికమీదట వారు జరగనివ్వరు. భారతదేశంలో, చైనాలో, మెక్సికోలో, విశ్వాండములో, సామ్రాజ్య వాదానికి ప్రతికూలంగా వాగించిన జాతీయసమరముల ద్వారా వైతాంగమే, ఆ యా సమరాల్లో సముపార్జించిన విజయాల ద్వారా వైతాంగమే, కార్మికవర్గమేకాని, ప్రజావర్గమేకాని, ఏ యితర

ధర్మముకూడా పైతులకు సహజ ప్రతినిధులుగా నుండజేరని ఆ యా దేశాల పైతాంగం మహత్కార్యాని జబాబునిచ్చింది.

వారి విప్లవపాత్రకు వారే ప్రాతినిధ్యం వహించిన వ్యక్తులుగా, యజమానులుగా, వాని సౌభాగ్యాన్ని విశిష్టతని, నిర్మించుకొనే శిల్పకారులుగా నుండ నిశ్చయించారు

వలసరాజ్యాల విషయాలు చర్చిస్తూ, వలసరాజ్య ప్రజలను సామ్రాజ్యతత్వం యెలా కొల్లగొడుతున్నదో ఫాక్సు వ్యాఖ్యానించాడు: అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీకూడా యీ విషయాలలో వ్యాఖ్యానించింది. ఆ యా వ్యాఖ్యానాలు గాంధీ వాదులు యీవిషయాలమీద యిచ్చిన వ్యాఖ్యానాలతో సరిపోతాయి, 'నిర్బంధ ఉత్పత్తి' విధానం, కేపిటలిస్టుల దోపిడీ, దాని ప్రయోజనాలు, ప్రపంచ ధనాన్ని వ్యత్యాసంతో విభజించడం, ఆసకూన విభజన వీటిమీది మన గాంధీవాదులు యిచ్చే వ్యాఖ్యానానికి చాలా సమీపానికి వస్తారు వారు. వలసరాజ్యాల ప్రజానీకం ఉత్పత్తిచేస్తున్న "అధిక విలువ"ని వారి సామ్రాజ్యవాద ప్రభువులు, పెట్టుబడిదారీ ప్రభువులు, కబళించేస్తున్నారని వారుకూడా గుర్తించారు.

వలసరాజ్యాల పైతాంగపు "అధికోత్పత్తి" (Surplus-product) ని సామ్రాజ్యవాదం మింగివేస్తున్నదని ఫాక్సు అంగీకరిస్తూ యిలా వ్రాశాడు.

"తన వలసరాజ్య ప్రజల ఆర్థిక జీవితంమీద ప్రభుత్వానికి సంపూర్ణ అధికారం వుంది...ముఖ్యనగరాలలో అమ్మవలసిన వస్తువులకు ప్రత్యేకంగా తక్కువ ధరలను నిర్ణయిస్తుంది; వలస రాజ్యాలలో అవసరమైనవే ప్రత్యేకంగా అధిక ధరలకు అమ్మేటట్లు చేస్తుంది. ఈ విధంగా గుత్తవర్తకంలోని పెట్టుబడిదారులు వలసరాజ్య ప్రజను పీడించి "ఉన్నత లాభాలను" (Superprofits) సుంజగలుగుతున్నది" (పుట 89 'కమ్యూనిజమ్')

భారత పైతులగూర్చి ఫాక్సు యిలా వ్యాఖ్యానించాడు.

"అతడు తన వుత్పత్తిని మార్కెట్టులో పెట్టి స్వేచ్ఛగా అమ్మడం చాలా అరుదు. ఏదో వొక మిల్లు యజమాని గాని, ఏదో బాంక్ ప్రతినిధి అయిన మధ్యవర్తిగాని, వచ్చి అతని పంటను తమాషా చేసి తోడివేస్తాడుపెట్టు అఫ్రికా వలస ప్రదేశాల వంటి వాటిలో కొన్ని

టిలో, వలసలుగాని శ్రమలు ఆందరి జీవితం చిదిమివేసిన బ్రష్టు సుఖాలు గాని, దాస్యజీవితంలో నిండిన ఏదో తోటల పిచ్చను చేసుకున్నట్లు గాని, ఉంటుంది.* (ప్రుబ రిత్)

"వలస రాజ్యాల శ్రమలు రంగుశ్రమలు కాము గాబట్టి వాళ్ళు పెట్టుబడిదారుల కోసం ప్రపంచాన్ని జయించి పెట్టవలసిన అవసరం లేదు. అన్ని విధాలా ప్రజాస్వామికమైన సామ్యవాద ఉద్యమాన్ని పెంపొందించుకోవాలన్నా, ప్రపంచ పెట్టుబడిదారీతో మాటి అయిన పోరాటాలలో, ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ, పోరాడాలి. ఈవిధంగా పోరాడటానికి ముందు, వాళ్ళు ప్రపంచపెట్టుబడిదారీ మరో రూపం అయిన ప్రపంచ సామ్రాజ్య వాదంతో పోరాడాలి—" అని మహోద్యమ సిద్ధాంతంలో ఒక భాగం కమ్యూనిస్టుల సిద్ధాంతం యీ విషయాన్ని సిద్ధీకరిస్తున్నది:

శ్రమలువారి స్వీయ సమరాన్ని పోరాడుటకు కాకపోయిన ముందు ముందు శ్రేస్తున్నారని యీ కితమైన సత్యం ప్రకాశింపచేస్తున్నాయి కాని, వలసరాజ్య శ్రమలకీ, ఇతరశ్రమలకూ, ప్రత్యేక విప్లవ పాత్రవున్నపుడే కమ్యూనిస్టులు అంగీకరించరు అంతటి పిపీ చాచం వారిది.

పైగా వలసరాజ్యాలలో యుద్ధకాల పారిశ్రామికాభివృద్ధి కారణంగా యిప్పుడిప్పుడే రాజకీయాకాశవీధులలో పొడమూపుతున్న వలసరాజ్య కార్మిక వర్గాన్ని చూసి యితర కమూనిస్టులలాగే ఫాక్సు కూడా యీ అతిస్వల్పవర్గం త్వరలో అభివృద్ధి చెందుతుందని ఆశలు పెట్టుకుంటున్నాడు. "వలస రాజ్యాలలోని కార్మికుడు పోరాటమూ సైనా సాగించాలి; లేదా అంతమైనా పొందాలి. ఆదీ అతని జీవిత పరిస్థితి" అని అందుచేతనే అంటాడు.

అయితే వలస రాజ్యాలలోని శ్రమలు పోరాటము సాగించడానికి గాని, అంతమొందడానికిగాని, నిర్ణయించు కొనవలసిన అవసరం యింతకంటే అధికమని ఫాక్సు మరిచిపోయాడు. శ్రేశాలను, భూకబ్జా వర్షంలోను, శ్రమ నిర్వహించిన జాతీయ విప్లవ పాత్రను, దాని ప్రాముఖ్యమును, గుర్తించలేకపోయాడు.

---

*కాంబెల్ వ్రాసిన "ఆఫ్రికలో సామ్రాజ్యం" (Empire in Africa) ఈ విషయాలను చాలా చక్కగా చిత్రిస్తుంది.

అంతేకాదు; ట్రాట్‌స్కీలు, చేరువనివారలు, ఇతరవృత్తుల పారిశ్రామికులు ప్రపంచ ఏనికసామ్రాజ్య దాడులతో తాకుడువచ్చి కార్మికవర్గానికి వేరైన, స్వతంత్రమైన పారిశ్రామిక వర్గాలుగా తయారవుతున్నాయని యీరెండు మహోన్నత తరగతులకు - శ్రామిక కార్మిక తరగతులకు ప్రజావర్గానికి క్రిందటిసారి వచ్చిన ఆర్థికమాంద్యంగాని, నేటి ప్రపంచ సంగ్రామం వంటి మహోన్నతి సంఘటనలుగాని, వర్గ చైతన్యాన్ని ప్రసాదించాయని ట్రాట్‌స్కీ వాయకుల వాదన.

ఆ వాదన నిజమే కాని దాని ఫలితాన్ని సనాతనత్వం చల్లనే ఫార్ములా అనుసరించ లేదు

అయితే, నిజమైన పరిస్థితి ఏమంటే, సామ్రాజ్యవాదం పలుగా, ట్రాట్‌స్కీ వర్గాల మానసిక వ్యక్తిత్వాలను, స్థితిగతులను, ఉత్పత్తిసంబంధాల పరిస్థితులలోను, మారకంలోని పరుతులలోను, సుదూరమైన మార్పు ఉన్నదనే ట్రాట్‌స్కీ దృక్పథాన్ని ఫార్ములా అంగీకరిస్తూన్నాడు

"ప్రపంచ్యాప్తమైన ట్రాట్‌స్కీలనేమి, కార్మికులను, పాడైపోయిన చేతివృత్తుల పారిశ్రామికుల శేషాన్ని, సామ్రాజ్యవాదం మేల్కొలిపింది. దాస్యవృత్తినుండి యోగదత్వంలోకి ఆది వారిని తరుముకొని వెళ్లింది. నిశ్చేష్టస్థితిలోనున్న వారిచేతనను ఒక ఉద్దీపకసమరంగా మార్చివేసింది. ఈ వర్గాల కూటమిని అధునిక రాజకీయరంగంలో ఒక ప్రధాన కీయ శక్తులలో ఒకటానిగా మార్చేసింది" (పుట 96) అని ఫార్ములా వ్రాశాడు.

కాని, తక్కిన సనాతన మార్క్సిస్టుల వాదులలాగే ఫార్ములా; స్ట్రాచీ, ఖుఖారీ, రోజుకు రోజుకు మారిపోతున్న ప్రపంచ పరిస్థితులకు బద్దున్ను, మొదలైన వారు తమ సనాతన సిద్ధాంతాలకు" సరిపోవునట్లు తిరిగి సవరించుకొనడం లేదు.

వారి విషయంలో సనాతనత్వం జీవితాన్ని అనుసరించి మారే ఒకశాస్త్రంకాదు; అది వారి జీవితాలకే సందిద్దే స్వామి.

అందుచేతనే వారి నిర్ణయాలలోను పరిజ్ఞానాలలోను వారిని కార్మిక వ్యతిరేకులుగా నున్నారు.

లెనిన్ గూర్చి వ్రాస్తూ, స్టాలిన్ యిలాగ వ్రాశాడు.

"విప్లవంలోని మనఅనుభవం అంతాకూడా ఒక్కసూత్రాన్నే మూచిస్తున్నది. అది కార్మికవర్గం సాగించే వర్గ సమరం మీదా, దీని

ఫైతులు వారి భూస్వాములతో, బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా సాగించే సమరం మీదా మన విప్లవ విజయం ఆధారపడి ఉంది అని లెనిన్ ఎన్నడూ ఉల్లంఘించని మహా పవిత్రమైన మూత్రం యిదే.

యుద్ధం తర్వాత మూడో అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అవతారాన్ని చాలించుకొని వున్నా, భారత కమ్యూనిస్టులతో, వారి 'కాశీ' "మాస్కో-మాత"తో సంబంధ సాంఘవ్యాలను నిలబెట్టుతూ వున్నది యీ మహామూత్రమే.

కాగా ఎంతకాలం మార్క్స్‌ని, లెనిన్, ఏంజిల్సుల చెప్పిన మూత్రాలనే వల్లెవేస్తూ మాస్కో పెండె బద్దలుకొట్టుకొని వ్రాసుకూ వారి కర్షక వ్యతిరేక మైన భావాలతో కమ్యూనిస్టులు నీరెత్తుచుంటారో అంతకాలం వలసరాజ్య ఫైతాంగం, రంగుఫైతులు వారిని విశ్వసించ జాలరు.

———

భారత కమ్యూనిస్టు హృదయం

7

"ఎంత తరచి చూసినా, ఎంత లోతుకి చూసినా వలస రాజ్యాల సాంఘిక వ్యవస్థలో ఉత్కృష్ట శక్తిగా కాకపోయినా, చిన్న విప్లవ శక్తిగా లెక్కించడానికి తగినంత అధికంగా కార్మిక వర్గం కనబడదు కదా కమ్యూనిస్టులు జబ్బలు చరిచి, నిర్మిస్తామంటున్న 'కార్మిక వర్గ నియంతృత్వం' ఒక పెద్ద తమాషాయేనా? ఓ వేళ నిజమనే అంటే, వారి 'కార్మిక వర్గ నియంతృత్వాన్ని' స్థాపించడంలోని భావం గంభీర మైనదే అని అంటే మూత్రం మనం ఎట్లా నమ్మటం?" అని యింతవరకూ పరిస్థితులను పరిశీలించిన వారు ఆశ్చర్య పడతారేమో!

అలాంటి సందేహం, ఆశ్చర్యం, కమ్యూనిస్టు హృదయం ఎట్లా పనిచేస్తుందో తెలియనివారి మనస్సులలోనే కలుగుతాయి.

అందుచేత, "కమ్యూనిస్టు వ్యాఖ్యానాల"తో సంబంధం లేని వారి కోసం ఆ "వ్యాఖ్యానాలు" ఎలా పనిచేస్తాయో, ఏ విధంగా భావాలను పరిగ్రహిస్తాయో, ముగ్గురు "కమ్యూనిస్టు ఋషులు" (మార్క్స్, లెనిన్, ఏంజల్స్) వేసిన రెప్పపాటు మార్గాలలోనే ఎప్పుడూ ఎలా సంచరిస్తుంటాయో యిక్కడ ప్రదర్శిస్తాం.

కమ్యూనిస్టు ఉద్దేశంలో —

ఈ విశాల ప్రపంచం అంతా ఒక దేశం అందులో సోవియట్ రష్యా కార్మికుల విభాగం; పలు రాజ్య ప్రపంచం అంతా గ్రామీణ విభాగం.

సోవియట్ రష్యాలో సక్రమమైన రాజ్యాధికారమున్న కార్మిక వర్గం వున్నదికాదూ. కమ్యూనిస్టుకు అసంగతి చాలు, పలు రాజ్య ప్రజలను కార్మిక ప్రపంచంలోని గ్రామీణ విభాగంగా చూడడానికి.

అప్పుడు ప్రపంచ కార్మిక వర్గం యొక్క స్థానిక జాతీయ విభాగం, సోవియట్ కార్మిక వర్గం పేరిట, ఆ "గ్రామీణ విభాగాన్ని" (అంటే పలు రాజ్య ప్రజలను) పరిపాలించి వచ్చును.

రష్యాలో అధిక సంఖ్యాకులైన కర్షకులను చాలా జాగ్రత్తగా అధికారంలోకి రాకుండా చేసింది కార్మిక వర్గమూ, బోల్షివిక్ పార్టీ. కాని బోల్షివిక్ పార్టీ రాజ్యాధికారాన్ని పొందింది, నియంతృత్వాన్ని సాగిస్తున్నది. స్థానిక కార్మిక వర్గాలు అల్పసంఖ్యాకవర్గాలు అయినా, పలు రాజ్యాలలో కూడా అదే విధంగా ఎందుకు జరగకూడదని? బోల్షివిక్ పార్టీ ఎందుకు అధికారంలోకి రాకూడదని?

కమ్యూనిస్టు దృష్టిలో —

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ రద్దు అయిపోయినా, పేరు మాత్రమే రద్దు అయింది; అది యింకా సజీవంగానే వుంది అత్యవసర భావాలలో, సోవియట్ నాయకత్వంలోను, పరిపాలనలోను, ప్రతిబింబిస్తున్న విధంగా దాని ఆదర్శ ప్రాతిపదికలూ, భావాలూ ఇంకా నిలిచే వున్నాయి

కమ్యూనిస్టు నమ్మకంలో —

తాను సజీవమైన కార్మికవర్గం కోసం మాత్రమే వాదిస్తున్నాడు తన సైనిక శ్రేణాంగానికి చాలా చేదుగా యేవర్గమైనా రాల్చితే దాని వాస్తవికతను సరిచూచి మరి గమనిస్తే, అది కార్మిక వర్గం మాత్రమే అంటుచేత్తో సైనిక శ్రేణాంగాన్ని పడగొట్టి సోవియట్ కార్మిక వర్గ విప్లవనాయకత్వంలోని వారిని సోవియట్‌లోనికి తీసుకుపోదామని ప్రయత్నించడంలో కమ్యూనిస్టు ప్రత్యేక శ్రేణాంగపు సోషలిస్టుత్వాన్ని, వర్గ చైతన్యాన్ని, విప్లవశక్తిని నాశనం చేయాలని కాదు; భవిష్యత్తులో సాగించబోయే ప్రపంచ కార్మిక వర్గ విప్లవంలో వీరిని - అంటే తన ప్రత్యేక గ్రామీణ ప్రజా సైన్యాన్ని - ఉపయోగించి కొనుటకు నెపం చూచి చావివుంచుకున్నాడు.

* * * * *

ఇవంతా మనకు వికారంగా, విపరీతంగా కనబడవచ్చును. కాని సనాతన మార్క్సిస్టువాదికి యిదంతా వాస్తవికమైన విప్లవ ప్రణాళిక

మొదటిలో యివంతా జాతీయతకు వ్యతిరేకమని కమ్యూనిస్టులు కూడా భావించివుండవచ్చును; కాని కొన్నాళ్లు తర్వాత, యీ సనాతన వాదము, యిందులోని యీ సూత్రాలు సజీవంగానుండి, రుజువు అవసరంలేని సత్యాలుగా యేర్పడిపోతాయి. వీటిని మనఃపూర్వకంగా చిత్తశుద్ధితోనే నమ్ముతాడు

ఈ అర్థంలేని పిచ్చి వమ్మకాలకు, లెనిన్ ఉపదేశాలకు సంబంధంలేదంటారేమో ఎవరైనా! ఇవంతా అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీకి, దాని శాఖలకు లెనిన్ చేసిన పాఠాలలోని భాగమే; (ఫోక్స్ వ్రాసిన "కమ్యూనిజమ్" పుట 76-77)

ధనికవాదసోపానం గూర్చి లెనిన్ యిలా అన్నాడు;

"విజయాన్ని పొందిన విప్లవ కార్మిక వర్గం తనకు వీలైన అన్ని మార్గాలలోనూ, ఒక విధానానికి పోరుడి వీరిలో ప్రచారం చేస్తే - అప్పుడుకూడా వెనుకబడ్డ ప్రజలకు ధనికవాదం నిశ్చయంగా, తప్పని సరిగా ఉంటుందని అనుకొనటం పొరపాటు. * అంటే కొన్ని వరిష్ఠి

---

* "మహాత్ముని అనుచరులుకూడా యీవిషయాన్నే చెప్తున్నారు, కమ్యూనిస్టులు వానితో అంగీకరించేచుమీరి" అని అంటే భారత

తులలో ఉండడమన్నమాట అన్ని బలసరాజ్యాలలోనూ, దేశాలలోనూ స్వతంత్ర ప్రతిపత్తులను, పాఠశాలలను నిర్మించుటంతోను, కర్మకుల సోవియట్లను నిర్మాణం చేసి ధనికవాదానికి ప్రాధాన్యమున్న పరిస్థితులకు దిగిపోయిన వారిని తయారుచేయడానికి సమంచితమైన ప్రచారం చేయడంతోను, అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ ఆగిపోలేచాలదు. అభివృద్ధిచెందుతున్న దేశాలలోని కార్మికవర్గ సహాయంతో వెనకబడ్డ దేశాలు సోవియట్ విధానానికి చేరుకోవచ్చునే నమ్మకాన్నే ధనిక వాద సోపానాన్ని పటిష్టపరిచి, అభివృద్ధిలో యితర ప్రత్యేక సోపానాలద్వారా కమ్యూనిజమ్‌కు చేరవచ్చుననే భావాన్నీ యీనమ్మకం భావం వారి హృదయాలలో హత్తుకొనే పృక్పథాన్నీ బలసరాజ్య ప్రజలలో అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ స్థాపించాలి"**

బలసరాజ్యాల కమ్యూనిస్టు ఆయా ప్రాంతాలలో తన పార్టీ బలంలోకి రావాలని కాంక్షిస్తాడు. అందుకు తగిన కార్మికవర్గంలేదు కాబట్టి, ఉన్న కార్మికవర్గానికి రైతాంగానికున్న విప్లవశక్తిలేదు. కాబట్టి, బలసరాజ్యాల రైతాంగం సహాయంతోనే కార్మికవర్గం, కమ్యూనిస్టుపార్టీ బలంలోకి రావాలంటాడు.

పోరాడటం, బలపరచటం రైతులవంతు. అధికారం, బలం కమ్యూనిస్టుపార్టీవంతు. పేరుకూడ ప్రపంచకార్మికవర్గానివి !!

కమ్యూనిస్టుపార్టీ, కార్మికవర్గం అధికారంలోకిరాగానే రష్యాలోలాగే బలసరాజ్యాలలోకూడా, మొదట రైతాంగాన్ని మోసగించుతారు తర్వాత వారి ఆశయాలను నాశనంచేస్తారు. అఖరుకి వారిని నాశనంచేస్తారు!

అప్పుడే ఘనకార్యం అక్టోబరు విప్లవమంత గొప్పదని వాదిస్తారు!

కమ్యూనిస్టులోని యీవెర్రి దృక్పథానికి సరియైన జవాబు యింకొంచెం సేపటికానే మనకు వస్తుంది

** భారతవర్షంలాంటి దేశాలలో ప్రపంచ కార్మికవర్గం పేరిట రైషు సోవియట్లను స్థాపించి, వాటి ద్వారా అధికారాన్ని సంపాదించుటకు కమ్యూనిస్టుసోదరులు రష్యానుండి సైనిక, ఆర్థిక సహాయాలను ఆశించుటకు కారణం యీలాంటి ఊహాటనే.

ఏమీ, కాలినిన్ యీ విధమైన విజయాన్నిగూర్చి అలాగ చెప్పుకొనలేదూ డాబుగా!

అంటే, కమ్యూనిస్టుపార్టీ గాని అధికారాన్ని సంపాదించి, కార్మికవర్గ నియంతృత్వాన్ని సిద్ధాంతప్రాయంగా సాధిస్తే సోవియట్ రష్యాలో చేసినట్టే యిక్కడ వలసరాజ్యాలలోకూడా కర్షకులకు "కార్మికత్వం" ఆపాదించిగాని, లేదా, యింకోవిధంగా గాని గోతులలో తోసేస్తుంది అన్నమాట!

* * *

ఇక భారతదేశంలో కమ్యూనిస్టు:

రైతుల ఆర్థిక బలాన్నీ, సంస్థలనూ, వర్గచైతన్యాన్నీ, సక్రమమార్గాలలో కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమం బలపరుస్తుందని కమ్యూనిస్టుల భయం. అందుచేతనే, రష్యాలో సోషలిస్టు విప్లవవ్యతిరేకుల కార్యక్రమాన్ని లెనిన్ ప్రభృతులు తెలికచేసినట్లే, భారత కమ్యూనిస్టు కాంగ్రెస్ కార్యక్రమాన్ని తేలికచేస్తాడు; వెక్కిరిస్తాడు; విమర్శిస్తాడు; తిడతాడు.

క్రమబద్ధమైన రైతాంగం తన రాజకీయ స్వరూపాన్ని, వర్గచైతన్యాన్ని, విప్లవశక్తిని అభివృద్ధిచేసుకుంటే, స్థితిలోలేని, లేక పేరుకుమాత్రం స్థితిలోవున్న స్థానిక కూలీవర్గం పేరిట లేనపార్టీ (కమ్యూనిస్టుపార్టీ) అధికార సంపాదనకు రైతాంగం అడ్డురాళ్ళులుతుంటేమో నని కమ్యూనిస్టుల భయం.

అందుచేతనే, కూలీలను వేరైన యీ వర్గాలన్నీ దినదినాభివృద్ధి నందకుండా వుండాలనే, మొట్టమొదట ప్రతి రైతు సంస్థలోకీ, ప్రతి పనివారల సంస్థలోకీ, కమ్యూనిస్టు జొరబడతాడు; తర్వాత, వాటి క్రమశిక్షణలో భంగాన్ని, నాయకత్వంలో విచ్ఛిత్తిని, సభ్యులతో కలతని కలుగజేస్తాడు. కూలీలుకాని యీ పాత్రికామికులు సమైక్యతలో అలోచించుకొని, కార్యనిర్వాహణకు దిగకుండా చేయటంకోసం అఖరుకి తాను పోటీగా సంస్థలను నిర్మించి, వాటిని నాశిస్తాడు!

చేతిపని వారల వర్గాన్ని నాశనం చెయ్యాలని కమ్యూనిస్టు ప్రణాళిక నిర్ణయించింది. కాని, మహాత్ముడు ఉపక్రమించిన గృహపరిశ్రమలు ఆ వర్గాలనే బలపరుస్తున్నాయి అంటేకాదు, యిది

గాంధీజీ ప్రబోధించిన సామ్యవాద జాతీయ కార్యాలలో జాతీయ విప్లవాన్ని అభివృద్ధి చేస్తూ, అందుకోసమే ధనిక వాదానికి వ్యతిరేకమన్న స్థితిసుండి ఆర్థిక పునర్నిర్మాణం ప్రారంభించవలసిన అవసరాన్ని లెనినిస్టు రీతిలో చూచిన భారత కమ్యూనిస్టుమాత్రం తన పార్టీకి బలం రావాలంటే గృహపరిశ్రమల కార్యక్రమాన్ని ప్రతిఘటించాలి. అందుచేతనే ఆ కార్యక్రమాన్ని ప్రతిఘటిస్తున్నాము కూడా!

పరే, జాతీయ విప్లవాన్ని సంపాదించాక "ధనిక వాదానికి వ్యతిరేకమన్న పరిస్థితినుండి పునర్నిర్మాణం" అనే ఆర్థిక ప్రణాళికనే కమ్యూనిస్టు అంగీకరించి, ఉపయోగించు కుంటూవుంటే అది మంచే సంగతి కాదూ!

"ఫ్యాక్టరీ సోవియట్ కిపలుగుపనివారు ముసాయిదా ప్రణాళిక ప్రకారం పనిచేయడంలో లెనిన్ అలా చేశాడు కాదూ?"*

"కమ్యూనిస్టు పార్టీ అన్ని పారిశ్రామిక వర్గాలలోని ప్రజా సంస్థలనుండి అత్యుత్తమ అంశాలను తనలోనికి ఆకర్షించుకోవడంలోనే దాని బలం వున్నది దేనినీ మినహాయించకుండా అన్ని కార్మిక వర్గాల కార్యకలాపాలను సమైక్యత పరిచడం దాని ప్రకృతి సమైక్యతకు పనిచేసి ఒక లక్ష్యానికి కార్మిక వర్గ విముక్తికి దారితీసి, వాటిని ఉపయోగిస్తుంది ఇక అనాధలైన బీదరైతుల సంగతి కార్మిక వర్గ ప్రథమ శ్రేణికీ, కర్షక ప్రజానీకానికీ, సంబంధం కలపడానికీ, రాజకీయ సంబంధంలేని సహకార సంస్థలను వుంచారు. వీటి ద్వారా కర్షకులను సామ్యవాద నిర్మాణ కార్యక్రమంలో భాగం తీసుకొన డానికి అంగీకరింప జెయ్యవచ్చు."

సంఖ్యలలో, సంస్థలలో విప్లవ శక్తి సామర్థ్యాలలో, కూలీ వర్గం అభివృద్ధి నందేలోపుగా రైతులూ చేతిపని వారలూ యీ విషయాలలో అభివృద్ధి నంది విజయాన్ని సంపాదించి వేయకుండా సర్వ విధాలా ఆపటం తన విప్లవాత్మక ధర్మమని కమ్యూనిస్టు భావిస్తాడు.

తనకూ, తన వర్గానికీ, యితర పారిశ్రామిక వర్గాలకూ కుభాన్ని ఆశించే రైతు, యీ సిద్ధాంతాన్ని స్వచ్ఛందంగా అంగీకరిస్తాడా?

---

*స్టాలిన్ "లెనినిజమ్"అన్న పుస్తకంలో యిలాగ వ్రాశాడు.(పు29-31)

కమ్యూనిస్టు మరియోపాయాలకు లొంగిపోయి ఆత్మవంచన కంగీకరించారు కొందరు రైతులు. చేతివని వారిలోను ప్రపంచ ధనికవాదం పంజాలనుండి విముక్తులగుటకు న్యాయ సమ్మతమైన మార్గాలపై విప్లవం సాగిస్తున్న, సాగించ ప్రయత్నిస్తున్న తమ వర్గాలను, వాటి ప్రయత్నాలను వీరు బలహీనం చేస్తున్నారు.

అంతేకాదు వారి వర్గాల స్వాతంత్ర్యాన్ని సంపాదించుటకు మారుగా ఒక యజమాని చేతులనుండి యింకొక యజమాని చేతుల లోనికి మార్చుటకు రాజ్ఞ పరిపాలన నుండి మైరాజ్ఞ పరిపాలన లోనికి మార్చుటకు, వారు కొంత వరకూ సహాయం చేస్తున్నారు.

* * *

అయితే, మేముగాని, రైతు వర్గం గాని, కూలీ వర్గం ప్రోగమనాన్ని, శ్రేయస్సును, పూచికపుల్లంత వాణిజ్యమైనా, కలలో నైనా, ప్రతిఘటిస్తున్నామని ఎవరూ పూహించ కూడదని మా సూచన.

కూలీ వర్గం సంపూర్ణమైన, శుభిరమైన ఔన్నత్యాన్ని; సంపూర్ణమైన వీక్షణ స్వరూపాన్ని ఆవశ్యం పొందాలి! కలకాలం వర్ధిల్లాలి.

ప్రజావర్గం, రైతు వర్గం, మేమాశించేయులకు భంగకరంకాని మార్గాలలో, సరి సమాన అవకాశాలలో, భావి ప్రజాస్వామిక సంఘంలో తనకు సముచితమైన స్థానాన్ని ఆ వర్గం ఆక్రమించాలనే మా వుద్దేశం.

భారత రైతాంగం ఆశయం కూడా యిదే!

మేము పరోక్షంగా మా ప్రముఖ ఆదర్శ ప్రాతిపదికను జ్ఞప్తి చేస్తున్నాం; పారిశ్రామికులకు చెందిన యే ఒక్క శక్తికాని, వర్గానికిగాని, చెందిన నియంత్రుత్వాన్ని మేము అంగీకరించం. ఈ విస్తృత పారిశ్రామిక వర్గాలు మూడింటికీ అంటే, రైతు కూలీ ప్రజావర్గాలు మూడింటికి చెందిన నియంత్రుత్వం వుండాలని మా ఆకాంక్ష! అలాగ చెందుతుందనే మా దృఢవిశ్వాసం!

ఈ నాటి భారత రైతాంగపు (రైతుకాంగ్రెస్) ఆశా విశ్వాసాలుకూడా యివే!

"సాంఘిక పరిణామ సాధనంగా, తన చుట్టుపక్కల ఉపాధుల ననుసరించి మార్క్స్ యిచ్చిన ప్రత్యేక నిర్ణయాలను, ఊహలను సూచనలను, అంగీకరించే వ్యక్తిమాత్రమే మార్క్సువాది" అని లెనిన్ సూత్రప్రాయమంతా ఉద్ఘాటించాడు; అవిధంగా ఆ పదప్రయోగాన్ని సంకుచిత పరిచాడు.

కాని "తార్కిక భౌతిక వాదం" లోని సారాంశమును ఎమిల్ బర్న్స్ (Emil Burns) యీ విధంగా చెప్పాడు.

"సత్యముగూర్చి మనకున్న చైతన్యానికి సత్యస్వరూపం వేరుగా వుంటుందనే వాదన యిది. ఈసత్యస్వరూపం వేరువేరుగా ముక్కలలో వుండకుండా ఒకటిగా వుంటుంది అది ఒకచోట ఉండిపోకుండా కదలుతూవుంటుంది తృణతృణం పెరుగుతూ నాశనం అయిపోతూవుంటుంది. ఈ అభివృద్ధి కొంతవరకూ క్రమక్రమంగా వుండి, అక్కడ సునిశిత విచ్ఛిత్తి వుంటుంది. అభివృద్ధికి కారణం శోలోపల వుండే పోరాటం (అంతర్విశ్లేషణ) పెరుగుతూన్న వస్తువ నాశనమార్గమున్న వస్తువమీద పొందిన గెలుపే సునిశితవిచ్ఛిత్తి."

ఈ గ్రంథంలో మేము రైతుకూలీ ప్రజావర్గాల నేటి సమస్యలను పరిశీలిస్తాము.

"నిజంగా ఒప్పనకు గీటురాయి అనుభవమేను" అన్నమార్క్స్ ఉద్ఘాటనను కమ్యూనిస్టులు అంగీకరించరు.

కాని, తార్కిక భౌతికవాదం మాత్రం తాను కనుగొన్న విషయాలను, నిర్ణయాలను పరీక్షిస్తుంది. వాస్తవికతకు దూరమైన నిర్ణయాలను, వాదనలను తోసిపుచ్చుతుంది లేకపోతే, సవరించుకుంటుంది.

నరకానికీ, స్వర్గానికీ మార్గాలు:

8

"కార్మికవర్గ నియంతృత్వానికి చాల సులభకరం, మజూరోన్నతం, అయిన భవిష్యత్తున్నది" అని మార్క్స్ ప్రకటించాడు.

కాని, మార్క్స్ చానినిగురించి ప్రకటించిన ఆశలు, చానిని కూర్చి చేసిన నిర్ణయాలు, సరియైనవనీ తర్వాత చరిత్ర రుజువు చెయ్యలేదు.

1917 అక్టోబరు విప్లవం అధికారాన్ని సముపార్జించడంలోనూ లెనిన్ కర్షకుల సంపూర్ణ సహాయాన్ని పొందాడు; కర్షకుల నాయకత్వం వహించిన సోషలిస్టు రివల్యూషనరీలు ఆయన్ని బలపరచారు; కర్షక కమిటీలు హృదయపూర్వకమైన సహాయాన్ని యిచ్చాయి

అందుచేత లెనిన్ అధికారంలోకివచ్చాక, కర్షకులను ఒక్క పారిగా త్రోసిరాజనలేకపోయాడు అనాడు "కార్మిక కర్షక వర్గాల నియంతృత్వాన్ని స్థాపించా" నడంలోని కారణం యిదేను!

కాని, కొన్ని నెలల తర్వాత అంటే, సోషలిస్టు రివల్యూషనరీల రాజకీయ నాయకత్వాన్ని నాశనంచేశాక కార్మిక కర్షక వర్గాల నియంతృత్వాన్ని రాజకీయంగా "బోల్తా" కొట్టించి, కార్మికవర్గ నియంతృత్వంగా మార్చివేయగలిగాడు. అంటే, రెచ్చాలో కర్షక వర్గాన్ని మాయచేసి, వారియెడల ద్రోహము సాచరించి కార్మికవర్గ నియంతృత్వం స్థాపించబడిందికాని, నునిశితమైన కార్మికవర్గ విప్లవం ద్వారాకాదు.

అత్యధిక సంఖ్యాకుల ప్రయోజనాలకోసం పర్ణసైతన్యమున్న అత్యధిక సంఖ్యాకుల వుద్యమంగా కార్మిక వర్గోద్యమం నిర్మాణమవ్వ తుందని మార్క్స్ ఆశ. కేటీవరకూ, పాపం ఆ ఆశ సఫలమవలేదు. అందుచేత, యీనాటి పరిస్థితులలో కార్మికవర్గ నియంతృత్వమంటే అతిస్వల్ప సంఖ్యాకుల నియంతృత్వమన్నమాట! ఈమాట పలుదేశాల్లో విషయంలో యితోధికంగా సత్యం.

కాబట్టి, యీనాడు మారిపోతున్న పరిస్థితులకు సరిపోయిన విధంగా మార్క్సిస్టు భావాన్ని బహుళీకరించి విస్తృతం చేయటం నిజమైన శాస్త్రీయత, శాస్త్రీయంకాదూ? వలస రాజ్యాల ప్రజాస్వీకరణ జీవితకాలపు పరిస్థితులు, వాటి కృషినిగురించి, మారి ఆర్థిక రాజకీయ అవసరాలగురించి మార్క్సిస్టు సాటికంటె యీనాటి మన విజ్ఞానం అధికం. ఆ విజ్ఞాన దృష్ట్యా మనం మార్క్సిస్టు భావాలను మార్చుకోనవసరం లేదూ? పురోగమన శక్తులకోసం, నిర్మాణాత్మక శక్తులకోసం, న్యాయసమ్మతమైన మార్గం సంబంధాలకోసం ఈ యీనాటి రైతు, ప్రజావర్గాలు ప్రయత్నిస్తున్నాయి నేటి సంఘంలో కార్మిక వర్గం యెంత విప్లవాత్మకంగా వున్నదో, యీరైతు వర్గాలూ అంత విప్లవాత్మకంగానే వున్నాయి. అందుచేత రైతుకూలీ ప్రజారాజ్య నిర్మాణానికి అధికమైన అవకాశం వుండగలదు, వున్నాయిపూడా ముఖ్యంగా వలసరాజ్యాలు స్వాతంత్ర్యం సంపాదించాక యిలా వుండకతప్పదు

ఈనాటి యీవాస్తవిక నిజయాల్నిటినీ అనుసరించిన మన సిద్ధాంతాలను, తత్వాలను సమన్వయించడం మార్క్సిస్టు వాదమూ, లేక మన సిద్ధాంతాలను, తత్వాలను అనుసరించి వాస్తవిక విషయాలను సమన్వయించడం మార్క్సిస్టు వాదమూ ?

ఈ మూడు వర్గాలలో యే వొక్క వర్గపు నియంతృత్వమైనా "అత్యధిక సంఖ్యాకుల" నియంతృత్వం కానేరదు ముఖ్యంగా కూలీ వర్గపు నియంతృత్వం యిలా కానేరదు

అందుచేతనే "రైతు కూలీ ప్రజారాజ్యం" వాస్తవిక జీవితానికి సరిపోయే నినాదం. *

మార్క్సిస్టు కూడా కార్మిక వర్గం వొక్కటే సహిత వాదాన్ని ఓడించలేదు గ్రహించాడు అందుచేతనే 1871 లో పారిస్ కమ్యూన్ కోసం క్రొంచి కర్షక వర్గాన్ని, పారిస్ మధ్య తరగతులను సహకరించమని అర్థించాడు. కాని, పాపం, లాభం లేకపోయింది.

మార్క్సిస్టు వాదానికి భాష్యాలు నిర్మించిన వాడు లెనిన్. అందుచేతనే అతడు బోల్షివిక్ సనాతన సిద్ధాంతాలకు ఆచార్యుడు అయినా, భాష్యం వ్రాయడంతో ఆగలేదు మార్క్సిస్టు గావించిన నిర్ణయాలను తన పాండిత్య పరిశీలనతో, తన తార్కిక వాద సహా

* ఇది రైతు కాంగ్రెస్ నినాదం.

యంతో విస్తృతంచేసి, సవరించి, అనుసరించి ప్రయోజనకరీతిలో విస్తరించాడు. అనేకమైన యితర వ్యూహాలతో పాటు, కార్మిక వర్గానికి మిత్ర వర్గాలను సంపాదించాలనే సిద్ధాంతాన్ని నిర్మించాడు.

అంటే, కర్షక ప్రజా వర్గాలలోంచి కొన్ని మిత్ర వర్గాలను కార్మికులు సంపాదించుకోవాలి అన్నమాట.

అయితే, కార్మిక వర్గమే ప్రధాన శ్రేణిగానూ, అటువంటిదిగానే ఉండాలి!

బీద కర్షకులను తమ వెనుకకు తీసుకొనిపోయి, మధ్య కర్షకుల ఆశయాలను భగ్నం చేయడం, ధనవంతులైన కర్షకులను నాశనం చెయ్యడం యిలాగే బూర్జువా, ప్రజాస్వామిక, సమ్యవాది పిల్లవాల కేర్వీరు దళాలలో యీ మూడు కర్షక వర్గ విభాగాలలో, వాటిలో వాటిని చూసుకొని, కర్షక వర్గ విభజనోపాయాన్ని లెనిన్ అనుసరించాడు.

మిత్ర వర్గాల విషయంలో—

ఈనాటి పరిస్థితుల పరిశీలనా, వర్గశక్తుల పటిమలనూ, అగత్యమనీ, తప్పనిసరి అయిన దృక్పథం ఆనీ మూర్ఖాన్ని వాసం కొక్కి చెప్పున్నది. ఈ మూత్రం విషయంలో ఎమిల్ బర్న్స్, బుఖారీ, యిద్దరూ ఒకే విధంగా అభిప్రాయ పడ్డారు. లెనిన్ యీ మూత్రాన్ని అనుసరించే కర్షక వర్గ విభాగాలను కార్మిక వర్గానికి మిత్రులుగా ఎలా సంపాదించ వచ్చునన్న విషయాన్ని ఒక నాంశాల కార్యక్రమంగా తయారు చేశాడు సమిష్టి వ్యవసాయాన్ని అంగీకరించి, ఆ విధంగా కార్మిక వర్గపు తెంపుదేని ప్రాబల్యాన్ని అంగీకరించిన బీద కర్షకుల సహాయంతో, కర్షక ప్రజా లో మిగిలిన తక్కిన భాగాన్ని ఆలా అంగీకరించమని బలవంత పెట్టడంలో విభాగించి నాశనం చెయ్యటం" అనే లెనిన్ సిద్ధాంతాన్ని బయటపడింగా అనుసరించడంలో, స్టాలిన్ యీ మూత్రాన్నే అనుసరించాడు.

1917 నుండి 1937 వరకు ప్రజాకర్షక వర్గాలవున్నట్లు యీనాడు లేవు. రష్యాలో కార్మికవర్గ నియంతృత్వం అప్పటి కర్షకవర్గాలపైనా, బూర్జువా నియంతృత్వం ప్రపంచ కర్షకవర్గంపైనా, జరిపిన అత్యాచారాలు ఫలితంగా, అయా నియంతృత్వాలు వారిని

పెట్టిన కొండల ఫలితంగా, పేటిబూర్జువా, ప్రజావర్గాలు ఇతోధికంగా జాగ్రత్త వహిస్తుండ్నాయి

అందుచేత యే నియంతృత్వమూ తనను కొల్లగొట్టుటకు వారు అంగీకరించరు; తమ్మును తామే "విప్లవ బ్రభువ శ్రేణిని" అని పొగడుకొనే యే యితర వర్గంలోని చోటా భాగస్వాములుగా నుండటానికి అంగీకరించరు.

అందరు శాశ్వితంగా పనికొస్తాయని యెంచుతున్న సిద్ధాంతాలను మార్క్స్ తిరస్కరించి మొత్తిమీది, నిజంగా ప్రత్యేక కాలస్థలాలలో యేబిక్క బర్గంతాలకు ప్రయోజనాలను మాత్రమే అవి ప్రతిబింబిస్తాయని రుజువుచేసెండి; మానవుణ్ణి ఆ సిద్ధాంతాల కోతి పిడికిలి నుండి విముక్తం చేసింది

మార్క్స్ తిరస్కరించి మానవకోటికి చేసిన సేవ యిది - యీవిధంగా అది ప్రయోజనకరమని ప్రజా, రైతు వర్గాలు గ్రహించాయి.

ఆడపురుషులుమార్క్స్, లెనిన్‌లు మొదలు స్టేటిస్టాలిన్, బుఖారీ, ఫాక్స్, బర్న్, జాక్ స్టాచీ వరకూ - పాశ్చాత్య కమ్యూనిస్టులందరూ, స్థానికంగా శక్తివంతం, విప్లవకరం అయిన కార్మిక వర్గాన్నే మొనక వేసుకొని వచ్చారని, అందుచేతే మార్క్స్ వారందరి కార్మికవర్గ నియంతృత్వాన్ని, రష్యాలో లెనిన్ స్టాలిన్‌లు ప్రయోగించి అనుసరిస్తున్న విధానాన్ని, అంగీకరించడానికి వారికి వీలు అయిందని, రాము రామా యీ కార్మికవర్గ నియంతృత్వ సిద్ధాంతం కమ్యూనిస్టులకు అతి పవిత్రమైన వేదవాక్కుగా మారిపోయిందని, ప్రపంచ కర్షకవర్గం, ప్రజావర్గం గ్రహించాయి.

అయితే అనాటి పాశ్చాత్య ప్రపంచంలోని పరిస్థితులకు యిచ్చటికి - వలసరాజ్యాలలోని - పరిస్థితులు పేరుగా నున్నాయని, తామే అత్యధిక సంఖ్యాకులుగా నున్న విప్లవవర్గమని, వలస రాజ్యాల కార్మిక వర్గం అతి స్వల్పమని, ప్రపంచకర్షకవర్గం గుర్తించింది *

"నేడు నిశ్చేష్టితంగా శక్తిలేకుండావున్నా, స్థానికకూలీవర్గం ముందుముందుకు అభివృద్ధి నందుతుంది, చాలాగొప్ప విప్లవ వర్గంగా తయారౌతుంది; అనాడు అది ప్రజా, రైతువర్గాల మక్కువకు తాడు

* రాల్ఫ్ ఫాక్స్ కూడా యీసంగతిని గుర్తించాడు.

కట్టి నడిపించగలదు - నడిపిస్తుందికూడా" అని సనాతన కమ్యూనిస్టుల విశ్వాసం, ఆశాను. కాని ప్రపంచ కర్షక వర్గం యీ విశ్వాసం తప్పని ఆశ నిరాశ అవుతుంటే అంటున్నది, యిజువు చెప్తున్నది.

"ఈవిషయం, యీచెరగూ, యీ పరిస్థితులలో, కార్మిక వర్గానుకు వుపయోగిస్తుందా, లేదా" అనే దృష్టితోనే కమ్యూనిస్టుల ప్రతివిషయాన్ని పరీక్షిస్తారు. కాని ప్రపంచ కర్షక వర్గం మాత్రం అలా పరీక్షించదు. ఈ వాటి కన్న అవసరాల దృష్ట్యా, దేశ పరిస్థితుల దృష్ట్యా, దేశీయవర్గాలకు వాటి వర్గ చైతన్యానికి, జాతీయ చైతన్యానికి వుండే సంబంధాల దృష్ట్యా, కమ్యూనిస్టు పార్టీ నిర్మించిన ప్రతి సిద్ధాంతాన్ని, చేసిన ప్రతి నిర్ణయాన్ని, ప్రతి వుపాయాన్ని యితర విషయాలను ప్రపంచ కర్షకవర్గం పరిశోధిస్తుంది.

"ఈనాడు రైతాంగం అనుసరిస్తున్న విధానమే నిజానికి మార్క్సిస్టు తత్వం మార్క్సిస్టు గూర్చి వ్రాస్తూ, మహావిప్లవ వత్సరము లైన 1848-51 లోని అనుభవాలనుబట్టి తన సిద్ధాంతానికి ప్రాతిపదికగా తీసుకున్నాడు అతను" అని లెనిన్ వ్రాశాడు. మార్క్సు బోధనలను ప్రపంచానుభవాల సంశ్లేషణ అని ఉద్ఘాటించాడు; చారిత్రకానుభవములను తూచా తప్పకుండా మార్క్సు అనుసరించిన విధానాన్ని చాలా హర్షించారు

అందుచేతనే, మార్క్సు లెనిన్‌లు వారి సరిహద్దులూ మార్గాలనుతకి, సనాతన అనుచరులని భక్తివిశ్వాసాలతో అవలంబిస్తారనీ ఆకాంక్షిస్తారనే విశ్వాసంతో మార్క్సిస్తత్వం చుట్టూ కట్టబడ్డ సనాతనత్వంనుండి భారత రైతాంగం వైదొలగింది.

రష్యాలో కార్మికవర్గ నియంతృత్వం కర్షక ప్రజావర్గాల కెంత మోసికరంగా ప్రవర్తించిందో మనం చూశాం ఈ రెండూ వర్గాలూ కూడా యీ నియంతృత్వాన్ని అంగీకరించాయా, లేదా అనేకాదు ప్రస్తుత ప్రశ్న.

"ఏవిధంగా, ఎంతమంది రైతులను ప్రజను బలిచేసి, ఆ నియంతృత్వం యీఫలితాలను పొందగలిగింది? ప్రపంచంలో దానిపై వున్న సదభిప్రాయానికి ఎంతగాదెబ్బ తగిలింది?" అని మా ప్రశ్న.

"మొట్టమొదట వ్యక్తిగత యాజమాన్యాన్ని సమిష్టిస్వామ్యంగాను, వ్యక్తిగత ఉత్పత్తిని సమిష్టి ఉత్పత్తిగాను, చేయడమే మనకు కర్తవ్యం. అయితే ఆలా చెయ్యడం ఉదాహరణ పూర్వకంగాను పాక్షిక సహాయాన్నియ్యడం ద్వారాను, నిర్బంధమును ఉపయోగించకుండా" అని ఏంజల్స్ చెప్పిన సలహానే స్టాలిన్ అనుసరిస్తానని ప్రకటణం చేశాడు.

కాని, ఆతనూ, ఆతని అనుచరులూ యీ సలహాను ఎంత అవమానకరంగా ఎంత విస్మృతంగా భంగపరిచారో, ప్రపంచ విప్లవ విషయంలో ఎంతగా చెప్పలేని హానిని కలుగ జేశారో, లోకాలు తారుమారై పోయినవి; ప్రపంచంలో యింటింటా పాములై అయి పోయింది.

* * *

మన దేశంలో—

కమ్యూనిస్టుపార్టీవారు బోధిస్తున్న కూలీవర్గ నియంతృత్వ నిజానికి ఒకటి గాంధీజీ బోధిస్తున్న ప్రజాస్వామిక శ్రామికుల ప్రజారాజ్య నిజాన్ని, యీ పూర్వోక్తను అంతటినీ మనస్సులో నుంచుకొని సామ్యవాదులు పరీక్షించాలి.

ఈ విధమైన దృక్పథంతోనే శ్రామిక కాంగ్రెస్ నేడు పని చేస్తున్నది. కమ్యూనిస్టుల కర్షకవర్గ విభజనోపాయాన్ని ఎదిరించి పోరాడాలనే శ్రామికకాంగ్రెస్ సంకల్పం. లెనిన్ అడుగు జాడలలో నడిచి ప్రస్తుత ప్రపంచంలోని అవాంతరక్రమమే తన సిద్ధాంత స్వరూపాన్ని నిర్ణయిస్తుందని ఉద్ఘాటిస్తున్నప్పటికీ; "వ్యవహారం ముందు, సిద్ధాంతం తర్వాతి" అనే తార్కిక వాదంలోని ముఖ్యసూత్రమును అనుసరించి తన దృక్పథాన్ని తీర్చి దిద్దుకుంటామని దాని అకాంక్ష.

నేటి శ్రామికవర్గం, చేతి పనివారల వర్గం, ప్రజావర్గం నిజంగా విప్లవాత్మకంగా వున్నాయనీ, ఉండగలవనీ, అవి తమ తాహతు గమనించి సమంచితమైన రాజకీయ శక్తిని ఆకాంక్షిస్తున్నవనీ, ఒక్క కార్మికవర్గ నియంతృత్వాన్ని అవి యిస్తానంటే అంగీకరించవనీ, నుస్పష్టమే! అందుచేతనే వారి నినాదమూ "శ్రామికుల ప్రజారాజ్యం" అని.

అంటే

ఈనాడు భారత కైతాంగానికి ఒక్కవక్క కైతుకూలీ ప్రజా స్వామ్యానికై నిలచిన కాంగ్రెస్ కైతులు వర్గీయంగా అనంతకాలానికి అతీతులని, ప్రుటోగామములని, వారికి విప్లవశక్తి సామ్యవాదం ఉన్నా యని అంగీకరిస్తున్న కైతు కాంగ్రెస్.

ఇంకొక్కవక్క కూలీ నియంత్రత్వానికై నిలచిన కమ్యూనిస్టు పార్టీ, కైతులకు కూలీక్యం ఆపాదించి, "వారేనాడో అభివృద్ధి నిరో ధక చర్యలు గావించి, విప్లవ ప్రతికూలులౌతారనే భయంతో వారి యెడల తగు జాగ్రత్త వహించాలనే కమ్యూనిస్టు దృక్పథాన్ని, వాదాన్ని, అంగికరించిన "కిసాన్ సభలు"

భారత కైతాంగం యేయే ర్గాన్ని అనుసరిస్తుంది?

కైతులు కైతు కాంగ్రెస్‌ను అనుసరించి, జాతీయకాంగ్రెస్ రాజకీయ నాయకత్వాన్ని అంగీకరిస్తే వారు జాతీయస్వాతంత్ర్యాన్ని ప్రజా స్వామిక కైతు కూలీ ప్రజారాజ్యాన్ని సముపార్జించగలరు

కిసాన్‌సభకు అనుసరించి. కమ్యూనిస్టుపార్టీ రాజకీయ నాయక త్వాన్ని అంగీకరిస్తే, వారు సముపార్జించ గలిగేది.

మొదటిలో కూలీవర్గ నియంతృత్వం—

ఆఖరుకు, కైతువర్గ విలయం, వినాశనం!!!

వారికి యెయ్యరుగానున్న సంస్థలను, ఆశయాలను మేము ఉద్ఘా టించాం; యే సంస్థను అనుసరిస్తే, యే ఫలితాలు వస్తాయో మేము సూచించాము.

ఇక, నిర్ణయించుకొని. వరికచి అనుసరించవలసిన కైతులు!

కాగా, భారత కైతాంగం కైతుకాంగ్రెస్‌ను అనుసరించి జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకత్వాన్ని అంగీకరిస్తుందని మా దృఢ విశ్వాసం!

——

భారత రైతు రంగంలో
కమ్యూనిష్టు పార్టీ - నేర్పిన పాఠాలు.

9

1935 వరకూ కమ్యూనిస్టులతో కలిసి ఉండగలిగిన కిసాన్ సభావాది ఒక్క స్వామీజీ మాత్రమే! ఆతడు 1944 లో యిలాగ అన్నాడు.

"మన (కిసాన్ సభల) స్థితిని సంశయంలేని మాటలలో ఉద్ఘాటించడం ప్రత్యేక రాజకీయ ప్రవృత్తి ప్రాతిపదిక మన చర్యలను నిర్ణయించుకోవడం మన విధి"

1940 వరకూ జాతీయ కాంగ్రెస్ తప్ప యే యితర రాజకీయ పక్షానికీ చెందని చాలామంది కిసాన్ సభ, ట్రేడ్ యూనియన్ల కాంగ్రెస్, ప్రత్యేక రాజకీయ ప్రవృత్తులుగా తయారవ్వాలని అనుకున్నారు.

అనాడు కమ్యూనిస్టుపార్టీ మొదలు బూర్జువా కాంగ్రెస్ వరకూ అన్ని రాజకీయ పక్షాలకూ కిసాన్ సభలలో ప్రాతినిధ్యంవున్నది; అది పీటి అన్నిటి రాజకీయ దృక్పథాలనీ క్రోడీకరించి, ఒక ప్రత్యేకమైన సామాన్య రాజకీయ దృక్పథాన్ని కల్పిస్తుందనీ, యీ సామాన్య రాజకీయ దృక్పథాన్ని ప్రయోగించడంలో అది రైతులకు సహాయం చేస్తుందనీ, రైతు నాయకులు అనుకున్నారు.

తాము చేసిన తీర్మానములను అనుసరించి వాస్తవికంగా కార్య సాధన ప్రారంభించకుండా వారు ఆకాశ విహారం చేస్తున్నంత కాలం అన్ని పక్షాలకూ చేర్వేయగా అసాధ్యమైన కార్యాన్ని అంటే అన్ని పక్షాల సమైక్యతనూ, అంగీకారాన్ని పొందిన కార్యక్రమ నిర్మాణమును తాము సాధించుటకు వీలవుతుందని అనుకున్నారు.

కాని, కిసాన్ సభ వాస్తవిక కార్యరంగంలోకి దిగవలసిన నిమిషంనుంచి అంటే, రెండో ప్రపంచ మహా సంగ్రామం ప్రారంభ

మైనప్పటి నుండీ చికాకులు ప్రారంభమైనాయి. సమైక్యతతో నిర్ణయించబడిన కార్యక్రమం, సామాన్యవేదిక, వుండవని అప్పుడు గ్రహించారు రైతు నాయకులు.

ఆరోజుల్లో ..

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వారు జవహర్‌లాల్ నెహ్రూతో పాటు ముందు కురుకుతూ, ఎక్కడ గట్టును కొట్టివేయ వచ్చునా అని వెతుకు తున్నారు కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమరాన్ని ప్రారంభించ కాంగ్రెస్‌ను చేపట్టి, జాతీయ నాయకులు జైళ్లలో కి వెడిచాక జాతీయ వేదికను తాము తీసుకొని, మరమ్మత్తం చేసుకుందామని ఉద్దేశిస్తున్నది. పార్వర్డు బ్లాక్ వీరోవిధంగా జాతీయ సమరాన్ని ప్రారంభించి, మిగిలిన సంగతులను ఆన్నిటినీ ప్రజలకే వదిలివేదామని అంటున్నది.

కిసాన్ సభలో నున్న ఆచార్య రంగా మొదలైన వారు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఫార్వర్డు బ్లాకుల రాజకీయ ధోరణితో యేకీభవించాలని అంటున్నారు.

సాధ్యమైనంత స్వల్ప కష్టంతో, స్వల్ప బలిసమర్పణతో అత్యధిక ప్రయోజనాలను, లాభాలను దేశానికి వచ్చేటట్లు, జాగ్రత్తగా, ముందు వెనుకలు ఆలోచించి, దృఢతర మార్గాలలో బ్రిటిష్ సామ్రాజ్య తత్వాన్ని దెబ్బ కొట్టాలని కాంగ్రెస్ నిశ్చయించింది.

అందుచేత సామ్రాజ్యవాద ప్రతికూల సమావేశం నాగపూర్‌లో జరిగినప్పుడు, వామపక్షంలో సమైక్యత కలుగలేదు. కేంద్ర కిసాన్ సలహాసంఘం 1939లో నాగపూర్‌లో సమావేశమైనప్పుడూ అంతే జరిగింది

తర్వాత జరిగిన "సంధి ప్రతికూల సమావేశ"ంలో పాల్గొనడానికి కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నిరాకరించింది. కమ్యూనిస్టుపార్టీ ఆఖరిక్షణం వరకూ "సరే" అంది; పాల్గొనడానికి యిష్టపడ్డట్టే నటించింది. కాని, ఆఖరి క్షణాలలో సుభాస్ బాబును అతిక్రూరంగా ఎగతాళిచేస్తూ, తన "మూలీవర్గం పంధా"ను అనుసరించి, బైటకు వచ్చేసింది.

స్వామీజీ ఇంచుమించుగా, యిద్దరూ, "తూలీ వర్గం పంథాను" అనుసరించారు ఆచార్య రంగా మాత్రం చానినుండి బైటకు వచ్చేశారు

ఈ విధంగా, కిసాన్ సభా వాదులూ, యితర వామపక్షీయులూ, కలసి 1939 జూన్‌లో స్థాపించిన "సర్వ వామపక్ష సాంద్రీకరణ సంఘం" అంతమైంది. దాని అంత్యక్రియలు ఆనాటి రామఘర్ సమావేశంలో జరిగి పోయాయి

వామ పక్షాలు సమైక్యతకంద లేక పోయాయి. అందుచేత కిసాన్ సభ ఒక నిర్దిష్టమైన వేదికను స్థాపించుకోలేక పోయింది.

అందుచే, రామఘర్ లో నిర్ణయించినట్లు కాంగ్రెస్ ఆదర్శ ప్రతిపత్తికలకు మద్దతుగా లేదు. అదర్శ ప్రతిపత్తికలను ప్రజలముందు కిసాన్ సభ వుంచలేక పోయిందన్నమాట

ఆ వెంటనే 1940 మార్చి నెలలో జరిగిన పలాసా సమావేశంలో కిసాన్ సభ సామ్రాజ్య వాదానికి ప్రతికూలంగా, అమలులో నుంచుబడ్డ పైన ఒక నిర్ణీత కార్యక్రమాన్ని ప్రతిపాదించింది.

కాని, కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలు రేమిటి చెయ్యాలో అప్పటికే నిశ్చయించుకొని వున్నాయి. అందుచేత పలాసా కార్యక్రమం నెరవేరలేదు.

ఆంధ్రదేశంలో మాత్రం శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ, బీహారులో స్వామీజీ, కిసాన్ సభా వాదులూ యీ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టారు. కొన్ని పండల మంది జయిల్లలోకి వెళ్లారు. ఆవిధంగా, ఫార్వర్డ్ బ్లాకుతో కలసి వారు జాతీయ సమరానికి కావలసిన వాతావరణను కల్పించగలిగారు. కాని, కమ్యూనిస్టుపార్టీ సోషలిస్టు పార్టీలు మాత్రం యీ తీర్మానాన్ని అనుసరించలేదు. వైదొలగే వున్నాయి.

ఇంతలో జాతీయ కాంగ్రెస్ వ్యక్తి సత్యాగ్రహాన్ని ప్రారంభించింది.

1940 అక్టోబరు నెలకి తామ ప్రత్యేకంగా 'సమరం' ప్రారంభించమని యిచ్చిన ఆదేశం భగ్నమై పోయిందని ఆంధ్ర కిసాన్

సభ్యులు గ్రహించారు. అందుచేత, కాంగ్రెస్ ప్రారంభించిన వ్యక్తి సత్యాగ్రహం ముందు ముందుకు కమిట్టి సత్యాగ్రహంగా మారిపోతుందనే అశతో, దానిని బలపర్చుటకు నిశ్చయించారు

కమ్యూనిస్టులు మాత్రం యీ ఉద్యమం పట్ల విధ్వంసక చర్యలు సాగించారు ఈ ఉద్యమం విజయమైపోతే, గాంధిజీ నాయకత్వంలో ప్రజలకు విశ్వాసం కలిగి, కాంగ్రెస్ సంస్థకు ప్రజలలో ప్రాబల్యం లేకుండా పోయిందనీ, లోకానికి చాటవచ్చునని తలచారు.

కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలుకూడా కిసాన్ సభలలో వున్నాయి కాబట్టి వ్యక్తిసత్యాగ్రహోద్యమంలో దేశాంగానికి అది సముచిత నాయకత్వాన్ని వహించలేకపోయింది.

1941 ఆక్టోబరు వరకూ కిసాన్ సభాధ్యక్షులకు ఒకే ఒక్క విషయంలో అన్ని పక్షాలకూ ఏకాభిప్రాయం వున్నట్లు కనబడుతుంది ఆ విషయం విస్తృత సమరాన్ని ప్రారంభించరాదని కాంగ్రెస్‌ను విమర్శించడం

అయితే, మిగిలిన అన్ని విషయాలలోను ఐక్యతగా లేకుండా ఏదొక్క విషయంలోనో ఐక్యతగా వుండే సరిపోతుందా? ఆ సమైక్యత అసంస్థను ఒకరాజకీయ ప్రవృత్తిగా చేస్తుందా?

కమ్యూనిస్టులు వారి ప్రజాయుద్ధనిరాధాన్ని ప్రారంభించిన దగ్గరనుండి యీసంగతి మరీమరీ స్పష్టమైంది. 1941 ఆక్టోబరులో కేంద్రకిసాన్ సలహా సంఘం ఢిల్లీలో సమావేశమైంది; జాతీయ విశ్వాసానికి జాతీయ కాంగ్రెస్ తీరని ద్రోహమాచరించిందని కిసాన్ సభ పేరిట ఆ సమావేశంలో ఉద్ఘాటించడంలో కమ్యూనిస్టులు మహోత్సాహం ప్రదర్శించారు.

1941 నవంబరులో అఖిలభారత కిసాన్ సలహాసంఘం నాగపూరులో సమావేశమైంది కమ్యూనిస్టులు ఒక పిల్లిమొగ్గవేశారు. కిసాన్‌సభ యిన్నాళ్లనుంచి చెప్పుతున్న సామ్రాజ్యవాది వ్యతిరేక సమరం గిమరంలేదు పొమ్మన్నారు. ఆ దిక్సిద్ధాన్ని పదలివెయ్యాలన్నారు; సమయమూర్ఛితో, వారి ప్రజాయుద్ధనిరాధాన్ని అనుసరించమన్నారు.

కిసాన్ సభ పతనానికి యిది నాంది!

* * *

ఒక సంస్థలో ప్రవేశించడం దాని నాయకత్వం నెత్తిని తమ కేర్పరుచుట్టడం సభ్యులలో కలతలను కలుగజెయ్యటం అదే సమయంలో దానిలోని ప్రముఖ స్థానాలను వారి పార్టీ వంథా, కోసం ఆక్రమించడం - యిది క్రమానుగతంగా వస్తున్న కమ్యూనిస్టు మాయోపాయాల సంప్రదాయం. మూడ్కన్ యువక కమ్యూనిస్టులకు యిచ్చిన సలహాలలో వీటినిగూర్చి ముచ్చటించాడు.

ఇంతకు పూర్వమే రైతు శ్రేణులలో తమ మాయోపాయాలను ప్రయోగించడానికి కమ్యూనిస్టులు ప్రారంభించారు.

బెంగాల్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన అబ్దుల్ రసూల్, కిసాన్ సభ సహాయ కార్యదర్శి అయిన నాటినుండి, కిసాన్ సభను కూలద్రోయడానికి అనేక మాయోపాయాలను వెతకటం ప్రారంభించాడు. ఆవడేక ప్రసాద్ సింగ్ అఖిలభారత కిసాన్ సంఘాసంఘమునకు అధ్యక్షులుగా వుంటే బీహారు, సంయుక్త పరిగణాల కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ బలపడ్డానికి వీలుకాకపోయింది!

బీహారు, ఆంధ్ర రాష్ట్రాలు రెండూ పెద్ద రైతురాష్ట్రాలు. బీహారులో రెండు రాష్ట్ర కిసాన్ సభలు తయారయినాయి. ఒకటి కమ్యూనిస్టుల సభ, యింకొకటి కాంగ్రెస్ సోషలిస్టులది (అంటే నిజమైన రైతు నాయకులది) ఈ విధంగా కిసాన్ సభ రెండుగా చీలిపోయింది.

ఒక్క దెబ్బతో కమ్యూనిస్టుపార్టీ రెండు ఫలితాలను సంపాదించగలిగింది. ఒకటి - కాంగ్రెస్ సోషలిస్టుపార్టీని ఏకాకిగా చేయడం; రెండు-రైతు రంగంలో స్వామీజీని బలహీనంగా చెయ్యడం.

రెండు కక్షలకూ సమాధానం, సమైక్యత కలుగచేద్దామని రాజీ కుదుర్చుదామనీ, శ్రీమతిభారతీదేవి, శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ, విశ్వప్రయత్నం చేశారు. కాని, యిరుకక్షలూ సమాధానధోరణి లేకుండా మొండిపట్టు పట్టడంచేత, వారి ప్రయత్నాలు నిష్ఫలమైపోయి.

ఇంతవరకూ కిసాన్ సభ సంపూర్ణంగా ప్రతికూలం: వివిధంగానూ యుద్ధానికి సహాయపడకూడదన్నది. కాని యిప్పుడు జాతీయ కాంగ్రెస్ విధానాన్ని అనుసరించి యాదృచ్ఛికాన్ని వదలుకుంది: కొంతవరకూ యుద్ధానికి సహాయం చేయవచ్చు ననడంతో ఫార్వర్డ్

బ్లాక్ విధానానికి ప్రతికూలమైపోయింది; అందుచేత కిసాన్ సభలో వున్న ఫార్వర్డు బ్లాక్ సభ్యులు రాజీనామా ఇచ్చి బైటకు వచ్చేశారు.

కమ్యూనిస్టు కిసాన్ సభకుయిడు, అసలు కిసాన్ సభలో ఫార్వర్డు బ్లాకు ప్రతినిధులే అధిక సంఖ్యాకులుగానుండేవారు. అందుచేత అది వారి అధికార ప్రాబల్యానికి [illegible] కాగా, స్వామీజీ కారాగృహంలోనుంచి బైటకువచ్చాక, హాజిపూటీ కిసాన్ సభలోని కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ వారి ప్రతినిధులేను బల ప్రక్కనుంచీ, అసలు సభలోని బ్లాక్ ప్రతినిధుల యింటిలోని పోతను యింకొక ప్రక్కనుంచి ఎదుర్కొనవలసివచ్చింది!

స్వామీజీ యీవిధంగా, పూర్తి తన రాష్ట్రంలోనే ఏకాకి అయిపోయాడు! ఈ చిక్కు పరిస్థితులనుండి తప్పించుకోవటకు వారు ఒక విధానాన్ని, ఒక వ్యూహాన్ని వెలసేనిర్ణయించుకోవలసివచ్చింది. అయితే వారు యీవిధానాన్ని; యీవ్యూహాన్ని చాలాగోప్యంగా జాగ్రత్తగా వెలుకొన్నాని, సిద్ధం వున్నారు! జైలులో వుండాలనే వారీ నిర్ణయానికి వచ్చినట్లుంది!

స్వామీజీ తన రాష్ట్రకాంగ్రెసు వేరకకై తేకేమి, అఖిలభారత కిసాన్ సేవక కై తేకేమి, కమ్యూనిస్టుపార్టీని ఆహ్వానించారు; కిసాన్ సభను ఆక్రమించి, దాని రూపు రేఖలను చిద్దుచుని ఆపార్టీని వారు ప్రార్థించారు!

రాజకీయ రంగంలో స్వామీజీ వేసిన పిల్లిమొగ్గకు కారణం యీనాటి వరకూ బ్రహ్మదేవుడుకూడా తెలియని రహస్యం ఇది.

కాని, ఆ ఆభేద్య రహస్యానికి కీలకం యిక్కడ మనకు లభిస్తుందని కిసాన్ సభలో కమ్యూనిస్టులు తమ మాయోపాయములను ప్రయోగించడంవల్ల కలిగిన ఫలితం యిది!

ఈనాటివరకూ కేంద్రకిసాన్ సలహా సంఘంతో పెద్ద బేధాభిప్రాయాలు యేవీ యేర్పడలేదు అందుచేత దాని పదవులూ, కార్యనిర్వాహణ అన్నీకూడా లాంఛన ప్రాయంగానే వుండేవి. అంతకాలం అని యెవరి చేతులలోనున్నా బాధలేకుండాపోయింది కిసాన్ సభ కార్యకలాపాలు ఆచార్య రంగా, స్వామీజీల మార్గదర్శకత్వంలోనే జరుగుతూవుండేవి.

కాని, యీ వాడు సభలోని పదవులనూ, కార్యనిర్వహణనూ, యెవరు వహించేనుకుంటే, వాళ్ళే సభ భాని రాజకీయ దృక్పథాన్ని తీర్చి దిద్దగలరు. అందుచేత ఆక్షణంనుంచి యీయంత్రం యెవరి భాయిదాలో నుండాలి, ఎవరు దానిని నడపాలి, అన్న ప్రశ్న తీరని సమస్య అయి పోయింది

అంటే, ఆచార్య రంగా అతని అనుసరులూ, ఉద్బోధిస్తున్న ట్లుగా కాంగ్రెస్ రాజకీయాల ననుసరించి రైతుల దృక్పథాన్ని రచించాలా, లేక, స్వామిజీ, యిందూలాల్ జీ ప్రభృతులు ఉద్బోధిస్తున్న రాజాజీ ప్రణాళికలో కలిసిన కమ్యూనిస్టు రాజకీయ దృక్పథాన్ని అనుసరించి కిసాన్ దృక్పథాన్ని దిద్దుకోవాలా; అనేది ప్రశ్న.

వారి భారత జాతీయ స్వాతిశేక దృక్పథాన్నే అనుసరింప కమ్యూనిస్టులు నిశ్చయించుకున్నారు; కాంగ్రెస్‌కు వ్యతిరేకమైన భూరణికే యింకా అనుసరణ నిశ్చయించారు స్వామిజీ, యిందూలాల్ జీ కమ్యూనిస్టుల అభివృద్ధినిరోధక చర్యలకు సహాయం చేస్తుండే వారు. త్వరలోనే యీ విషయాలను ఆచార్య రంగా, వారి అనుచరులూ గ్రహించారు. అందుచేత, లాంఛన ప్రాయంగా సభలోనేవుండి వారు తమ అదుపుక్షిణ భారత రాష్ట్ర సభలకు నూతన స్వతంత్ర విధానాన్ని నిర్ణయించుకొనే అధికారాన్ని సంపాదించు కుంటామని అనుకున్నారు

కాని, యీలోపుగా కాంగ్రెస్ అగస్టు తీర్మానాన్ని ఆమోదించింది ఆ వెలలోనే భారత రైతాంగం పట్ల కిసాన్ సభ ఘోరమైన 'జాతీయ విద్రోహాన్ని' ఆచరించింది.

కిసాన్ సభ అంటే, ఆచార్యరంగా ప్రభృతులకు, యితర దక్షిణ భారత కిసాన్ నాయకులకు మొహం మొత్తిపోయింది !

వేరుదారిలేక, అదనుంచీ వున్న "కిసాన్ కాంగ్రెస్" (రైతు కాంగ్రెస్)కు మళ్లి పోయారు !

ఒక సంవత్సరం తర్వాత, కమ్యూనిస్టులు కిసాన్ సభను తమ పార్టీవేదికగా మార్చుకుంటున్నారని చెప్పి ఇందూలాల్ జీ రాజీ నామా యిచ్చి సభనుండి బైటకు వచ్చేశారు.

మొట్టమొదట 1942 లో ఆచార్యరంగా, తర్వాత 1944 లో ఇందులాల్ జీ సభనుండి బైటకొలగుటకు యే కారణాలను చెప్పారో

అకారణాలపల్లనే 1945 లో స్వామీజీకూడా కమ్యూనిస్టుల చేతు లలో పడిన కిసాన్ సభను వదలవలసి వచ్చింది.

అంటే, యీనాడు రైతులలో కమ్యూనిస్టుల ప్రభవించిన మాత్రమే కిసాన్‌సభ! దానిని మొదట స్థాపించిన నాయకులుగాని, రైతుసేవకు తమ జీవితాలను అంకితం చేసిన యితర రైతుసేవకులు గాని, యీనాడు దానిలో మనకు కనబడరు.

కాంగ్రెస్ యొడల భక్తి విశ్వాసాలూ, జాతీయతా వర్ధిల్లే స్వాం. విప్లవశక్తి వున్న రైతులు 'కిసాన్ సభను' బదలీచేసి 'రైతు కాంగ్రెస్'ను స్థాపించుకున్నారు. జాతీయ కాంగ్రెస్ పట్ల, దాని విధానాలపట్లా, భక్తి గౌరవాలు ప్రదర్శించే దెక్షక్తి పూరితమైన జాతీయ సంస్థగా వారు దానిని ఆవిష్కరించుకుంటున్నారు.

* * * *

ఈమార్పులలోని. మూలకారణాలేమిటి? ఆంతరార్థం యేమిటి?

రైతు సంస్థ ఒక వర్గం యొక్క రాజకీయ ప్రవృత్తి అని వాళ్ళ "ప్రత్యేక రాజకీయ ప్రవృత్తి"గా ఫుండగలదనీ, దానిలోని యితర రాజకీయ శక్తులు యితర స్థలాల్లో పోరాడుకుంటున్నా, యింటిలో మాత్రం అవి అన్నీ ఏకైక్యతను పొంది సాఫీగా పని చెయ్యగలవనీ, ఒక సామాన్య రాజకీయ క్యాక్రమాన్ని అవిసాధించి దానిని అవి అన్నీ కలసి మనఃపూర్వకంగా నిర్వహించగలవనీ అను కొనడం పొరపాటు.

ఆ సంస్థలోని యేవో వొకటి రెండే ఆ సంస్థమీది అధికారం చెలాయించుటకు ప్రయత్నించడం నిశ్చయం. వారు అన్ని ముఖ్య మైన రాజకీయ సమస్యల పరిష్కారంలోనూ తమ పక్షమార్గాన్నే అనుసరించాలని పోరాడతారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ అనుకూల పక్షాలే యిక్కడ తిరిగి కనబడుతాయి.

ఏది యెలాగ వున్నా, యిట్టి సంఘటనలలో, ఆ సంస్థలో అధి కారం చెలాయిస్తున్న పక్షపు సభ్యులు మాత్రమే ఆసంస్థలోని యితర పక్షాల సభ్యులనుకూడా తమ మార్గాన్నే అనుసరించమనడానికి ప్రయ త్నిస్తారనడం నిశ్చయం.

క్రిందటిపారి యుద్ధసమయంలో, యూరప్‌లోని అనేక దేశా లలో, అనేక వర్గ సంస్థలలో యిలాగే జరిగింది—వేర్వేరు రాజకీయ

వర్గాలకు చెందిన ఒక సంస్థలోని సభ్యుల మధ్య ప్రాతినిధికలలోని వేధాలవల్ల విభేధాలు కలిగాయి.

అందుచేత ఆలాంటి సంస్థలు రాజకీయాలలో కలుగ జేసుకోకూడదు; విభేధాలను రెండవర్గానికి చీలికను పొందాలి...వేరు మార్గం లేదు.

అయితే, "యే రైతు వర్గ సంస్థ రాజకీయాలనుండి వైదొలగగలదా?"

అంటే; వైదొలగజేదు. ప్రతి ఆర్థిక సమరం రాజకీయ సమరం అని బుఖారిన్ వంటి మార్క్సిస్టు లెనిన్‌లు సముచితంగా గుర్తించారు.

ఇది ఆర్థిక సమరం వర్గ సంస్థల దైనిక జీవితంలోని ముఖ్య లక్షణం.

"వర్గ సంస్థలు రాజకీయాలనుండి వైదొలగడం మంచిదా?" అంటే, కాదు. ఆ విధంగా వైదొలగటం అసంస్థ కాలేమి. చాలా వరకూ ఆ సంస్థ రాజకీయ సమరాలను మానుకుంటేనే, దాని అదుపులో వున్న అనేకం కొల్లగొట్టే వర్గాలతో సైతమి, యితర రాజకీయాలతో సైతమి, చెప్పి చెప్పి పోరాటములకు చోటు లేకుండా, చిన్నచిన్న జగడాలను మాత్రమే చేసుకుంటూ గెలవలేదు

అప్పుడు ఆ సంస్థ "ఎకనమిజం" విధానాన్నే అనుసరించ గలదు.

"ఎకనామిజం" అంటే అధికారుల యెడల భయభక్తులతో మర్యాదగా, శాసనబద్ధమైన మార్గాలలో వివరములను సమర్పించి, ప్రజల ఆర్థిక కష్టాలను, ఇతర సమస్యలను తొలగించాలని ప్రయత్నించే సంస్కరణ విధానం.

"జస్టిస్ పార్టీ" విధానంలాంటి దానినే 'ఎకనామిజం' అన వచ్చును.

ఈ విధమైన లక్ష్యాలతో విధానాలతో వున్నకూలీ, రైతు సంఘాలు చాలావున్నాయి. కాని, వర్గ చైతన్యము కల్గినైనా రైతు లను మేలొక్కిల్పి, వారికి ఆవేశం యివ్వగల శక్తికూడా వీరికి లేక పోయింది రాజకీయ శక్తులుగా అవి యెందుకూ పనికిరాని సంస్థలు. మాత్రమే!

వాటికి వేరు మార్గం లేదు పాపం!

కాబట్టి యే నిష్పక్షపాతీ కూడా సేవా వర్గసంస్థలను ఇలాంటి చావల్ ఖరాబీ ఎందుకూ పనికిరాని పాత్ర కల్పించమనడు కదా?

అంటే, వర్గ సంస్థలు రాజకీయంగా పరిపక్వమైన పాత్రను వహించాలి; అయా వర్గాలకు చెందిన రాజకీయ వాతావరణం కలిగి వుండాలి, ముఖ్యమైన రాజకీయ పరిణామాలను వర్గసమరాలను సాగించడానికి సంసిద్ధం కావాలి!

అయితే, ఇలాంటి వర్గ సంస్థలకు అవసరమైన రాజకీయాలు ఏవి?

1936 నుండి 1942 వరకూ భారతి వర్గం మీ సైకాలంలో అనుభవాల వల్ల మీరు స్పష్టమైన విషయం ఒట్టి అనుకూల రాజకీయాలు చేస్తూ అన్ని రాజకీయ పరిణామాలనూ కమ్యూనిస్టులకు వదిలిపెట్టి వుండడమే ఎలాంటిదో, అంటే కాంగ్రెస్ లో చేరి కాంగ్రెస్ రాజకీయ పరిణామాలకు అధికార వ్యాపకాలకు వెంబడి పోతూ వుండడం ఎలాంటిదో మీ అనుభవాల వల్లనే మీరు వర్గ సంస్థలకు అవసరమైన రాజకీయాలను ఎంపిక చేసుకోగలరు.

అవును. వర్గ సంస్థ ఏదైనా దేశంలో యెంతో వైరుధ్యమైన రాజకీయ పరిస్థితుల్లో రాజకీయాలను ఎంపిక చేసుకోవాలి.

ఏ దేశంలో నైనా ఏవో అనివార్యమైన పరిస్థితుల కారణంగా యీలాగ ఒకే చారిత్రక ప్రయోజనాల కోసం పరస్పర విరుద్ధమైన విధానాల్ని వర్గసంస్థ అనుసరించ వలసి వస్తే, ఆ వర్గపు ప్రయోజనాలకు ప్రతి చేటు కల్పించే సంస్థలుగా ఉదాహరణకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, యింకా యిలాంటి యూరోపియన్ దేశాలలో కన్జర్వేటివ్ మొదలైన పార్టీలతో, యుద్ధానికి పూర్వం యిలాగే వుండేవి. అలాంటివే కాథలిక్, కమ్యూనిస్టు, సోషలిస్టు, సాంఘిక ప్రజాస్వామిక సంఘాలు. అమెరికాలో పారిశ్రామిక సమాఖ్య, అమెరికన్ శ్రమల పరిశ్రమల సమాఖ్య అని రెండు సంస్థలున్నాయి. రెండింటికీ రాజకీయ అభిప్రాయాలలో భేదాలున్నాయి. కాబట్టి అవి ఐక్యమై వేదిక మీదికు వచ్చి సమైక్యత సంపాదించలేక పోయాయి.

భారతి వర్షంలో కూడా, కమ్యూనిస్టులు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విడిపోయి ప్రత్యేక పరిశ్రమల సంఘాలు మొదలైనవి కొన్ని పారిశ్రామిక సంఘాలు కేవలం రాజకీయ పక్షాలను అనుసరిస్తూ వుండేవి.

వర్గసంస్థలు : వాటి రాజకీయాలు

10

ఏకవర్గ రాజకీయాలను అనుసరిస్తున్న పక్షాలు, సంస్థలు సాంఘిక విప్లవంలో నిశ్చయంతో సముచితమైన నిర్ణీత విజయాన్ని పొందలేని పరిస్థితులలోకూడా వుంటాయని యూరప్‌లోని కార్మిక సామ్యవాద పక్షాల అనుభవాల వలన స్పష్టపడుతున్నది.

కైతాంగాన్ని, విద్యావంతవర్గాన్ని తూలీవర్గం యెంతకాలమైతే ఊపేక్షాభావంతో, అనుమానంతో, చూచిందో అంతకాలం వారూ, మిగిలినవారూ కూడా తమ భావి భాగ్యాన్ని కార్మికవర్గ చేతులలో వుంచడానికి యిష్టపడలేదు.

ఆ యా వర్గాల ఆచార్ల ప్రాతిపదికలలోను, రోజూ కలిగే అనుభవాలలోనూ ఆనిన్ని విభేదాలను, సమైక్యత లేకపోవడాన్ని తొలగించుకొని సామరస్యం పొందడంలో ఆ ఆ వర్గాలకి పరస్పరంగావుండే యీ అనుమానాలే మొదటిలో కారణమైనాయి. తరువాత్తరువాత వారి విప్లవ దృక్పథాలను ఒకటిగా చేశాయి; చివరకి ఆ వర్గాల రాజకీయ స్పర్ధలకు, విలయానికీ దారితీశాయి; ఫాసిజమునకు కారణమైనాయి.

ఈ విషయంలో రష్యన్ కర్షకవర్గంయొక్క అనుభవాలు కూడా మనకు ఒక పాఠాన్ని నేర్పుతున్నాయి, జ్ఞానాన్ని బోధిస్తున్నాయి.

రష్యాలో కర్షకవర్గం సోషలిస్టు రివల్యూషనరీపార్టీని తన నాయకత్వానికి ఎన్నుకుంది. కాని, ఆపార్టీ తన నిర్వాకాలతో ఒక్క కర్షకులనేకాదు, నగరిక వర్గాలతోగాని, తూలీవర్గంతోగాని యెటువంటి సంబంధాలనూ పెట్టుకోలేదు. పెట్టుకున్నా, చాలాకొద్దిగా మాత్రమే!

మొదటినుండీ లెనిన్ చెప్పినట్లే, అంతిమ సాంఘిక నిష్లవ సమయంలో ఆయా వర్గాల నాయకత్వాలకు అంతిమ పరీక్ష వచ్చేసరికి సంపూర్ణ కార్మికవర్గపు భక్తి ప్రమాణాన్ని కొంతవరకూ కర్షకపక్షాల భక్తిప్రమాణాన్ని సంపాదించుకున్న కమ్యూనిస్టులు సోషలిస్టు రివల్యూషనరీలకన్నా వున్నత స్థానాన్ని ఆక్రమించగలిగారు.

కర్షకవర్గపు కనీసపు కోరికలను సమీకరించి, 242 కోర్కెలుగల కార్యప్రణాళికను సోషలిస్టు రివల్యూషనరీలు తయారుచేశారు; ఆ ప్రణాళికవారి జీవిత పాఠకుడైన లెనిన్ ఆ కార్యప్రణాళికను తీసుకొని, దానిని తుచ తప్పకుండా తానే ఆచరిస్తానన్నాడు; వారి అభ్యున్నతికి తానే పాటుపడతానన్నాడు.

తర్వాత లెనిన్ కర్షకవర్గ పిలుపునకై ఇవలంబించిన విధానం లోని ముఖ్యమైన పంక్తులు మెన్షవిక్ సోషలిస్టు రివల్యూషనరీలకన్న ఉత్తమ మిత్రులుగా కనిపించడం, తర్వాత వారిసాయకత్వంలో కలతలు కలుగజేసి విభజించడం వారిలోని వామపక్షాన్ని తన నియంతృత్వంలో భాగస్వాములుగా తీసుకొనడం మరికొద్దిరోజులలో వారిని అధికారంనుండి నెట్టివెయ్యడం, ఆఖరికి కర్షకవర్గాన్ని అంతటినీ విలయింపజెయ్యటం.

ఏ వర్గానికైనా జాని నాయకత్వం ఒకసారి పోయిందో, ఆ వర్గం చాలా కాలం వరకూ స్తంభించిపోయి, నిస్సహాయంగా అయిపోతుంది. ఈ గోపురంగా మిగిలిన వర్గాలు యెంత చెడుపు చెయ్య వచ్చునో అంత చెడుపూ చేసి వేస్తాయి. చెబుతిన్న వర్గంలోని అధిక భాగాలను తమలోకి ఆకర్షించుకొని, వాటి భక్తి గౌరవాలను సంపాదించుకుంటాయి తమ అధికారాన్ని అంగీకరించకుండా తిరుగు బాటుచేసే భాగాలను, ముందుగా ఆకర్షించిన భాగాలను యెరగా చూపి లొంగ తీస్తాయి.

భారత శ్రేతాంగం సోదర రష్యన్ కర్షక వర్గంనుండీ, యితర దేశాల శ్రేతాంగాల నుండి యిలాంటి పాఠాలే నేర్చుకోవాలి.

భారత శ్రేతాగం యితర వర్గాలతోనున్న పరస్పరం, సామాన్యం అయిన రాజకీయ ఆదర్శ ప్రాతిపదికల మీద ఆధారపడి వుండే దినదిన రాజకీయ సంబంధాలను సహకారాన్ని కొద్దిగానైనా లేకుండా గాని, ఏకొద్దిపాటిగానో వుంచుకొనిగాని, తమ రాజకీయ ప్రవృత్తినే లేక మాత్రంగా వృద్ధి చెనుకుంటే ఆత్యధికంగా యేదో వొక్క వర్గానికే చెంది వున్నప్పటికీ, యేవోకొన్ని యితర వర్గాల ప్రాపును గాని, లేక అన్ని వర్గాల ప్రాపును గాని వారి వారి ప్రత్యేక రాజకీయ ప్రాతిపదికల మీద ఆధారపడి సంపాదించుకున్న యేకమ్యూ

నిస్టు పార్టీయో, లేక యే యితర పార్టీయో, వారిని నులుపుగా వాడినం చేసి వేయగలదు.

భారత రైతాంగపు చారిత్రక కర్తవ్యం ఏమనుచెప్పే విషయంలో నేమి, తన దృక్పథంలో నేమి, ప్రముఖంగా కర్షక సర్వ పత్రంగా నుండడం చాలదు; అన్ని పారిశ్రామిక వర్గాలకూ, లేదా, సాధ్యమైనంత ఎక్కువ పారిశ్రామిక వర్గాలకు దనికివచ్చి, వారి భక్తి గౌరవాలను పొందగల రాజకీయ ఆదర్శ ప్రాతిపదికలనూ, సంస్థనూ, మూర్తీభవిస్తీ నిర్మించుకొనడం భారత రైతాంగపు విధి. ఇది దాని తక్షణావసరం కూడాను.

ఇలాంటి ఆదర్శాన్ని ఎంతో స్పష్టమైన రూపంలో, స్పష్టంగా, ధైర్యంగా, యింతకు ముందే భారత రైతాంగం ముందు తాంచక పోవడం రైతు కాంగ్రెస్ చేసిన గొప్ప పొరపాటు!

కాని, కొందరు రైతు సహాయకులు మాత్రం యీ విషయాన్ని మొదటి నుంచీ సూచిస్తూనే వున్నారు. 1936 లో ఫైజ్‌పూర్‌లో అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ద్వితీయ సమావేశం జరిగింది. ఆచార్య రంగా తన అధ్యక్షోపన్యాసంలో, "అన్ని పారిశ్రామిక వర్గాలూ, అన్ని సంస్థలూ కలసుకోడానికి, వారి వారి అనుభవాలను ఒకరితో ఒకరు చర్చించుకోడానికి, వారివారి శక్తులను కూడ దీసుకోడానికి, పరస్పర సంభాషణల వలనా, సమూహ చనల వలనా, భావికార్య కలాపానికి తగిన అవగాహన సంపత్తిని సమకూర్చుకోడానికి, సముచిత సభావేదిక కాంగ్రెస్ మాత్రమే!" అని ఉద్ఘాటించారు.

అంతేకాదు, సంపూర్ణ స్వరాజ్యాన్ని సంపాదించే వరకూ, చాలా అధికంగా సమైక్యత పొందిన జాతీయ రంగం భారతదేశంలో కాంగ్రెస్ మాత్రమే అనీ, మిగిలిన అన్ని సంస్థలూ సముచితమైన సామ్రాజ్య వ్యతిరేక ధోరణితో కాంగ్రెస్ జాతీయ రాజకీయ విధానాన్నే ప్రతిబింబించాలనీ అన్నారు.

అయితే, అవాడు రైతు సంస్థలూ, కార్మిక సంఘాలూ, ప్రత్యేక రాజకీయ ప్రవృత్తులుగానే వుంటాయని ఆచార్య రంగా అభిప్రాయపడ్డారు. నాటి వారి దృక్పథమే మొదటిలో 'కిసాన్ కాంగ్రెస్' ధోరణినీ, తర్వాత "కిసాన్ సభ" ధోరణినీ తీర్చిదిద్దింది.

కాని ఆనాటినుండి నేటివరకు అనేక సంఘటనలు జరిగిపోయాయి. కమ్యూనిస్టులు అనేక రైతు సంస్థలలో కలుగ జేసుకొని, వారి మాయోపాయాలద్వారా రైతాంగపు రాజకీయాలకు ఒక వికార రూపాన్ని యిచ్చారు. పైగా కాంగ్రెస్ సంఘాలకు వారి వాయకత్వానికి, వారి ప్రచారకులకు వ్యతిరేకంగా అనేక 'కిసాన్ సభ' లను తయారుచేశారు. వేరువేరుగా చూస్తే యీ సంస్థలకు అంత ప్రాముఖ్యత లేకపోయినా, సమిష్టిగా వారు అనుసరించిన అనేక అక్రమ మార్గాలవల్ల కాంగ్రెస్‌కూ, కిసాన్‌సభకూ మధ్య ఒక విరోధ పాంచ దాయాన్ని కల్పించారు.

రైతు సంస్థలు ప్రత్యేక రాజకీయ ప్రవృత్తిగా వుండడంవలనే తప్పు భావానికి ఫలితం యిది అంటాను.

* * *

ఆచార్య రంగా వ్యవస్థీకరణ; రాబోయే సమూలమైన మార్పు అవసరాన్ని గుర్తించాడు. ఇతర పారంపరిక సర్దార్ల రాజకీయాలకు వేరైన ప్రత్యేక రాజకీయాలు రైతులకు వుండవలసిన అవసరాన్ని గ్రహించాడు.

అయితే, యేబానిస దేశంలో వైనా, యేవరతంత్ర భూమిలో వైనా, అన్ని పారిశ్రామిక వర్గాల రాజకీయాలూ, ఆదేశపు సామాన్య జాతీయ విప్లవంయొక్క రాజకీయాలకు వేరుగానీ, పోటీగానీ, వ్యతిరేకంగానీ వుండజాలవు

అంటే పారిశ్రామిక వర్గాల రాజకీయాలు భారతదేశంలో జాతీయ కాంగ్రెస్‌నీ, చైనాలో క్యూమింగ్‌టాంగ్‌నీ, ఈజిప్టులో వాఫ్‌డునీ అనుసరించి వుంటాయి.

ఇతర వర్గ రాజకీయాలతోనూ, సమైక్యత నందిన జాతీయ రాజకీయాలతోనూ రైతుల నాయకత్వం సువ్యవస్థాభావాన్ని పెంపొందించుకోకుండా, ఏకాకిగా వుండిపోతే - ఆనాడు రష్యాలో యిదే విధానాన్ని అవలంబించిన సోషలిస్టు రివల్యూషనరీలకు పట్టిన గతే పడుతుంది. రైతుల నాయకత్వానికిని, దేశంలోని యేదో వొక అనేక వర్గ రాజకీయ సంస్థ అయినా, దానిని కబళించి వేస్తుంది. రష్యాలో కర్షక వర్గాన్ని మోసగించి, కబళించి వేసిన కమ్యూనిస్టు పార్టీయే యిక్కడికూడా మొదట రైతువర్గాన్ని మోసగించి కబ

లించివేయవచ్చును. తర్వాత, రైతాంగానికి యితర కష్టజీవుల వర్గాలకూ అధికార వంతమైన ప్రతినిధినని చాటుకొనడం ప్రారంభిస్తుంది: నిజమైన స్నేహాన్ని నటిస్తుంది. ఆఖరికి అందరూ దానినే నిజమైన రైతుప్రతినిధి అసి స్నేహం సంస్థ ఆసి అనుకుంటారు.

అందుచేత రైతులు ఆనేక వర్గ రాజకీయాలకు అనుకూలమైన విధానాన్ని దృక్పథాన్ని తప్పుకుండా నిర్ణయించుకోవాలి.

అయితే, యే మధ్యతరగతి రాజకీయ పక్షం రైతాంగానికి పూర్తిగా సంతృప్తినీ, అభ్యుదయాన్నీ యివ్వగల పక్షం?

నేడు భారత దేశంలో అన్ని పక్షాలలోనూ ప్రముఖంగా వున్నవి-కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, ముస్లిమ్‌లీగ్, కాంగ్రెస్.

కూలీవర్గ నియంతృత్వానికే జీవితాన్ని అంకితంచేసిన కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీలు రైతాంగమునకు అభ్యుదయాన్ని సంతృప్తి యివ్వలేవు. ఇందుకు కారణాలు మనకు అందరికీ తెలుసు.

ఇకపోతే మతాల ప్రజాస్వీకమునకు ప్రాతినిధ్యమే వహించలేదు ముస్లిమ్‌లీగు: అందుచేత ఆదీ లాభంలేదు.

ఇక జాతీయ కాంగ్రెస్ —

మార్క్సు వాదులు తమ కమ్యూనిస్టుపార్టీ తక్కిన అన్ని వర్గాలకన్నా ముందుగా విప్లవవాద కూలీవర్గానికే ప్రాతినిధ్యం వహిస్తుందని వాదిస్తూనట్టుగానే తక్కిన అన్నివర్గాలకూ ప్రాతినిధ్యం తాను వహిస్తున్నా, ముందుగా, మొట్టమొదటగా ముఖ్యంగా, రైతువర్గానికే తాను ప్రాతినిధ్యం వహిస్తానని! హరిపురా సమావేశంలో కాంగ్రెస్ ఉద్ఘాటించింది. తాను "రైతుల సంస్థను" అని ముక్తకంఠంతో లోకానికి చాటింది

గ్రామాలకు, గ్రామీణ సంస్కృతికి, సభ్యతాసాగరికతలకేమి, రైతులకు, తాను ప్రాతినిధ్యం వహిస్తానని ముందుముందు తాను నిర్మించబోవు, సాంఘిక వ్యవస్థలో పీటికే ప్రముఖస్థానం అసి ఉద్ఘాటించిన సంస్థ కాంగ్రెస్ మాత్రమే! ఇంకేదీలేదు!

కమ్యూనిస్టులు తమ ఆధికారంక్రింద లేని వర్గాలనూ, కూలీవర్గానికి చెందని యితర కష్టజీవుల వర్గాలనూ అనుమానంతో, భయంతో చూస్తుంది కాని కాంగ్రెస్ మాత్రం అలాకాదు. భారతీయుల

అందరినీ ఒకే విధంగా చూస్తుంది. నిజానికి కూలివర్గమునకు కాని చెయ్యగలంత మేలూ చేస్తుంది. ఆవర్గానికి ఇలోధికంగా త్యాగాన్ని ఆకాంక్షిస్తూ, అందుకు యత్నిస్తున్నది. ప్రత్యేక వృత్తులలో జీవించే వారికీ, విద్యాధికులకూ, వారి విజ్ఞాన లక్ష్యాలకూ, ఆదర్శములనూ, సముచితంగా ఆదరిస్తున్నది. *

వ్యవసాయ పారిశ్రామికుల, హరిజనుల, ఇతర నిమ్నజాతుల అభివృద్ధికే తన జీవితాన్ని అంకితంచేసి దాని పతాకం క్రింద పోరాడే లక్ష్యంతో ఏర్పడినదే ఈ సంస్థయిని. ఆతి విస్తృతమైన చేతిపనివారల వర్గానికి యిది తోడునీడ; శ్రీరామరక్ష.

ఆ మహాసంస్థ యీనాడు కష్టజీవులందరి సంస్థగా రోజురోజుకూ పెరిగి పెద్దదౌతున్నది. అధికారమందూ పాలనాలలో, యంత్రాగారాలలో, యితర స్థలాలలో పనిచేస్తున్న కష్టజీవుల హస్తగతమవ్వాలనే మాతన రాజకీయ వ్యవస్థను అంచే, రైతుకూలీ ప్రజాస్వామ్యమును ప్రతిపాదిస్తున్నది.

అందుచేత, రైతాంగపు రాజకీయ సంస్థ కాంగ్రెస్ మాత్రమే కాగలదు; రైతుల అభ్యున్నతికోసం, క్షేమంకోసం సర్వశక్తులూ వినియోగించి మనస్ఫూర్తిగా పోరాడగల సంస్థ కాంగ్రెస్‌మాత్రమే!

గ్రామీణ ప్రజలు, చేతిపనులవారు యితర పారిశ్రామికవర్గాలు ప్రజా, ఆ మహా సంస్థను అనుసరించి, దాని శ్రేయస్సు కోసం పాటుబడి దానిపారిశ్రామికవర్గ రాజకీయాలలో శక్తివంతమైనపాత్రనిర్వహించిన నాడు అయా వర్గాల వాయవశ్యాల మధ్య సుహృద్భావంతో నిండిన రాజకీయ సమాలోచనలు, సాంగత్యం పెంపొందడానికి వీలవ్వుతుంది

ఒక ప్రక్క నుండి బూర్జువా వర్గం ప్రపంచ ధనిక వాదం, ప్రపంచ సామ్రాజ్య వాదం, మరొక ప్రక్కనుండి కమ్యూనిస్టులూ, జాతీయతకు, దేశభక్తికి వ్యతిరేకంగా, రైతు ప్రజా వర్గాలకు ప్రతి

---

* ప్రభుత్వం స్వతంత్ర భారత సైనికోద్యోగుల మీద జరిపించిన విచారణలలో కాంగ్రెసు తీసుకున్న భాగం, వారిపట్ల సమ్మేళన విషయంలో కాంగ్రెసు ప్రదర్శించిన దృక్పథం యీ విషయాన్నిరుజువు చేస్తున్నాయి

కూలంగా పాగిస్తున్న రాజకీయాలనుండీ, ప్రజలలో కలిసిపోయి వారిని రాజకీయంగా క్షయింప జేసే వారి తంత్రాలనుండి జాతియ శ్రేయాన్ని, శ్రేయస్సును, కష్టజీవుల అభ్యుదయాన్ని సంరక్షించగల అతిశక్తివంతమైన రాజకీయ సంస్థాన్ని అవిధంగా వారు నిర్మించ గలరు!

శ్రమ శ్రేయాన్ని శ్రమ అభ్యుదయాన్ని కూలీలు ఆకాంక్షిస్తే; రోజురోజుకూ అభివృద్ధి సుముతున్న కూలీ వర్గం కూడా కాంగ్రెస్ నే అనుసరించడం శ్రేయస్కరం. ఆర్థిక రైతు కూలీలకు కాంగ్రెస్ సామాన్యవేదిక కాగలదు. విశాలమైన విస్తృతమైన సంబంధాలను నెమ్మదిచ్చడంతో వారు ఒకరినొకరు కల్పించుకోడానికి అవకాశం వుంటుంది.

విశేషించి, జాతీయ కాంగ్రెస్ ఎప్పుడూ కూడా జాతీయాభ్యుదయం కోసం పట్టుదలతో, నిశ్చయంతో, నిలబడింది. ఈనాటి వరకూ సర్వకాల సర్వావస్థలలో ఆ మహాసంస్థ ప్రతీ బర్యవసానాన్నీ ప్రతీ విషమ సంధినీ, ముఖ్యంగా జాతీయాభ్యుదయ దృక్పథంతోనే పరిపాలిస్తున్నది.

భారత ప్రజానీకంలో ప్రతీ తరగతినుండీ, ప్రతీ వర్గమునుండీ అత్యధిక భాగాలను మేల్కొల్పడంలోను, అనేక సార్లు అది ప్రదర్శించిన ఆత్మార్పణ ఘట్టాల ద్వారా, సాగించిన అనేక సమరాల మూలంగా వారి విశ్వాసాన్నీ, భక్తి గౌరవాలనూ సంపాదించడంలోను, యింతవరకు కాంగ్రెస్ మాత్రమే విజయాన్ని పొందగలిగింది. ప్రతీ వర్గలోనూ జాతీయ శక్తినీ, చైతన్యాన్నీ విజృంభింప జేసింది. ఆత్మార్పణ చేసిన వీరుల జేడి రక్తాలతో వారి విప్లవ ప్రతిభను పోషించింది. బలస రాజ్యప్రపంచ మంతటలోనూ మొదటి లెక్కించ బలసిన విప్లవ శక్తిగా వారిని నిర్మించింది.

భారత వర్షంలోని కష్టజీవులందరి పక్షాన పోరాడే వీరుడు మహాత్మాజీ; జాతీయ కాంగ్రెస్ వారి నాయకత్వంలో, మార్గ దర్శకత్వంతో ముందంజ వేస్తున్నది. వారి ఆదర్శ ప్రాతిపదికను రైతు కూలీ ప్రజారాజ్యాన్ని మనఃపూర్వకంగా బలపరుస్తున్నది.

కాంగ్రెస్ యీనాడు ప్రపంచ సంగ్రామం వొత్తిడి వల్లను, గాంధీజీ, పండిట్ నెహ్రూల నాయకత్వం వల్లను, రైతు నాయకుల

కక్షవంటి మైన సామాజిక్ పరిణామాన్ని, ఒక నిశ్శబ్దమైన, విప్లవ కరమైన మార్పును తెస్తున్నది స్వతంత్ర భారతభూమిలోని అధికారం అంతా కష్టజీవులకు, కైతులకు, కూలీలకు, ప్రజల చేతిలోకి వచ్చింది.

1920 1930, 1942 సంవత్సరాల నాటి జాతీయ పోరాటాలలో అంతర్గతంగా సాగించిన బడుగు కైతు సత్యాగ్రహోద్యమముల ద్వారా, ఆస్తికి మించ్చం యేర్పడిన తోజాలలోను, కాంగ్రెస్ మంత్రిత్వ కాలంలోను కైతు సంస్థలకు, వారి సత్యాగ్రహోద్యమములకూ నైతిక సహాయం యిచ్చుటద్వారా కైతాంగంలోని చైతన్యాన్ని ఉద్రేకింప జెయ్యటంలోను, కైతుసంస్థలను అభివృద్ధి చెయ్యటంలోను, కైతు నాయకత్వపు స్వరూపాన్ని రచించడంలోను కైతుకాంగ్రెస్ పాడు లకు జాతీయ కాంగ్రెస్ అత్యధికంగా సహాయంచేసింది

భారత వర్షంలాంటి బానిసదేశంలో అన్నిటినీ మించిపోయిన ఏకైక రాజకీయ పొలిటికల్ స్వాతంత్ర్యాన్ని సంపాదించడం

నగర వర్గాలకు భారీ పరిశ్రమ దారుల సమాఖ్యలకు, వర్తక వర్గాలకు, వృత్తిజీవుల వర్గాలలోని అధిక భాగాలకు - కొంతవరకు అయినా సౌభాగ్యం, రాజకీయావకాశాలు ప్రాప్తజ్యాదపు సంరక్షణలో కలుగవచ్చును కాని, కష్టజీవులు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించి స్వతంత్ర భారతదేశంలో ప్రముఖ అధికారాన్ని చేబూకు బడిని. గౌరవాన్ని, సంపాదించుకొన నంతవరకు, వారు ముఖ్యమైన మార్గాలలో సంపూర్ణ అభ్యుదయాన్ని సాధించలేరు; పరోక్షంగా గాని, బహిరంగంగాగాని తమ్ము కొల్లగొడుతున్న వర్గాల ప్రముఖ ప్రయోజనాలను గట్టి దెబ్బ కొట్టలేదు.

జమీందారీ పద్ధతిని నాశనం చెయ్యటానికి అప్పులిచ్చే సంస్థ లను, బ్యాంకులను జాతీయం చేయించడానికి ప్రభుత్వ పర్యవేక్షణ క్రింద నివిధ కీలక పరిశ్రమలను వృద్ధి చెయ్యడానికి భారీపరిశ్రమల సంస్థలు, వర్తక సమాఖ్యలు మన కైతు వుత్పత్తి చేసిన వస్తువులకు సరియైన ధరలు యిచ్చునట్లు చేయటానికి భారతదేశమునకు పక్షపాతం లేకుండా సరి సమానమైన మారకం ధరలతో వారు తయారుచేసిన సరుకు లను అమ్మునట్లు కట్టుదిట్టం చేయడానికి విస్తృతంగా చర్యలను తీసు కొనడానికి, ప్రస్తుతి సామ్రాజ్యవాద అధికారం పోయితీరాలి. భారత

వర్షం ప్రపంచమండలి యితర స్వతంత్ర రాజ్యాలకు ఏవిధంగా తీసి పోవని స్వతంత్రమైన పదవిని పొంద తీరాలి.

కాగా, వలసరాజ్యాల విషయంలో యీమాటలు యింతకంటే అధికమైన ప్రాముఖ్యంలో, యింతకంటే అధికమైన తీవ్రతతో గ్రహవర్తిస్తాయి.

ప్రజాసీకంలోని అత్యధిక భాగాల అనువర్తనను, ప్రేమను చూరగొని, శాసనబద్ధమైన మార్గాలలోకాని, సత్యాగ్రహం ద్వారా గాని నిర్మాణ సంస్థలద్వారాగాని, లేక అన్ని పద్ధతులను ఒకేకాలంలో వుపయోగించాలేగాని, తుల్యమైన సమిష్టి సమరాన్ని సాగించగల ఒకేఒక సంస్థ అతివిస్తృతమైన జాతీయ కాంగ్రెస్ మాత్రమే!

ఈ పరిస్థితులలో దేశభక్తి, చైతన్యం, క్రమశిక్షణ వున్న రైతులు, కార్మికులు, యితర వర్గాలవారు, అందరూకూడా-ఆ మహా సంస్థను శక్తివంతంగా చెయ్యడానికి దేశవ్యాప్తంగా ఆది వ్యాప్తమయ్యేటట్లు చెయ్యడానికి దానిఉన్నత శిఖరాలు ఆకాశాన్ని అంటేటట్లుగా గావించడానికి వారివారి శక్తులన్నిటినీ వినియోగించడం వారివిధి.

అయితే వర్గ సంస్థలకు రాజకీయాలు వుండాలనే పక్షంలో, ఏ విప్లవాత్మకమైన ప్రజానీక సంఘాలకైనా రాజకీయాలు తప్ప యితరమార్గం లేదనే పక్షంలో...వారు అంగీకరించగల రాజకీయాలు ఒక్క కాంగ్రెస్‌వి మాత్రమే.

సంపూర్ణ రాజకీయ ప్రతిఫలాలుండే వర్గ సమరాలకు ఆజాతీయ రాజకీయ వాతావరణ మధ్య రైతు కూలీ సంఘాలు విజయవంతంగా పాగించు కొనగలవు.

ఇంకే యితర వర్గ రాజకీయాలైనా వారిని మారుదారిలేని సందులోకిగాని, వ్యూహంలోకిగాని, రాజకీయంగా ఆత్మహత్యకుగాని దారి చూపుతాయి.

ఉదాహరణగా-ఏ సనాతన రాజభక్తుల రాజకీయాలనో అనుసరించడమంటే, గుడ్డిగా మారుదారిలేని సందులోకి ప్రవేశించడం అన్నమాట...అందువల్ల అఖరుకి భంగపాటు నిశ్చయం.

లేదా, కమ్యూనిస్టుపార్టీని అనుసరించడమంటే రాజకీయంగాను, ఎర్లీయంగాను ఆత్మహత్య; భంగపాటుఅన్నమాట.

ఎందుచేతనంటే, కమ్యూనిస్టులు వైతులనుగాని, కార్మికులనుగాని, లేక ఇద్దరినీకూడాగాని, జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించే జాతీయ సమరంలోకూడా జాతీయ కాంగ్రెస్‌ను, అది సాగించే జాతీయ సమరాన్ని వ్యతిరేకంగా పనిచెయ్యడమే జాతీయతి అని విశ్వసించేటట్లు చేస్తారు.

అసలు, యింగ్లాండులోని కమ్యూనిస్టుపార్టీ ఆన్నిపార్టీల విశ్వాసాన్ని అమోదాన్ని సాధిస్తానని పాటుపడుతున్నా, యీనాటి వరకూ అటు ఇంగ్లాండులోని కూలీవర్గం యొక్కగాని, యితరవర్గాల యొక్కగాని విశ్వాసాన్ని అమోదాన్ని సంపాదించ లేకపోయింది. ఇటు వలసరాజ్యాలలో కూలీ వర్గం విశ్వాసాన్నైనా సంపాదించ లేక పోయింది.

ఈ విధంగా కమ్యూనిస్టుపార్టీని అనుసరిస్తున్న వర్గాలు ఒక గమ్యస్థానాన్ని చేరలేకుండా పోతున్నాయి.*

అయితే, తమ ప్రత్యేక ప్రయోజనాల పైన లక్షణ పరిణామాలున్నప్పటికి, ప్రపంచ సంఘటనల యొక్క దృక్పథాన్ని ప్రతిబింబించ వలసినప్పుడు గాని, స్వతంత్ర రాజకీయోద్దేశాలు వైతు, కూలీ సంఘాలు ప్రదర్శించ కూడదని దీని అర్థంకాదు

వారివారి స్వతంత్ర రాజకీయోద్దేశాలు నిశ్చయంగా ప్రదర్శించ వచ్చును.

కాని ఎట్టి విషమ పరిస్థితులలో వైనా జాతీయ కాంగ్రెస్ అవలంబిస్తున్న సామాన్య రాజకీయ ఆటంకం ప్రారిభవించాలనే తేనేమి, దృక్పథాని వైతేనేమి, అయా ప్రత్యేక వర్గాల రాజకీయోద్దేశాల ప్రదర్శనలు సడిపోయినట్లుగా బలపడుతూ వుండాలిగాని, వ్యతిరేకంగా వుండకూడదని దీని అర్థం

అంతేకాదు; తన విజ్ఞాన దీపులను, తన అనుభవాలను పురస్కరించుకొని భారత స్వాతంత్ర్యాన్ని అతివేగంగా సంపాదించాలని

---

*మేము ఈ సంసతులన్నీ అలంబించే, వైతులలాగే కూలీలుకూడా కాంగ్రెస్ నాయకత్వాన్ని అనుసరించడం కూలీలకు శుభకరం, శ్రేయస్కరం అని సలహా యిచ్చాము. వారుకూడా "వైతు కాంగ్రెస్"ను వలెనే 'కార్మిక కాంగ్రెస్' (మజ్‌దూర్ కాంగ్రెస్)ను స్థాపించుకొనవచ్చును.

సర్వ విధాలా విశ్వ ప్రయత్నం చేస్తున్నది జాతీయ కాంగ్రెస్; ఆని నిర్మిస్తున్న సమైక్య జాతీయ గణాన్ని ఏ విధంగానూ తక్కువగా చూసేటట్లు చేసే ప్రదర్శనలలో గాని, రైతు, కూలీ వర్గాలు ప్రవేశించ కూడదని కూడా దీని అర్థం.

కనుక, అన్ని వర్గ సంస్థలూ కనీసం నాటివాటి మూలసూత్రాల విషయంలోనూ, తగాయిదా వున్న అన్ని విషయాలలోనూ, కాంగ్రెస్ విధానాన్ని అంగీకరించాలి.

ఇంకా కమ్యూనిస్టుల మీద మోజుతగ్గని రైతులు, యితర వర్గాలవారూ, యీ వ్యత్యాసానికి ధర్మ అవశ్యకతనూ గ్రహించాలని. యిందులోని సత్యాన్ని అంగీకరిస్తారని మేము యీ విషయంలో, యీ వ్యత్యాసాన్నిగూర్చి యింకా చెప్పడానికి కారణం. బెజవాడలో కమ్యూనిస్టు కిసాన్ సభవారు యీ దినవ కుసుయం అంగీకరించేరు

"అత్యంత విషమమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి చుట్టూ బాగా ఆలోచించుకొని యేర్పరచుకున్న ప్రణాళికను, అధికారుల భావాలను, చేతలలోనూ చోటులేక లేదు దీనికి అంతటికీ మూలంగా రాజకీయాలన్నట్లు రాజకీయం పరిస్థితులే లేకపోతే ఐక్యత్వం అత్యవసరమని ఎవరూ చెప్పలేరు ... ఎవరు దరిచేరా ప్రవర్తించ బడుతున్న సమైక్యతే అంతా చెడుయోగమే!"

కమ్యూనిస్టులు చెబుతున్నట్లు, అత్యంత ప్రాముఖ్యమైన యుద్ధావసరంగా యీనాడు భూస్వాములపై పోరాటం చేయడమనకు వ్యతిరేకంగా సమైక్యత కెప్పుడు గురి అవడం స్వాతంత్ర్యమే అంటే —

మన సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ప్రతికూలంగా మన జాతీయ సమైక్యతను పెంచడానికి, విస్తృతం చెయ్యడానికని, అవసరం వుండినడం అందరూ అంగీకరించవచ్చే! ఆ అగత్యాన్ని గ్రహించి ముందు ముందు జరిగిపోయే పారిశ్రామిక, గ్రామీణ సమరాలలో కాంగ్రెస్ యొక్క తీర్మానాలను, అంత్యపిలుపులను రైతులు పాటించడం యింతకంటే న్యాయం కాదూ!

మన జాతీయ విప్లవోద్యమాల నిర్మాతలలో "వర్గపోరాటాలలో వున్న స్థానం గూర్చి గాంధీజీ వ్యక్తపరిచిన, కృషిని, యీ దృష్టిలోనే మనం గమనించాలి.

అయితే ఫాసిజమ్, నాజీజమ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్నామనే ఉన్నతాశయాన్ని పైకి చెప్తూ, స్వలాభాన్నే కోరే వారు వారి స్వప్రయోజనాల కోసం ప్రజాసీకాన్ని ఆధికంగా బాధిస్తున్నా, అధిక ధరాన్ని, బ్లాక్‌మార్కెట్‌ను కలుగజేస్తున్నా, కమ్యూనిస్టులు ఆయుధ విసర్జనకు అంగీకరించి, సమ్మెచేసే హక్కును వదలుకోడానికి వప్పుకొని సమరాలు కట్టి పెట్టడానికి అంగీకరించారు. ఇక చాలా వింత అయివది కామా?

ప్రజాసీకానికి వారి ప్రభోదోజా వుండే పోరాటములలో తోడ్పడి వారి జాతీయ స్వాతంత్ర్య సమరాన్ని బలపరచాలి గాని, తాము యెప్పుడూకూడా వారి సమరాలకు లడ్డుపడరు కూడదని, వాటిని యే విధంగానూ బలహీనం చెయ్యకూడదనీ వారు అనుకోలేదు

తప్పదు త్రోవ కీడ్చే యిం... ప్రభుద్రోహాన్ని వైనం... వదిలి వెళ్ళాలి అయితే యిట్టి ... పూర్వాపేక్షతో కమ్యూనిస్టు పార్టీ ... తప్పదు ... యకర్మం

వారి కమ్యూనిస్టు పార్టీ అకాంక్షలు, ఆహా... రం, మనోవృత్తులూ, జాతీయాశయములకు ... చర్మాలకంటే, ఊహ్యమైనవని వారు అనుకుంటున్నారు. ఆస్థి పరిస్థితులలోనూ వారి పార్టీ ప్రయోజనాలకే జాతీయాభ్యుదయాన్ని యిస్తారని విశ్వసిస్తారు.

జాతీయరంగం లోనూ, రైతు, కూలీ రంగాలలోనూ, తాము ఎంతటి విద్రోహకరమైన పాత్రను ధరిస్తున్నామో పాపం కమ్యూనిస్టులు గ్రహించలేకుండా వున్నారు.

తమ సంస్థలలో కమ్యూనిస్టుల దుష్టప్రాబల్యం లేకుండా చూచుకొనడమే దేశభక్తి జాతీయతా వున్న ప్రజాసీకమునకు విధ్వంసకధర్మం

ఒక్క చూటలో జాతీయంగా కమ్యూనిస్టుపార్టీ ఒక అమానుష పైశాచిక శక్తి!

అన్ని జాతీయ సంస్థలకు మా హెచ్చరిక "కమ్యూనిస్టు పార్టీ ఖబడ్దార్" అని.

కాగా దేశభక్తి లేకుండా జాతీయ సంస్థపట్ల విధ్వంసక చర్యలను వూనుకొని సాగిస్తూ జాతీయతకు ప్రతికూలంగానూ, సామ్రాజ్యవాదానికి అనుకూలంగాను రాజకీయాలను ఆదర్శ ప్రాతిపదికలను, ఉద్బోధిస్తున్న ఎవరికి జాతీయ సమరమునకు స్వాతంత్ర్యోద్యమానికి

తమ సర్వస్వం నివేదనగా సమర్పించడానికి ఆశక్తులైన వర్గసంస్థల యేపీ ఆశ్రయ మివ్వరాదని నుస్పష్టమే!

కమ్యూనిస్టులు ఆలాంటి వారనడంలో ఆవగింజంతైనా సంశయం అక్కర లేదు. వారి "జాతీయ విద్రోహం" రైతులకు కార్మికులకు, వారి వారి వర్గ సంస్థలు నానా పక్ష వేదికలుగా కాకుండా వుంచు కొనమని చెప్తున్న ప్రజ్వలిత జాగృత్తి వాక్కు.

అందుచేతనే ఆనాడు ఆచార్యరంగా ప్రభృతులు "కిసాన్ కాంగ్రెసు (రైతు) కాంగ్రెస్‌కు మళ్లిపోయాడు.

ఆది పార్థక నామంతో భారత జాతీయ కాంగ్రెస్‌ము భిన్న గానాలను ప్రదర్శిస్తానని ప్రకటిస్తున్నది. దానిలో కాంగ్రెస్ రాజకీయాలకు కప్పు యిత్తర రాజకీయాలకు స్థానంలేదు

కమ్యూనిస్టుపార్టీ యితర పార్టీల విశ్వాసాన్ని, ఆమోదాన్ని సంపాదించలేకపోవడం ఆటుంచి, కూలీవర్గంలోని అధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని, ఆమోదాన్ని అయినా సంపాదించుకోలేకపోయింది — కాబట్టి దేశభక్తులమీద 'దుండమాంగదళము' అని నేరారోపణచేసి, అవిచ్ఛిన్నంగా వారిని ప్రభుత్వానికి అప్పగించడము, సామ్రాజ్యవాద నియంత్రృత్వం గావించే యుద్ధప్రయత్నాలకు ఒప్పూర్ణ సహకార మివ్వడము మొదలయిన పనులు చేసిన కమ్యూనిస్టులకుగాని, యిట్టి ధోరణితో పరోక్షంగాగాని, బహిరంగంగాగాని, సంబంధించిన యితరులకుగాని, యిందులో స్థానంలేదు; ఉండదుకూడా.

అందుచేతనే, పారిశ్రామికులను కమ్యూనిస్టు రాజకీయాలు బయటకు రా వీలులేని సందులోకిగాని, ప్రవేశపెడతాయని మా వాదిన్న

అందుచేతనే కూలీవర్గంకూడా జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకత్వాన్ని అనుసరించి జాతీయ కాంగ్రెస్ వేదికపైన తమ కృషిని సాగించడం వారికి సుఖకరం, శ్రేయస్కరం అనీ, యితర కష్టజీవుల అభ్యుదయాన్ని ఆదరించినవారవుతారనీ, మేము సలహా యిచ్చాం.

* * *

ఇంతవరకూ విమర్శించిన విషయాల సారాంశం యిది: వారి వర్గ కృషిని, రాజకీయ చర్యలను జాతీయ కాంగ్రెస్‌యొక్క ఆశీక

ప్రస్తుత రాజకీయాలను సమీక్షించేటప్పుడు పాటించాలంటే, రైతులూ కూలీలూ "శత్రువర్గాలను సంస్థ" లను ఏర్పరచాలి.

ఈ విషయాలలో భాంధవాలకూ, సాంప్రదాయాలకూ బాధ అతీతంగా వుండాలి. నిజానికి యిటీవల గాంధీజీ, స్టాలిన్ అంతటి విప్లవాత్మకంగానూ, ధైర్యంగానూ వుండాలి.

చూడండి: తక్షణ సంపదలతో సంబంధంలేకుండా వుంటేనే తన దేశంలోని విప్లవానికి ఆభ్యుదయం బ్రుంటుందని, తాను దేశానికి యింతకంటె అధికంగా సేవచెయ్యగలనని మహాత్ముడు గ్రహించాడు: మరుక్షణంలో యిరవై యేళ్ళు నిరంతర కృషి ఫలితం అయిన సబర్మతి ఆశ్రమమును కాలగర్భంలో విలువ్తం చేసి వేశాడు.

1942 వరకూ లెనిన్ ఆసియా జాతులలో పనుస్తూ, తన సర్వ శక్తులను అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికీ, అభ్యుదయానికీ సంరక్షణకీ, వినియోగించిన స్టాలిన్, అంతస్థలేకుండా వుంటేనే తాను కమ్యూనిస్టు పార్టీకి, సోవియట్ అభ్యుదయానికి, ఇంకా హెచ్చుగా సేవ చెయ్యగలనని గుర్తించిన వాడు ఆయనా సంసను విడగొట్టేశాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు గీతాన్ని విసర్జించాలని ఆజ్ఞాపించాడు.

ఇదే విధంగా అమెరికాలో కూడా జరిగింది. అమెరికన్ రాజకీయాలలో మూడవ చక్రానికి స్థానం లేదని, కమ్యూనిస్టు భావాలను సంఘంలో వ్యాప్తి చెయ్యడానికి ఆదర్శ ప్రాతిపదికల ప్రచారం వల్లనే గాని, యితర పక్షములపై దాడులు సాగించడం వల్ల కాదని, అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ గుర్తించింది. తక్షణం తన్ను తాను విలువ్తం చేసుకుంది.

ఇలాగే, భారత దేశంలోని రైతు, కూలీ సంఘాలు కూడా చాలా ఆవశ్యకమైన మార్పులు సాధించడానికి సిద్ధపడాలి. ఆ మార్పులు యెంత విప్లవకరంగా వున్నా సరే, నిన్నటి, నేటి ఆచారాలకు ఎంతగా వైరుధ్యాన్ని సరే!

ఇదే దృక్పథంలో ఆచార్య రంగా ప్రభృతులు రైతు, కూలీ సంఘాలు "ఎర్రజండా"ను (కమ్యూనిస్టు పార్టీ వారి జండా) వదలి వేసి "త్రివర్ణ పతాకమునే (జాతీయ పతాకం) అవలంబించాలని శాసించారు.

అవాడు "కిసాన్ సభ" ఎర్రజండాను అవలంబించడంచేతనే, దానికీ, కాంగ్రెస్‌కూ మధ్య అతి విస్తృతమైన చీలిక వీర్పడ్డది: ఆచార్య నరేంద్రదేవ్, పండిట్ నెహ్రూ మొదలైన వారి హృదయాలలో చాలా విషాద కరమైన అపోహాలు కలిగాయి

జాతీయత వున్న రైతులకూ, వర్గచైతన్యంవున్న రైతు కూలీ లకూ మధ్య వుండవలసిన సమైక్యతా భావాన్ని సాధించి, బలపరచడానికి "ఎర్రజండా" యేవిధంగానూ సహాయం చెయ్యలేదు.

ఈ విషయంలో పండిట్ నెహ్రూ యిలా హెచ్చరించాడు:

"ఎర్రజండా అవలంబించడం వల్ల రైతుల హృదయాలలో కలతనూ, సందేహాన్ని కలుగ జేస్తున్నాము; రైతు సంస్థలకూ జాతీయ కాంగ్రెస్‌కూ మధ్య విరోధ బీజాలను అది నాటుతుందేమో కూడా! మాకూ కాంగ్రెస్ కిస్తున్న భక్తి ప్రమాణానికీ, తమ వర్గ సంస్థల కిస్తున్న భక్తి ప్రమాణానికి మధ్య, యేదో చెప్పలేని, నిశ్చయించలేని విరోధం మాత్రమే వుండనే అనుమానం రైతుల మనస్సులలో కలుగ వచ్చును."

1937 నుండి 1944 వరకూ మనకున్న అనుభవాల దృష్ట్యా పండిట్ నెహ్రూ అవాడు చెప్పినమాటలు వేదవాక్కులని నిశ్చయం!

అంతేకాదు; కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శించిన "జాతీయ విద్రోహం", మన జాతీయ విప్లవోద్యమానికీ, జాతీయ స్వాతంత్ర్యోద్యమానికీ హానికరం అయినట్లుగా సోవియట్ రష్యన్ ప్రభుత్వం మన రాజకీయాలపై నెరపుతున్న ప్రాబల్యం యీ రెండు సంగతులకూ వున్న సంబంధంతో, కమ్యూనిస్టులు త్రివర్ణపతాకాన్ని పదలివేసి 'ఎర్రజండా' అవలంభించడం అన్న విషయాన్ని సమన్వయిస్తే, ఇలాగ చెయ్యడం జాతీయ సమైక్యతలో చీలికలు కలుగజెయ్యాలని కమ్యూనిస్టుపార్టీ ప్రయోగించిన మాయోపాయమనీ, మన జాతీయ చైతన్యాన్ని జాతీయ కాంగ్రెస్ పట్ల భక్తి గౌరవాలనూ విధ్వంసంచేసి, మనని సోవియట్ రష్యా రాజకీయ భావాల కొంగునకు ముడి గట్టాలనీ, కమ్యూనిస్టులు ప్రయోగించిన మాయోపాయాలలో యిది ఒక భాగం అనీ...యీనాడు మనం స్పష్టంగా గ్రహించ వచ్చును.

"ఎర్రజండా" కమ్యూనిస్టుపార్టీ పతాకం. దానిని మన వర్గ సంస్థలు అనుసరించ వచ్చునంటే, కమ్యూనిస్టు పార్టీలోని ముఖ్యం

కాని పిచ్చిభావాలనూ, జాతీయ వ్యతిరేక దుర్భిమానాలనూ; యితర పార్టీ పురభిమానాలనూ, బృహ్లగొట్టకుంటే, ఆపార్టీని దాని ఆదర్శ ప్రాతిపదికలను తాము ఫిరంచవచ్చునే తప్పుభావం ప్రజానీకంలో కలుగవచ్చు.

కమ్యూనిస్టుపార్టీ చెప్తున్నట్టు, "ఎర్రజండా" అంతర్జాతీయ చిహ్నం మన అంతర్జాతీయ సానుభూతిని మనజాతీయపట్ల మన కున్న భక్తి గౌరవాలకు ప్రతికూలంగా కొల్లగొట్టే ప్రమాదమున్నది. ఈ అంతర్జాతీయ చిహ్నంపట్ల మనం గౌరవాన్ని చూపినా, ఆలాంటి ప్రమాదం రావచ్చును

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ గీతానికి వేరైన జాతీయ గీతాన్ని, అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీకి, దానికాళ్లకు చిహ్నమైన "ఎర్రజండా"కు వేరైన జాత్యభిమాన పతాకాన్ని అవలంబించిం సోవియట్ రిప్యా ఆ విధంగా తన జాతీయతకు ప్రాధాన్యము ఇచ్చింది; తన జాతి దృష్టిని వారి జాతీయ నిధుల మీదకు కేంద్రీకరించడేసింది.

అదే విధంగా భారత ప్రజానీకం తమ దృష్టిని జాతీయనిధుల మీదనే ముఖ్యంగా వుంచుకొనడం విధి

భారత జాతీయత పట్లా, సమైక్య జాతీయ నాయకత్వం పట్లా, భక్తి గౌరవాలను ప్రదర్శించడమును సూచించే గుర్తు వారి జాతీయ పతాకం: దానినే వారు అవలంబించాలి *

అందుచేతనే, రైతులూ, వారిశ్రామికులూ, "ఎర్రజండా"ను పడిలిపేసి, జాతీయ పతాకాన్ని అవలంబించాలని ఆచార్య రంగా సలహా యిచ్చారు.

---

* ఇచ్చట జ్ఞప్తియందుంచుకోవలసిన విషయం ఒకటి: దక్షిణ భారతి కార్మికుల కోసం తన ప్రాణాలను బలియిచ్చిన యస్. జి. రామస్వామి మురిజాలాల్ నాయకత్వంలో కోయంబత్తూరు క్రేడ్ యూనియనులూ, సర్దార్ పటేల్, జి నందా, యిద్దరి నాయకత్వంలో అహమ్మదాబాద్ కార్మికుల క్రేడ్ యూనియన్, ఆంధ్రనండీ జాతీయ పతాకాన్నే అనుసరించాయి; వారు 'ఎర్రజండా'ను అవలంబించ నిరాకరించారు 1942 - 44 లలోని జాతీయ పరీక్షకు క్రేడ్ యూనియన్‌లు సమర్పించిన నివేదన భాగానికి వీరిదే అగ్రతాంబూలం!

రాజకీయాలలో మన మాతృ సంస్థ కాంగ్రెస్; దాని రాజకీయముల పట్లా, దాని పోరాటముల పట్లా, మనకున్న పూర్ణంగా గ్రహించి, ఆపూర్ణ దృష్ట్యా మనవర్గ సంస్థలను నిర్మించుకొని వాటిని నడిపించి, మన కష్టనిష్టూరముల నుండి విముక్తి పొందడానికి, ఇంతకంటె అధిక్రశేయస్సు సందడానికి పోరాటములను సాగించాలి యిలా సాగించేటప్పుడు మన అనుభవాలను దృష్టిలో నుంచుకోవాలి.

అంటే రైతులు సమైక్య జాతీయ రంగానికి యే విధంగానూ దెబ్బ తగలకుండా, ఆ సమైక్య జాతీయ రంగాన్ని చిత్రించడంలో, పోషించడంలో, ఉపయోగించడంలో, కాంగ్రెసు నిర్వహిస్తున్న ప్రముఖ రాజకీయ పాత్రకు భంగంరాకుండా మాట్లాడుతూ, సముచిత మైన నిరోధములతో తక్షణావసరముల కోసం మాత్రం ఆందోళన చెయ్యాలి చర్యలను సాగించాలి.

ఈ విధమైన నిరోధాలతో వారు కృషి చేస్తే జాతీయాశయముల పురోభివృద్ధి నిశ్చయంగా వుంటుంది. అవిధంగా కార్మికప్రజా శ్రేష్ట జీవులూ చేటికంటే అధికంగా రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కొద్దికాలంలోనే సంపాదించుకోడానికి సాధ్యమౌతుంది

అందుచేత రైతుకూలీ ప్రజారాజ్య స్థాపన కూడా సాధ్యమౌతుంది.

అయిదు సంవత్సరాల యుద్ధకాలంలో రైతుకూలీ వర్గ సంస్థలు తప్పని సరిగా అనుసరించిన విధానంతో యీ విధానం ఎలాసరిపోయి వుంటుందో మనం చూశాం.

* * *

విప్లవ వ్యతిరేక ధోరణిలో తన విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ సాగిస్తున్న నాజైనా ఆతిధైర్యంగా పారిశ్రామిక సమ్మెలను సాగించ లేక పోయింది. ఇందుకు మొదటి కారణం భారత రక్షణ చట్టంపేరిట అధికార రీత్యా ప్రవేశ పెట్టబడిన దమననీతి క్రేడ్ యూనియన్ నాయకులను, అందులో సభ్యులుగా నున్న కార్మికులను, భయపడ్డ పట్టు చేసింది. రెండో కారణం పారిశ్రామిక రంగంలో శాంతిగా నుండేటట్లు చూడటం కోసం కార్మికుల కోరికలను, వారికా వాటిని సగం చెప్తుండగానే, ప్రభుత్వంఅమోదించేది. మూడో కారణంభారత్

కూలీ వర్గంలో అనేకమంది తక్షణావసరాలు తృప్తి పొందగానే, కమ్యూనిస్టులను అనుసరించి, సమ్మెలను సాగించి జైళ్లలోకి వెళ్లేటందుకు తయారుగా లేరు.

అందుచేతనే, కొని వందల మంది వారి పక్షయులనో జైలులో వుంచి కార్మిక రంగంలో శాంతిని ప్రభుత్వం కాపాడుకోగలిగింది.

ఇక రాయిస్టులూ, కమ్యూనిస్టులూ, యుద్ధానుకూల ధోరణిని ప్రారంభించిన నాటినుండీ అడగ నక్కరలేదు ప్రభుత్వానికి సమ్మెల భయం లవలేశం కూడా లేక పోయింది. ప్రభుత్వం, కార్మిక, పారిశ్రామిక వర్గాలు ఒక సమిష్టి కుటుంబం లాగా చక్కగా, సుఖంగా కాలక్షేపం చేస్తున్నాయి.

కార్మికరంగంలోని శాంతియుత పరిస్థితులను కమ్యూనిస్టులు యీవిధంగా వ్యాఖ్యానిస్తారు; "ప్రభుత్వ యుద్ధ యత్నాలు కష్టజీవులందరికీ పనికివచ్చే విషయం ప్రాముఖ్యమూ, తక్షణావసరం వున్న విషయంకూడాను. అందుచేత, వ్యవసాయిక, కార్మిక రంగాలలో రైతులూ, కార్మికులూ తమతమ దైనిక కష్టనిష్టూరాలను నివారించుకోడానికికూడా, సమ్మెలు చెయ్యకూడదు. దేశీయరంగంలో కష్టజీవులు శాంతిగీతాలనే ఆలాపించాలి" అని.

అయితే, భారతజీవితానికి, భారత ప్రజానీకానికి, స్వరాజ్యం సంపాదించడం అన్నిటికంటే అధికమైన ప్రాముఖ్యతవున్న విషయం; అన్నిటికంటే సత్వరంగా కావలసిన అవసరం అన్నిటికన్నా ప్రియమైనదికూడాను.

అందుచేత మా సూచన

జాతీయ విప్లవ సమరాన్ని బలపరచడానికే కాకుండా అది యే విధంగానూ బలహీనమైపోకుండా చూడడానికి కూడా, రైతు కూలీ వర్గాల తక్షణవర్గ ప్రయోజనాలకోసం మార్క్సిజం, సత్యాగ్రహం, సమ్మెలు అనే ఆయుధాలను వుపయోగించడానికి రైతులూ, కార్మికులూ సంసిద్ధులై యుండాలి.

— — —

రైతాంగ సమైక్యత

11

ఇక, రైతులలోని విచ్ఛిన్నకాల సమస్యలను పరిశీలిద్దాం.

1988 లో సమాజకేళ్లమైన తెలుగు రైతు మహాసభలో భారత కమ్యూనిస్టులు మార్క్సూ లెనిన్ చెప్పిన విభజనోపాయ సిద్ధాంతాన్ని చిలక పలుకులలాగ వల్లెవేయడానికి ప్రారంభించాము. అయితే, రైతాంగానికి ఆగర్భశత్రువులైన జమీందారులమీదా, పాలకులమీదా విజయవంతంగా పోరాటం సాగించాలంటే రైతాంగాన్ని బీద మధ్య, ధనిక వర్గాలుగా విభజిస్తే లాభంలేదు, రైతాంగపు సమైక్యతను రక్షించాలని, కొద్దిగాలంలోనే గ్రహించారు.

అసలు జరిగిన విషయం యిది:

రైతు వుద్యమాన్ని స్థాపించి, పెంచి, తీర్చిదిద్ది, అనంతమైన అనుభవాన్ని సంపాదించిన ఆచార్యరంగా మిడిలైన రైతు నాయకులు సమైక్య రైతు రంగాన్ని ఏర్పరచి బలపరచడానికి చేసిన ప్రయత్నాలు సమంజసములని అందుకు కమ్యూనిస్టులు గ్రహించలేక పోయారు

సరే, కమ్యూనిస్టు సోదరులు చేస్తున్న పనులకు తగిన ఫలితాన్ని అందుకు తగిన భంగపాటును, వారే పొందుతారని, రైతు నాయకులు వారిని యేవిధంగానూ ఆపబోలేదు.

కమ్యూనిస్టుల ఒత్తిడివల్ల తెలుగు రైతు కాంగ్రెస్ నియమావళిలో ఆ సంస్థ ముఖ్యంగా బీద, మధ్య తరగతుల సౌభాగ్యంకోసం కృషి చేస్తుందనే నియమాన్ని చేర్చారు.

కాని, ఆ మరు సంవత్సరం, పాపం, యీ కమ్యూనిస్టులు రైతు సంస్థలో సభ్యులను చేర్పించడానికి గ్రామాలలోకి వెళ్ళేసరికి ఆ బీద, మధ్య తరగతి రైతులే తమ సమైక్య రైతు రంగాన్ని బీదా, గొప్పా అనే విభేదాలతో విభజించే కమ్యూనిస్టులపట్ల తీవ్రమైన అసమ్మతినీ, ప్రతికూలతనూ ప్రదర్శించారు: వారిని దుయ్యబట్టుకున్నారు.

అందుచేత లెనిన్ చెప్పిన విభజనోపాయపు వాసనవేస్తున్న యీ నియమాన్ని రైతుకాంగ్రెస్ మలివెయ్యాలని కమ్యూనిస్టులే

మొదట్లో ఉండరపడ్డాయి రైతుకాంగ్రెస్ నాయకులుకూడా ఆనందంతో అందుకు అంగీకరించారు.

సమైక్యరంగ నిర్మాణానికి, దాని పరిపోషణకి, దానిని బలీయంగా చెయ్యడానికి, ఉన్న ఆవశ్యకత ప్రాముఖ్యం, జాతీయ రంగంలోకన్నా, గ్రామీణరంగంలోనే అధికం జాతీయ విప్లవ భారాన్ని భరించే రెండు స్తంభములు రైతుకూలీ రంగములు అందుచేతనే మన జాతీయ స్వాతంత్ర్యాన్ని ఆకాంక్షించేవారెవరూ లెనిన్ బోధించిన కర్షక పిభజనోపాయాన్ని ఆ యా రంగాలలో ప్రవేశపెట్టడానికి అంగీకరించరు.

రైతు ప్రజానీకాన్ని రైతు సంస్థలలో సభ్యులుగా చేర్చడం వాని కనీసపు కోర్కెలను మాత్రాలుగా నిర్ణయం చేసి ప్రకటించడం సమావేశాలలో వ్యక్తిగతంగానూ, సమిష్టిగానూ ప్రచారంచేసి రైతాంగంలోని చైతన్యాన్ని మేల్కొల్పడం యిదీ రైతుసమైక్య రంగానికి కూర్చడం చేసే విధానం మొట్టమొదట యీఆధారం లేకుండాఅనేక రైతు సత్యాగ్రహోద్యమాలను కొందరు వంశంగా కొనసాగించిన రైతు నాయకులు కూడా వ్యష్టి ప్రయోజనాలతో వర్గ సమరాన్ని ప్రారంభించడానికి జంకుతారు.

అనేక సార్లు రైతునాయకులు చేసే అన్ని ప్రయత్నాలకూ కూడా భంగకుండా పుంజీవారు కొంతమంది ధనిక రైతులూ, కొందరు సమయాను కూలంగా ప్రవర్తించే రైతులూను, వారు భూస్వాములతో కలిసి పోయేవారు, లేదా వారియెడల నున్నభక్తి ప్రమాణాలను త్రెంచుకోడానికి నిరాకరించే వారు

అయితే రైతు నాయకులు ధనిక రైతులను తమ పక్షంలోకి తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా చేసే ప్రయత్నాలు నిష్ఫలమైనా మిగిలిన రైతుల నైతిక ధృతిని నూరింతలు చేసేవి.

రైతు వర్గానికి వ్యతిరేకంగా వుపయోగించడానికి కమ్యూనిస్టులు చాచిన అన్ని అస్త్రాలలోనూ లెనిన్ స్టాలిన్‌లు చాలా కాలం క్రిందట ఉపదేశించిన యీ విభజనోపాయం నాగాస్త్రం.

కాని యీవుపాయాన్ని రైతు లనుసరిస్తే యే రైతు సత్యాగ్రహోద్యమంలోనూ వారు విజయాన్ని పొందలేరు.

ఈ నాడే తక్షణమే రైతులను విభజించడం అనీ ఎప్పుడైనా సరే అతిబీద రైతులను యింకా అధికంగా విప్లవోద్యమంలోకి తీసుకొని వలసిన అవసరాన్ని నొక్కి చెప్పడానికే యీ విధంగా చెప్తున్నామనీ, కమ్యూనిస్టులు అనవచ్చును.

వారు చేప్పినదే నిజమైతే యీనాడు ధనిక మధ్యమ రైతులు వారి స్వలాభం కోసం మాత్రమే రైతు సంస్థలలో మున్నారని చెప్పి ఇవిధంగా సంస్థను వాడు కొల్లగొడుతున్నారనే సూచనను అందియ్యవలసిన అవసరంలేదే!

కమ్యూనిస్టుల వంటి వారెవరైనా సరే, యీ విధంగా అతి ప్రమాదకరమైన మార్గాలలో రైతులపట్ల వ్యతిరేకంగా కమ్యూనిస్టు తంత్రాలను ఉపయోగిస్తూ, యీనాడే అభివృద్ధినంది ఒక నిర్దిష్ట స్వరూపాన్ని పొందుతున్న వలస రాజ్యాల రైతు వర్గాన్ని కల్పించ రైతుల పురోభివృద్ధికి హానికరం ప్రత్యేక వర్గ సంస్థలనూ, వర్గ ఆశయములనూ కలిగిన ఒక బలీయమైన ఆత్మ చైతన్యమున్న వర్గంగా ఆది అభివృద్ధి నందలేదు.

అందుచేత, రైతులు కమ్యూనిస్టుల విభజనలో పాయానికి లోంగి పోకూడదు

అంతేకాదు రైతురంగంలోకి ఆన్నిశ్రేణుల, అన్నిపక్షాల సమైక్యత కోసం ప్రయత్నించడం, ప్రపంచ ధనిక వాదానికి వ్యతిరేకంగా సాగించబడుతున్న సమరంలో రైతు వర్గం ఒక అత్యంత శక్తివంతమైన, విప్లవ దాయకమైన, తిరుగులేని ఆయుధంగా నుండునట్లుగా దానిని నిర్మించడం, ప్రతి నిష్కళంకమైన రైతుకి, రైతు రక్షక యోధునికి విధి.

జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించడం రైతుల మొదటి లక్ష్యం మాత్రమే; ప్రపంచ ధనిక వాదంతో, వలస రాజ్యాల ధనిక వాదంతో, ప్రపంచంలో వివిధ దేశాలలో దాని కున్న బజార్లతో, వాటి సమానంగా లేని మారకం విధానంతో, పోరాటానికి యిది విఘ్నేశ్వర పూజ మాత్రమే!

పారి శ్రామిక వాదుల కోళాగారాలలోకీ, వర్తకుల కోళాగారాలలోకీ, నాగరికుల కోళాగారాలలోకీ ప్రవహించి పోతున్న ప్రపంచ కర్షకుల అధికోత్పత్తి ప్రవాహాన్ని సంకుచిత పరచడం,

సంపూర్ణంగా నిరోధించడం, ప్రపంచ సంపదను యింకా అధికంగా తామే సమకూర్చుకోవడం, యిదేస్థి రైతులు తమ సమైక్యరంగాన్ని సక్రమంగా నిర్మించుకోవడం మీద ఆధారపడి వున్నాయి.

రైతులు కమ్యూనిస్టు సంకెళ్లలకు లోబడిపోయి, విభజించబడుటకూ తుదకు విలయించబడుటకూ అంగీకరిస్తే—

సనిక చాదానికీ, చాని అనుసరులకూ, రొట్టెలగొట్టే చాదవలకూ వ్యతిరేకంగా వారు లేకు పోరాటాన్ని సాగించలేరు. అందువల్ల, బలసంపన్న ధనిక వర్గం రైతు శ్రేణుల నుండి కొన్ని భాగాలను తన మిత్రులుగా సంపాదించుకో గలదు. అదే విధంగా కూలీవర్గం కూడా రైతు శ్రేణులనుండి కొన్ని భాగాలను "మిత్రులు"గా కలిగించివేసి, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో కూలీ వర్గ నియంతృత్వాన్ని స్థాపించుకో వచ్చును

నాగరిక బర్గాలూ, పారిశ్రామిక, వర్తక వర్గాలూ యింత కంటే మంచి పాఠాలను నవసరించాయి. మేము రకం చట్టాలను అధికంగా పండించడం కోసం రైతులను యింకా అధికంగా కష్టపడి పనిచేయ్యమని ఒత్తిడి చేస్తారు. అవిధంగా, తారతమ్యం లేకుండా గాని, రోజురోజుకూ అభివృద్ధి పందుతున్న "అధిక విలువ"ను వుత్పత్తి చెయ్యమంటారు. రాజకీయ రంగంలో సైతే సేమి, ఆర్థిక రంగంలో సైతేసేమి, తమ ప్రత్యేక లాభాలకోసం రైతులకు నిజమైన పురోగమనం లేకుండా చేస్తారు.

రష్యాలో కర్షకులు లెనినో స్టాలిన్ల మాయోపాయాలకు లోబడిపోయి తమ వర్గాన్ని విభజించ నిచ్చుటకు అంగీకరించుటచేతనే అసాడు వారి నాయకత్వం పోయింది. యీ నాడు ప్రభుత్వంలో, యే స్థానంలేదు; సంఘంలో నీచాతి నీచమైన స్థానాన్ని మాత్రమే ఆక్రమించ గలిగాడు!

పాపం, వారి స్థితి అంత నీచంగా వుంది.

లేపటి స్వతంత్ర భారత వర్షంలో...

యుద్ధకాలంలో భారత రైతాంగాన్ని నేవించడానికీ, వ్యవసాయకోత్పత్తికి అధిక ధరలను ఆశించి, జాతీయ ధాన్య సంగ్రహాలను (రిజర్వ్) యితర వ్యవసాయకోత్పత్తి సంగ్రహాలను (రిజర్వులను అంటే నిలువ కొట్లను) జాతీయ ప్రభుత్వం స్థాపించాలి.

అంతేకాదు: యుద్ధసమయాలలో రైతులు ఉపయోగించడానికి సముచితమైన రీతిలో, అత్యధిక పరిమాణంలో, నిర్ణీత విధానంలో, సహకార ప్రాతిపదికమీద ధాన్యాగారాలను, ధాన్య సమీకరణ గృహాలను నిర్మించి సాగించాలి.

ఈవిధంగా నిర్వహించేటట్లు జాతీయ ప్రభుత్వాన్ని ప్రోత్సహించడానికి తగినట్లు రైతులు తమ రాజకీయ శక్తినీ సమైక్యతనూ, సాయకత్వాన్నీ యిప్పటికన్నా అధికంగా అభివృద్ధి చేసుకోవాలంటే, సమైక్య రైతురంగం అవసరం.

రైతుమీద అభిమానమున్న ఏ దేశంలోనైనా భారత స్వతంత్ర ప్రభుత్వం యేర్పడ్డాక, అదికూడా యిప్పటివలె యితర రైతు దేశాలలో కలసి అంతర్జాతీయ సహకార ప్రాతిపదికమీద పంటలు పండించడానికి తగిన నిర్ణీత విధానాన్నీ, పండించిన పంటలు అమ్మడానికీ వ్యవసాయోత్పత్తిని ఉపయోగించడానికీ, ఆన్నదేశాలలో విస్తృతమైన విధానాలను ప్రారంభించవచ్చును.

భారత ఐక్యరాజ్యాలని, విదేశాలలోనూ, వ్యవసాయంలో పాల్గొనే కార్మికులు ఎర్పాటు చేసి ప్రపంచంలో రైతుల వ్యవసాయోత్పత్తికి తగినంత ప్రోత్సాహం కల్పించవచ్చు. యితరవర్గాల వారు యెంత అధికంగా ఆదాయాన్ని సంపాదిస్తే అంత అధికంగా సాంఘిక సౌకర్యాలను పొందుతున్నారో, అసాధు యీ విధానాలను ప్రారంభించినవాడు రైతులుకూడా అంత అధికంగా ఆదాయాన్ని సంపాదించగలరు; అంత అధికంగానే సాంఘిక సౌకర్యాలను పొందగలరు.

కాని, యిలా జరగాలంటే నేడు రైతురంగంలో సమైక్యత వుండడం అవసరం: తప్పనిసరియైన మొదటి షరతు.

అయితే, ధనికరైతులు బీద, మధ్య రైతులను కొల్లగొట్టాలని కాదు నా ఉద్దేశం: మేము, గైర్‌హాజరు భూస్వామ్య విధానం" (Absentee land-lordism) వుండాలని వాదించడంలేదు.

రైతుయొక్క కాలు హక్కులు నిర్ణయించడానికి, కొల్లగొట్టు కొనే విధానాన్ని నివారించడానికి కానవాలను ప్రభుత్వం అవశ్యం తయారుచేయ్యాలనే మా వాదన. ధనికరైతుల కబంధహస్తాలలోనున్న చిన్నరైతులను సంరక్షించడం చాలా ముఖ్యమనే మా వాదన.

రైతు శ్రేయస్సునే దృష్టిలో నుంచుకొని ఆర్థిక శాస్త్రవేత్తలు నిర్ణయించిన భూమికంటే అధికంగాని నేప్యపు భూములు వున్న మధ్య తరగతి రైతు, పంటల నిర్ణీత విధానం గురించి భూసారం క్షీణించడం గురించి, ఎరువుల గురించి, అప్పుకంటే సహకార విధానం గురించీ, వున్న జాతీయ కాలం ఎంత అతిక్రమించి నంత కాలం, నిరాటంకంగా తన భూములను రైతు స్వేచ్ఛం చేసుకొన వచ్చును

సమిష్టి వ్యవసాయం లోకి రావడం గాని, రాకుండుట గాని, ఆతని సంపూర్ణ ఇష్టాయిష్టాలమీదనే జరగాలి అంటే, సమిష్టి వ్యవసాయంలోకి ప్రవేశం స్వచ్ఛందంగా వుండాలన్న మాట.

ఇక భూములున్న వారైనా సరే, లేనివారైనా సరే; బీద రైతుల గూర్చి ప్రభుత్వం తనకిష్టమొచ్చినట్లు చట్టాలద్వారా చేయ్యడం అంత అధిక ప్రసంగమన్నను చేసేటట్టు చూచే బాధ్యత జాతీయ వాదులదీ, సామ్యవాదులదీని సేద్యంలేని భూములను అన్నిటినీ వీలు సమిష్టి స్వవసాయానికి ప్రవేశపెట్టడం, పిలందరికీ స్వల్పకాలంలో సంపూర్ణమైన వృత్తికీ, ఆదాయమునకూ, పోషణకు హామీ ఉండేటట్లు చూడడం ప్రభుత్వం ధ్యేయం

భూములు లేని రైతుకు, వ్యవసాయ కార్మికుల సంఘాలను నిర్మించడం రైతు సమైక్య రంగానికి అనుగుణంగా వుంటుంది. ఇలాంటి సంఘాలు భూయాజమాన్యపు రైతుల పట్ల భూములు లేని రైతుల కున్న కష్ట నష్టాలను తగుపిధంగా ప్రకటిస్తాయి. వాటివాటితగాయి డాలనుసాధించుకోవడానికీ. సహకారాలను కుదుర్చడానికి ప్రతికేంద్రంలోనూ, "సామరస్య సంఘాలుంటాయి; పరస్పర సంబంధాలను కల్పించే సంఘాలుంటాయి.

వ్యవసాయకోత్తి యొక్క కనీసపు ధరలను అనుసరించి, భూములు లేని రైతులకు కనీసం ఎంతలని నిర్ణయించడం స్వతంత్ర భారత దేశంలోని స్వతంత్ర ప్రభుత్వం పూచీ.

రైతు సమైక్యరంగ అవసరాన్ని సంపూర్ణంగా గ్రహించే కమ్యూనిస్టుల విభజనోపాయాన్ని రైతుకాంగ్రెసు ఎదుర్కొంటున్నది

ప్రావీణ్యం ఉన్న పారిశ్రామికులకూ, లేని పారిశ్రామికులకూ మధ్యను ఎనుమతి పరిశ్రమలు, దినుమతి పరిశ్రమల కార్మికుల మధ్యను

ప్రయోజనాలలో వ్యత్యాసం విరోధం వున్నాయి. అలాగే భూమి లున్న రైతు ప్రయోజనాలకూ భూమిలేని రైతు ప్రయోజనాలకూ మధ్య వ్యత్యాసం, విరోధం, వుండవచ్చు.

కాని మేము సూచించినట్లు, వారు అనుష్టిస్తున్నట్లు, వున్న పక్షాల సమైక్య రైతు రంగానికి యీ విరోధాలు యేవిధంగానూ హానికరంకావు. అయా తరగతుల సమైక్య రంగానికి భంగంరాకుండా ఆ విరోధాలను వారితో వారు సామరస్యంతో పరిష్కరించుకో వచ్చును. అందుచేత రైతు సంఘాలన్నీ వినియోగించి, ఐకమత్యంతో జాతీయ శ్రేణులలోనూ, రైతు శ్రేణులలోనూ, సమైక్య రంగాన్ని నిర్మించడం రైతు వర్గ యోధులందరికీ విధి అని మా హెచ్చరిక!

ఇంకోసంగతి...

అఖిల భారత రైతు రంగాన్ని సేవించడానికి, అన్నికేంద్రాల లోనూ ఐనిచేయ్యడానికీ. సక్రమ శిక్షణ పడసిన, సుబోధితులైన స్వచ్ఛంద భట సంమూహ యీనాడు ఎంతో అవసరం

కొల్లగొట్టే వర్గాల అన్యాయమైన, కాసేనబద్ధంకాని, దమన నీతిని, సాంఘిక దౌర్జన్యాన్ని, అరికట్టడానికి మా ప్రేమికులు వీరు.

కమ్యూనిస్టులూ, యితర రైతు వ్యతిరేకశక్తులూ చేసే విధ్వంసక చర్యలను, దండగాలను, అరికట్టడానికి వీరు ముఖ్యంగా అవసరం

ప్రతి గ్రామరైతు సంఘానికీ ఒక గ్రామరైతు సేవకసంఘం ఉండాలి. వాటిలో వ్యాయామ సంఘాలను నిర్మించి ఒలింపిక్ ఆటలను, పందెములను ప్రోత్సహించాలి: పల్లెటూరి ఆటలను (Rural-sports) ని అభివృద్ధిచేయ్యాలి. రైతుసంస్థలలాగే గ్రామ తాలీమ్ ఖానాలను, గ్రామ స్వచ్ఛంద సేవక సంఘాలను జిల్లావారీగా రాష్ట్రీయ సంబంధాలపైన ఏర్పడాలి. తుదకు ఒక "అఖిలభారత సలహాసంఘం" వుండాలి జాతీయ కాంగ్రెస్ స్థాపించే స్వచ్ఛంద సేవక సంఘాలతో యివి సంబంధం వుంచుకొనేటట్లు యేర్పాటు చేయవచ్చును.

ఒక విషయాన్నిమాత్రం సర్వకాల సర్వావస్థలలోనూ మనం జ్ఞాపకం వుంచుకోవాలి: రైతులు పరాకు చిత్తగించి, నిద్రించకూడదు.

కైతులు మేల్కొని జాగ్రత్తపడి సంపూర్ణస్వర్గ చైతన్యాన్ని పొందిన సంస్థలను, స్వచ్ఛంద సేవకసంఘాలను, నిర్మించు కోసాగితే, ఆవాడు రష్యాలో జరిగినట్లే యీవాడు యిస్పటికూడా, సిరాటం కంటా, నిస్సంశయంగా, జరుగుతుంది

కైతాంగానికి యిదే ఈ హెచ్చరిక!

సమీక్ష

12

ఇంతవరకూ భారత కమ్యూనిస్టుల, యితర దేశాల కమ్యూనిస్టుల సిద్ధాంతాలను, ప్రవచనాలను, మూలసూత్రాలను, విమర్శనాత్మకంగా పరిశీలించాం: వారి ఆచారాలకూ, చర్యలకూ, "కారణం యిది, కార్యం యిది" అని సంబంధాన్ని నిరూపించుటకు యత్నించాం.

ఇక, యిచ్చట పరిశీలనా ఫలితాలలోని ప్రముఖ పంక్తులను మరొకమారు వుద్ఘాటిస్తున్నాం.

కమ్యూనిస్టుల చేతులలో కీలుబొమ్మగా తయారయిన "కిసాన్ సభ" కైతుల సత్యమైన ప్రయోజనాలకు, వారి శ్రేయస్సునకు, వారి పురోగమనానికి, వుపకరించదనీ, వారికి ప్రాతినిధ్యం వహించదనీ, నిస్సందేహమే!

అంతేకాదు: "జాతీయ దాస్య శృంఖలాల విముక్తికి విద్రోహం" అని అనుటకు "కిసాన్ సభ" పర్యాయపదం అయిపోయింది

1942 ఆగస్టులో ప్రభుత్వం కాంగ్రెస్‌పై రెండవ దాడులను జరపడానికి ముందు సాండీగా భావి విధానాన్ని సూచిస్తూ, నిప్రసిద్ధమైన "పకల్ సర్క్యులర్" (Puckle Circular)ని జారీ చేసింది. అందులో "కిసాన్ సభ"ను యుద్ధానుకూలమైన మిత్ర

సంఘాల పట్టికలో చేర్చింది. ఆలాంటి "కిసాన్ సభ" తమదేనని చెప్పుకోడానికి గాని, దానినా విధంగా నిర్మించి ప్రపంచం ముందు ప్రదర్శించడానికిగాని సిగ్గూలజ్జా వదలివేశారు కమ్యూనిస్టులు.

అంతేకాదు; భారతి రైతాంగాన్ని జాతీయ సమరంనుండి వేరుపాచ్మనీ, "విద్రోహులు"లైన జాతీయ రైతులను ఏకాకులుగా చెయ్యవలసి ప్రేరేపించి అవిధంగా రైతుసంస్థలలో తమకు ప్రతికూలంగా నున్నవారిని యావిధంగా పోలీస్ లాకిలకూ, తుపాకి గుండ్లకూ, కాంగారానికి, దొరచేసి బలియిచ్చేటంత హీనస్థితికి వచ్చింది కిసాన్ సభా కమ్యూనిస్టుపార్టీ.

ఏసంస్థ అయినా యింతకంటె నీచానికి పాల్పడి...యింత కంటె అధికంగా తన్ను తానే నికృష్టపరచుకోగలదా?

ఇటువంటి తెగువరయిన "కిసాన్ సభ"తో ఎవరైనా సంబంధం వుంచుకుంటారా?

అందుచేతనే కాంగ్రెస్ ప్రియులైన రైతుసేవకులు యీసంస్థతో సంబంధాలను త్రెంచుకున్నారు; యీ పేరును వదలి వేశారు. నూటికి నూరుపాళ్లు నిజమైన జాతీయతవున్న ఆకాశపూరితమైన "కిసాన్ కాంగ్రెస్" (రైతు కాంగ్రెస్) అన్న పేరును ఎంచుకున్నారు.

భారత జాతి సమరానికి విప్లవోద్రేకానికి ఆత్మార్పణకు వెలిగి పోతున్న గుర్తు మన జాతీయ కాంగ్రెస్. ఆనుమా సంస్థ పట్లా దాని జాతీయాశయాల పట్లా రైతుల భక్తిగౌరవాలకు ప్రమాణం యీ పేరు.

ఆత్మ శక్తినిచ్చే ఆపేరులోనే రైతు సంస్థ మొదటి సమావేశం లక్నోలో జరిగింది.

రెండవ సమావేశంలో అధ్యక్షులైన ఆచార్య రంగా, అధ్యక్ష పీఠంనుండి జాతీయ కాంగ్రెసుకి భక్తి గౌరవాలను ప్రదర్శించమనీ, జోహార్లను అర్పించమనీ విశాల భారత రైతాంగాన్ని ముక్తకంఠంతో ఉద్బోధించారు.

ఫైజ్‌పూర్‌లో సమావేశమైన 'కిసాన్ కాంగ్రెసు' అధ్యక్ష పీఠంనుండి వారి మహోత్కుడు మొదటి రైతు, రాజనీతికి విశారదుడనీ రైతు వుద్యమ మహాసౌధానికి మొదటి శిల్పి అనీ వుద్ఘాటించి జేజేలు పెట్టారు.

నూటికి నూరుపాళ్లు నిజమైన రైతు పక్షపు యోధులు, భారత జాతీయ స్వాతంత్ర్యాశయముల పట్ల నిండు విశ్వాసం వున్నవారు, భారత జాతీయతకు అగ్నిపరీక్షా దినాలలో (అంటే 1942 నుండి1945 వరకూ) భక్తి గౌరవాలతో జాతీయతకు జోహార్లను అర్పించినవారు, భారతజాతీయాశయాలలో ఉన్నతస్థానాలలోనే వర్తించుటట్లు రైతాంగాన్ని ప్రోత్సహించిన వారు రైతుకూలీ ప్రజారాజ్యస్థాపనా ప్రతిపదిక మీద విశ్వాసాన్నుంచి, యీ పారిశ్రామిక వర్గాలు యూనిటీలో యే వొక్క వర్గంయొక్క నియంతృత్వాన్నైనా సరే; ప్రతి ఘటించే వారు; వీరందరూ యికమీదు తాము "కిసాన్ సభా" వాదుల మని చెప్పుకోరు; సగర్వంగా "కిసాన్ కాంగ్రెస్" (రైతు కాంగ్రెస్) వాదులనుని చెప్పుకుంటారు.

1942లో అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ విశ్వరూపానికి యీ ఆరు దక్షిణ భారత రైతు సంస్థలూ మూల విరాట్టు అనడం చాలా ముదావహం.

నేటి వరకూ రైతు రంగంలో కమ్యూనిస్టులు చేసిన మోసాలను విద్రోహాలను దుశ్చేష్టలనుపరిశీలించడం చేత, రైతురంగంలోనూ రైతు కాంగ్రెసులోనూ కమ్యూనిస్టులకు తావులేదన్న సంగతి; అటు రైతు అభిమానమున్న జాతీయ వాదులకేకాదు, యిటుజాతీయాభిమానులైన రైతులకేకాదు, సర్వప్రపంచానికి నుప్పటట్టయిపోయిందని మా దృఢ విశ్వాసం,

కమ్యూనిస్టు ముఖులుమార్క్స్-మార్క్స్, లెనిన్, స్టాలిన్లు చెప్పిన కర్షక వ్యతిరేక భావాలను పరోక్షంగానైనా, బహిరంగంగానైనా అభినందించని పూజించని కమ్యూనిస్టు కూలీవర్గనియంతృత్వాన్ని ఆశించి, దానిగురించి అవ్యక్తమైన మధురస్వప్నాలను కనని కమ్యూనిస్టు లేరనే మా నిశ్చితాభిప్రాయం!

ఇదే రైతు నాయకుల విషాదానుభవాలకు నీతివాక్యం!

మార్క్స్ చెప్పిన "భగవద్గీత" మా దానిమీద మార్క్స్ శిష్య ప్రశిష్యకోటి వ్రాసిన సూత్రాలనూ భాష్యాలనూ విశ్వసించే కమ్యూనిస్టులు, నేడు ద్వందవుల మధ్యనిలబడి వున్నారు.

భారత కమ్యూనిస్టుకు...

ఒకప్రక్క ప్రపంచానికి సేవానంకేత మిస్తున్న మాతృభూమి భారతవర్షం, దాసిజాతీయతా, దాని జాతీయాశయాలు, దాని వైతాంగం శ్రేయస్సూను!

మరొకప్రక్క ప్రపంచాన్ని కొల్లగొడుతున్న "పితృదేశం" సోవియట్ రష్యా 1914 : విస్తృత . గాపించబడి అనుసరించబడు తున్న సోవియట్ రష్యాకి జాతీయతా, దాని జాతీయాశయాలు కూలీ వర్గ నియంత్రిత్వానికి

మూడ్రాక్టిస్ బిశేకాలలో చూపుచిరమైన భక్తిగౌరవాలను ప్రదర్శించడమే ప్రపంచ కమ్యూనిస్టు

ఈరెండు విముఖతలకు మధ్య ఏ మార్గమును నిర్ణయించుకొనలేకుండా వున్నాడు"

అతని భక్తిప్రమాణం ఒకే ఒక పార్టీకి కమ్యూనిస్టుపార్టీకి—

అతని పూజలు ఒకేఒక దేశానికి "పితృదేశం" సోవియట్ రష్యాకు—

అందు చేత "వైతుకాంగ్రెస్"లో అనుసరిస్థానంలేదని మేము ఘంటాపథంగా వ్యాఖ్యానించాం.

ఇక, జాతీయవాది, కాంగ్రెస్ అభిమాని, ఎటువంటి స్థానిక వైతు తన జాతీయులను జాతీయ నాయకత్వాన్ని జాతీయ కాంగ్రెస్‌నూ అనుసరిస్తాడు

దాని, అతిచిన్న ఆదేశాన్నికూడా శిరసా వహిస్తాడు—

కూలీవర్గానికి ఎంత ప్రాబల్యం ఎంత ప్రత్యేకత వున్నదో, తన వర్గానికికూడా అంత ప్రాబల్యం అంత ప్రత్యేకత, వున్నవని వుద్ఘాటిస్తాడు.

అతని పృథవిన్యాసం అది...

చేజిక్కిన స్వరాజ్య సామ్యవాద భారత సంఘంలో ప్రముఖ పరివాలక శక్తులలో ఒకటిగా నుండడానికి కూలీ వర్గానికి యెంత బలమైన హక్కు వున్నదో ఎట్లా వున్నదో తనవర్గానికీ అంత హక్కున్నదనీ ఆట్లాగే వున్నదనీ—

వైతాంగం యే వొక్క పారిశ్రామిక వర్గ నియంతృత్వం క్రింద బూర్జువా నియంతృత్వం సంగతి సామ్రాజ్యవాద నియం

తృత్వం సంగతి వేరుగా చెప్పనవసరంలేదు-పని చెయ్యడానికీ దాని చెప్పుచేతలలో వుండడానికీ...ఆంగీకరించడమనీ... అతని దృఢ విశ్వాసం!

బలసామ్రాజ్యపు సైతాంగం చేతిపనివారలూ సామ్యవాద నిర్మాణాన్ని మహోద్యోగంతో ప్రారంభించడానికి ముందు రాజకీయ సామ్రాజ్యవాదాన్ని, రెండింటినీకూడా ఓడించాలి.

ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని నాశనం చెయ్యాలంటే, ముందుగా, రాజకీయ సామ్రాజ్యవాదాన్ని పరాజయం పొందించడం గాని, కత్తెర పోనులలో పెట్టి నొక్కి పొట్టడంగాని జరగాలి.

అయితే, జాతీయాధిముక్తినీ జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించ సంసిద్ధరకూ సైతుల భూనికవాదాన్ని విప్లవాత్మకంగా పడగొట్టడానికి ముందింజ వెయ్యలేదు

భారతజేతల సైతు...వీరు కూడా మరచిపోలేని సంగతులు యివి...

* * *

ప్రపంచ సామ్రాజ్య వాదం ఉత్కృష్ట క్లిష్ట విషమ పరిస్థితులలో నున్నప్పుడు జాతీయ కాంగ్రెసు సామ్రాజ్య వాదానికి ప్రతికూలంగా చేసిన సమరాన్ని ప్రారంభించింది

బ్రిటిష్ ప్రభుత్వం భారతి జాతీయతమీది తన 'బిజిలీ' శక్తులను విసిరింది.

1905 విప్లవంలో రష్యాలో జాతీయతకు 'మెన్షెవిజం' ఎలా విద్రోహం ఆచరించిందో 1942 లో భారత జాతీయతకు కమ్యూనిస్టులు అలాగే విద్రోహం ఆచరించారు.

1870 - 72 లలో ఫ్రెంచి విప్లవంలో యిలాంటి పరిస్థితులే ఏర్పడ్డాయి. అప్పుడు మార్క్స్ ఏ విధానాన్ని అనుసరించాడో లెనిన్ వర్ణించాడు:

"కమ్యూన్‌కు కొన్ని నెలలు ముందునుండీకూడా," ప్రభుత్వాన్ని కూలద్రోసే ప్రయత్నం నిరాశలోని అవివేక కార్యమే అవుతుంది, అని మార్క్స్ పారిస్ కార్మికులను హెచ్చరిస్తూ వచ్చాడు;

---

* "రాష్ట్రం - విప్లవం" అనే పుస్తకంలో...

కాని, 1871 మార్చిలో కార్మికులు పోరాటంలోకి దిగకతప్పింది. వాడు విప్లవాన్ని ప్రారంభించారు.

కనబడుతున్న శకునాలు అనుకూలంగా లేకపోయినా మార్క్స్ ఆ యీ వర్గ విప్లవానికి సుస్వాగతం చెప్పాడు*

మార్క్స్ చాలా, తన పాండిత్యాన్ని అంతటినీ చూపిస్తూ 'యిది అకాల వుద్యమం' అనే ధోరణిలో పడిపోలేదు.

దీనిని 'స్వర్గంకోసం సంక్షోభింపచేయ్యటమే' అని వర్ణించాడు

అనాటి తిరుగు బాటులలో మితిలేని ప్రాముఖ్యతతో సున్నా చారిత్రాత్మకమైన ప్రయోగాన్ని మార్క్స్ లేవ ముందు చూచాడు.

ఒక ఒక్క కార్యక్రమాలూ ఒకకోటి చర్చలూ కన్న ప్రాముఖ్యాన్ని అనుభవంలోకి ఒక ముందడుగు యీ విప్లవం అని నిర్ధారణ చేశాడు.

నేటి భారత కమ్యూనిస్టులు శ్రామిక, కూలీ వర్గాలకు జాతీయ విప్లవంలో పాల్గొన వద్దని సూచించిన ధోరణి యిచ్చిన సందేశం, అవాడు "ఆయుధాలు చట్టుకోండా వుండబలసింది" అని 'ప్లెఖానోవ్' సూచించిన ధోరణికి తగిలిపోలే వున్నాయి

అయితే దేవుని దయవల్ల భారత ప్రజాస్వామిక కమ్యూనిస్టుల కూటమిని నమ్మి తమ జాతీయ సమరంలో-ఆదే వారి వర్గ సమరం కూడా అవడం తటస్థించింది: విద్రోహాన్ని ఆచరించడానికి అంగీకరించ లేదు. జాతీయసమరానికి ప్రతికూలంగా కమ్యూనిస్టులు చున్నిన త్యాహాలలో కి పడవడానికి అంగీకరించలేదు.

పారిశ్రామికుల పందరినీ ఏకవర్గ నియంతృత్వానికి అంటే కూలీ వర్గ నియంత్రుత్వానికి-నిర్మించబంధంగా బద్ధులను చెయ్యడానికి కమ్యూనిస్టులు కంకణం కట్టుకున్నారు.

కూలీ వర్గ నియంతృత్వం సామ్యవాదానికి అపరిత్యాజ్యమైన అనివార్యమైన సోపానం అని వారి భావం. కూలీవర్గ నియంతృత్వం లేకుండా సామ్యవాదం అంటే వారికి అగమ్య గోచరం!

---

*ఆనాడు మార్క్స్ ప్రదర్శించిన ధోరణికి యీనాడు మన 'విప్లవం' పట్ల కమ్యూనిస్టులు ప్రదర్శించిన ధోరణికి ఎంత వ్యత్యాసం ఎంత ప్రతికూలతా వున్నాయి?

భారత రైతాంగం పట్ల భారతీయ స్వాతంత్ర్య శ్రేయస్సుకాంక్షలతో అలాంటి కమ్యూనిస్టుల చేతులలో సుందరమైన శ్రేయస్సు నిర్మాణమవుతోవాలి.

రైతుల వర్గ సమరాలలో సముచిత పాత్ర నిర్వహించడానికేమి రైతుల శ్రేయస్సును ఆకాంక్షించి, వారి సౌభాగ్యాన్ని ఆశించి, వారిని సేవించడానికేమి, కమ్యూనిస్టులకు తగిన అవకాశాలు లభించలేదని ఎవరూ వాదించలేరు.

రైతు నాయకులు వారికి అన్ని అవకాశాలూ యిచ్చారు. వీరు సంవత్సరాలపాటు వారితో కలసిమెలసి ఏకమనస్సుతో సుపరిచితమైన సహకారంతో రైతురంగంలో కృషి సాగించారు.

రైతు నాయకుడు విషాదాక్రాంతమయిన గుణపాఠం యిది:

"మార్క్స్ చెప్పిన 'కూలీవర్గ నియంతృత్వం' ఆనే ఆదర్శ ప్రతిపదికలో సముచితమైన సూత్రాన్ని కమ్యూనిస్టులనుండి ఆశించడం వల్ల లాభం లేదు."

రైతుల నిజమైన శ్రేయస్సుకోసం పోరు సాగించడానికి నిశ్చయం.

అందుచేత విస్తృత భారత రైతాంగానికి యిదే మా హెచ్చరిక:

రైతాంగం శ్రేయస్సుకూ, వేతనుల పురోగతికీ, గ్రామసౌభాగ్యానికీ, జాతీయ సౌశీల్యానికీ, ప్రతికూలం, హానికరం అయిన కమ్యూనిస్టుల సిద్ధాంతాలనూ, వారి అంతర్జాతీయ సభలనూ, రైతులు అనుసరిస్తే తమ వినాశనానికీ, తమ విధ్వంసనకూ, ఆహ్వానం పలుకుతున్నారన్నమాట!

ధనికవాదానికీ అంతరంగికమైన ప్రమాదాలకూ, చెడుపులకూ స్వాగతం చెప్తున్నారన్నమాట!

———